సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 261
SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

‘ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి శాశ్వత వనరులతో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలన్నదే నా స్వప్నం’

బాబూ.. ఇదేం ‘బ్యాగు’?

విద్యార్థి కిట్‌లో చంద్రబాబు సర్కారు ఘోరంగా ఫెయిల్

కేవలం రెండు నెలల్లోపే బ్యాగులు చిరిగిపోయిన వైనం

పూర్తిగా డ్యామేజ్.. కుట్టించుకోలేక విద్యార్థుల తిప్పలు

హైస్కూల్ వారికి రెండో తరగతి విద్యార్థుల బూట్లు

- ఒక్కోటి రూ.2,279 విలువతో 35.60 లక్షల కిట్ల కొనుగోలు
- ఈ విద్యా సంవత్సరంలో రూ.800 కోట్లకుపైగా వ్యయం
- జగనన్న విద్యా కానుక పథకానికే విద్యార్థి మిత్రగా పేరు మార్పు
- కానీ, గత ప్రభుత్వంలో కంటే 7 లక్షలమంది విద్యార్థులకు కోత
- అయినప్పటికీ ఇచ్చిన కిట్‌లు పూర్తిగా నాసిరకం
- నాణ్యతను గాలికొదిలేసి ఖర్చు తగ్గించామంటూ ప్రచారం.. విద్యా సంవత్సరం 7 నెలలు ముగిసినా బ్యాగులు అందనివారూ ఉన్నారు

12లో

వైఎస్సార్‌సీపీ హయాంలో నాణ్యమైన ‘జగనన్న విద్యా కానుక’

బ్యాగులు సహా కిట్‌లోని ప్రతి వస్తువును పరిశీలించిన వైఎస్ జగన్

ఏటా సగటున 43 లక్షల మందికి బడి తెరిచిన రోజే పంపిణీ

కేంద్ర ప్రభుత్వ సంస్థ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో తనిఖీ

ప్రస్తుత ప్రభుత్వంలో పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం

బ్యాగును మూటలా మోయాల్సిందే

బాపట్ల జిల్లా కొల్లూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్నా. ప్రభుత్వం ఇచ్చిన బ్యాగ్ కొద్ది రోజులకే చిరిగిపోయింది. జిప్పు మొత్తం పాడైంది. భుజాలకు తగిలించుకునే బందులూ ఊడిపోయాయి. బ్యాగ్‌ను ధాన్యం బస్తాను మోసినట్లు భుజంపై పెట్టుకుని పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది.

– చొప్పర అక్షయ్‌కుమార్, కొల్లూరు, బాపట్ల జిల్లా

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో

వైఎస్సార్‌సీపీ హవా

కడప మేయర్ పదవి గెల్చుకున్న వైఎస్సార్‌సీపీ

మేయర్‌గా పాకా సురేష్ ఏకగ్రీవ ఎన్నిక

2లో

పాకా సురేష్

లొంగిపోవడానికి వస్తే అరాచకం!

సుప్రీంకోర్టు సూచనతో కోర్టుకు హాజరైన పిన్నెల్లి సోదరులు..

ఈ సందర్భంగా మాచర్లలో ఎక్కడికక్కడ బారికేడ్లు.. వందలాది మంది పోలీసులతో పట్టణం నలువైపులా తనిఖీలు

సంఘీభావంగా వైఎస్సార్‌సీపీ నేతలు రాకుండా అడ్డగింపు.. దుకాణాలు, హోటళ్లు మూసివేత.. అక్రమ నిర్బంధాలు.. బెదిరింపులు

నీచ రాజకీయాలకు త్వరలోనే చరమగీతం: నేతల మండిపాటు

అక్రమ కేసులో పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్. నెల్లూరు జైలుకు తరలింపు

11లో

కోర్టుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

నేటి గ్రుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹90	ఫారం దగ్గర లైవ్ బర్డ్ 125 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో 220 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్ 152 కిలో	స్కిన్ లెస్ 251 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

SHOWROOM: ANDHRA PRADESH: RENAULT GUNTUR Ph: 8860086167.

చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్, విమాన చార్జీల అద్దెకు

మరో రూ.10.92 కోట్లు

సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ

ఈ ఏడాది ఇప్పటివరకు హెలికాప్టర్లు విమానాల అద్దెకు రూ.40.96 కోట్లు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్, విమాన ప్రయాణాల అద్దె కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో మరో రూ.10.92 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు పరిపాలన అనుమతినిస్తూ సాధారణ పరిపాలనశాఖ (రాజకీయ) ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా ప్రత్యేక హెలికాప్టర్ లేదా ప్రత్యేక విమానం వినియోగిస్తున్న విషయం తెలిసిందే. అలాగే తరచూ ప్రత్యేక విమానంలో హైదరాబాద్–విజయవాడ మధ్య ప్రయాణిస్తున్నారు. ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రత్యేక హెలికాప్టర్, విమాన చార్జీల అద్దె చెల్లింపుల కోసం మే నెల 22వ తేదీన రూ.19.12 కోట్లకు అనుమతి మంజూరు చేస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 18న రెండో త్రైమాసికంలో ప్రత్యేక హెలికాప్టర్, విమాన చార్జీల అద్దె చెల్లింపునకు మరో రూ.10.92 కోట్లకు అనుమతిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులిచ్చింది. తాజాగా మూడో త్రైమాసికంలో అనుమతిచ్చిన రూ.10.92 కోట్లతో కలిపితే ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు సీఎం చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్, విమానాలకు అద్దె రూపంలో రూ.40.96 కోట్లను చెల్లించినట్లు అవుతోంది.

వీరి ప్రత్యేక విమానాల ఖర్చు తేలాల్సి ఉంది..

చినబాబు, పవనూ ప్రత్యేక విమానాల్లోనే చక్కర్లు

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా రూ.కోట్లాది రూపాయల ప్రజాధనం ఉపయోగించి ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లలోనే చక్కర్లు కొడుతున్నారు. అయితే వీరు తిరుగుతున్న విమానాల అద్దె లెక్కలు తేలాల్సి ఉంది.

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో

వైఎస్సార్‌సీపీ హవా

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, కడప: రాష్ట్రంలోని పలు స్థానిక సంస్థలకు జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ హవాను చాటింది. అధికార తెలుగుదేశం పార్టీ కూటమి కుయుక్తులు బెడిసికొట్టాయి. గురువారం జరిగిన ఉప ఎన్నికల్లో కడప మేయర్‌తో పాటు 4 ఎంపీపీ స్థానాలను వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంది. అలాగే రెండు మండలాల్లో ఉపాధ్యక్ష స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండింటినీ వైఎస్సార్‌సీపీ గెల్చుకోవడం విశేషం. బాపట్ల జిల్లా వేమూరు, నంద్యాల జిల్లా దొర్నిపాడు, విజయనగరం జిల్లా మెరకముడియం, బొండపల్లి కోఆప్షన్ స్థానాలను వైఎస్సార్‌సీపీ గెల్చుకుంది. వరదాయపాలెం ఎంపీపీ ఎన్నిక కోర్టు స్టే కారణంగా వాయిదా పడింది. టీడీపీ కేవలం కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ పదవితో సరిపెట్టుకుంది.

కడపలో మరోమారు సత్తా చాటుకున్న వైఎస్సార్‌సీపీ

కడప నగరపాలక సంస్థ మేయర్‌ను అనైతికంగా తొలగించిన చంద్రబాబు కూటమి సర్కారు.. మేయర్ పదవిని చేజిక్కించుకొనేందుకు నానా కుట్రలు పన్నింది. తెలుగుదేశం పార్టీ కుయుక్తులను వైఎస్సార్‌సీపీ తిప్పి కొట్టడంతో ఆ పదవి మరోమారు వైఎస్సార్‌సీపీ సొంతమైంది. కడప మేయర్‌గా 47వ డివిజన్ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ పాకా సురేష్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కూటమి అధికారంలోకి వచ్చాక అధికార బలంతో, చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని కడప మేయర్‌గా ఉన్న సురేష్‌బాబును పదవి నుంచి తప్పించింది. దీంతో గురువారం ఎన్నిక జరిగింది. కడప కార్పొరేషన్‌లో 50 మంది కార్పొరేటర్లు ఉండగా, ఇద్దరు మృతి చెందారు. టీడీపీకి ఒకే కార్పొరేటర్ ఉన్నారు. మిగతా 47 మందిలో 8 మందిని టీడీపీ ప్రలోభాలకు గురి చేసి పార్టీలో చేర్చుకుంది. మిగతా 39 మంది కార్పొరేటర్లు వైఎస్సార్‌సీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథరెడ్డి, మాజీ మంత్రి అంజద్ బాషా, మాజీ మేయర్ సురేష్‌బాబు కార్పొరేటర్లతో సమాలోచలు జరిపి, పాకా సురేష్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మెజార్టీ కార్పొరేటర్ల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఏకాభిప్రాయంతో వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థిగా పాకా సురేష్‌ను ఎంపిక చేశారు. వైఎస్సార్‌సీపీకి చెందిన 39 మంది సభ్యులు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. అంతా ఏకాభిప్రాయంతో ఉండటంతో టీడీపీ తోక ముడిచింది. డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి మేయర్‌గా పాకా సురేష్ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా, కార్పొరేటర్ షఫీ బలపర్చారు. దీంతో సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పీవో అదితిసింగ్ ప్రకటించారు. అనంతరం మేయర్ పాకా సురేష్ చేత కమిషనర్ మనోజ్‌రెడ్డి ప్రమాణం చేయించారు.

తంబళ్లపల్లె ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్యామలమ్మ

ముద్దనూరు ఎంపీపీగా ఎన్నికైన పుష్పలతకు డిక్లరేషన్ పత్రాన్ని అందిస్తున్న ఆర్డీవో

కపిలేశ్వరపురం ఎంపీపీ జిత్తుక వెంకటలక్ష్మి

ఏకగ్రీవంగా ఎంపీపీలు

వైఎస్సార్ కడప జిల్లా ముద్దనూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలిగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె ఎంపీపీగా కోసువారిపల్లె వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ చిటికి శ్యామలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఆంబాకం ఎంపీటీసీ సెగ్మెంట్ నుంచి వైస్ ఎంపీపీగా వైఎస్సార్‌సీపీకి చెందిన శరవణ ఎన్నికయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం ఎంపీపీ అధ్యక్షురాలిగా వైఎస్సార్‌సీపీకి అభ్యర్థి, బీసీ సామాజికవర్గానికి చెందిన జిత్తుక వెంకటలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట ఎంపీపీగా వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీటీసీ గద్దల మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చిత్తూరు జిల్లాలో..

చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలోని విజయపురం, నిండ్ర మండలాల ఎంపీపీ ఎన్నికలు పూర్తిగా అధికారబలంతోనే సాగాయి. రెండు మండలాల్లోను 8 ఎంపీటీసీ స్థానాలు చొప్పున ఉన్నాయి. ఎంపీపీగా గెలవాలంటే ఐదుగురి మద్దతు అవసరమౌతుంది. అధికార పార్టీ అంగబలం, అధికార బలం, దౌర్జన్యం ప్రదర్శించినా రెండు మండలాల్లోనూ నాలుగు ఓట్లు మాత్రమే సంపాదించగలిగింది. దీంతో అధికారులు లాటరీ పద్ధతి నిర్వహించారు. విజయపురంలో వైఎస్సార్‌సీపీ తరపున మంజు బాలాజి, టీడీపీ తరపున లక్ష్మీపతిరాజు పోటీచేశారు. నిండ్రలో వైఎస్సార్‌సీపీ తరపున విజేష్, టీడీపీ మద్దతుతో ఇండిపెండెడెంట్ అభ్యర్థి భాస్కర్‌రెడ్డి పోటీ పడ్డారు. అధికారుల చేతివాటంతో లాటరీలో విజయపురంలో టీడీపీ అభ్యర్థి లక్ష్మీపతిరాజు, నిండ్రలో ఇండిపెండెంట్ అభ్యర్థి భాస్కర్‌రెడ్డి ఎంపీపీలుగా ఎంపికయ్యారు.

నా పేరే వచ్చింది

ఎన్నికల అనంతరం విజయపురంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మంజు బాలాజి మీడియాతో మాట్లాడుతూ.. అధికారులు పూర్తిగా పక్షపాత ధోరణితో వ్యవహరించారని, డిప్‌లో తన పేరే వచ్చిందని, అధికారులు మాత్రం లక్ష్మీపతిరాజు గెలిచినట్లు చెప్పి వెళ్లిపోయారని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని, కోర్టుకు వెళతానని తెలిపారు.

నిండ్ర, విజయపురంలో అధికారుల దుర్మార్గంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నిండ్ర, విజయపురం ఎంపీపీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు) కూటమి నేతల ఒత్తిళ్లతో నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా వ్యవహరించారని ఆయా మండలాల వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీకి గురువారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఒకరు గెలిస్తే ఆర్వోలు మరొకరు గెలిచినట్లు ప్రకటించారన్నారు. ఎన్నికల నిబంధనలను ఏమాత్రం పాటించలేదన్నారు. ఎమ్మెల్యే పీఏలు ఎన్నికల కేంద్రాల్లోకి ప్రవేశించారని, అభ్యర్థులను, ఎంపీటీసీలను మాత్రం లోనికి అనుమతించలేదని ఫిర్యాదు చేశారు. ఎన్నికల్లో పిల్లల చేత లాటరీ తీయించకూడదని, అయినా ఓ చిన్న పాపకు ముందుగా గుర్తులు చెప్పించి లాటరీ తీయించారని తెలిపారు. బహిరంగంగా నిర్వహించాల్సిన లాటరీ ప్రక్రియను గుట్టుగా చేశారని చెప్పారు. మరొక ఆర్వో ఒకే వ్యక్తి పేరును ఐదు చొప్పున రాసి లాటరీ తీశారని తెలిపారు. ఆర్వోలతో కలెక్టర్ ఫోన్లో మాట్లాడి, ఎంపీపీ ఎన్నికల వీడియోలను శుక్రవారం మధ్యాహ్నం లోగా పంపాలని ఆదేశించారు.

బెదిరింపులకు బెదరని కళ్యాణదుర్గం కౌన్సిలర్లు

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో అధికార టీడీపీ నేతల బెదిరింపులకు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు బెదరలేదు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులుండగా 11 మంది వైఎస్సార్‌సీపీ, 11 మంది టీడీపీ సభ్యులు ఉన్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన ఆరుగురిని ఐదుగురిని టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రలోభాలకు గురి చేసి ఆ పార్టీలోకి చేర్చుకున్నారు. మిగిలిన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను ఎమ్మెల్యే బెదిరింపులు, ప్రలోభాలకు గురిచేశారు. ఆస్తులున్నాయి జాగ్రత్త అంటూ ఫోన్లు చేసి భయపెట్టారు. అయినా వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు వెనక్కి తగ్గలేదు. చివరకు కూటమి ఎమ్మెల్యే, ఎంపీ ఎక్స్‌అఫీషియో సభ్యుల హోదాలో ఓట్లు వేయడంతో టీడీపీ గట్టెక్కింది.

దొడ్డిదారిలో రామగిరి ఎంపీపీ స్థానం కైవసం

శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో చంద్రబాబు కూటమి ప్రజాస్వామ్యాన్ని మంటగలిపింది. గురువారం జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత కుంటి మద్ది వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యురాలు సాయిలీలను బెదిరింపులకు గురిచేసి, బలవంతంగా టీడీపీలోకి చేర్చుకుని.. ఆమెకే ఎంపీపీ పదవి అప్పగించారు. ఈ ఎన్నికల్లో 9 మంది సభ్యులకు గాను నలుగురే హాజరయ్యారు. మూడింట రెండు వంతుల మంది సభ్యులు ఉంటేనే ఎన్నిక నిర్వహించాలనే నిబంధనలను అధికారులు తుంగలో తొక్కారు. వచ్చిన వారిలో పోటీ చేసిన అభ్యర్థికి మద్దతు ఇస్తే ఎన్నిక పూర్తవుతుందనే సరికొత్త నిబంధన తెచ్చి, ఎంపీపీ స్థానాన్ని టీడీపీ గెలుపొందింది.

పోలీసుల అండతో మాచవరం ఎంపీపీ కైవసం

పల్నాడు జిల్లా మాచవరం ఎంపీపీని టీడీపీ దౌర్జన్యంగా గెల్చుకుంది. తగిన బలం లేకపోయినా, పోలీసులతో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులను బెదిరించారు. వాస్తవంగా 15 ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీకి ఉన్న బలం నాలుగే. దీంతో గత రెండు రోజులుగా వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీల బంధువులను పోలీసులు స్టేషన్లకు పిలిపించి సభ్యుల వివరాలు తెలపాలని ఒత్తిడి తెచ్చారు. చెన్నాయపాలెం ఎంపీటీసీ లక్ష్మీబాయి బంధువు బాలు నాయక్‌ను దాచేపల్లి సీఐ భాస్కరరావు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి బెదిరించినట్లు బంధువులు ఆరోపించారు. దీంతో బాలునాయక్ తన బంధువైన లక్ష్మీబాయి టీడీపీకి మద్దతు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. పిల్లుట్ల –1 ఎంపీటీసీ మంగమ్మ బాయినీ అలాగే బెదిరించి తమవైపు తిప్పుకున్నారు. మరికొందరినీ బెదిరించి టీడీపీ అభ్యర్థి కొక్కెర అంజమ్మను గెలిపించారు.

నిండ్ర, విజయపురంలో దౌర్జన్యమే గెలిచింది

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జరిగిన రెండు ఎంపీపీ ఎన్నికల్లో అధికార పార్టీ దౌర్జన్యంగా వ్యవహరించింది. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలను వైఎస్సార్‌సీపీ గెల్చుకుంది. ఎంపీపీ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వ్ అయ్యింది. ఏర్పేడు ఎంపీపీ గీత రాజీనామా, ముసలిపేడు ఎంపీటీసీ రమణమ్మ మృతితో 14 మంది వైఎస్సార్‌సీపీ సభ్యులున్నారు. వీరిలో పంగూరు ఎంపీటీసీ పి.ఆదిలక్ష్మి ఒక్కరే ఎస్టీ మహిళ కావడంతో ఆమెకే పదవి దక్కాలి. అయితే, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీకి చెందిన 9 మంది ఎంపీటీసీలను ప్రలోభాలకు, బెదిరింపులకు గురిచేసి ప్రత్యేక శిబిరంలో దాచారు. గురువారం ఉదయం 11 గంటలకు వారిని ఎంపీడీవో కార్యాలయానికి తీసుకొచ్చారు. వారు టీడీపీ కండువాలతో ఎన్నికలో పాల్గొన్నారు. పంగూరు ఎంపీటీసీ పి.ఆదిలక్ష్మిని స్వతంత్ర అభ్యర్థిగా పోటీలోకి దింపారు. దీంతో మిగిలిన 5 మంది వైఎస్సార్‌సీపీ సభ్యులు ప్రజాసామ్యాన్ని ఖూనీ చేశారంటూ ఎన్నిక ప్రక్రియను బహిష్కరించారు. మొత్తంగా స్వతంత్ర అభ్యర్థి పి.ఆదిలక్ష్మి ఎన్నికైనట్టు అధికారులు ప్రకటించారు. ఆ వెంటనే ఆమెకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి టీడీపీ కండువా కప్పడం గమనార్హం.

జోజినగర్ బాధితులకు వైఎస్సార్‌సీపీ అండ

వైఎస్ జగన్‌ను కలిసిన ఇళ్ల కూల్చివేత బాధితులు

జోజినగర్ బాధితుల గోడు వింటున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి : విజయవాడలోని జోజినగర్‌లో 42 ప్లాట్ల కూల్చివేత బాధితులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని, అవసరమైన న్యాయ సహాయం అందిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. కూల్చివేతకు గురైన 42 ప్లాట్లకు సంబంధించిన బాధితులు గురువారం మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ కష్టార్జితాన్ని నేలపాలు చేశారని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. పక్కా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో కొనుగోలు చేసి, బ్యాంకుల ద్వారా రుణం తీసుకుని 25 ఏళ్ల క్రితం భవనాలు నిర్మించుకుంటే నిర్ధాక్షిణ్యంగా పడగొట్టి రోడ్డుపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాట్ రిజిస్ట్రేషన్, ఇంటి పన్ను, కరెంట్ బిల్లుల రశీదులను చూపించారు. డిసెంబర్ 31 వరకు తమ ఇళ్ల జోలికి వెళ్లొద్దని సుప్రీంకోర్టు ఆర్డర్ ఉన్నా అధికారులు పట్టించుకోకుండా డిసెంబర్ 3వ తేదీ వేకువజామున వందల సంఖ్యలో పోలీసులొచ్చి తమ ఇళ్లను నేలమట్టం చేసి వెళ్లిపోయారని బాధితులు వాపోయారు. అధికార టీడీపీ, జనసేన నాయకులను కలిసినా తమ గోడు వినిపించుకోలేదని, ఇళ్లు కూల్చివేస్తే ఎంపీ, ఎమ్మెల్యే కనీసం పరామర్శకు కూడా రాలేదని కన్నీరుమున్నీరయ్యారు. మీరే న్యాయం చేయాలని వేడుకున్నారు. దీనిపై వైఎస్ జగన్ స్పందిస్తూ.. బాధితులకు వైఎస్సార్‌సీపీ అండగా నిలుస్తుందని, న్యాయ సహాయం అందిస్తుందని ధైర్యంచెప్పారు. వచ్చేవారం తాను వచ్చి కూల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తానని భరోసా ఇచ్చారు.

పేదోళ్లంటే ఈ ప్రభుత్వానికి కడుపు మంట

చంద్రబాబు ప్రభుత్వం పేదల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. వైఎస్ జగన్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సామాన్లు బయటకు తీసుకొచ్చే సమయమూ ఇవ్వకుండా నేలమట్టం చేశారని ధ్వజమెత్తారు. 25 ఏళ్లుగా ఆస్తి పన్ను, కరెంట్ బిల్లు చెల్లిస్తున్నా ఏమాత్రం కనికరం చూపలేదన్నారు. ఎక్కువగా మాట్లాడితే మా ఇళ్లను నేలమట్టం చేసినట్లు మమ్మల్ని కూడా నేలమట్టం చేస్తామని టీడీపీ నేత సురక శ్రీనివాసరావు బెదిరించారని బాధితురాలు అరుణ వాపోయారు. ఇళ్లు కూల్చేయడంతో చెట్టు కింద ఉంటున్నామని బాధితురాలు తంగా సుబ్బులు ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం కుదువ పెట్టి, పైసాపైసా కూడబెట్టి ఇళ్లు కట్టుకున్నామని చెప్పా రు. శ్రీ లక్ష్మీ రామ కో–ఆపరేటివ్ సొసైటీ వాళ్లే ఇదంతా చేశారని విజయలక్ష్మి అనే బాధితురాలు మండిపడ్డారు. వైఎస్ జగన్ భరోసాతో ధైర్య మొచ్చిందని బాధితులు లలిత కుమారి, లక్ష్మణ్ తదితరులు అన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి నెల్లూరు సిటీ, రూరల్

టీడీపీ కార్పొరేటర్లు

వైఎస్ జగన్ సమక్షంలో చేరిక

సాక్షి, అమరావతి : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో గురువారం నెల్లూరు సిటీ, రూరల్ టీడీపీ కార్పొరేటర్లు పలువురు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిలో మద్దినేని మస్తానమ్మ (నెల్లూరు సిటీ 6వ డివిజన్ కార్పొరేటర్), ఓబుల రవిచంద్ర (నెల్లూరు సిటీ 5వ డివిజన్ కార్పొరేటర్), కాయల సాహితి (నెల్లూరు సిటీ 51వ డివిజన్ కార్పొరేటర్), వేనాటి శ్రీకాంత్‌రెడ్డి (నెల్లూరు సిటీ 16వ డివిజన్ కార్పొరేటర్), షేక్ ఫమిదా (నెల్లూరు రూరల్ 34వ డివిజన్ కార్పొరేటర్) ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్పొరేటర్లతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరాడని కార్పొరేటర్ కిడ్నాప్!

- టీడీపీ పెద్దల ఆదేశాలతో కిడ్నాపర్ల అవతారం ఎత్తిన పోలీసులు
- పోలీసుల అదుపులో నెల్లూరు ఐదో డివిజన్ కార్పొరేటర్, మరో కార్పొరేటర్ కుమారుడు
- ఎందుకు తీసుకెళ్తున్నారో చెప్పకుండా దౌర్జన్యం

తాడేపల్లి రూరల్/ నెల్లూరు సాక్షి ప్రతినిధి : నెల్లూరు నగర పరిధిలో కార్పొరేటర్‌గా గెలిచిన టీడీపీ అభ్యర్థి ఓబుల రవిచంద్ర, మరో నలుగురు కార్పొరేటర్లు తమ అనుచరులతో కలిసి గురువారం సాయంత్రం తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని టీడీపీ పెద్దలు జీర్ణించుకోలేక పోయారు. వారు వైఎస్సార్‌సీపీలో చేరడానికి వెళ్లారని తెలియగానే టీడీపీ పెద్దలు పోలీసులను పురమాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో వారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాసం బయట మాటు వేశారు. నెల్లూరు ఐదో డివిజన్‌కు చెందిన గిరిజన కార్పొరేటర్ ఓబిలి రవిచంద్ర, ఆరో డివిజన్ కార్పొరేటర్ మద్దినేని మస్తానమ్మ తనయుడు మద్దినేని శ్రీధర్ బయటకు వచ్చి వాహనం ఎక్కగానే పోలీసులు చుట్టుముట్టారు. దురుసుగా ప్రవర్తిస్తూ కారులోంచి కిందకు దించి పోలీసు జీపులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. తమను ఎందుకు తీసుకువెళుతున్నారని అడిగినా ఏమీ సమాధానం చెప్పలేదు. తాము నెల్లూరు నవాబుపేట పోలీస్‌స్టేషన్‌కు చెందిన వారిమని చెప్పారన్నారు. నవాబుపేట పోలీసులు తమ వాళ్లను అక్రమంగా అరెస్ట్ చేశారనే సమాచారం అందుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు.. స్టేషన్ వద్దకు భారీగా చేరుకున్నారు. మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ కూడా అక్కడికి చేరుకొని పోలీసులను ప్రశ్నించారు. సాయంత్రం ఐదు గంటలకు అదుపులోకి తీసుకున్న ఖాకీలు, వారి ఆచూకీ గురించి రాత్రయినా చెప్పలేదు. తమ వాళ్లను ఎక్కడికి తీసుకెళ్లారో చెప్పాలని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నా పోలీసుల నుంచి సమాధానం రాలేదు. ఒక్కసారిగా ఐదుగురు టీడీపీ కార్పొరేటర్లు ఆ పార్టీని వీడటం వల్లే తప్పుడు కేసులు బనాయించేందుకు చూస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరు నుంచి వచ్చి తాడేపల్లిలో అదుపులోకి తీసుకోవాల్సినంత అవసరం ఏముందని వారి కుటుంబ సభ్యులు నిలదీస్తున్నారు.

పవన్.. పదోన్నతులు.. నవ్విపోదురుగాక

- డిప్యూటీ సీఎం వ్యాఖ్యలపై నివ్వెరపోతున్న పంచాయతీరాజ్ ఉద్యోగులు
- ఎంపీడీవోలకు తొలిసారి పదోన్నతులిచ్చినట్లు పవన్ చెప్పడంపై విస్మయం
- వాస్తవానికి వైఎస్ జగన్ పాలనలోనే ఎంపీడీవోలకు భారీగా పదోన్నతులు
- డివిజన్ స్థాయిలో ఆర్డీవోల తరహాలో డీఎల్‌డీవో వ్యవస్థ ఆలోచనకు కార్యరూపం

సాక్షి, అమరావతి: ఎంపీడీవోల పదోన్నతులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు చూసి పంచాయితీరాజ్ శాఖ అధికారులు నివ్వెరపోతున్నారు. సీనియారిటీ జాబితా విషయంలో తీవ్ర వివాదాలు, కోర్టు కేసులతో దాదాపు 35 ఏళ్ల పదోన్నతులు లేక, ఉద్యోగంలో చేరిన బాధ్యతల్లోనే రిటైర్ అవుతాం అని ఎంపీడీవోలు వ్యథ చెందారు. ఇలాంటి పరిస్థితుల్లో 2020లో నాటి వైఎస్ జగన్ ప్రభుత్వం ఎంపీడీవోల పదోన్నతులకు చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు చేసింది. సీరియారిటీ జాబితా వివాద పరిష్కారానికి ప్రత్యేకంగా డివిజన్ స్థాయిలో ఆర్డీవో తరహాలో కొత్తగా డీఎల్‌డీవో (డీడీవో) పోస్టును ఏర్పాటు చేసింది. గ్రామ, వార్డు సచివాలయాలతో సమన్వయం కోసం ఈ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇలా... మూడున్నర దశాబ్దాలుగా పదోన్నతులకు నోచని ఎంపీడీవోలకు అన్ని సమస్యలను పరిష్కరిస్తూ ఒకేసారి ప్రమోషన్లు కల్పించారు వైఎస్ జగన్. ఇలా రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి వ్యవస్థ ఆలోచన చేయడమే కాక దానిని కార్యరూపంలోకి తెచ్చారు. వాస్తవం ఇది అయితే డిప్యూటీ సీఎం పవన్... ఎంపీడీవోలకు తొలిసారి తామే పదోన్నతులు కల్పించినట్లు వ్యాఖ్యానించడంపై ఆ శాఖ అధికారులే విస్తుపోతున్నారు.

→ డీఎల్‌డీవో (డీడీవో) కార్యాలయాలనూ బాబు సర్కారే ప్రారంభించినట్లు పవన్ చెప్పడంతో అధికారులు ముక్కున వేలేసుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏర్పాటైన ఈ కార్యాలయాలు రాష్ట్రంలోని అన్ని డివిజన్లలో 2020 సెప్టెంబర్ తర్వాత నుంచే కొనసాగుతుండడం గమనార్హం. ఇక డీడీవో కార్యాలయాలు కూడా కూటమి ప్రభుత్వం కొత్తగా నిర్మించిన భవనాలేవీ కాదు. గ్రామ సచివాలయ భవనాల్లోనే వీటిని ఏర్పాటు చేశారు. పలుచోట్ల కింద అంతస్తులో గ్రామ సచివాలయం, పైఅంతస్తులో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసుకు కేటాయించారు.

ఆ ఒక్క చారిత్రక నిర్ణయంతో...

గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ విషయంలో తీసుకున్న ఆ ఒక్క చారిత్రక నిర్ణయంతో ఆ శాఖ ఉద్యోగులకు భారీగా మేలు జరిగింది. వైఎస్ జగన్ ప్రభుత్వం ఎంపీడీవోల పదోన్నతులకు వీలు కల్పించడంతో కిందిస్థాయిలోని ఈవోపీఆర్‌డీ, గ్రేడ్–1, గ్రేడ్–2, గ్రేడ్–3, గ్రేడ్–4, గ్రేడ్–5... ఒకరివెంట ఒకరికి పదోన్నతులకు వీలు కలిగింది. కిందిస్థాయి కేడర్‌లోనూ సీనియారిటీ జాబితాల వివాదాలు పరిష్కరించి వైఎస్ జగన్ ప్రభుత్వంలోనే పదోన్నతుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 2024 మార్చిలో పంచాయతీ సెక్రటరీలకు ప్రమోషన్లు కల్పించింది. ఎన్నికల అనంతరం బాబు సర్కారు మరికొందరికి పదోన్నతులు ఇచ్చింది. తమ ప్రభుత్వం ఒకేసారి శాఖలో 10 వేల మందికి పదోన్నతులు కల్పించినట్లు పవన్ చెప్పటం విడ్డూరంగా ఉందని పంచాయతీరాజ్ ఉద్యోగులే అంటున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Panchayat Raj and Rural Development Department–Strengthening the District Administration – Creation of a new post named as Divisional Development Officer in Panchayat Raj Department as a part of the transformative governance initiative by forming Gram/Ward Volunteers, Secretariat system, Joint Collector (V&WS and Development) – Orders – Issued.

PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (E.V) DEPARTMENT

G.O.Ms.No.674, Date: 30/09/2020
Read the following: -

B. PROVISION OF MINISTERIAL STAFF TO THE POST OF DIVISIOSIONAL DEVELOPMENT OFFICER:

The following Ministerial staff will be provided by diverting the staff along with the post from ZPPs of the concerned District.:-

Sl.No.	Designation	No.of staff required.
1	Administrative Officer (Superintendent)	1
2	Senior Assistant	1
3	Junior Assistant	1
4	DEO/Typist	2
5	Office Subordinate	2

పంచాయతీరాజ్ శాఖలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి, ఇతర పోస్టులను సృష్టిస్తూ 2020 సెప్టెంబర్ 30న అప్పటి వైఎస్ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా..
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 425 9899



Kia Seltos
Badass. Forever.

Bigger in stance, longer in profile, and stronger in presence, the all-new Seltos has arrived with a reinvigorated sense of authority. The new design strikes harder, the Trinity Panoramic Display amplifies the cabin, Ventilated Seats bring comfort, and ADAS Level 2 equips you with unmatched confidence. A complete transformation that carries forward the one thing that never changed: its unmistakable badass attitude. Experience the all-new Seltos today!

Commanding Presence Advanced, with attitude

Command-Centric Trinity Panoramic Display

Over-the-Air (OTA) Software Updates with Kia Remote Diagnostics*

Dual Pane Panoramic Sunroof

Iconic R18 - 46.20 cm (18") Sporty Crystal Cut Alloy Wheels with Neon Brake Calipers

ADAS Level 2 with 21 Autonomous Features*

Front, Rear and Side Parking Sensors

Robust 24 Hi-Safety Package
STANDARD ACROSS ALL VARIANTS

Front Dual Airbags | Front Seat Side Airbags | Side Curtain Airbags | Highline Tyre Pressure Monitor | ABS (Anti-lock Brake System) | BAS (Brake Assist System) | ESC (Electronic Stability Control) | VSM (Vehicle Stability Management) | HAC (Hill-start Assist Control) | ESS (Emergency Stop Signal) | Child Lock | All Wheel Disc Brakes | Rear Parking Sensors x4 | Speed Sensing Auto Door Locks | Impact Sensing Auto Door Unlock | Front & Rear All Seat 3-Point Seat Belts with Reminder | ISOFIX (Rear Anchors) | Front Passenger Airbag On/ Off Switch | Front Passenger Airbag On/ Off Indicator | Rear Occupant Alert | DBC (Downhill Brake Control) | Rollover Sensor | Auto Light Control & Headlamp Escort Function | Rear View Camera with Dynamic Guidelines

Kia Service
Connected · Adaptive · Responsive · Engage

3 Years Unlimited km Warranty | Extended Warranty* Up to 7 Years | My Convenience Plus* Best-in-class Cost of Ownership | Scratch Care Program* | IoT Based Smart Services* | 24x7 | 3 Years Nationwide RSA*

Bookings open | Call 1800 108 5000 | Visit www.kia.com | Kia Seltos | Look for "Kia India" @

*Terms & Conditions Apply. The product & feature images shown in this ad is for representation purpose only. Features and specifications as shown may not be part of standard fitment and may vary. The colors shown are subject to availability and may not be available across all variants and may differ slightly from those shown in this ad. The specifications and features may vary depending on models/ variants. As a standard feature in defined segment. Segment is defined as Mid SUV whose length lies between 4 220-4 460 mm and width between 1 760-1830 mm. ADAS features are for driver assistance only. Driver is responsible for safe and attentive driving. For details on functioning of ADAS, Safety, Kia Connect 2.0 features kindly refer to the owners manual. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) reserves the right to make any changes with respect to the trims, colors, specifications, Kia Connect 2.0 features and other details of any model as mentioned in this ad to discontinue any model without prior notice. For more details visit your local Kia dealership. Kia India Pvt. Ltd. urges you to follow traffic rules, these are meant to keep you safe on roads. We do not endorse vandalism or illegal activities related to road safety. Safety is a top priority, and we urge responsible behavior regarding traffic regulations and road safety.

FOR INFORMATION CONTACT: ANDHRA PRADESH: GUNTUR: SIMHA KIA, PH: 8688836566, ANANTAPUR: MGB KIA, PH: 8333929195, BHIMAVARAM: SIMHA KIA, PH: 8688836542, CUDDAPPAHA: HOSHI KIA, PH: 8688829739, KAKINADA: KANTIPUDI KIA, PH: 7314852686, KURNOOL: MGB KIA, PH: 8500963906, NELLORE: HOSHI KIA, PH: 8688829718, RAJAHMUNDRY: KANTIPUDI KIA, PH: 7799740208, TIRUPATI: HOSHI KIA, PH: 8688829739, CHITTOOR: HOSHI KIA, PH: 9281405123, VIJAYAWADA: SIMHA KIA, PH: 8688836501, CASA KIA, PH: 8345959595, VISAKHAPATNAM: LAKSHAMI KIA, PH: 7997878615, CASA KIA, PH: 8565959595, ONGOLE: SANKAR KIA, PH: 8886624966, KUNCHANAPALLI: SIMHA KIA: PH: 7799981582, NANDYAL: MGB KIA, PH: 8500963906, TELANGANA: HYDERABAD: MALIK KIA, KUKATPALLY, PH: 7399346666, HIMAYATNAGAR, PH: 7995999340, PROSPERA KIA, MALAKPET, PH: 8047361444, SOMAJIGUDA, PH: 8047361555, CAR KIA, FINANCIAL DISTRICT, PH: 7330888041, JUBILEE HILLS, PH: 7997858880, GACHIBOWLI, PH: 7799906846, AUTOMOTIVE KIA, KONDAPUR, PH: 7995699908, NAGOLE, PH: 7995999404, RC PURAM, PH: 6309908117, AS RAO NAGAR, PH: 7670858585, LANDMARK KIA, MEDIPALLY, PH: 9281428303, KARIMNAGAR: MALIK KIA, PH: 7730911111, KHAMMAM: AUTOMOTIVE KIA, PH: 6309908189, MAHBUBNAGAR: AUTOMOTIVE KIA, PH: 7075764442, NALGONDA: AUTOMOTIVE KIA, PH: 6309908183, NIZAMABAD: SUNRISE KIA, PH: 7995944482, SECUNDERABAD: AUTOMOTIVE KIA, PH: 7399417777, LANDMARK KIA, BOWENPALLY, PH: 9281000983, WARANGAL: MALIK KIA, PH: 9703433333, MANCHERIAL: SUNRISE KIA, PH: 7416662030, SHADNAGAR: AUTOMOTIVE KIA, PH: 9014152478

INNOCEAN-064/25

సహాయము నర్థించెడివారికి, సహాయము నర్థించలేని వారికినీ మీ ధనమందు భాగమున్నది.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 12 డిసెంబర్ 2025

విద్వేష భాషపై పంజా!

దేశంలోనే తొలిసారి విద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. కోస్తా కర్ణాటకలో మొన్న ఏప్రిల్‌లో మతపరమైన హత్య చోటు చేసుకున్నాక జరిగిన పరిణామాల పరంపర తర్వాత ఇలాంటి చట్టం తెస్తామని ప్రభుత్వం చెబుతూ వచ్చింది. మన రాజ్యాంగం భావప్రకటనా స్వేచ్ఛను ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూనే దానికి సహేతుకమైన పరిమితులు విధించింది. సమాజంలో విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు, ఇతర రకాల చర్యల్ని అరికట్టడానికి గతంలో ఐపీసీలో, ఇప్పుడు బీఎన్ఎస్‌లో నిబంధనలున్నాయి. కానీ దురదృష్టమేమంటే అవి అసమ్మతిని అణచడానికి పనికొచ్చినట్టు విద్వేష ప్రసంగాలను అదుపు చేయటానికి తోడ్పడటం లేదు. కనుక ప్రత్యేక చట్టం తీసుకు రావటం హర్షించదగ్గదే. 'విద్వేషం ప్రతి ఒక్కరినీ ప్రమాదంలోకి నెడుతుంది. అందుకే దానిపై పోరాడటం అందరి బాధ్యతా కావాలి' అన్నారు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్. నిజానికి విద్వేషపూరిత ప్రసంగాలు మనుషుల ఉసురు తీస్తాయని, మత, కుల ఘర్షణలకు కారణమవుతాయని పదిపదిహేనేళ్ల క్రితం ఎవరూ ఊహించి ఉండరు. సామాజిక మాధ్యమాల విస్తృతి పెరిగాక ఇలాంటి ప్రసంగాలూ, సందేశాలూ సమాజ మనుగడకు పెను సవాలుగా మారాయి. ఎక్కడో కాదు... కర్ణాటకలోనే విద్వేషపూరిత ప్రసంగాలు, సందేశాల ప్రభావంతో దుండగులు 2015లో ప్రముఖ రచయిత, హేతువాది, కన్నడ యూనివర్సిటీ మాజీ వైస్‌చాన్సలర్ ఎంఎం కల్బుర్గిని, 2017లో ప్రముఖ సంపాదకురాలు, రచయిత్రి గౌరీ లంకేష్‌ను పొట్టనబెట్టుకున్నారు.

భావప్రకటనాస్వేచ్ఛ ముసుగులో ఇష్టానుసారం మాట్లాడటం, తమకు నచ్చని అభిప్రాయాలున్న వారిపై ఉసిగొల్పేలా ప్రసంగాలు చేయటం ఉన్మాదం. కర్ణాటక విద్వేష ప్రసంగాలూ, విద్వేష నేరాలు (నివారణ, నియంత్రణ) బిల్లు ఈ మాదిరి చర్యల్ని సరిగానే గుర్తించింది. కేవలం ప్రసంగాలే కాదు...సమాజ గమనానికి ముప్పు కలిగించే రాతలు, చిత్రాలు, దృశ్యాలు వగైరాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయటం కూడా ఈ బిల్లు శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తోంది. మతం, కులం, భాష, జెండర్, జాతి, ప్రాంతం, అంగవైకల్యం తదితరాల పేరిట వ్యక్తులపై లేదా బృందాలపై విద్వేషాన్ని ప్రేరేపిస్తే వివిధ రకాల శిక్షలు నిర్దేశించింది. మొదటి నేరానికి ఏడాది నుంచి ఏడేళ్ల వరకూ, అనంతర నేరాలకు రెండునుంచి పదేళ్ల వరకూ శిక్ష, జరిమానా వేయొచ్చు. ఈ నేరాలను శిక్షార్హమైన, బెయిల్‌కు వీలుకాని నేరాలుగా పరిగణించటం దీని తీవ్రతను తెలియ జేస్తోంది. సంస్థల పేరిట నేరాలకు పాల్పడిన పక్షంలో వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లో ప్రచారంలో ఉండే విద్వేషపూరిత అంశాలను తొలగించమని ఆదేశించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయితే ప్రజా ప్రయోజనార్థం విద్యాసంబంధ, కళాత్మక, సాహిత్య, శాస్త్రీయ దృష్టితో చేసే ప్రసంగాలకూ, ఇతరేతర సందేశాలకూ ఇది మినహాయింపును ఇచ్చింది. బాధితులకు నష్టపరిహారం ఇచ్చేందుకు కూడా ఇందులో ఏర్పాటుంది.

అయితే ఇలాంటి బిల్లుల రూపకల్పనలో అస్పష్టతకు తావుండటం వల్ల పోలీసులకు అపరిమిత అధికారాలు దక్కుతాయి. అవి దుర్వినియోగమయ్యే ప్రమాదం కూడా ఎక్కువే. గతంలో టాడా చట్టం, ఇప్పుడు యూఏపీఏ విషయంలో ఈ ఆరోపణలున్నాయి. హిందూ మతసంస్థల అణచివేతకే ఈ చట్టం తీసుకు రాబోతున్నారని బీజేపీ విమర్శిస్తుండగా, పౌర సమాజ కార్యకర్తలు సైతం బిల్లులోని అంశాల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా మానసికంగా గాయ పరచటం అనే భావనకు చోటున్నందు వల్ల దుర్వినియోగానికి అవకాశాలెక్కువ. వాస్తవంగా ఫలానా ప్రసంగం సమాజంలో ఘర్షణలకు కారణమని ధ్రువపడటం, దాని కారణంగా హత్య జరిగిందని నిర్ధారణ కావటం వంటి సందర్భాల్లో చట్టం తోడ్పడాలి. కానీ విస్తృత భాష్యం చెప్పగలిగే వాటిని చేర్చటంవల్ల చట్టం ఉద్దేశమే దెబ్బతింటుంది. విద్వేషపూరిత ప్రసంగాల విషయంలో ఇప్పటికే సుప్రీం కోర్టు మార్గదర్శకాలున్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకున్నట్టు కనబడదు. దుర్వినియోగానికి తావు లేని రీతిలో చట్టం ఉన్నప్పుడే నిజమైన నేరగాళ్లకు శిక్షపడుతుంది. ఆ దిశగా ఆలోచించటం అవసరం.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, **తిథి:** బ.అష్టమి సా.6.51 వరకు, తదుపరి నవమి, **నక్షత్రం:** పుబ్బ ఉ.8.34 వరకు, తదుపరి ఉత్తర, **వర్జ్యం:** సా.4.03 నుండి 5.43 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.34 నుండి 9.20 వరకు, తదుపరి ప.12.14 నుండి 12.58 వరకు, **అమృత ఘడియలు:** రా.2.01 నుండి 3.42 వరకు.

సూర్యోదయం : 6.24
సూర్యాస్తమయం: 5.23
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

సోషల్ టాక్

ఇన్నింగ్స్



నా సుదీర్ఘమైన ఇన్నింగ్స్‌లో ఎన్నో సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు చూశాను. మంచి సమయాలు, చెడు సమయాలూ ఉన్నాయి. రాజకీయాల్లో రాత్రికి రాత్రి ఎదిగిపోవాలని ఆశించకూడదు. కష్టపడితేనే ఫలితం ఉంటుంది. ఏదైనా సాధ్యమవుతుంది.
– శరద్ పవార్, రాజకీయ దిగ్గజం

పునాది



బిజినెస్‌లో మీరెప్పుడూ తొందరపడకండి. పునాది బల్లపరుపుగా ఉంటుంది. అభివృద్ధి నిట్ట నిలువుగా ఉంటుంది. బిజినెస్‌కు పునాది వేసుకోవటం అన్నది నెమ్మదిగా, దృఢంగా జరగాలి. పైపైన వేసుకుని ప్రారంభించినట్లయితే మీరు కుప్పకూలిపోతారు!
– పి.ఎన్.సి. మెనన్, బిజినెస్‌మ్యాన్

ప్రశాంతత

నెగటివ్‌గా మాట్లాడే వ్యక్తులకు మీరెంత తక్కువగా స్పందిస్తే, మీ జీవితం అంత ప్రశాంతంగా ఉంటుంది. మనమైనా నెగటివ్‌గా మాట్లాడకపోతేనే ప్రశాంతంగా ఉంటాం. అందరిలోనూ మంచే చూస్తుంటే... మనసే కాదు, శారీరక ఆరోగ్యమూ బాగుంటుంది.
– రజినీకాంత్, సినీ నటుడు

అపజయాలు

నేను సాధించిన విజయాల కంటే, ఎదుర్కొన్న అపజయాలే ఎక్కువ. కానీ నేనెప్పుడూ ఆశను వదులుకోలేదు. నా చివరి శ్వాస వరకు వదులుకోను. క్రికెట్ నాకు, ఎలా పడిపోతామో చెప్పింది. ఎలా మళ్లీ లేచి, దుమ్ము దులుపుకొని ముందుకు సాగాలో చూపించింది.
– యువరాజ్ సింగ్, క్రికెటర్

ఇవి చాలు!

స్థానికంగా, కాలానుగుణంగా దొరికే పండ్లు, కూరగాయలు తినండి. క్రమబద్ధంగా వ్యాయామం చేయటం, సమయానికి నిద్ర పోవటం మర్చిపోకండి. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడకుండా ఉండకండి. ఇంతకు మించి ఆరోగ్యానికి ఏం అక్కర్లేదు!
– రుజుతా దివేకర్, ఫుడ్ స్పెషలిస్ట్

ఆశాదీపం

మనం చేస్తున్న పనిలోని ఆటుపోట్లు మన శక్తికి పరీక్ష పెట్టేందుకు వచ్చే అవకాశాలు! ధైర్యంగా మనం ఆ పరీక్షకు సిద్ధం అవ్వాలి. సొరంగం ఎంత దూరంగా ఉన్నప్పటికీ చివర వెలుగు ఉంటుంది. ఆ చివరి వరకూ మనం మన ప్రయత్నాన్ని కొనసాగిస్తూనే ఉండాలి.
– నంబి నారాయణన్, ఏరోస్పేస్ సైంటిస్ట్

సంక్షోభంలో నేపాల్ పార్టీలు

విశ్లేషణ

టంకశాల అశోక్

జెన్–జీ అనూహ్యమైన తిరుగుబాటు ఉధృతితో నేపాల్ రాజకీయ పార్టీలు అన్నీ సంక్షోభంలో చిక్కుకున్నాయంటే అతిశయోక్తి కాదు. పార్టీల నాయకత్వం, సిద్ధాంతాలు, జెన్–జీ రేకెత్తించిన ప్రశ్నలు, వారంటే ఇంకా కొనసాగుతున్న భయం – ఇట్లా అనేక విషయాలు ఒక్కుమ్మడిగా తుఫాను వలె కమ్ముకు రావటంతో పార్టీ అగ్రస్థాయి నాయకత్వాలు, ద్వితీయ శ్రేణి నాయకుల నుంచి సాధారణ కార్యకర్తల వరకు ఏమి చేయాలనే స్పష్టత లేక ఉక్కిరిబిక్కిరవుతున్నారు. జెన్–జీ ఆందోళన సెప్టెంబర్ ఆరంభంలో జరిగి, మార్చిలో పార్లమెంటు ఎన్నికలకు మరో మూడు నెలలే మిగిలి ఉండగా ఇదీ పరిస్థితి.

ఒక్కో పార్టీ... ఒక్కో సమస్య

అన్నింటికన్న పెద్దది అయిన నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా తొలగిపోవాలంటూ జాతీయ కౌన్సిల్ సభ్యులలో 54 శాతం మంది నోటీసు ఇచ్చారు. ప్రధాన కార్యదర్శి గగన్ థాపా అధ్యక్ష పదవికి నామినేషన్ వేస్తూ, దేవుబా తప్పుకోనట్లయితే పార్టీని చీల్చగలమని హెచ్చరించారు. రెండవ పెద్దది అయిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూనిఫైడ్ ఎంఎల్) అధ్యక్షుడు, ఉద్యమ కారణంగా పదవీభ్రష్టుడైన ప్రధానమంత్రి కె.పి. ఓలీ రాజీనామా చేయాలని పట్టుబడుతున్న అసమ్మతి వర్గం, పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి తీరాలని ఒత్తిడి చేసి ఒప్పించింది. మూడవ పెద్దది అయిన మావోయిస్ట్ సెంటర్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ప్రధాని పుష్పకమల్ దహాల్ ఉరఫ్ ప్రచండ, తనంతట తానే రాజీనామా చేసి, పార్టీని సైతం రద్దుపరచి, కొన్ని ఇతర వామ పక్షాలతో ఐక్యమై, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్‌ను ప్రారంభించారు. దానికి ఆయన సమన్వయకర్త మాత్రమే!

ఆ తర్వాతది అయిన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్‌పీ) అధ్యక్షుడు, ప్రచండ ప్రభుత్వంలో హోంమంత్రిగా ఉండిన రాబీ లమీ ఛానే, ఒక కుంభకోణం కేసులో కోర్టు ఆదేశాలపై అరెస్టయి ఇటీవలే జైలుకు వెళ్లారు. తన పార్టీ స్తబ్ధతలో ఉంది. ప్రచండ తర్వాతి స్థానంలో ఉండి ప్రధానిగా కూడా పనిచేసి, తర్వాత నయాశక్తి పార్టీ ప్రారంభించిన జెఎన్‌యూ (ఢిల్లీ) పూర్వ విద్యార్థి, రాచరికం పతనం తర్వాత ప్రజాస్వామిక రాజ్యాంగ రచనకు ఆధ్వర్యం వహించిన డా॥ బాబూరాం భట్టరాయ్, తమ పార్టీని రద్దు చేసి, మరికొందరితో కలిసి ప్రగతిశీల్ లోక్ తాంత్రిక్ పార్టీని నెలకొల్పారు. దానికి ఆయన 'పార్టీ పేట్రన్' మాత్రమే! రాచరికం తిరిగి రావాలి, లేదా కానిస్టిట్యూషనల్ మోనార్కీ కావాలనే హిందూవాద రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ (ఆర్‌పీపీ)లో నాయకత్వ సమస్యలైతే తలెత్తలేదుగానీ, జెన్–జీ ఉద్యమ కారణంగా తెలిసీ తెలియని సవాళ్లు ఏవి ఎదురు కాగలవోనన్న అయోమయం వారిని ఆవరించింది.

◆ జెన్–జీ ఉద్యమం తర్వాత, నేపాల్ ప్రజల వైపు నుంచి చూసినపుడు, ఇటీవల ఒక ఒపీనియన్ పోల్‌లో ఏ ఒక్క నేతకూ 10 శాతానికి మించి ఓట్లు రాలేదు. అందుకే మార్చిలో జరిగే ఎన్నికలలో ఏమయేదీ అర్థం కాకుండా ఉంది.

జెన్–జీ నేర్పిన పాఠాలేమిటి?

ఇదంతా నాయకత్వాలు, పార్టీ నిర్మాణాల పరిస్థితి కాగా, ఎన్నికల సమయానికి మరిన్ని పార్టీలు, లేదా ఇప్పటికే గల పార్టీలలో మరిన్ని చీలికలు, పునరేకీకరణలు, ఐక్య సంఘటనల ఆవిర్భావం జరిగినా ఆశ్చర్యపడనక్కర లేదు. వాస్తవానికి ఎన్నికలలో పోటీ చేయదలచుకునే పార్టీల రిజిస్ట్రేషన్ తొలి గడువు ముగిసినప్పటికీ, ఎన్నికల కమిషన్ ఆ గడువును పొడిగిస్తున్నది. ఇందుకు సంబంధించి ముఖ్యమైన విషయం, జెన్–జీ గ్రూపులు కొన్నికొన్ని కలిసి ఇప్పటికే మూడు పార్టీలను ప్రారంభించాయి. మరి రెండింటి కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. జెన్–జీలంతా కలిసి ఒకే పార్టీగా ఏర్పడక పోవటం పట్ల ప్రజలలో తగినంత నిరాశ కనిపిస్తున్నది.

ఆందోళన నేపథ్యాన్ని బట్టి చూసినప్పుడు అన్నింటికన్న ముఖ్యమైన విషయాలు కొన్నున్నాయి. యువతరం ఆగ్రహం, ఆందోళన రాజకీయ పార్టీలకు ఇచ్చిన షాక్ ఎంత తీవ్రమైనది? దానినిబట్టి వారు తమ సిద్ధాంతాలు, విధానాలు, వ్యక్తిగత వ్యవహారణలలోని లోపాలను చిత్తశుద్ధితో గుర్తించి సమీక్షించుకున్నారా? లేక కొంత కాలానికి అంతా సమసిపోయి పాత పద్ధతులలో వ్యవహారాలు సాగించవచ్చుననుకుంటున్నారా? ఇటువంటి ప్రశ్నలు తటస్థులైన పరిశీలకులకు తోచటం అట్లుంచి, నేపాల్ సామాజికుల నుంచి కూడా విన్న నేను, వివిధ పార్టీల నాయకులను కలిసినపుడు, ప్రశ్నలు వేసి వారి ఆలోచనలను గ్రహించేందుకు ప్రయత్నించాను.

వారి సమాధానాలను బట్టి, మిశ్రమాభిప్రాయాలు కలిగాయి. వాస్తవానికి యువతరం లేవనెత్తిన విషయాల తీవ్రత, రెండు రోజుల పాటు అగ్నిపర్వతం వలె బద్దలైన నిరసనల తీవ్రతలను బట్టి పార్టీలలో మిశ్రమాభిప్రాయాలకు ఆస్కారం ఉండకూడదు. కానీ, కనిపించిందేమిటి? కొందరు నిజంగానే తమ వైఫల్యాలను గుర్తించారు. మావోయిస్టుల సాయుధ ఉద్యమం ఫలితంగా రాచరిక వ్యవస్థ 2008లో రద్దయి, పూర్తి స్థాయిలో ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, కొత్త రాజ్యాంగం ఉనికిలోకి వచ్చినప్పటి నుంచి గత 17 సంవత్సరాలుగా పరిపాలనలు సవ్యంగా సాగి ఉంటే, ఈ రోజున జెన్–జీకి గానీ, ప్రజలకు గానీ ఇంతటి అసంతృప్తికి అవకాశం ఉండేది కాదని ఈ వర్గం అరమరికలు లేకుండా అంగీకరించింది. అవినీతి పోవటం, సమర్థమైన పారదర్శక పాలన, సామాజిక న్యాయంతో కూడిన వేగవంతమైన అభివృద్ధి అనే మూడు తప్పనిసరి అనీ, అది జరగాలన్నదే జెన్–జీ తమకు నేర్పిన పాఠమనీ ఈ వర్గం అభిప్రాయపడుతున్నది. వేర్వేరు పార్టీలకు చెందిన వేర్వేరు నాయకుల మాటలు వేరైనా, వారి నుంచి సారాంశం ఇదే!

అదే మొండి ధోరణి

ఇందుకు భిన్నమైన పరిస్థితి కూడా మరొకవైపు గమనించాను. వారు, 2008 నుంచి అభివృద్ధి తగినంత చేశామని లెక్కలు చెప్తున్నారు. ఆ లెక్కలు నిజమే అయినా సమస్య ఏమంటే, 2008 తర్వాత ప్రజల ఆకాంక్షలకు, చదువులూ, నైపుణ్యాలూ గణనీయంగా పెరుగుతున్న యువతరం అవసరాలకు, నిజాయితీగా పరిపాలిస్తే సాధించగలిగిన వాటికి పొంతన కుదరటం లేదు. ఇది చాలదన్నట్లు మావోయిస్టులు, ఇతర కమ్యూనిస్టులు సహా అన్ని పార్టీల విచ్చలవిడి అవినీతి! ఈ రెండవ వర్గం ప్రచారం, జెన్–జీ ఆందోళన వెనుక విదేశీ ఎన్జీఓలు ఉన్నాయని! తమకు గల పార్టీ యంత్రాంగం, డబ్బు బలంతో తిరిగి అధికారానికి రాగలమన్నది వీరి నమ్మకం. ఆందోళనల వల్ల అధికారం కోల్పోయిన మాజీ ప్రధాని ఓలీ ఈ ధోరణికి ప్రతినిధి కావటం విశేషం. ఆయన నేర రికార్డు గల వ్యక్తి ఆధ్వర్యాన ప్రైవేట్ సైన్యం ఒకటి తయారు చేసి పెట్టుకున్నారు.

ప్రజల వైపు నుంచి చూసినపుడు, ఇటీవల జరిగిన ఒక ఒపీనియన్ పోల్‌లో ఏ ఒక్క నాయకునికీ 10 శాతానికి మించిన ఓట్లు రాలేదు. మార్చి ఎన్నికలలో ఏమయేదీ ఎవరికీ అర్థం కాకుండా ఉంది. 2008 నుంచి 17 సంవత్సరాలలో 14 ప్రభుత్వాలు మారిన తీవ్ర అస్థిరతల రికార్డు ఇప్పటికే ఉండగా, రాగల కాలంలో ఏమి జరగవచ్చునో ఊహించటం కూడా కష్టమే.

వ్యాసకర్త సీనియర్ సంపాదకుడు

ఆ ఆవిష్కరణ ఓ అనూహ్య విప్లవం

టైమ్ మిషన్

అది 1900 సంవత్సరం డిసెంబర్ 14. బెర్లిన్‌లో 'జర్మన్ ఫిజికల్ సొసైటీ' సమావేశంలో, వినమ్రంగా నిలబడి ఓ భౌతిక శాస్త్రవేత్త చిన్నపాటి పరిశోధనా పత్రాన్ని చదివాడు. అప్పటి ప్రపంచం పెద్దగా దాన్ని పట్టించుకోలేదు. కానీ 18 ఏళ్లు గడిచిన తర్వాత అతడిని నోబెల్ బహుమతి వరించింది. అతడి పేరు మాక్స్‌ప్లాంక్. 'బ్లాక్‌బాడీ రేడియేషన్' స్పెక్ట్రమ్‌ను వివరించడానికి ఎనర్జీ (శక్తి) క్వాంటాలుగా (చిన్న చిన్న ప్యాకెట్లుగా) విడిపోయి వెలువడుతుందని అతను ప్రతిపాదించాడు. ఇదే 'క్వాంటం సిద్ధాంతం' ఆరంభం. ప్లాంక్ దీన్ని 'ఎనర్జీ క్వాంటా' అని పిలిచాడు. దీని కోసం అతను ఒక కొత్త కాన్‌స్టంట్‌ను పరిచయం చేశాడు. అదే ప్లాంక్ కాన్‌స్టంట్ ($h=6.626\times10^{-34}$ జూల్–సెకన్లు). ఆ ఆవిష్కరణకు 1918లో భౌతికశాస్త్ర నోబెల్ బహుమతి లభించింది.

ప్లాంక్ మ్యూనిచ్, బెర్లిన్ యూనివర్సిటీల్లో చదివాడు. థెర్మోడైనమిక్స్ (ఉష్ణ శక్తి నియమాలు)పై పరిశోధనలు చేశాడు. 1890ల చివర్లో బ్లాక్‌బాడీ రేడియేషన్ సమస్య అతణ్ణి ఆకర్షించింది. క్లాసికల్ ఫిజిక్స్ ప్రకారం హై ఫ్రీక్వెన్సీ (అల్ట్రావయొలెట్) రేడియేషన్ అనంతంగా పెరిగిపోవాలి – దీన్ని 'అల్ట్రావయొలెట్ కెటాస్ట్రోఫీ' అన్నారు. కానీ ప్రయోగాలు ఇందుకు భిన్నంగా చూపించాయి. వీన్ లా, రేలీ–జీన్స్ లా పాక్షికంగానే సరిపోయాయి. ఈ స్థితిలో ప్లాంక్ ఈ సమస్యను పరిష్కరించాడు. ఎనర్జీ నిరంతరంగా కాకుండా డిస్‌క్రీట్ ప్యాకెట్లుగా (క్వాంటా) వెలువడుతుందని అనుకున్నాడు. E = h (ఎనర్జీ = ప్లాంక్ కాన్‌స్టంట్ × ఫ్రీక్వెన్సీ) అనే సూత్రం ఇచ్చాడు. అయితే ప్లాంక్ స్వయంగా ఈ ఆవిష్కరణను పూర్తిగా నమ్మలేదు. అతను దీన్ని కేవలం ఒక ఫార్మల్ అసంప్షన్ (మ్యాథమాటికల్ ట్రిక్) అని అనుకున్నాడు. క్లాసికల్ ఫిజిక్స్‌లోకి దీన్ని తిరిగి ఇమిడ్చాలని సంవత్సరాలు ప్రయత్నించాడు. తన సొంత 'బిడ్డ' అయిన క్వాంటం సిద్ధాంతాన్ని తాత్కాలికంగానే భావించాడు. ఐన్‌స్టీన్ 1905లో ఫోటోఎలెక్ట్రిక్ ఎఫెక్ట్‌ను వివరించడానికి లైట్ క్వాంటాను (ఫోటాన్) ఉపయోగించినప్పుడు కూడా ప్లాంక్ అంగీకరించలేదు. బోర్, హైజెన్‌బర్గ్ లాంటి వారు క్వాంటం మెకానిక్స్‌ను అభివృద్ధి చేసినా, ప్లాంక్ దాని ఇండిటర్మినిస్టిక్ (అనిశ్చిత) స్వభావాన్ని ఎప్పుడూ పూర్తిగా అంగీకరించలేదు. అతను క్లాసికల్ డిటర్మినిజం (నిశ్చితత్వం)ను ఇష్టపడ్డాడు. ఇది ప్లాంక్‌ను 'రిలక్టంట్ రెవల్యూషనరీ' (ఇష్టంలేని విప్లవకారుడు)గా చిత్రీకరించింది. క్వాంటం సిద్ధాంతం ఆరంభం ప్లాంక్ వద్దే అయినా, దాని నిజమైన అర్థాన్ని గుర్తించింది ఐన్‌స్టీన్, బోర్ లాంటి వారు. ఇప్పుడు ఆధునిక ప్రపంచం దీనిపైనే ఆధారపడి ఉంది.



మాక్స్ ప్లాంక్

మన స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, టీవీలు – ఇవన్నీ ట్రాన్సిస్టర్లపై ఆధారపడి ఉంటాయి. ట్రాన్సిస్టర్ పనితీరు సెమీకండక్టర్లలో ఎలక్ట్రాన్ల బ్యాండ్ స్ట్రక్చర్‌పై ఆధారపడి ఉంటుంది. ఇది క్వాంటం మెకానిక్స్‌లోని 'ఎనర్జీ లెవల్స్ క్వాంటైజ్డ్' అనే భావన నుంచి వచ్చింది. సిలికాన్ చిప్స్‌లో బిలియన్ల కొద్దీ ట్రాన్సిస్టర్లు ఉంటాయి. క్వాంటం టన్నెలింగ్ (ఎలక్ట్రాన్లు బ్యారియర్లు దాటడం) లేకుండా ఫ్లాష్ మెమరీ (పెన్ డ్రైవ్‌లు) పనిచేయవు. లేజర్ లైట్ స్టిమ్యులేటెడ్ ఎమిషన్ ప్రాసెస్‌పై ఆధారపడి ఉంటుంది. ఇది ఐన్‌స్టీన్ క్వాంటం థియరీ నుంచి వచ్చింది. లేజర్లు ఇప్పుడు సీడీ/డీవీడీ ప్లేయర్లు, ఫైబర్ ఆప్టిక్ ఇంటర్నెట్, సర్జరీలు, బార్‌కోడ్ స్కానర్లలో ఉపయోగపడుతున్నాయి. మన హై–స్పీడ్ ఇంటర్నెట్ పనిచేసేది లేజర్ లైట్‌తోనే. ఎమ్ఆర్ఐ (మాగ్నెటిక్ రిజొనెన్స్ ఇమేజింగ్) స్కానర్లు, క్యాన్సర్ డయాగ్నసిస్, బ్రెయిన్ స్కాన్‌లు ఈ సిద్ధాంతంపైనే ఆధారపడి ఉన్నాయి.

మన మొబైల్‌లలోని జీపీఎస్‌లు, అటామిక్ క్లాక్‌లు, సౌర విద్యుత్ ప్యానెల్స్ వంటివన్నీ మనం వాడుతున్నామంటే క్వాంటం థియరీనే కారణం. ప్లాంక్ ఆవిష్కరణ లేకుండా మన డిజిటల్ యుగం లేదు. భవిష్యత్తులో క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం క్రిప్టోగ్రఫీ లాంటివి మరింత మార్పులు తెస్తాయి. యోజనాల దూరాన్ని అధిగమించడానికి ఒక చిన్న అడుగు నాంది అవుతుందనడానికి ప్లాంక్ ప్రాథమిక ప్రతిపాదన అద్భుత ఉదాహరణ. ◆

అసాధారణ రచయిత

ఇన్ బాక్స్

''కళ కయినా కవిత కయినా పెద్ద ఆర్భాటమూ, ఆడంబరమూ, ప్రదర్శనా అవసరం లేదు; ప్రచారమూ అవసరం లేదు. నిజానికి అద్దమూ అవే, కాంతీ అవే, బింబమూ అవే, ప్రతిబింబమూ అవే.'' సరిగ్గా ఈ మాటలకు అర్థం చెబుతూ ఆ భావాల్ని ప్రతిబింబిస్తూ వినోద్ కుమార్ శుక్లా రచనలు సాగుతాయి.ఆయన ప్రసిద్ధ హిందీ కవి, నవలాకారుడు. అంతేకాదు ఆయన చిన్న కథలూ రాశారు. 'మ్యాజిక్ రియలిజం'కు సమీపంలో ఉండే ఆయన ప్రత్యేకమైన సృజనాత్మక శైలి దేశవ్యాప్తంగా విశేష ప్రశంసల్ని పొందింది. 1937 జనవరి 1న ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్‌లో జన్మించిన శుక్లాది సామాన్యమైన జీవితం. ఆయన రచనలు ఆధునిక హిందీ సాహిత్యంలో ఒక కొత్త దృక్కోణాన్ని పరిచయం చేశాయి.

వినోద్ కుమార్ శుక్లా

తొలి కవితా సంకలనం 'లగ్భగ్ జై హింద్' 1971లో ప్రచురితమైంది. ఇది మనిషి సాధారణ జీవన సౌందర్యాన్ని కష్టాలను ప్రతిబింబిస్తుంది. ఆయన రాసిన ప్రసిద్ధ నవలల్లో 'నౌకర్ కీ కమీజ్' ను సుప్రసిద్ధ దర్శకుడు మణికౌల్ సినిమాగా రూపొందించాడు. మరొక అద్భుతమైన రచన 'దివార్ మే ఏక్ ఖిడ్కీ రహతి థీ' (గోడలో ఒక కిటికీ ఉండేది) 1999లో సాహిత్య అకాడమీ అవార్డును అందుకుంది. ఆయన 2024లో ప్రతిష్ఠాత్మకమైన 'జ్ఞానపీఠ్' అవార్డును పొందారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఆ గౌరవాన్ని పొందిన మొదటి రచయితగా నిలిచారు.

వినోద్ కుమార్ శుక్లా ఆధునిక హిందీ కవిత్వంలో ఒక అనన్యమైన స్వరం. ఆయన కవితలలో మన దైనందిన జీవితం ఒక అంతర్గత ప్రపంచంగా మారిపోతుంది. మొత్తంగా అనేక సాధారణ విషయాలను ఒక తాత్విక వెలుగులో చూపడంలోనే ఆయన ప్రత్యేకత ఉంది. ప్రపంచంలోని అనేకమంది 'మినిమలిస్టు' కవుల రచనలకు ఆయన రచనా ధోరణి దగ్గరగా ఉన్నా, ఆయన కవిత్వం మొత్తంగా భారతీయ మట్టివాసనతోనే కూడి ఉంటుంది. ఆయన శైలి వ్యక్తీకరణ సింపుల్‌గా ఉండి అనేక ప్రశ్నల్ని సంధిస్తుంది. జీవరాశులన్నీ కేవలం ఊపిరి ఉన్న ప్రాణులు మాత్రమే కాదు. వాట న్నింటికీ తమదయిన గౌరవం, హృదయం, జ్ఞాపకం ఉంటాయని ఆయన కవిత్వంలో చెబుతారు. ఇది ఒక రకంగా ఆధునిక 'ఎకో–పొయెటిక్స్'కు ఎంతో ముందుగా రూపకల్పన చేసిన దృష్టికోణం.

''నేను జీవితంలో ఎంతో చూశాను, ఎంతో విన్నాను, ఎంతో అనుభవించాను కానీ కేవలం కొంచెమే రాయగలిగాను. నేను ఇంకా ఎంతో రాయాల్సి ఉందని, ఇంకా చాలా మిగిలి ఉందని అనిపిస్తోంది'' అంటారు శుక్లా.

– వారాల ఆనంద్ । కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కార గ్రహీత
(ఈ నెల 14న 'ఆటా' నిర్వహణలో హైదరాబాద్‌లో వినోద్ కుమార్ శుక్లాపై సదస్సు)

యూఎస్ వెళ్లే బియ్యం తక్కువే!

డేటా పాయింట్

మనదేశం నుంచి ఎగుమతయ్యే బియ్యంపై సుంకాలు విధించాలని అమెరికా అధ్యక్షుడు యోచిస్తున్నారు. నిజానికి మన బియ్యం ఎగుమతుల్లో అమెరికా వాటా చాలా తక్కువ.



కవి అంటే...

జ్యోతిర్మయం

ప్రస్తుత కాలంలో 'కవి' అంటే పద్యాలూ, పాటలూ వ్రాసేవాడు అనే అర్థంలోనే ఎక్కువ వాడుక. కానీ, 'కవి' అనే మాటకు చాలా అర్థాలున్నాయి. ఉదాహరణకు, వేదంలో గణపతిని **'కవిం కవీనామ్...'** అని స్తుతించటం కనిపిస్తుంది. ఇక్కడ కవి అనే పదానికి జ్ఞాని అని అర్థం. **'కవీనాం కవిః'** అంటే జ్ఞానులలో జ్ఞాని. భగవద్గీత ఎనిమిదో అధ్యాయం, పరమ పురుషుడైన పరమాత్మను, **'కవిం, పురాణం, అనుశాసితారం...'** అని అభివర్ణిస్తుంది. ఇక్కడ ప్రయోగించిన 'కవి' పదానికి సర్వజ్ఞుడు, క్రాంతదర్శీ అని శంకరభాష్యం వివరణనిస్తుంది. 'క్రాంత దర్శీ' అంటే భూత, భవిష్యత్తులను దర్శించగల త్రికాలజ్ఞుడు.

భగవద్గీతలోనే, శ్రీకృష్ణపరమాత్మ తన శ్రేష్ఠత్వాన్నీ, విభూతులనూ వర్ణించే విభూతియోగంలో, 'కవులలో నేను ఉశనా కవిని – **కవీనాం ఉశనాకవిః**' – అని ప్రకటిస్తాడు. ఉశనాకవి అంటే రాక్షస గురువూ, భృగు పుత్రుడూ అయిన శుక్రాచార్యుడు. ఆయన కావ్యాలు రాసిన 'కవి' కాదు. ఆయన గొప్ప లోకజ్ఞుడు, సకల శాస్త్రవేత్త, మహామేధావి. ఆ అర్థంలో ఆయన అతి శ్రేష్ఠుడైన కవి. భాగవతం ప్రప్రథమ శ్లోకంలోనే **తేనే బ్రహ్మ హృదా యః ఆదికవయే.** – ఎవరయితే వేద విజ్ఞానమును మోదంతో 'ఆది కవి'కి స్ఫురింపజేశాడో – అంటూ పరతత్త్వాన్ని ధ్యానిస్తుంది. ఇక్కడ ఆదికవి మహా మేధావులలో ఆద్యుడూ, విశ్వ సృష్టికర్తా అయిన చతుర్ముఖ బ్రహ్మ.

పూర్వకాలంలో సమాజం సత్కవులకు అపారమైన గౌరవాన్ని ఇచ్చేది. నలుగురూ మెచ్చిన కావ్యాలూ, గీతలూ, ప్రబంధాలూ అందంగా రచించిన వారందరినీ కవులుగా (మహా మేధావులుగా) గుర్తించేది. ఆ అర్థంలో ఆదికవి వాల్మీకి మహర్షి. అనంతర కవులలో మహా'కవి' కాళిదాసు అగ్రగణ్యుడు. తెనాలి రామకృష్ణుడు మాత్రం 'అల్లసాని పెద్దన లాంటి వారినీ, నాలాంటి వారినీ కవులనాలి. అంతేగానీ, రచనలు చేసే వారందరికీ 'కవి' అని పేరు తగిలించినంత మాత్రాన కవులయిపోరు. **'కవి యను నామమ్ము నీటి కాకికి లేదే?'** అన్నాడు. నిజమే, ఉంది. కవి అనే పదానికి 'నీటి కాకి' అని కూడా అర్థం ఉంది.

– ఎం. మారుతి శాస్త్రి

క్లుప్తంగా...

ధర్మవరంలో వాజ్‌పేయి విగ్రహం

ఆవిష్కరించిన మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్

ధర్మవరం: శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలోని కాలేజీ సర్కిల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ గురువారం ఆవిష్కరించారు. వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం స్థానిక క్రీడా మైదానంలో సంస్కృతి సేవా సమితి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు 1,098 సైకిళ్లను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిని దూషించిన ముగ్గురు అరెస్టు

దొడ్డబళ్లాపురం: ప్రధాని మోదీని అసభ్య పదజాలంతో నిందించిన ముగ్గురిని కర్ణాటకలోని కొడగు జిల్లా మడికెరి నగర పోలీసులు గురువారం అరెస్టు చేశారు. స్థానిక మసాలా దినుసుల అంగడిలో కూర్చున్న ముగ్గురు యువకులు మోదీని ఇటీవల తీవ్ర పదజాలంతో దుర్భాషలాడారు. కొందరు ఇది వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. వీడియో వైరల్ కావడంతో స్థానిక బీజేపీ నాయకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ఫామద్, బాసిల్, సమీర్‌ను అరెస్టు చేశారు.

'సాక్షి' సీనియర్ సబ్ ఎడిటర్ షావలి ఆకస్మిక మృతి

షావలి (ఫైల్)

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): సాక్షి దినపత్రిక రాజమహేంద్రవరం ఎడిషన్‌లో సీనియర్ సబ్ ఎడిటర్‌గా పని చేస్తున్న సయ్యద్ షావలి (50) ఆకస్మికంగా మృతిచెందారు. 3 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన స్థానికంగా ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం అర్ధరాత్రి హఠాత్తుగా గుండెపోటు వచ్చి మృతిచెందారు. షావలికి భార్య ఫిరోజ్‌బాను ఉన్నారు. ఆయన భౌతికకాయం వద్ద సాక్షి సిబ్బంది, పలువురు పాత్రికేయులు నివాళులర్పించారు. షావలి అంత్యక్రియలను కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం నిర్వహించారు.

మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్‌రెడ్డి మృతి

గిద్దలూరు రూరల్: ప్రకాశం జిల్లా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్‌రెడ్డి (89) అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. అనారోగ్యం వల్ల చికిత్స కోసం ఆయన కొంతకాలంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. రాంభూపాల్‌రెడ్డి 1987 నుంచి 1992 వరకు గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల ఎంపీపీగా పనిచేశారు. అనంతరం 1994లో గిద్దలూరు ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఉన్నారు. హైదరాబాద్‌లో రాంభూపాల్‌రెడ్డి భౌతికకాయం వద్ద నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. అభిమానుల సందర్శనార్థం రాంభూపాల్‌రెడ్డి పార్థివదేహాన్ని గురువారం రాత్రి గిద్దలూరులోని ఆయన నివాసానికి తరలించి, శుక్రవారం స్వగ్రామం రాచర్ల మండలం అనుమలవీడు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

సంతకం పెట్టకపోతే నీ బిల్డింగ్ కూలుస్తాం

బాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో చేపడుతున్న పనులు(ఫైల్)

మున్సిపల్ చైర్మన్‌కు మాజీమంత్రి బెదిరింపులు

దాతలు చేసిన పనులకూ బిల్లులు ఇవ్వాలంట

అక్రమ బిల్లుల కోసం తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 'పల్లె' రుబాబు

పుట్టపర్తి టౌన్: 'ఇప్పుడు అధికారం మా చేతుల్లో ఉంది. ఆ బిల్లులపై సంతకం పెట్టు. లేదంటే నీ బిల్డింగ్ కూలుస్తాం.. చెత్త ఎత్తనివ్వం. తాగునీరు కట్ చేస్తాం'.. ఇవీ టీడీపీ నేత, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతికి ఫోన్‌లో చేసిన బెదిరింపులు. అక్రమ బిల్లులపై సంతకాలు పెట్టాలంటూ పల్లె తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు తేవడం ప్రస్తుతం జిల్లా కేంద్రంలో హాట్ టాపిక్‌గా మారింది. వివరాలివీ.. ఇటీవల పుట్టపర్తిలో శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చొరవతో ఘనంగా జరిగాయి. ఇందుకోసం ప్రభుత్వం కొంతమేర నిధులు మంజూరు చేసినా ఇప్పటికీ అవి విడుదల కాలేదు. దాతలు, మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి నిధులు ఖర్చుచేసి భక్తులకు సౌకర్యాలను కల్పించాలని మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేశారు. ఈ మేరకు పుట్టపర్తి పట్టణ పరిసరాలు, చిత్రావతి నదీ పరీవాహక ప్రాంతంలో 11 చోట్ల రూ.4 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. అందులో కొన్ని పూర్తిచేశారు. మరికొన్ని పనులు సగంలోనే ఆగాయి. అయితే, ఈ పనులకు సంబంధించి అక్రమంగా బిల్లులు చేసుకోవడానికి టీడీపీ నాయకులు, కాంట్రాక్టర్లు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా తాత్కాలిక మరుగుదొడ్లకు రూ.80 లక్షలతో పాటు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే కాంట్రాక్టర్లు, దాతల సహకారంతో నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్ పనులకు బిల్లులు చేసుకోవాలని నిర్ణయించుకుని.. వైఎస్సార్‌సీపీకి చెందిన మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతిని సంప్రదించారు. ఇందుకు ఆయన ససేమిరా అన్నారు. పనులు పరిశీలించి సక్రమంగా, నాణ్యతగా ఉంటేనే బిల్లులపై సంతకాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకులు మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన మున్సిపల్ చైర్మన్‌కు ఫోన్‌చేసి బెదిరింపులకు దిగారు. అధికారులు కూడా పల్లెకే వత్తాసు పలుకుతుండడం గమనార్హం.

తాటాకు చప్పుళ్లకు భయపడం

అక్రమంగా బిల్లులు చేయాలని మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి ఫోన్ ద్వారా ఒత్తిడి తెస్తున్నారు. నేను ససేమిరా అనడంతో బెదిరింపులకు దిగుతున్నారు. అలాంటి బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేదిలేదు. సక్రమంగా ఉంటేనే బిల్లులపై సంతకాలు పెట్టి కౌన్సిల్లో పాస్ చేస్తాం. టీడీపీ నేతల బెదిరింపులకు భయపడి ప్రజల సొమ్మును దుర్వినియోగం కానివ్వం.

– తుంగా ఓబుళపతి, మునిసిపల్ చైర్మన్, పుట్టపర్తి

గతంలో ఇలాంటి సంస్కృతి లేదు

మేం అధికారంలో ఉన్న ఐదేళ్లూ బాబా జయంత్యుత్సవాల సందర్భంగా పలు పనులను పారదర్శకంగా చేపట్టాం. ఎక్కడా ప్రజల సొమ్ము దుర్వినియోగం కాలేదు. ఇప్పుడు అక్రమ బిల్లులను మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రోత్సహిస్తున్నారు. తాత్కాలిక మరుగుదొడ్లకు రూ.80 లక్షల బిల్లులు చేయమనడం.. దాతలు ఏర్పాటుచేసిన వాటికి కూడా బిల్లులు చేయమని చైర్మన్‌పై ఒత్తిడి చేయడం సమంజసం కాదు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయాలిగానీ ఇలాంటి అక్రమాలు చేయడమేంటి?

– దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, పుట్టపర్తి

అప్పన్న ముమ్మాటికీ వేమిరెడ్డి ఉద్యోగే

రెండేళ్లుగా ఎంపీ కంపెనీ వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి జీతం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్

ఏ సంబంధం లేకుండానే వేతనం ఇస్తున్నారా?

సాక్షి, అమరావతి: టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి రెండేళ్లుగా టీటీడీ కల్తీ నెయ్యి కేసు నిందితుడు చినఅప్పన్న ఖాతాలో రూ.25 వేల చొప్పున జమచేసి, ఇప్పుడు అప్పన్నతో సంబంధమేలేదని ఎంపీ చెప్పడం విడ్డూరంగా ఉందని, ఏ సంబంధం లేకపోతే ఇంతకాలం డబ్బులిస్తారా అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి ప్రశ్నించారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2023 మార్చి నుంచి 2025 మార్చి వరకూ, ప్రతినెలా ఒకటి లేదా రెండు తేదీల్లో ఠంచన్‌గా ఎంపీ వేమిరెడ్డి మైనింగ్ కంపెనీ నుంచి నెఫ్ట్ ద్వారా నగదు బదిలీ చేయడంపై టీడీపీ నేతలు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్ప డంతోనే సాయం చేశానని చెబుతున్న వేమిరెడ్డి, పార్టీ మారి టీడీపీ నుంచి దంపతులిద్దరూ ఎంపీ, ఎమ్మెల్యేలుగా గెలిచిన ఏడాదిన్నర వరకూ ప్రతినెలా సాయం చేస్తారా అని ప్రశ్నించారు.

జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే..

''జగన్ ప్రెస్‌మీట్‌లో లేవనెత్తిన ఏ ఒక్క అంశానికీ టీడీపీ నేతలు నుంచి సమాధానంలేదు. ఎందుకంటే ఆయన ప్రతి విషయమూ స్పష్టమైన ఆధారాలతో మాట్లాడారు కాబట్టి అప్పన్న అనే వ్యక్తి వైవీ సుబ్బారెడ్డి పీఏ కాదని, అతడు ఎంపీ వేమిరెడ్డి పీఏ అని జగన్ చెప్పిన విషయాన్ని మాత్రమే తీసుకుని ఆ ఎంపీతో మాట్లాడించారు. సుబ్బారెడ్డి చెప్పడంవల్లే అప్పన్నకి ఆర్థికసాయం చేశానని వీపీఆర్ చెప్పుకొచ్చారు. ఒకవేళ అదే నిజమైతే.. ఆ చేసే సహాయం ఒకేసారి కాకుండా, ప్రతినెలా రూ.25 వేల చొప్పున బదిలీ చేస్తారా? (అంటూ అప్పన్న బ్యాంక్ ఖాతా స్టేట్‌మెంట్ మీడియాకు చూపారు). ఏది మాట్లాడిన తమ అనుకూల మీడియా ప్రచారం చేస్తుంది కాబట్టి.. ప్రజలు నమ్ముతారని భావించి, ఇలా ఇష్టానుసారం అబద్ధాలు చెప్పడం ధర్మమా?'' అని శివశంకర్ ప్రశ్నించారు.

వైఎస్సార్‌సీపీ మీద బురద జల్లే కుట్ర..

''రాష్ట్రంలో ఎక్కడ, ఏం జరిగినా, ఎవరు నేరం చేసినా.. దాన్ని వైఎస్సార్‌సీపీకి అంటగట్టి పబ్బం గడుపుకోవాలనుకోవడం సిగ్గుచేటు. చంద్రబాబు ఆటలు సాగడంలేదు కాబట్టే.. తమ పార్టీపైనా, తమ నేతల మీద దుష్ప్రచారం చేస్తున్నారు'' అని పుత్తా శివశంకర్‌రెడ్డి విమర్శించారు.

జి.మాడుగుల @ 3.2 డిగ్రీలు

పాడేరులో దట్టంగా కురుస్తున్న పొగమంచు

అల్లూరి జిల్లా గజగజ

పలు గ్రామాల్లో మంచువర్షం

డుంబ్రిగుడ, అరకువ్యాలీ, ముంచంగిపుట్టులో తీవ్రంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

సాక్షి, పాడేరు/చింతపల్లి/జి.మాడుగుల: అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో రోజురోజుకూ కనిష్ఠ ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోతున్నాయి. చలితీవ్రత పెరుగుతోంది. బుధవారం రాత్రి జి.మాడుగులలో 3.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇంత తక్కువగా రాత్రి ఉష్ణోగ్రత నమోదు కావడం ఇదే మొదటిసారి. డుంబ్రిగుడలో 3.6, అరకువ్యాలీలో 3.9, ముంచంగిపుట్టులో 4.4, హుకుంపేటలో 5.4, పాడేరులో 6.7, పెదబయలులో 7.1, వై.రామవరంలో 8.7, మారేడుమిల్లిలో 9.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్, వాతావరణ విభాగం నోడల్ అధికారి ఆళ్ల అప్పలస్వామి గురువారం తెలిపారు. జి.మాడుగుల, డుంబ్రిగుడ, అరకువ్యాలీ, ముంచంగిపుట్టు, హుకుంపేట, పాడేరు తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గిపోవడంతోపాటు భారీగా పొగమంచు కురుస్తోంది. గురువారం ఉదయం 8 గంటల వరకు పొగమంచు ఎక్కువగా ఉండటంతో వాహనచోదకులు లైట్లు వేసుకుని ప్రయాణించారు. చలితీవ్రతకు స్థానికులు గజగజ వణికిపోతున్నారు.

పలు గ్రామాల్లో మంచువర్షం..

జి.మాడుగుల మండలం సొలభం పంచాయతీలోని సొలభం, ఎస్.కొత్తూరు, భీమలోయ, తాసరిబయలు, వనభరంగిపాడు, వంజంగిపాడు తదితర గ్రామాల్లో గురువారం రాత్రి మంచువర్షం కురిసింది. మంచు బిందువులు గడ్డకట్టాయి. వరి కుప్పలపై కప్పిన పాలిథిన్ కవర్లపై మంచుగడ్డ రూపంలో పేరుకుపోయింది. పాడేరు మండలం సంగోడి ప్రాంతంలో కూడా మంచుగడ్డ కట్టినట్టు స్థానికులు తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా అక్రమ అరెస్టులు

చంద్రబాబు ప్రభుత్వానికి విద్యార్థుల కష్టాలు తెలియజేయడం కూడా తప్పేనా?

మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత మేరుగు నాగార్జున

నగరంపాలెం (గుంటూరు వెస్ట్) : రాష్ట్రంలోని విద్యార్థుల కష్టాలను చంద్రబాబు ప్రభుత్వానికి తెలియజేయడం కూడా తప్పేనా అని మాజీ మంత్రి మేరుగు నాగార్జున ప్రశ్నించారు. గుంటూరు జిల్లా జైలులో ఉన్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్యను గురువారం ములాఖత్‌లో మాజీ మంత్రి మేరుగు నాగార్జున, వైఎస్సార్‌సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్.గులాం రసూల్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మేరుగు నాగార్జున మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య పోరాడితే తప్పేంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా సర్కారు అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులనూ అరెస్టు చేయడం దారుణమని పేర్కొన్నారు. బాలవజ్రబాబు (డైమండ్ బాబు) మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పిన్నెల్లి సోదరుల అరెస్టును ఖండించారు.

మామూళ్ల వేదన.. మార్జిన్ల రోదన

ఎక్సైజ్ వేధింపులు తట్టుకోలేక షాపు మూసేశా

బేతంచెర్లలో టీడీపీ నాయకుడు, మద్యం వ్యాపారి ఉన్నం చంద్రశేఖర్

ప్రభుత్వం ఇస్తానన్న మార్జిన్ ఇవ్వక నష్టపోయా

నందవరంలో మద్యం వ్యాపారి మాచాని వెంకటేశ్వర్లు



చంద్రశేఖర్

వెంకటేశ్వర్లు

బేతంచెర్ల/ఎమ్మిగనూరుటౌన్: ఎక్సైజ్ అధికారుల ధనదాహానికి, ప్రభుత్వం ఇస్తానన్న మార్జిన్ ఇవ్వకపోవడం, ప్రజాప్రతినిధుల బెదిరింపులతో తాము తీవ్రంగా నష్టపోయినట్లు ఇద్దరు మద్యం వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో ఒకరు మద్యం దుకాణం మూసేయగా.. మరొకరు ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యంగా ఉందని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా బేతంచెర్లలోని కాకతీయ మద్యం దుకాణం యజమాని, టీడీపీ నాయకుడు ఉన్నం చంద్రశేఖర్ బేతంచెర్లలోను, కర్నూలు జిల్లా నందవరంలోని మంజు వైన్‌షాపు యజమాని మాచాని వెంకటేశ్వర్లు ఎమ్మిగనూరులోను గురువారం విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి తమ ఆవేదన తెలిపారు. బేతంచెర్లలో ఉన్నం చంద్రశేఖర్ మాట్లాడుతూ తన కాకతీయ మద్యం దుకాణాన్ని మూసేసినట్లు చెప్పారు. లాటరీ విధానంలో ఐదు దుకాణాలకు దరఖాస్తు చేసుకోగా దక్కలేదని, వేరే వ్యక్తుల నుంచి రూ.58 లక్షలకు మద్యం దుకాణాన్ని కొనుగోలు చేశానని తెలిపారు. డోన్ ఎక్సైజ్ సీఐ వరలక్ష్మికి విడతల వారీగా రూ.15 లక్షల వరకు ఇచ్చామన్నారు. ఆగస్టులో బార్‌కు తప్పనిసరిగా దరఖాస్తు చేయాలని గొంతుపైన కత్తిపెట్టి ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి, మరో అధికారి రాముడు బెదిరించడంతో దరఖాస్తు చేశానన్నారు. ఇప్పటివరకు రూ.20 లక్షలు నష్టపోయానని చెప్పారు. ఎక్సైజ్ అధికారులకు లంచాలు ఇవ్వలేకే దుకాణం మూసేసినట్లు ఆయన తెలిపారు.

ఆత్మహత్యే శరణ్యంగా ఉంది..

ఎమ్మిగనూరులో మాచాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ఏడాది లక్కీడిప్ ద్వారా తనకు నందవరంలో షాపు నంబరు 59 దక్కిందని చెప్పారు. మద్యం అమ్మకాలపై 20 శాతం మార్జిన్ ఇస్తామన్న ప్రభుత్వం మాటలు నమ్మి బంగారు నగలు తదితరాలు తాకట్టు పెట్టి రూ.20 లక్షలు కట్టి వ్యాపారం మొదలు పెట్టానన్నారు. ప్రభుత్వం 9.5 శాతం మార్జిన్ మాత్రమే ఇవ్వడంతో ప్రతినెలా రూ.3.5 లక్షల మేర నష్టం వచ్చిందని చెప్పారు. తరువాత మార్జిన్ 13 శాతానికి పెంచినా లాభం లేకపోయిందన్నారు. దీనికితోడు రూ.9 లక్షలు పర్మిట్‌రూమ్ చార్జి, సంవత్సరం తర్వాత రెంటల్ పెంపు, ఆ రెంటల్ ఫీజు ఒకరోజు లేటైతే రూ.లక్ష నుంచి పెంచుకుంటూ పోవడంతో అవి కట్టలేక పూర్తిగా నష్టపోయినట్లు తెలిపారు. రెండునెలల రెంట్ దాదాపు రూ.11 లక్షలు చెల్లించలేక, దుకాణంలో మద్యం స్టాక్ లేక, మరోవైపు ప్రజాప్రతినిధుల బెదిరింపులతో ఆత్మహత్యే శరణ్యంలా మారిందని చెప్పారు. తమ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రం పంపినట్లు తెలిపారు.

రేబిస్ సోకి యువకుడి మృతి

మృతి చెందిన సాయినాథ్

చిలమత్తూరు: శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం దేమకేతేపల్లిలో పెంపుడు కుక్క కరవడంతో రేబిస్ వ్యాధి సోకి సాయినాథ్ (22) అనే యువకుడు మృతి చెందాడు. గ్రామస్తుల కథనం మేరకు...మహారాష్ట్రలో ఉద్యోగం చేస్తున్న సాయినాథ్ నెల క్రితం ఇంటికి వచ్చాడు. నవంబర్ 8న పెంపుడు కుక్క కరిచింది. అంతకుముందే పెంపుడు కుక్కను గ్రామంలోని రేబిస్ వ్యాధి ఉన్న కుక్క కరిచింది. అది కాస్తా సాయినాథ్‌ను కరవడంతో రేబిస్ సోకింది. తల్లిదండ్రులు లేపాక్షి పీహెచ్‌సీలో చికిత్స చేయించారు. నెల రోజులుగా వైద్య సిబ్బంది సరైన పర్యవేక్షణ లేకపోవడం, చికిత్సలో నిర్లక్ష్యం కారణంగా రేబిస్ ముదిరింది. దీంతో బుధవారం కన్నుమూశాడు.

టౌన్‌ప్లానింగ్ సిబ్బందిపై టీడీపీ నాయకుడి దాడి

గుంటూరులో రోడ్డు ఆక్రమించి నిర్మాణం చేపట్టిన వెంగళరావు

నిర్మాణాలను తొలగించిన టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్‌పై దాడి

టీడీపీ ప్రజాప్రతినిధి రాజీయత్నాలు

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న జేసీబీ

గుంటూరు రూరల్: అధికారం మాది. ఇష్టం వచ్చినట్లు కడతాం. నువ్వెవరు అడగటానికి.. అంతుచూస్తాం.. అంటూ టీడీపీ చోటా నాయకుడు గుంటూరు నగర టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్‌పై దాడిచేశాడు. స్థానికులు తెలిపిన మేరకు.. గుంటూరు మిర్చియార్డు ఎదురుగా 1వ నంబర్ గేటు సమీపంలోని అంకిరెడ్డిపాలెం వెళ్లే 40 అడుగుల రోడ్డులో టీడీపీ నాయకుడు వెంగళరావు 18 అడుగులు ఆక్రమించి నిర్మాణం చేపట్టాడు. స్థానికుల ఫిర్యాదుతో వెళ్లి పరిశీలించిన టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ మురళి రోడ్డు ఆక్రమించినట్లు గుర్తించి తనపై అధికారులకు తెలిపారు. అధికారుల సూచనలతో మురళి జేసీబీని తీసుకెళ్లి అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. ఈ విషయం తెలిసి అక్కడికి వచ్చిన వెంగళరావు అసభ్యకరంగా దూషిస్తూ మురళిపై దాడిచేశాడు. దీంతో సూపర్‌వైజర్ మురళి తనపై దాడిజరిగిందని అధికారులకు తెలిపారు. అధికారులెవరూ స్పందించకపోవడంతో మురళి అక్కడినుంచి వెళ్లిపోయారు. మరోవైపు వెంగళరావు తమవద్ద పనిచేసే ఒక మహిళతో అక్రమ నిర్మాణం కూల్చేందుకు వచ్చిన సూపర్‌వైజర్, జేసీబీ డ్రైవర్లపై పోలీసులకు ఫిర్యాదు చేయించినట్లు తెలిసింది. ఈ విషయమై పోలీసులను అడగగా తమకు ఫిర్యాదు రాలేదని తెలిపారు. తరువాత టీడీపీకి చెందిన నగర ప్రజాప్రతినిధి రంగంలోకి దిగి ఇద్దరిని పిలిచి రాజీయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

ఐదుగురు హస్త కళాకారులకు జాతీయ అవార్డులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2023, 2024కు సంబంధించి ఐదుగురు హస్త కళాకారులకు ఢిల్లీలో కేంద్ర జౌళి శాఖ అవార్డులు అందించిందని మంత్రి ఎస్.సవిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ హస్తకళల వారోత్సవాల(డిసెంబర్ 8 నుంచి 14వరకు) సందర్భంగా ఏపీకి 2023 సంవత్సరానికి రెండు అవార్డులు, 2024 సంవత్సరానికి ఒక అవార్డుతో పాటు రెండు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు లభించాయన్నారు. వీరంతా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ నెల 13న శ్రీకాళహస్తిలో వారిని సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. అదే కార్యక్రమంలో వంద మంది హస్త కళాకారులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల విలువ చేసే టూల్ కిట్లు పంపిణీ చేస్తామని చెప్పారు.

ఐఏఎస్ అధికారి కుమార్తె ఆత్మహత్య కేసులో భర్తకు రిమాండ్

మంగళగిరి టౌన్: గుంటూరు జిల్లా మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో నివాసముంటున్న ఓ ఐఏఎస్ కుమార్తె భర్త వేధింపులు తాళలేక పుట్టింట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాధురి సాహితి బాయి తండ్రి, ఎస్సీ కమిషన్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి చిన్నరాముడు.. అదనపు కట్నం వేధింపు కింద నిందితుడిపై ఫిర్యాదు చేశారు. దీనిపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మృతురాలి భర్త నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం బుగ్గానిపల్లె తాండాకు చెందిన రాజేష్ నాయుడు బుధవారం మంగళగిరి కోర్టులో లొంగిపోయాడు. మంగళగిరి న్యాయస్థానం రాజేష్‌నాయుడుకు 14 రోజుల పాటు రిమాండ్ విధించడంతో అతడిని జిల్లా జైలుకు తరలించారు.

నలుగురు నర్సింగ్ విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

అనంతపురం ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో ఘటన

అనంతపురం సిటీ: నర్సింగ్ విద్యార్థినులు నలుగురు విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన జిల్లా కేంద్రం అనంతపురంలో సంచలనం కలిగించింది. స్థానిక ఆదిమూర్తినగర్‌లోని గిల్డ్ ఆఫ్ స్కూల్ పక్కన గల ప్రభుత్వ వసతిగృహంలో బుధవారం జరిగిన ఈ ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. హాస్టల్, జూనియర్ కళాశాల, ఆస్పత్రి వర్గాల కథనం మేరకు.. పెద్దపప్పూరు మండలంలోని ఒక గ్రామానికి చెందిన నలుగురు (వారిలో ఇద్దరు కవలలు) విద్యార్థినులు అనంతపురంలోని ప్రభుత్వ వసతిగృహంలో ఉంటూ కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సు (ఎంపీహెచ్‌డబ్ల్యూ) రెండో సంవత్సరం చదువుతున్నారు. వారు బుధవారం ఉదయం విషద్రావకం తాగి కళాశాలకు వెళ్లారు. కడుపునొప్పిగా ఉందని, ఆస్పత్రికి వెళ్లొస్తామంటూ తరగతి గదిలోని అధ్యాపకురాలితో చెప్పారు. ఆస్పత్రి ఓపీ బ్లాక్‌కు వెళ్లి ఓపీ చీటీ అడగ్గా.. వారు ఆధార్ కార్డు చూపించాలన్నారు. తమ వద్ద ఆధార్ కార్డులు లేవని చెప్పిన వారు కడుపునొప్పికి మాత్రలు రాయించుకుని వెళ్లిపోయారు. గురువారం ఉదయం కళాశాలకు వెళ్లినవారు తాము విషద్రావకం తాగినట్లు అధ్యాపకురాలితో చెప్పారు. ఆమె ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆ నలుగురిని ప్రభుత్వ సర్వజనాస్పత్రికి తరలించారు. సంక్షేమశాఖ అధికారులు, హాస్టల్ సిబ్బంది, అధ్యాపకులు ఆస్పత్రికి చేరుకుని విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా తీశారు. విద్యార్థినులకు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలపడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. తమకు అనారోగ్యంగా ఉండటంతో ఆత్మహత్యాయత్నం చేసినట్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ నలుగురు విద్యార్థినులు విలేకరులతో చెప్పారు. ఆ నలుగురు చదువుపై సరిగా దృష్టిపెట్టడం లేదని వార్డెన్ వసంత మందలించడమే కాకుండా తల్లిదండ్రులను పిలుచుకుని రావాలని చెప్పారని, అదికూడా దీనికి కారణం కావచ్చని కొందరు పేర్కొంటున్నారు.

- కర్నూలు జిల్లా ఆదోని పట్టణ శివారు సిరుగుప్ప రోడ్డులో ఉన్న ఎన్‌డీబీఎల్ పత్తి జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో గురువారం షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. ఎన్‌డీబీఎల్ పత్తి పరిశ్రమలో అగ్ని రవ్వలు దూదికి అంటుకుని ప్రమాదం జరిగింది. దీంతో రూ.10 కోట్ల విలువ చేసే పత్తి, 18వేల క్వింటాళ్ల పత్తి గింజలు, 40 దూది బేళ్లు, జిన్నింగ్, ప్రెస్సింగ్ మిషనరీలు దగ్ధం అయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
NIT No. 30/e-Pro./TO/2025-26, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది : 08.12.2025
(R&B) డివిజన్, విజయవాడలో 9 బిల్డింగ్స్ పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ : 9 పనుల కోసం రూ.167.90 లక్షలు. టెండరు స్వీకరణకు చివరి తేదీ : 15.12.2025 నుండి 22.12.2025న మ॥ 3.30 గం॥ వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవలెను.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (R&B) డివిజన్, విజయవాడ
DIPR RO No.18364/CL/Advt/1/1/2021-22, Dt: 11.12.2025

MARUTI SUZUKI
PUBLIC NOTICE
MARUTI SUZUKI INDIA LIMITED
Unit No.903, Gowra Palladium, Survey No.83/1,
Hyderabad Knowledge City, Raidurg Panmaktha Village,
Serilingampally Mandal, Hyderabad, Telangana-500081
Public is hereby informed that the Dealership Agreements between Maruti Suzuki India Limited & Mithra Auto Agencies Pvt Ltd for Arena Channel and Paramashiva Motors Pvt Ltd for NEXA Channel have been discontinued. Accordingly, Mithra Auto Agency Pvt Ltd and Paramashiva Motors Pvt Ltd would cease to operate as authorized Dealers of Maruti Suzuki India Limited w.e.f. 12-March-2026. Customers are advised in their own interest to contact other authorized Dealer(s) of the company for dealing in Maruti Suzuki Arena and NEXA products and services.
Date: 12-12-2025
For Maruti Suzuki India Limited
Regional Manager (South East 1)

మంచుకొండల్లో పెనుముప్పు!

ముంచుకురానున్న భారీ హిమకంపం ● జపాన్ భూకంపమే సూచిక!

హిమాలయాలు ప్రస్తుతం నివురుగప్పిన నిప్పేనా? మంచుకొండల్లో పెను విలయం తప్పదా? అది కూడా అతి త్వరలోనే ముంచుకురానుందా? ఆ ఆస్కారం చాలానే ఉందని చెబుతున్నారు సైంటిస్టులు. ఏకంగా 7.6 తీవ్రతతో జపాన్‌ను తాజాగా వణికించిన లేను భూకంపం ఇందుకు సూచికేనని అని వారు అభిప్రాయపడుతున్నారు. రానున్న ఉత్పాతాన్ని ఇప్పటి నుంచే 'గ్రేట్ హిమాలయన్ ఎర్త్ క్వేక్' గా పిలిచేస్తున్నారు కూడా!

పేలనున్న మందుపాతర!

జపాన్ భూకంపం వంటి ప్రాకృతిక విలయాలకు ఆస్కారం అత్యంత ఎక్కువగా ఉండే పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ మీద ఉన్న విషయం తెలిసిందే. దాంతో అక్కడ జనానికి ఈ విపత్తులు, ముఖ్యంగా భూకంపాలతో సహజీవనం పరిపాటిగా మారింది. త్వరలో హిమాలయాల్లో కూడా అదే పరిస్థితి తలెత్తేలా ఉందన్నది భూ భౌతిక శాస్త్రవేత్తల ఆందోళన. హిమాలయ ప్రాంతాన్ని ఏ క్షణంలోనైనా పేలనున్న మందుపాతరగా వాళ్లు అభివర్ణిస్తున్నారు. హిమాలయాల అడుగున టెక్టానిక్ ప్లేట్ల కుమ్ములాటే ఇందుకు ప్రధాన కారణం. ఎందుకంటే అక్కడ ఇండియన్ టెక్టానిక్ ప్లేట్ నిరంతరం యురేషియన్ ప్లేట్ ను ఢీకొడుతూ వస్తోంది. దాంతో కొన్ని సహస్రాబ్దాలుగా ఆ ప్రాంతమంతటా భూగర్భంలో విపరీతమైన ఒత్తిడి నెలకొని ఉంది. అది ఎప్పుడో ఒకప్పుడు అతి భారీ పరిమాణంలో విడుదలవడం ఖాయమన్నది సైంటిస్టుల మాట. 'అదే జరిగితే రిక్టర్ స్కేలుపై ఏకంగా 8, లేదా అంతకు మించిన తీవ్రతతో భూమి కంపిస్తుంది. దాని ప్రభావానికి మొత్తం ఉత్తర భారతమే గాక నేపాల్, ఇరుగుపొరుగు దేశాలు కూడా కనీవినీ ఎరగనంతటి స్థాయిలో భారీ ప్రాణ, ఆస్తి నష్టాలను చవిచూడాల్సి రావచ్చు' అని వారు హెచ్చరిస్తున్నారు.

చరిత్రే సాక్షి

హిమాలయాలకు భూకంపాలు, అందులోనూ భారీ ప్రకంపాలు నిజానికి కొత్తేమీ కాదు. 1934లో ఏకంగా 8 తీవ్రతతో సంభవించిన భూకంపం బిహార్ మీదుగా నేపాల్ దాకా ఉత్పాతం సృష్టించింది. ఇటీవలి చరిత్ర చూసుకున్నా, 2015లో నేపాల్‌లోని హిమ సానువుల్లో 7.8 తీవ్రతతో వచ్చిన భూకంపం అక్కడ భారీ జన, ఆస్తి నష్టాలకు కారణమైంది. అయితే హిమాలయాల్లో భూకంపం వచ్చేస్తుందని ఆందోళన అక్కర్లేదన్నది నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ డైరెక్టర్ డాక్టర్ ఓం ప్రకాశ్ మిశ్రా మాట. 'హిమాలయాల్లో సైంటిస్టులు చెబుతున్నట్టు ప్రాకృతిక ఉత్పాతమేదీ రాబోదు. నిజానికి ఎన్నెన్నో ఉత్పాతాల నుంచి దేశాన్ని కాపాడుతున్న పెట్టని కోట మన హిమ సానువులు. భూ పలకల ఒరిపిడి విలయానికి దారి తీస్తుందని బెంబేలు పడాల్సిన పని కూడా లేదు. ఎందుకంటే ఆ ఒరిపిడి తాలూకు ఒత్తిడి 2.5 నుంచి 3.5 తీవ్రతతో కూడిన భూకంపాల రూపంలో ఎప్పటికప్పుడు విడుదలవుతూనే ఉంది. కనుక గ్రేట్ హిమాలయన్ ఎర్త్ క్వేక్ గురించి మరీ ఆందోళన పనిలేదు' అని చెప్పుకొచ్చారాయన. కానీ ఎవరెన్ని చెప్పినా సమీప కాలంలో భారీ భూకంపానికి హిమ సానువులు సిద్ధమవుతున్నాయన్నదే మెజారిటీ శాస్త్రవేత్తల అభిప్రాయం.

బీఐఎస్ దీ అదే మాట

ఇటీవల జరిగిన దేశ భూకంప రిస్కు జోన్ల మ్యాపింగ్ కూడా మెజారిటీ శాస్త్రవేత్తల అభిప్రాయాన్నే బలపరుస్తుండటం విశేషం. అందులో భాగంగా భూకంప జోన్ రూపురేఖలను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) తాజాగా సవరించింది. అత్యధిక రిస్కుతో కూడిన జోన్ 6 ను కొత్తగా ఏర్పాటు చేయడమే గాక హిమాలయ ప్రాంతమంతటినీ దాని పరిధిలోనే చేర్చింది! ఇవన్నీ మంచు కొండల్లో ముంచుకురాగల పెను ముప్పు ముందస్తు సూచికలేనని చెబుతున్నారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

ట్రంప్ గోల్డ్ కార్డు వచ్చేసింది

వ్యక్తిగతంగా కొనుగోలు చేస్తే రూ.9.02 కోట్లు

- కంపెనీలు కొనాలంటే రూ.18.03 కోట్లు
- నాన్ రీఫండబుల్ ప్రాసెసింగ్ ఫీజు రూ.13.54 లక్షలు
- వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుకు అవకాశం
- గోల్డ్ కార్డుతో శాశ్వత నివాసిత హోదా, పౌరసత్వం



వైట్ హౌస్‌లో గోల్డ్ కార్డును ప్రదర్శిస్తున్న ట్రంప్(ఇన్‌సెట్) గోల్డ్ కార్డు

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'ట్రంప్ గోల్డ్ కార్డు' వీసా పథకం అమల్లోకి వచ్చింది. బుధవారం శ్వేత సౌధంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయనే స్వయంగా గోల్డ్ కార్డు విక్రయాలను ప్రారంభించారు. ఇందుకోసం trumpcard. gov అనే ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. అమెరికాలో ఉద్యోగాలు చేసుకోవడానికి, శాశ్వత నివాసానికి, తర్వాత పౌరసత్వం పొందడానికి కూడా వీలు కల్పించే ఈ కార్డు ధర మిలియన్ డాలర్లు(రూ.9.02 కోట్లు). అమెరికాలో స్థిరపడాలని భావించే విదేశీయులు వ్యక్తిగతంగా లేదా విదేశీ ఉద్యోగుల తరఫున అమెరికాలోని కంపెనీలు కొనుగోలు చేయొచ్చు. కంపెనీల మాత్రం రెండు మిలియన్ల డాలర్లు(రూ.18.03 కోట్లు) చెల్లించాలి. గోల్డ్ కార్డు కోసం వెబ్‌సైట్‌లోకి వెళ్లి నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. తొలుత డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రాసెసింగ్ ఫీజు కింద 15,000 డాలర్లు(రూ.13.54 లక్షలు) చెల్లించాలి. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత ఆన్‌లైన్‌లోనే మిలియన్ డాలర్ల రుసుము చెల్లించవచ్చు. అమెరికాలో అతి తక్కువ సమయంలో నివాసిత హోదా, తద్వారా పౌరసత్వం పొందాలంటే 'ట్రంప్ గోల్డ్ కార్డు' కొనుగోలు చేయడం చక్కటి మార్గమని ప్రభుత్వం వెల్లడించింది. కార్డు విక్రయాల ద్వారా వచ్చే సొమ్ముతో అమెరికా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలియజేసింది. ట్రంప్ గోల్డ్ కార్డు అనేది నిజానికి ఒక వీసా లాంటిదే. నైపుణ్యం కలిగిన విదేశీయులను అమెరికాలో ఉద్యోగాల్లో నియమించుకోవడం, వారు ఇక్కడే ఉండిపోయే అవకాశం కల్పించడం, పౌరసత్వం ఇవ్వడం, అమెరికా అభివృద్ధి కోసం వారి సేవలు ఉపయోగించుకోవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

విదేశీ నిపుణులు రావడం ఒక బహుమతి

గోల్డ్ కార్డు వీసా విక్రయాలు అధికారికంగా ప్రారంభం కావడం పట్ల డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తంచేశారు. అమెరికాలో విద్యాభ్యాసం చేస్తున్న నైపుణ్యం కలిగిన విదేశీ విద్యార్థులు ఇకపై స్వదేశాలకు వెళ్లిపోవాల్సిన అవసరం ఉండదని, అమెరికాలోనే ఉద్యోగాలు పొందవచ్చని, ఇక్కడే ఉండిపోవచ్చని సూచించారు. గ్రీన్ కార్డు కంటే గోల్డ్ కార్డు అత్యుత్తమమైనదని స్పష్టంచేశారు. ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. ట్రంప్ బుధవారం మధ్యాహ్నం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఐబీఎం సీఈఓ అరవింద్ కృష్ణ, డెల్ టెక్నాలజీస్ సీఈఓ మైఖేల్ డెల్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. వెబ్‌సైట్ ద్వారా గోల్డ్ కార్డులు కొనుగోలు చేయొచ్చని ట్రంప్ సూచించారు. అమెరికాలో చదువుకుంటున్న భారత్, చైనా విద్యార్థులు విద్యాభ్యాసం ముగిసిన తర్వాత స్వదేశాలకు వెళ్లిపోయే పరిస్థితి ఉండడం నిజంగా సిగ్గుచేటు అని అన్నారు. విదేశీ నిపుణులు అమెరికాకు రావడం, అమెరికా ప్రగతి కోసం పనిచేయడాన్ని ఒక బహుమతిగా భావిస్తామని చెప్పారు.

సమస్య ఏమిటో తెలిసింది..

యాపిల్ కంపెనీ సీఈఓ టిమ్ కుక్‌తోపాటు ఇతర కంపెనీల ప్రతినిధులతో తనకు ఎదురైన అనుభవాన్ని ట్రంప్ పంచుకున్నారు. ప్రతిభావంతులైన విదేశీ విద్యార్థులకు చదువు అయిపోయిన తర్వాత సొంత దేశాలకు వెళ్లిపోతున్నారని, వారిని ఉద్యోగాల్లో నియమించుకోలేకపోతున్నామని, వారంతా అమెరికాలోనే ఉండేలా చూడాలని టిమ్ కుక్ తనను కోరారని తెలిపారు. అసలైన సమస్య ఏమిటో తనకు తెలిసిందని చెప్పారు. ఇకపై ఆ సమస్య ఉండదన్నారు.

సొమ్ము చేసుకోవడానికేనా?

ఇండియాలో హెచ్1బీ వీసా ఇంటర్వ్యూలను హఠాత్తుగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఈ నెలలో జరగాల్సిన ఇంటర్వ్యూలను ఐదారు నెలలపాటు వాయిదా వేశారు. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాల ప్రొఫైళ్లను, వారు చేసిన పోస్టులను క్షుణ్నంగా తనిఖీ చేయాల్సి ఉందని అమెరికా ఇమ్మిగ్రేషన్ డిపార్టుమెంట్ ప్రకటించింది. వేలాది మంది దరఖాస్తుదారుల ఇంటర్వ్యూలు నిలిచిపోయాయి. తదుపరి షెడ్యూల్ కోసం వారంతా ఎదురు చూస్తున్నారు. ఇంతలోనే డొనాల్డ్ ట్రంప్ గోల్డ్ కార్డు విక్రయాలకు తెరతీయడం గమనార్హం. అధిక డిమాండ్ ఉన్న హెచ్1బీ వీసా నిబంధనలను ట్రంప్ ప్రభుత్వం ఇటీవల కఠినతరం చేసింది. విదేశాల నుంచి వలసలను అరికట్టడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతోంది. మరోవైపు విదేశీయులను ఆకర్షించడానికి గోల్డ్ కార్డు వీసాను తీసుకొచ్చింది. గోల్డ్ కార్డు పేరిట భారీగా సొమ్ము చేసుకోవడం, ఆర్థిక లోటును పూడ్చుకోవడమే ట్రంప్ సర్కార్ అసలు లక్ష్యమన్న వాదనలు వినిపిస్తున్నాయి. మరోవైపు ప్లాటినం వెర్షన్ కార్డును కూడా ప్రభుత్వం ప్రకటించింది. దీని ధర 5 మిలియన్ల డాలర్లు. కంపెనీలు ఈ కార్డు కొంటే కొన్ని రకాల పన్ను రాయితీలు, మినహాయింపులు లభిస్తాయి. త్వరలో ఈ కార్డు అందుబాటులోకి రానుంది.

ఐదేళ్ల తర్వాత పౌరసత్వం: హోవార్డ్ లుట్నిక్

గోల్డ్ కార్డుకు సంబంధించిన మరిన్ని వివరాలను అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ వెల్లడించారు. వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకుంటే మిలియన్ డాలర్లు, కంపెనీలు దరఖాస్తు చేస్తే రెండు మిలియన్ల డాలర్లు చెల్లించాలని స్పష్టంచేశారు. ఈ కార్డు కొనుగోలు చేసినవారు ఐదేళ్ల తర్వాత అమెరికా పౌరసత్వం పొందడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ఒక కార్డుతో ఒక్కరు మాత్రమే అమెరికాలో ఉండడానికి వీలవుతుందని పేర్కొన్నారు. కంపెనీలు ఎన్ని కార్డులైనా కొనుగోలు చేయొచ్చని అన్నారు.

కార్డు ఎన్ని రోజుల్లో రావొచ్చు..

గోల్డ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇంటర్వ్యూను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియ పూర్తయ్యి కార్డు చేతికి అందడానికి కొన్ని వారాల సమయం పడుతుందని చెబుతున్నారు. అవసరాన్ని బట్టి అదనపు డాక్యుమెంట్లు కూడా సమర్పించాలి. దరఖాస్తు రుసుము 15,000 డాలర్లు నాన్ రీఫండబుల్. అంటే గోల్డ్ కార్డు వచ్చినా రాకున్నా ఈ సొమ్ము వెనక్కి తిరిగిరాదు. కార్డు వచ్చిన వారికి అమెరికాలో చట్టబద్ధమైన పర్మినెంట్ రెసిడెంట్ స్టేటస్ కల్పిస్తారు. ఈబీ-1 లేదా ఈబీ-2 వీసాదారుల హోదా లభిస్తుంది. అసాధారణమైన, అద్భుతమైన తెలివితేటలు, నైపుణ్యాలు ఉన్నవారికి ఈబీ-1 లేదా ఈబీ-2 వీసాలు ఇస్తుంటారు. ట్రంప్ గోల్డ్ కార్డు కొంటే పరోక్షంగా ఈబీ-1 లేదా ఈబీ-2 వీసా పొందినట్లే.

వాణిజ్యం బలోపేతం చేసుకుందాం

ఫోన్‌లో ట్రంప్, మోదీ చర్చలు

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో గురువారం ఫోన్‌లో మాట్లాడారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని వారు నిర్ణయించినట్లు సమాచారం. భారత్, అమెరికా మధ్య కీలకమైన వాణిజ్య ఒప్పందం కోసం సంప్రదింపులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్థిక సంబంధాలపై మోదీ, ట్రంప్ మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, ఇంధనం, రక్షణ తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడంతోపాటు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా వారిద్దరూ అభిప్రాయాలు పంచుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉమ్మడి సవాళ్లను కలిసికట్టుగా ఎదుర్కోవాలని, ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం భుజం భుజం కలిపి పనిచేయాలని మోదీ, ట్రప్ నిర్ణయా నికొచ్చారు. అలాగే భారత్-అమెరికా సమగ్ర వ్యూహాత్మక సంబంధాల్లో పురోగతిని వారు సమీక్షించారు. ఇరుదేశాల నడుమ ద్వైపాక్షిక సహకారం స్థిరంగా బలోపేతం అవుతుండడం పట్ల ఇద్దరు నేతలు సంతృప్తి వ్యక్తంచేశారు. అంతేకాకుండా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారు చర్చించుకున్నారు. ఇండో-యూఎస్ కాంపాక్ట్ (సైనిక భాగస్వామ్యంలో అవకాశాలు పెంచుకోవడం, వాణిజ్యం, టెక్నాలజీలో భాగస్వామ్యాన్ని వేగవంతం చేయడం) అమలుపైనా చర్చ జరిగింది. భారతదేశ ఉత్పత్తులపై అమెరికా ప్రభుత్వం టారిఫ్‌ల యుద్ధం సాగిస్తున్న సమయంలో మోదీ, ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రంప్‌తో సంభాషణ అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. అమెరికా అధ్యక్షుడితో చక్కటి సంభాషణ జరిగిందని, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలతోపాటు ఇరు దేశాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై మాట్లాడు కున్నామని ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సౌభాగ్యం కోసం భారత్, అమెరికా కలిసి పని చేస్తూనే ఉంటాయని స్పష్టం చేశారు.

ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగిస్తే..

వంటింటి సామగ్రితో తిరగబడండి

- బెంగాల్‌లో ఎస్ఐఆర్‌పై మహిళలకు సీఎం మమత పిలుపు
- హోం మంత్రి అమిత్ షాకు దుర్యోధనుడు, దుశ్శాసనులతో పోలిక

కృష్ణానగర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, అగ్రనేతలే లక్ష్యంగా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ మాటల వాడిని పెంచారు. రాష్ట్రంలో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్)తో ఓట్లు తొలగిస్తే ఊరుకోవద్దని ఆమె రాష్ట్ర మహిళలకు పిలుపునిచ్చారు. గురువారం ఆమె నడియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. 'తల్లులు, సోదరీమణులారా.. మీ ఓట్లను తొలగిస్తే వంట చేయడానికి వాడే వస్తువులు మీ ఇంట్లో చాలానే ఉంటాయి. వాటితో తిరగబడండి. పేర్లు తీసేసిన వాళ్లను వెంటబడి తరమండి. మహిళలు ముందుండి పోరాడితే, పురుషులు వారి వెన్నంటే ఉంటారు. మీ పౌరుషాన్ని బెంగాల్ చూడాలనుకుంటోంది'అని మమతా బెనర్జీ కోరారు. ఇబ్బందులకు గురి చేయడానికే కేంద్రం ఎస్ఐఆర్‌ను తీసుకువచ్చిందని ఆరోపించారు. అర్హులైన ఓటర్ల పేర్లను తీసేయాలంటూ జిల్లా అధికారులపై కేంద్రం ఒత్తిళ్లు తెస్తోందన్నారు. బిహార్‌లో చేయగలిగారే కానీ, బెంగాల్ అలా ఏమాత్రం చేయలేరంటూ హెచ్చరికలు చేశారు. 'ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫాంలలో పూర్వీకుల పేర్లను జత చేసిన ఓటర్లకు ఈసీ నోటీసులిస్తుందని నేననుకుంటున్నా. వారి పేర్లను తొలగించేందుకే ఈసీ ఈ కుట్ర పన్నింది అని ఆమె ఆరోపించారు. అదేవిధంగా, హోం మంత్రి అమిత్‌షాకు ఆమె తీవ్ర హెచ్చరికలు చేశారు. రాష్ట్రంలోని కోటిన్నర మంది ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఆయన కుట్రపన్నారని విమర్శించారు. అసలైన ఓటర్ల పేర్లను తొలగించడం ప్రమాదక రమంటూ ఆమె..ఆ పేర్లను తిరిగి చేర్చేదాకా నిరవధిక దీక్ష చేపడతానన్నారు. 'దేశ హోం మంత్రి చాలా ప్రమాదకరమైన వ్యక్తి. ఆయన రెండు కళ్లు రెండు విపత్తులకు చిహ్నాలు. ఒకటి దుర్యో. దనుడైతే, మరొకటి దుశ్శాసనుడు'అని మమత మండిపడ్డారు. చొరబాటుదార్ల తరఫున వకాల్తా పుచ్చుకునే వారు బెంగాల్ నుంచి కనిపించకుండా పోతారంటూ బుధవారం పార్లమెంట్‌లో హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఈమె ఈ విధంగా స్పందించారు. బీజేపీయే ఎప్పటికీ అధికారంలో కొనసాగుతుందని అనుకోరాదని ఈసీ, తదితర కేంద్ర సంస్థలనుద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు.

థాయ్‌లాండ్ పోలీసు అధికారితో గౌరవ్(మధ్య), సౌరభ్(కుడి)

నిర్బంధంలో గోవా క్లబ్ యజమానులు

పనాజీ/న్యూఢిల్లీ: 25 మంది ప్రాణాలు తీసిన గోవా నైట్ క్లబ్ అగ్నిప్రమాదం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. థాయ్‌లాండ్‌కు పారిపోయిన క్లబ్ సహ యజమానులు, ప్రధాన నిందితులు గౌరవ్ లూథ్రా, సౌరవ్ లూథ్రా సోదరులు చట్టానికి చిక్కారు. థాయ్ పోలీసులు గురువారం వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి ముందస్తు ప్రయాణ బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు కొట్టేసింది. నేర తీవ్రతతో పాటు వారి ప్రవర్తనను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంది. దాంతో వారిని భారత్ తీసుకొచ్చేందుకు మార్గం సుగమం అయింది. నాలుగు వారాల పాటు అరెస్టు నుంచి రక్షణ కావాలన్న లూథ్రా సోదరుల విజ్ఞప్తిని అదనపు సెషన్స్ కోర్టు జడ్జి వందన తోసిపుచ్చారు. ప్రమాదం జరిగిన గంటలోనే వారు థాయ్‌లాండ్ టికెట్లు బుక్ చేసుకున్నారు. పైగా లేని అనారోగ్యాలు ఉన్నట్టు చెప్పుకున్నారు అంటూ ఆక్షేపించారు. మరోవైపు, ప్రమాదానికి గురైన క్లబ్‌లో స్లీపింగ్ పార్టనర్‌గా చెబుతున్న అజయ్ గుప్తాకు గోవా స్థానిక కోర్టు ఏడు రోజుల రిమాండ్ విధించింది.

యాసిడ్ బాధితుల కోసం

చట్టాన్ని సవరించాలి

సంక్షేమ పథకాలు వారికీ అందాలి ● కేంద్రాన్ని కోరిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: నేరగాళ్ల బలవంతంపై యాసిడ్ తాగిన బాధితులను 'రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్ యాక్ట్'లో చేర్చేందుకు చర్యలు చేపట్టాలని సుప్రీం కోర్టు గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. చట్టాన్ని సవరించి, యాసిడ్ కారణంగా అనేక ఇబ్బందులకు గురవుతున్న బాధితులకు సంక్షేమ పథకాలను ఉపయోగించుకునేలా చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీల ధర్మాసనం కోరింది. యాసిడ్ దాడి బాధితురాలు షహీన్ మాలిక్ వేసిన పిల్‌పై ఈ నెల 4వ తేదీన విచారణ జరిపిన ధర్మాసనం..ఢిల్లీలోని రోహిణి కోర్టులో 16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటంపై విస్మయం వ్యక్తం చేయడంతోపాటు, వివిధ హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న యాసిడ్ దాడి కేసుల వివరాలను తెలపాలంటూ ఆదేశాలివ్వడం తెల్సిందే. షహీన్ మాలిక్ కేసు విచారణ రోజువారీగా జరుగుతోందని, ముగింపునకు వచ్చిందని గురువారం విచారణ సందర్భంగా ధర్మాసనానికి రోహిణి కోర్టు సమాచారం అందజేసింది. అదే సమయంలో, యాసిడ్ దాడి కేసుల గురించి మాత్రమే తమకు ఇప్పటి వరకు తెలుసని, నేరగాళ్లు యాసిడ్ తాగించడంతో అంతర్గత వ్యవస్థలు దెబ్బతిన్న కేసులు కూడా ఉన్న విషయం ఇప్పుడే తెలిసిందని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. పిటిషనర్ కోరిన విధంగా, ఇటువంటి బాధితులకు న్యాయం చేసేందుకు, చట్టాన్ని అవసరమైన సవరణ చేపట్టేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని ఆయన అన్నారు. చట్టానికి తీసుకురావాల్సిన సవరణలపై ఒక నోట్ అందజేయాల్సిందిగా సీజేఐ ఈ సందర్భంగా పిటిషనర్‌ను కోరారు. అందులోని అంశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. దీంతోపాటు, బలవంతంగా యాసిడ్ తాగిన వారికి రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం రూ.3 లక్షలు మాత్రమే పరిహారంగా అందజేస్తున్నాయని పిటిషనర్ తెలపగా, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ(నల్సా) నుంచి కూడా పరిహారం అందించే విషయం పరిశీలిస్తామన్నారు. అదేవిధంగా, జమ్మూకశ్మీర్, లద్దాఖ్ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న ఐదు యాసిడ్ దాడి కేసులపై వేగవంతంగా విచారణ పూర్తి చేయాలని ఉత్తర్వు జారీ చేసింది.

ఎన్డీయే ఎంపీలకు ప్రధాని మోదీ విందు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం అధికార ఎన్డీయేకు చెందిన ఎంపీలకు తన నివాసంలో విందు ఇచ్చారు. ఎంపీలు బృందాలుగా బస్సుల్లో కల్యాణ్ మార్గ్‌లోని 7వ నంబర్ బంగ్లాకు చేరుకున్నారు. 'ఎన్డీయే కుటుంబం సుపరిపాలన, జాతి అభివృద్ధి, ప్రాంతీయ ఆకాంక్షల పట్ల ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనమని ప్రధాని ఈ సందర్భంగా ఎక్స్‌లో పేర్కొన్నారు. సోమవారం బిహార్ ఎన్డీయే నేతలు ప్రధాని మోదీని సన్మానించగా, మంగళవారం ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ నేతల సమావేశం జరగడం తెల్సిందే.

15 నుంచి మోదీ విదేశీ పర్యటన

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల్లో త్వరలో పర్యటించనున్నారు. రక్షణ, వాణిజ్యం తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాల మెరుగే లక్ష్యంగా ఈ నెల 15 నుంచి 18వ తేదీల మధ్య ఈ మూడు దేశాలను చుట్టిరానున్నారు. రాజు అబ్దుల్లా ఆహ్వానం మేరకు ఈ నెల 15, 16వ తేదీల్లో జోర్డాన్‌లో పర్యటిస్తారు. అక్కణ్నుంచి, ఇథియోపియాకు చేరుకుంటారు. అనంతరం ఒమన్‌లో 17, 18వ తేదీల్లో పర్యటన జరుపుతారని విదేశాంగ శాఖ గురువారం తెలిపింది.

పర్సన్ ఆఫ్ ద ఇయర్‌గా 'ఏఐ'

టైమ్ మేగజైన్ వెల్లడి

న్యూయార్క్: ఏఐ. కృత్రిమ మేధ. కొన్నేళ్లుగా ప్రపంచాన్నే ఏలుతున్న సరికొత్త సాంకేతిక విప్లవం. దాని రూపకల్పనలో శ్రమించిన వారందరికీ సమష్టిగా ప్రఖ్యాత టైమ్ మేగజైన్ 2025 పర్సన్ ఆఫ్ ద ఇయర్ గౌరవం దక్కింది. గురువారం ఒక ప్రకటనలో మేగజైన్ ఈ మేరకు వెల్లడించింది. కృత్రిమ మేధ ఇక వెనక్కి తిరిగి చూసుకునే అవసరం లేని రీతిలో సింహగర్జన చేసిన ఏడాదిగా 2025ను అభివర్ణించింది. 'సొంతంగా ఆలోచించే యంత్రాలు మొదలుకుని ఒకప్పుడు అసాధ్యమని భావించిన వాటన్నింటినీ సుసాధ్యం చేస్తున్న సాంకేతిక అద్భుతం ఏఐ. దాన్ని స్వప్నించి, శ్రమించి చివరికి సాధించిన వ్యక్తులందరూ 2025కు గాను పర్సన్ ఆఫ్ ద ఇయర్ పురస్కారానికి అర్హులే' అని పేర్కొంది. 'వ్యక్తులు మాత్రమే కాదు, సంస్థలు, కాన్సెప్టులను కూడా ఈ పురస్కారానికి ఎంపిక చేశాం' అని టైమ్ మేగజైన్ ఎడిటర్ ఇన్ చీఫ్ సామ్ జాకబ్స్ వివరించారు.

ఎస్ఐఆర్ గడువు పెంపు

సీఈవోల వినతి మేరకు ఈసీ ఆదేశాలు

న్యూఢిల్లీ: ఆరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్)పూర్తికి ఎన్నికల కమిషన్ (ఈసీ) గడువు పెంచింది. వాస్తవానికి ఈ ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో గురువారంతో ఎస్ఐఆర్ గడువు ముగియనుంది. ఈనెల 16వ తేదీన ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించాల్సి ఉంది. అయితే, పలు చోట్ల పెద్ద సంఖ్యలో ఓటర్లు ఎన్యురేషన్ ఫాంలను నింపి, అందజేయాల్సి ఉందని సీఈవోలు ఈసీకి తెలిపారు. అదే సమయంలో, బీఎల్‌వోలపై ఈసీ అధికారులు తీవ్రంగా ఒత్తిళ్లు తెస్తున్నారని, తాళలేక కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారంటూ ప్రతిపక్ష రాజకీ య పార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సంబంధిత చీఫ్ ఎలక్టోరల్ అధికారు (సీఈవో)ల వినతి మేరకు గడువును పొడిగించాలని నిర్ణయం తీసుకున్నట్లు గురువారం ప్రకటించింది. ఈ మేరకు తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులు, ఉత్తరప్రదేశ్‌లలో సవరించిన ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను వెల్లడించింది. తాజా ఆదేశాల ప్రకారం.. తమిళనాడు, గుజరాత్‌లలో ఈ నెల 14వ తేదీ వరకు ఎన్యుమరేషన్ గడువును పొడిగించారు. ఇక్కడ ముసాయిదా ఓటరు జాబితాను ఈ నెల 19వ తేదీన ప్రకటిస్తారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవుల్లో ఎస్ఐఆర్ గడువును ఈ నెల 18వ తేదీ వరకు పొడిగించారు. ఇక్కడ ముసాయిదా జాబితాను 23వ తేదీన వెలు వరిస్తారు. అదేవిధంగా, ఉత్తరప్రదేశ్‌లో ఎన్యురేషన్ గడువు ఈ నెల 26వ తేదీ వరకు పొడిగించగా, రాష్ట్రంలో ముసాయి ఓటరు జాబితాను డిసెంబర్ 31వ తేదీన ప్రచురిస్తారు. మిగతా..గోవా, పుదు చ్చేరి, లక్షద్వీప్, రాజస్తాన్, పశ్చిమబెంగాల్‌లలో గురువారంతో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ముగిసింది. ఇక్కడ ఈ నెల 16న ముసాయిదా ఓటరు జాబితాను వెలువరిస్తారు. కేరళలో ఎన్యుమరేషన్ ఇప్పటికే సవరించిన విధంగా ఈ నెల 18వ తేదీతో ముగియనుండగా, 23న ముసాయిదా ఓటరు జాబితా వెలువడనుంది.

ఇండిగోపై దూకుడు పెంచిన డీజీసీఏ

- సంస్థ హెడ్డాఫీసులో కార్యకలాపాల పరిశీలన
- సీఈవో పీటర్ ఎల్బర్స్‌ను విచారించిన అధికారులు
- ప్రయాణికులకు పరిహారమిస్తామన్న ఇండిగో
- గురువారం మరో 200 సర్వీసులు రద్దు



న్యూఢిల్లీ/ముంబై: వేలాదిగా విమాన సర్వీసులను రద్దు చేసి, తీవ్ర సంక్షోభానికి తెరలేపిన ఇండిగోపై అధికారులు సమీక్ష పెంచారు. ఇండిగో ప్రధాన కార్యాలయానికి చేరుకున్న అధికారులు ఆ సంస్థ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. ప్రయాణికులకు టిక్కెట్ల రుసుమును వాపసు చేయడంపైనా సమీక్ష జరిపారు. అదేవిధంగా, ఈ శీతాకాల సీజన్‌లో ఇండిగో నడపాల్సిన 2,300 విమానాల్లో 10 శాతం మేర కోత విధిస్తున్నట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. ఇలా ఉండగా, విమానాల రద్దుతో ఇబ్బందులు పడిన ప్రయాణికులకు రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు పరిహారాన్ని ట్రావెల్ వోచర్ల రూపంలో అందజేస్తామని ఇండిగో గురువారం ప్రకటించింది. వీటిని ఏడాదిలోగా వాడుకోవచ్చంది. అయితే, ఈ వెసులుబాటును ఎందరికి ఇస్తున్నదీ వివరించలేదు. అదేసమయంలో, ఢిల్లీ, బెంగళూరు విమానాశ్రయాల నుంచి టేకాఫ్ తీసుకోవాల్సిన 200కు పైగా విమాన సర్వీసులను గురువారం రద్దు చేసినట్లు ఇండిగో ప్రకటించింది. తాము సుమారు 3 లక్షల ప్రయాణికుల కోసం 1,950 విమానాలను నడపగలమని పేర్కొంది. సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్‌ను డీజీసీఏ ఏర్పాటు చేసిన నలుగురు సభ్యుల కమిటీ గురువారం ప్రశ్నించింది. శుక్రవారం కూడా విచారణకు రావాలని ఆదేశించింది. భారీ సంఖ్యలో విమానాల రద్దుకు దారితీసిన వాస్తవ పరిస్థితులపై మరింత లోతుగా ఈ కమిటీ దర్యాప్తు చేపట్టింది. ఇండిగోలో పైలట్ల షెడ్యూల్ నిర్ణయం, రోస్టర్ విధానంలో లోపాలు, పైలట్ల కోసం కేంద్రం జారీ చేసిన నిబంధనల అమలుకు ఇండిగో చేపట్టిన సన్నద్ధతా చర్యల వంటి వాటిపై కమిటీ క్షుణ్ణంగా పరిశీలన జరపనుంది.

సాక్షి
గుంటూరు
శుక్రవారం । 12 । డిసెంబర్ । 2025



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 575.40 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 20,467 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.



పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 400 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 4400 క్యూసెక్కులు వదులుతున్నారు. నిల్వ 42.1600 టీఎంసీలు.



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.900, గరిష్ట ధర రూ.1400, మోడల్ ధర రూ.1200 వరకు పలికింది.

న్యూస్‌రీల్

ముక్కోటి మహోత్సవాలను విజయవంతం చేయాలి

మంగళగిరి టౌన్ : అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ముక్కోటి ఏకాదశి మహోత్సవాలను ప్రశాంతంగా సజావుగా విజయవంతం అయ్యేలా కృషి చేయాలని మంగళగిరి తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర సూచించారు. మంగళగిరిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణలో గురువారం వివిధ శాఖలకు చెందిన అధికారులతో ముక్కోటి ఏకాదశి పర్వదిన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ మంగళగిరిలో వేంచేసియున్న శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సునీల్ కుమార్, ఎంటీఎంసీ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, పట్టణ ఎస్ఐ రవీంద్రనాయక్, యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ అనూషలతో పాటు విద్యుత్‌శాఖ, ఎక్సైజ్‌శాఖ, ఆర్టిసి, అగ్నిమాపక శాఖల అధికారులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి గుంటూరులో క్రెడాయ్ ఎక్స్‌పో

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : క్రెడాయ్ 8వ ప్రాపర్టీ ఎక్స్‌పోను ఈనెల 12, 13, 14 తేదీల్లో సిద్ధార్థ కన్వెషన్ హాల్ (గుంటూరు రింగు రోడ్‌లో) నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ ఏపీ మాజీ చైర్మన్ ఆళ్ళ శివారెడ్డి గురువారం తెలిపారు. ఉదయం పది గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ప్రోపర్టీ షో కొనసాగుతుందని అన్నారు. బ్యాంక్‌లు, బిల్డర్స్, మెటీరియల్ దుకాణాలు, కన్‌స్ట్రక్షన్స్ దుకాణాల నిర్వాహకులు పాల్గొంటారని పేర్కొన్నారు. క్రెడాయ్ ప్రెసిడెంట్ మామిడి రాము , షో కన్వీనర్ తియ్యగూర వినోద్ రెడ్డి, క్రెడాయ్ కార్యదర్శి మెట్టు సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఈ షోకు వచ్చేందుకు ప్రవేశం ఉచితమని అన్నారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేస్తామని తెలిపారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు శివనాగేశ్వరరావు, కోశాధికారి ఆళ్ళ నాగార్జునరెడ్డి, ఈసీ కళ్యాణ్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో నోటీసులు అందుకుంటున్న అంబటి రాంబాబు

గుంటూరులో నూరి ఫాతిమాను అడ్డుకుంటున్న పోలీసులు

తెనాలిలో అన్నాబత్తుని శివకుమార్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

మాచర్ల బయలుదేరిన తాడికొండ సమన్వయకర్త బాలవజ్రబాబును అడ్డుకుంటున్న పోలీసులు

ఎమ్మెల్సీ అప్పిరెడ్డికి నోటీసులు ఇస్తున్న పోలీసులు, పక్కన మాజీ మంత్రి మేరుగ నాగార్జున

నిర్బంధకాండపై నిరసన

పిన్నెల్లి సోదరులను కలవకుండా అడుగడుగునా అడ్డంకులు

- ఎక్కడికక్కడ నిర్బంధం, హౌస్ అరెస్టులు, బెదిరింపులు
- ఉమ్మడి గుంటూరు వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నేతలకు అడ్డంకులు

మాచర్లలో కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన పీఆర్కే, పీవీఆర్‌లు

సాక్షి ప్రతినిధి, గుంటూరు: అక్రమ కేసులో సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో మాచర్లలో పిన్నెల్లి సోదరులు కోర్టులోకి లొంగిపోవడానికి వచ్చిన సమయంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిర్బంధకాండ అమలు చేశారు. మాచర్లలో 144 సెక్షన్ పెట్టి ఎక్కడికక్కడ నేతలు, కార్యకర్తలు రాకుండా అడ్డుకున్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను కలవడానికి వెళ్లొద్దని గురువారం తెల్లవారుజాము నుంచే వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను గృహ నిర్బంధం చేశారు. పలువురు నేతలకు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు నోటీసులు ఇచ్చారు.

అక్రమ కేసులతో భయపెట్టాలని..

మాచర్ల నియోజకవర్గంలో మే 24వ తేదీన వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన ఇద్దరు టీడీపీ నాయకుల హత్య కేసులో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలపై అక్రమ కేసు బనాయించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సుప్రీం ఆదేశాల మేరకు గురువారం మాచర్ల కోర్టులో వారు లొంగిపోయారు. వారికి 14 రోజుల రిమాండ్ విధించాక నెల్లూరు జైలుకు తరలించారు. గురువారం ఉదయం నుంచే మాచర్లలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బయట నుంచి ఎవరూ మాచర్లలోకి అడుగుపెట్టకుండా ఎక్కడికక్కడ అడ్డగించారు. ముందు జాగ్రత్తల చర్యల పేరుతో మాచర్ల పట్టణానికి నలువైపులా కంచె, బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ ఐడీ కార్డు ఉంటేనే పట్టణంలోనికి అనుమతించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను అడ్డుకున్నారు. రాయవరం జంక్షన్, రచ్చుమల్లపాడు, కొత్తపల్లి, గుంటూరు, నరసరావుపేట రోడ్లు, జమ్మలమడక రహదారులను దిగ్బంధం చేశారు. రాష్ట్ర యువజన విభాగ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని పీఆర్కే ఇంటి నుంచి బయటకు రానివ్వలేదు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలను అడ్డుకున్నారు. కోర్టు వద్ద సంఘీభావం తెలిపేందుకు వచ్చిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పొన్నూరు నియోజక వర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, సత్తెనపల్లి సమన్వయకర్త సజ్జల భార్గవ్‌రెడ్డి తదితరులను కూడా అడ్డుకున్నారు. మాచర్లలో బంద్ తరహా వాతావరణం సృష్టించారు. షాపులు, హోటళ్లు మూసి వేయించారు.

ఎక్కడికక్కడే అడ్డంకులు

చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజినిని గృహ నిర్బంధం చేశారు. నరసరావుపేటలో వైఎస్సార్‌సీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుల నివాసాల వద్ద బుధవారం రాత్రి నుంచి పోలీసులను మోహరించారు. నాయకులు ఇంటి నుంచి బయటకు రాకుండా బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం మాజీ ఎమ్మెల్యేలకు పోలీసులు నోటీసులు అందజేశారు. డాక్టర్ గోపిరెడ్డి మాచర్ల వెళ్లేందుకు సిద్ధమవగా, ఇంటి బయటే టూటౌన్ సీఐ ప్రభాకర్, సిబ్బంది వారిని అడ్డుకున్నారు.

వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి రాంబాబు మాచర్లకు బయలుదేరగా అప్పటికే పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ.. నోటీసులు జారీ చేసి అడ్డుకున్నారు. దీంతో పోలీసులు తీరుపై అంబటి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ తాము చట్టానికి లోబడి ఉంటామని నోటీసులు తీసుకున్నారు. గుంటూరు పోలీసులు ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డికి నోటీసు జారీ చేశారు. మాచర్లలో 144 సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్న కారణంగా మాచర్ల వెళ్లరాదన్నారు. అప్పటికే విషయం తెలుసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. వైఎస్సార్‌సీపీ గుంటూరు నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమాను హౌస్ అరెస్టు చేశారు. ఆమె ఇంటికి వెళ్లి నోటీసులు ఇవ్వడమే కాకుండా, బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. తెనాలిలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని ఇంటి వద్ద పోలీసుల హైడ్రామా నడిపారు. మాచర్ల బయలుదేరిన తాడికొండ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబును మేడికొండూరు మండలంలో పోలీసులు అడ్డుకున్నారు.

అంబటి మురళికి అడుగడుగునా అడ్డంకులు

బస్సులో ప్రయాణిస్తున్న అంబటి మురళీకృష్ణ

మాచర్ల రూరల్: పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలకు మద్దతుగా సంఘీభావం తెలిపేందుకు వస్తున్న పొన్నూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. పల్నాడు పార్టీ జిల్లా అధ్యక్షుడు పీఆర్కేతోపాటు పీవీఆర్‌ను అక్రమంగా కేసులో ఇరికించడంతో కోర్టులో లొంగిపోతున్న వారిని కలిసి మద్దతు తెలిపేందుకు గుంటూరు నుంచి వస్తున్న ఆయన వాహనాన్ని పోలీసులు నిలిపివేశారు. వాహనాన్ని, తన అనుచరులను విడిచి ఆయన ఒక్కరే ఆర్టీసీ బస్సులో ఎక్కి మాచర్లకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. అడుగడుగునా తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు ఆ బస్సును నిలిపారు. తనిఖీ చేస్తున్న సమయంలో ఆయన బస్సులోని చివరి సీటులోకి వెళ్లి పడుకొని వారికి కనిపించకుండా మాచర్ల పట్టణ శివారుకు చేరుకున్నారు. ఆ సమయంలో కొందరు పోలీసులు ఆయనను గుర్తుపట్టి అక్కడ నుంచి దించివేశారు. మురళీకృష్ణ పట్టణ శివారులో ఉన్న పొలాల్లో పయనించి ఆ ప్రాంతంలో వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడి సాయం తీసుకొని, అడ్డదారుల్లో ఇబ్బంది పడుతూనే కోర్టు వద్దకు చేరుకొని పిన్నెల్లి సోదరులను కలిసి పార్టీ తరపున మద్దతు తెలిపారు. మురళీకృష్ణ పట్టుదలతో గమ్యానికి చేరుకున్న తీరును పార్టీ నాయకులు అభినందించారు.

రాష్ట్రంలో చీకటి పాలన : అప్పిరెడ్డి

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చీకటి పాలన నడుస్తోందని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ధ్వజమెత్తారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి గురువారం మాచర్ల కోర్టులో లొంగుబాటు నేపథ్యంలో గుంటూరు పోలీసులు ఎమ్మెల్సీకి నోటీసు జారీ చేశారు. మాచర్లలో 144 సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్న కారణంగా మాచర్ల వెళ్లరాదని చెప్పారు. అప్పటికే విషయం తెలుసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఏ కార్యక్రమం చేపట్టినా పోలీసులతో అక్రమ అరెస్టులకు ప్రభుత్వం పాల్పడుతోందని మండిపడ్డారు. ఇలా ప్రశ్నించే వారందరిని అరెస్టు చేసుకుంటూ పోతే జైళ్లు చాలవన్న వాస్తవాన్ని గుర్తెరగాలన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలోనే అనేక అక్రమ అరెస్టులు జరిగాయని దుయ్యబట్టారు. విద్యార్థి సమస్యలపై మాట్లాడిన పానుగంటి చైతన్యను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, జైలుకు పంపుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడిన ప్రజా ప్రతినిధులను కూడా జైల్లో పెడుతున్నారని విమర్శించారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ... కూటమి పాలన వచ్చాక రాష్ట్ర చరిత్రలో గల చీకటి రోజుల్లో ఇదొకటని విమర్శించారు. చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పీఆర్కే సోదరులపై అక్రమ కేసులను ఆయన తీవ్రంగా ఖండించారు. తాము పరామర్శిస్తే తప్పేంటని ఆయన నిలదీశారు. 'మేం ఎక్కడికి వెళ్లాలి.. ఏం చేయాలి.. అనేది పోలీసులు డిసైడ్ చేస్తారా' అని నాగార్జున ప్రశ్నించారు. చంద్రబాబు చట్టాలను చుట్టాలుగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రతి తప్పిదానికి సమాధానం చెప్పుకునే రోజు తప్పకుండా వస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ మాత్రం పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తేల్చి చెప్పారు. నేతల వెంట పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, లీగల్ సెల్ రాష్ట్ర నేత పోలూరి వెంకటరెడ్డి, బార్ కౌన్సిల్ మెంబర్ బ్రహ్మారెడ్డి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, దూపాటి వంశీ, పాపతోటి అంబేద్కర్, బోడపాటి కిషోర్, మార్కెట్ బాబు, వలి వీరారెడ్డి, పలువురు పార్టీ నేతలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

అక్రమ అరెస్టులు చేసేందుకే పోలీసులా?

- రాజకీయ కక్ష సాధింపు చర్యలకే పరిమితమైన పోలీసులు
- పిన్నెల్లి సోదరులకు సంఘీభావం తెలిపే హక్కు లేదా?
- మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా, నగర అధ్యక్షులు అంబటి రాంబాబు, నూరి ఫాతిమా

మీడియా సమావేశంలో అంబటి రాంబాబు, నూరి ఫాతిమా, బాల వజ్రబాబు తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్: రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను అక్రమ అరెస్టులు చేసేందుకే పోలీసులు యంత్రాంగం పని చేస్తోందని వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకే పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుంటూరులోని అంబటి రాంబాబు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబుతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ.. మాచర్లలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలతో మాచర్ల కోర్టులో లొంగిపోయేందుకు వెళుతుండగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని వైఎస్సార్ సీపీ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేశారని చెప్పారు. కోర్టులో లొంగిపోయేందుకు వెళుతున్న మాజీ ఎమ్మెల్యేకు సంఘీభావంగా వెళ్లి, పరామర్శించే హక్కు తమకు లేదా అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థ మొత్తం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలను అరెస్టులు చేసేందుకే పని చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగసారా కాస్తున్న వారిని, గంజాయి విక్రయించే వారిని పట్టుకునే ఉద్దేశం లేదన్నారు. నేరాలను అరికట్టి, శాంతిభద్రతలను పరిరక్షించడం కంటే వైఎస్సార్ సీపీ నేతల అరెస్టులపైనే పోలీసులు దృష్టి పెడుతున్నారని దుయ్యబట్టారు. గతంలో చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో పవన్ కళ్యాణ్ హడావుడిగా వచ్చారని, 144 సెక్షన్‌తో పాటు యాక్ట్ 30 అమల్లో ఉందని పోలీసులు నోటీసు ఇస్తే రోడ్డుపై పడుకుని గందరగోళం చేశారని చెప్పారు. అంతే కాకుండా ఇది ప్రజాస్వామ్యమా? పోలీసులు ఈ విధంగా అడ్డుకుంటారా? అని పెద్ద ఎత్తున గొడవ చేశారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కోర్టుకు హాజరవుతుండగా, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని నియోజకవర్గ సమన్వయకర్తలను మాచర్ల వెళ్లనీయకుండా ఉదయమే హౌస్ అరెస్టులు చేసి అడ్డగించారని గుర్తుచేశారు. దీనిపై పవన్ కళ్యాణ్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వారికో న్యాయం... తమకో న్యాయమా అని అన్నారు.

వర్గాల మధ్య కొట్లాటలే కారణం

పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిపై మోపిన హత్యానేరం పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని అంబటి స్పష్టం చేశారు. టీడీపీలోని రెండు వర్గాల మధ్య నెలకొన్న కొట్లాటలతోనే జంట హత్యలు జరగాయని, ఈ విషయాన్ని నాడు హత్యలు జరిగిన రోజున సంఘటనాస్థలానికి వచ్చిన అప్పటి పల్నాడు ఎస్పీ స్వయంగా చెప్పారని అన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎలాగైనా కేసులో ఇరికించాలని మాచర్ల టీడీపీ ఎమ్మెల్యేతోపాటు చంద్రబాబు, లోకేష్ ప్రోద్బలంతో నిందితులుగా చేర్చారని ఆరోపించారు. దీనిపై హైకోర్టుకు వెళ్లి, అక్కడ బెయిల్ తెచ్చుకున్నారని అన్నారు. బెయిల్ రద్దు కోవడంతో కోర్టులో హాజరుకావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను గౌరవించి పిన్నెల్లి సోదరులు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయేందుకు వెళ్లారని చెప్పారు. దీనిపై ప్రభుత్వం పోలీసు యంత్రాగాన్ని ఉపయోగించి ఎందుకు రాద్ధాంతం చేయాలని అని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇంత నీచస్థితికి దిగజారాలా అని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వైసీపీ నేతలను అక్రమ అరెస్టులు చేసి జైళ్లకు పంపుతున్నారని, ప్రజల కోసం ఎన్ని కేసులనైనా ఎదుర్కొంటామని, చంద్రబాబు ప్రభుత్వంపై పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. టీడీపీ రాజ్యంలో వైసీపీ నేతలను అజ్ఞాతంలోకి పంపుతున్నారని, తరువాత అధికారంలో వచ్చాక వారి సంగతి తేలుస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో ఎన్నో లొసుగులు ఉన్నాయని, దందాలు, దోపిడీలతో అక్రమ సంపాదనతో టీడీపీ నేతలు విచ్చలవిడిగా దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రలో 18 నెలల క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని చెప్పారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో కోటి మందికి పైగా ప్రజలు స్పందించి వ్యతిరేకతను స్పష్టం చేశారని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 60వేలకు పైగా సంతకాలు సేకరణ జరిగిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో ఉన్నామా ?.

వైసీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరి ఫాతిమా మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. ఇండిగో విషయంలో టీడీపీకి చెందిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుపై దేశ వ్యాప్తంగా దుమ్మెత్తి పోస్తున్న పరిస్థితులను డైవర్ట్ చేసేందుకు వైసీపీ నేతలను హౌస్ అరెస్టులు చేయిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు సర్కారు తప్పులన్నింటికీ రానున్న కాలంలో వడ్డీ సహా చెల్లిస్తామని స్పష్టం చేశారు. 2029లో ప్రజలు టీడీపీకి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో మిర్చియార్డు మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం
(గురువారం ధరలు)



వచ్చిన బస్తాలు	49,043
అమ్మకాలు	52,010
నిల్వ	10,925

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,000–17,300
నంబరు–5	11,500–15,400
273	10,500–14,600
341	10,500–16,500
సూపర్ –10	10,500 – 16,600

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,500–17,000
నంబరు–5	10,000–15,300
341	11,000–16,700
4884	11,500–14,300
సూపర్ –10	12000 – 16,800

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000 – 15,500
బాడిగ–355	10,500 – 16,500
దేవనూరు డీలక్స్	11,000 – 16,700
ఆర్మూర్	10,500 – 12,500
తాలుకాయలు	5,000 – 6,800

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	11,000–14,800
బాడిగ – 355	10,000–16,500
దేవనూరు డీలక్స్	10,500–16,000
తాలు	5,200 – 6,700

–కొరిటెపాడు (గుంటూరు)

గ్యాస్ అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవత్సవ

గుంటూరు వెస్ట్: డిస్ట్రిబ్యూటర్లు అధిక ధరలకు గ్యాస్ సిలిండర్లను విక్రయించినా, డెలివరీ బాయ్స్ ఎక్కువ మొత్తాలు వసూలు చేసినా, అమర్యాదగా ప్రవర్తించినా చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవత్సవ హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో గురువారం గ్యాస్ ఏజెన్సీస్, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ప్రభుత్వం ప్రతి నెలా నిర్వహించనున్న ఐవీఆర్ఎస్ సర్వేలో జిల్లా 6వ స్థానంలో ఉందని వెల్లడించారు. ఏజెన్సీల పనితీరు మరింత మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ఉజ్వల 3.0 పథకంలో భాగంగా ఎల్‌సీజీ కనెక్షన్లు త్వరగా అందజేయాలని తెలిపారు. పేలవమైన పనితీరు ప్రదర్శిస్తున్న 10 మంది గ్యాస్ ఏజెన్సీ యజమానులపై విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో డీఎస్ఓ కోమలి పద్మ, అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రభుత్వ సేవలు

ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంతృప్తి మేరకు సేవలు అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ బస్ స్టేషన్లలో పరిశుభ్రత మరింత మెరుగు పడేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, అధికారులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల రహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలి

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్: గుంటూరు బాల్య వివాహాల రహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో బాల్య వివాహ ముక్త్ భారత్ (బి.వి.ఎం.బి) కార్యక్రమంపై వందరోజుల ప్రచార కార్యక్రమ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీని కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలను తల్లిదండ్రులు గ్రహించాలని చెప్పారు. బాల్య వివాహాలు లేని సమాజం పురోగతి సాధిస్తుందన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి. ప్రసూన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మీ, గుంటూరు నగర పాలక సంస్థ ఉప కమిషనర్ శ్రీనివాసరావు, తెనాలి మున్సిపల్ కమిషనర్ జె. రామఅప్పల నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ. గాయత్రిదేవి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

ది కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ గుంటూరు బ్రాంచ్ ప్రారంభం

కొరిటెపాడు (గుంటూరు వెస్ట్) : ఏలూరు జిల్లా, ఏలూరు టైన్ అగ్రహారంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ 112 సంవత్సరాల చరిత్ర కలిగిన ది ఏలూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 8వ బ్రాంచ్ శాఖ ప్రారంభించడం అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం గుంటూరులో హరిహర్ సినిమాస్ లైనులో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, గుంటూరు

ఎమ్మెల్యే గల్లా మాధవి, బ్యాంకు ప్రతినిధులు

కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు, బ్యాంక్ డైరెక్టర్, బ్యాంక్ చైర్మన్ అంబిక ప్రసాద్ పాల్గొన్నారు.

స్కేటింగ్ పోటీల్లో బాలుడి ప్రతిభ

మంగళగిరి టౌన్: విశాఖపట్నం ఉడా పార్కులో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి జరుగుతున్న జాతీయ స్కేటింగ్ పోటీల్లో బాలుడు ప్రతిభ చాటాడు. మండల పరిధిలోని చినకాకాని గ్రామానికి చెందిన సుంకర ధరణీశ్వర్ 10 నుంచి 12 సంవత్సరాలలోపు జరిగిన ఇన్‌లైన్ స్కేటింగ్ ఫ్రీ స్టైల్ విభాగంలో స్కేటింగ్ స్పీడ్ స్లాలోమ్, క్లాసిగ్ స్పీడ్ స్లాలోమ్‌లో పోటీపడ్డాడు. స్పీడ్ స్లాలోమ్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ తరపున రాష్ట్రం నుంచి ధరణీశ్వర్ పోటీల్లో పాల్గొన్నాడు. ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించిన స్కేటింగ్ పోటీల్లో వివిధ విభాగాల నుంచి 11 మెడల్స్ సాధించాడు. ధరణీశ్వర్‌ను అకాడమి కార్యదర్శి శీలం లక్ష్మణ్, కోచ్ సింహాచలం, హైకోర్టు అడ్వకేట్ సుంకర చరణ్ అభినందించారు.

బి.ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ(పెదకాకాని): ఈ ఏడాది సెప్టెంబరు నెలలో జరిగిన బి.ఫార్మసీ ఐదవ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల చేసినట్లు ఏఎన్‌యూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ఆలపాటి శివ ప్రసాద్ తెలిపారు. మొత్తం పరీక్షకు 370 మంది హాజరు కాగా 211 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. రీవాల్యుయేషన్‌కు ఈనెల 22వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈనెల 23వ తేదీలోగా పీజీ కో–ఆర్డినేటర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఒక్కొక్క సబ్జెక్ట్‌కు రూ.2070 ఫీజు చెల్లించాలన్నారు. ఈ ఏడాది అక్టోబరులో జరిగిన ఫార్మా.డి మొదటి సెమిస్టర్‌కు 285 మంది హాజరు కాగా వారిలో 194 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. రీవాల్యుయేషన్‌కు 22వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, 23వ తేదీ లోగా ఫీజీ కో–ఆర్డినేటర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఒక్కొక్క సబ్జెక్ట్‌కు రూ.2070 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.

తుమ్మల సాహిత్యాన్ని తెలుగు ప్రజలకు అందించాలి

నగరంపాలెం (గుంటూరు వెస్ట్) : స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గురు వారం తెలుగులెంక తుమ్మల సీతారామమూర్తి 23వ పురస్కార సభ నిర్వహించారు. తుమ్మల కళాపీఠం ఆధ్వర్యంలో జరగ్గా, సభకు డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించారు. డాక్టర్ ఏల్చూరి మురళీధరరావు (ఢిల్లీ)ను తుమ్మల కళాపీఠం అవార్డు, రూ.25 వేలు, దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం డాక్టర్ ఏల్చూరి మాట్లాడుతూ తుమ్మల సమగ్ర సాహిత్యాన్ని మరోమారు ప్రజలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. సంస్థ కార్యదర్శి సూర్యదేవర రవికుమార్ మాట్లాడుతూ తుమ్మల సీతారామమూర్తి జయంతిని ఏపీ ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. సభలో అప్పాజోస్యుల సత్యనారాయణ, అక్కిరాజు సుందరరామకృష్ణ, ఎస్‌వీఎస్.లక్ష్మీనారాయణ, వెన్నిశెట్టి సింగారావు, పాపినేని శివశంకర్, పెనుగొండ లక్ష్మీనారాయణ, పారా అశోక్, ముత్తేవి, భూసురపల్లి, నాగరాజ్యలక్ష్మీ, నాగసుశీల, దేశం పాపిరెడ్డి, బొల్లేపల్లి సత్యనారాయణ, నూతలపాటి తిరుపతయ్య సాహితీ ప్రముఖులు పాల్గొన్నారు.

ఏల్చూరి మురళీధరరావుకి సత్కారం

బీజేపీ జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ రాధామాధవి

గుంటూరు మెడికల్: బీజేపీ మహిళా మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ శనక్కాయల రాధా మాధవిని పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు. తిరుపతిరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో మహిళా మోర్చా కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. డాక్టర్ శనక్కాయల రాధా మాధవి మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి, బీజేపీ సీనియర్ నాయకుడు కొత్తూరు వెంకట సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో తులసి రామచంద్ర ప్రభు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారావు, నాగమల్లేశ్వరి

రాధామాధవికి నియామక పత్రం అందజేస్తున్న తిరుపతిరావు

యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్, బజరంగ్ రామకృష్ణ, జిల్లా కార్యదర్శి కె.నారాయణరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి దుర్గా భవాని, కోలా రేణుక, మూడో మండల మహిళా అధ్యక్షురాలు బెహరా గాయత్రి, మాజీ కార్పొరేటర్ శ్రావణకుమారి, చావలి పద్మ, రావూరి లక్ష్మీ విమలాదేవి, కె.రేణుక, కె. విజయలక్ష్మి, వాణి త్రిపురమల్లు, కె.శ్రీదుర్గ పాల్గొన్నారు.

దొడ్లేరు రైతుల పోరాటం స్ఫూర్తిదాయకం

కౌలు రైతు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు

క్రోసూరు: దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారం వస్తువుల కోసం బాధితులందరూ సమష్టిగా పోరాటం చేసిన ఫలితంగానే పరిహారం లభించిందని కౌలు రైతు, రైతు, వ్యసాయ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు కరపత్రాలు పంపిణీ చేశారు. కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా కమిటీ సభ్యుడు తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల కిందట దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో బంగారం కోల్పోయి, సరైన రసీదులు లేక అయోమయ పరిస్థితిలో ఆందోళన చేస్తూ రోడ్డెక్కిన రైతన్నలకు కౌలురైతు, రైతు – వ్యవసాయ కార్మిక సంఘాలు అండగా నిలిచాయని తెలిపారు. 2500 ఖాతాలు పరిశీలించి 500 మంది ఖాతాదారులు బంగారం కోల్పోయినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. మొదటి దశలో 370 మందికి వడ్డీతో సహా రూ.2 కోట్ల 50 లక్షలు నష్టపరిహారం చెల్లించారని తెలిపారు. మిగిలిన 120 మందికి సరైన ఆధారాలు లేకపోవడం వలన నష్టపరిహారం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకు అధికారులు చెప్పిన నేపథ్యంలో మరింత పట్టుదలతో ప్రజా సంఘాల సహకారంతో 2 సంవత్సరాల 4 నెలలపాటు పోరాటం చేసి చివరగా 474 మంది రైతులకు రూ.3.50 కోట్ల నష్టపరిహారాన్ని సాధించుకున్నట్లు తెలిపారు. దొడ్లేరు రైతాంగం చేసిన ఈ పోరాటం ఎలాంటి సమస్యనైనా సమష్టిగా పోరాటం చేయడం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చని రుజువు చేసిందని, నేటి ప్రజానీకానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. కార్యక్రమంలో శిల్హా, ఈశ్వర్‌రెడ్డి, దగ్గు నటరాజు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు చూపుతున్న కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

రెండో వైస్ ఎంపీపీగా అనూరాధ ఏకగ్రీవం

వైస్ ఎంపీపీ అనూరాధతో వైఎస్సార్‌సీపీ నాయకులు

ఫిరంగిపురం: గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండల రెండో వైస్ ఎంపీపీగా అమర్లపూడి అనూరాధ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల రెండో ఉపాధ్యక్షుడిగా ఉన్న జి. చంద్రం ఇటీవల మృతిచెందారు. దీంతో ఆ పదవికి ఖాళీ ఏర్పడటంతో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి వి.శంకర్ ప్రెసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. మండలంలో 18 మంది ఎంపీటీసీలకుగాను వైఎస్సార్‌సీపీకి చెందిన 15 మంది విజయం సాధించారు. కాగా బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు (డైమండ్‌బాబు) ఆధ్వర్యంలో గుంటూరులోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మతోపాటు ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. అందరి సమక్షంలో అమీనాబాద్ రెండు ఎంపీటీసీ సభ్యురాలు అమర్లపూడి అనూరాధను ఏకగ్రీవంగా ఎంపికచేసి బీ ఫాం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో అమీనాబాద్ –1 ఎంపీటీసీ గాంధీబుడే (చిన్నసుబాని).. అమీనాబాద్–2 ఎంపీటీసీ సభ్యురాలు అమర్లపూడి అనూరాధను ప్రతిపాదించారు. అమీనాబాద్–3 ఎంపీటీసీ సభ్యురాలు సకిల.లక్ష్మి బలపరిచారు. దీంతో సమావేశానికి హాజరైన ఎంపీటీసీ సభ్యులు వైస్ ఎంపీపీగా ఎ.అనూరాధను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల ప్రత్యేకాధికారి వి.శంకర్ ప్రకటించి పత్రాన్ని అందజేసి ప్రమాణస్వీకారం చేయించారు. ఎన్నిక కార్యక్రమాలను ఎంపీడీవో పి.శివ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ కె.ప్రసాద్, వైస్ ఎంపీడీవో విష్ణువర్ధన్‌రావు, సూపరింటెండెంట్ రవిబాబు, సీఐ శివరామకృష్ణ, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. రెండో వైస్ ఎంపీపీ అనూరాధను పలువురు అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, ఎంపీపీ షేక్, షహేలానర్గీస్, పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ హబీబుల్లా, వైస్ ఎంపీపీ–1 మార్పుల విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు ఐ.సీతారామిరెడ్డి, కె. హనుమాయమ్మ, గాంధీబుడే, చేవూరి నాగవేణి, టి. పెదలక్ష్మయ్య, టి.విజయలక్ష్మి, పి.జోస్‌ఫిన్, పి.లక్ష్మయ్య, షేక్.ఖాసిం షహీద్, సకిల లక్ష్మి, సాలె సంధ్యారాణి, కో అప్షన్ మెంబర్ షేక్ సుబాని, నాయకులు కె.చిన్నప్పరెడ్డి, డి.సురేష్, షేక్ సలీం, డి.మెల్కియా, కె.అప్పిరెడ్డి, ఎ.రత్నం, మేడాబాబు, పి.రఘు, పెరికల చిన్న, స్వర్ణ, చిన్నప్ప, చేవూరి రామమోహన్‌రెడ్డి, చిట్టా అంజిరెడ్డి, సాల్మన్, సయ్యద్ సైదులు, షేక్ మస్తాన్ వలి, కె.ప్రవీణ్‌రెడ్డి, ఐ.హేమలతారెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, మీరావలి, కె.ఆనంద్, పి.వెంకటరామిరెడ్డి, సంజీవరెడ్డి, పుల్లారావు, కె.శ్రీనివాసరెడ్డి, మోరంరెడ్డి, ఎం.జోజి, డి.నరేంద్రకుమార్, ఎం.శ్రీనివాసరెడ్డి, టి.కృష్ణ, రామారావు,ఎస్.రాయప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన సలీమ్ బాషా

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారిగా డాక్టర్ షేక్ సలీమ్ బాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియాను కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డీఈవో సలీమ్ బాషాను పలువురు ఎంఈవోలతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమైన డీఈవో సలీమ్ బాషా మాట్లాడుతూ తాను రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శిస్తానని, పాఠశాలల్లో పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని చెప్పారు. విద్యాబోధన తీరుతెన్నులపై విద్యార్థులతో నేరుగా మాట్లాడతానని పేర్కొన్నారు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

గుంటూరు రైల్వే స్టేషన్‌లో సౌర విద్యుత్ ప్లాంట్ ప్రారంభం

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్) : గుంటూరు రైల్వే స్టేషన్‌లో 500 కేవీపీ, గ్రిడ్ సౌర విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభించడం సంతోషకరమని గుంటూరు రైల్వే డివిజన్ మేనేజర్ సుధేష్ణసేన్ తెలిపారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ప్లాంట్‌ను డీఆర్ఎం ప్రారంభించారు. ముందుగా సౌర విద్యుత్ ప్లాంట్ వివరాలు సంబంధిత అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన రూఫ్ టాప్ సౌర ప్లాంట్ సుమారు 8.10 లక్షల యూనిట్లు శుద్ధ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు రూపొందించడం జరిగిందన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

వేటపాలెం: అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని, ఓ మినీ లారీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జనార్దన్ గురువారం తెలిపారు. రావూరిపేట వద్ద అర్ధరాత్రి పోలీస్‌లు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఎదురుగా వచ్చిన మినీ లారీ ఆపారు. అందులో డ్రైవర్ పోలీసులను చూసి లారీని వదిలి పారిపోయాడు. లారీలో 31 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించిన ఒకరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నాట్లు ఎస్సై తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank
తాడేపల్లిగూడెం బ్రాంచ్-546470
1వ అంతస్తు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కాంప్లెక్స్, తాడేపల్లిగూడెం-534102,
ప.గో.జిల్లా, ఫోన్: 9137546470, RO-ఏలూరు

స్వాధీనత ప్రకటన రూల్ 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 రూల్స్, 2002 నందలి రూల్ 3 తో చదివే సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం బ్రాంచ్** యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు తేది.**02.09.2025**న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది. **ఋణగ్రహీతలు: శ్రీమతి గెడ్డపు దుర్గాజ్యోతి, డైరెక్టర్: మెస్సర్స్ జివిపి మెరైన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్** వారిని నోటీసులో తెలియజేయబడిన **రూ. 1,78,29,090/- (అక్షరాలా ఒక కోటి డెబ్బై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల తొంభై రూపాయలు మాత్రమే)**. సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవల్సినదిగా కోరడమైనది.
ఋణగ్రహీత/హామీదారు సదరు మొత్తమును తిరిగి చెల్లించుట విఫలమైనందున సదరు 8వ రూల్‌తో చదవబడే సదరు చట్టంలో సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని తేది.**09.12.2025** తేదీన స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.
సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీత/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ చెల్లించవలసిన బకాయి **రూ.1,78,29,090/- (అక్షరాలా ఒక కోటి డెబ్బై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల తొంభై రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

మొదటి షెడ్యూల్: మంగళగిరిలో తేది.11.07.2022 నాటి ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 7712/2022.
రెండవ షెడ్యూల్: ఎ–షెడ్యూల్ ఆస్తి: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్‌రిజిస్ట్రీ, తాడేపల్లి మున్సిపాలిటీ మరియు తాడేపల్లి గ్రామంలో ఆర్.ఎస్.నెం.117, 117/ఎ, 117/1, 117/2, డోర్ నెం.12–ఇ312, అసెస్‌మెంట్ నెం.11430014071లో ఉన్న 19650.40 చదరపు గజాల విస్తీర్ణంలో 32 చదరపు గజాల స్థలం మరియు ఫ్లాట్ యొక్క అవిభాజ్యపు ఉమ్మడి వాటా.
హద్దులు: తూర్పు: బి శ్రీనివాస రెడ్డి ఆస్తి కొంతమేర మరియు బి రంగారెడ్డి గారి ఆస్తి కొంతమేర, పడమర: వి శంభిరెడ్డి, ఎం శిరీష, బి నాగిరెడ్డి గార్లు మొదలైన వారి ఆస్తి, ఉత్తరం: మణిపాల్ హాస్పిటల్ ఆస్తి కొంతమేర మరియు బి శివరెడ్డి ఆస్తి కొంతమేర, దక్షిణం: శ్రీమతి బి శివమ్మ ఆస్తి.
బి–షెడ్యూల్ ఆస్తి: మరియు పైన పేర్కొన్న మొత్తం స్థలంలో, "ప్రజ రెసిడెన్సీ" కాంప్లెక్స్ అపార్ట్‌మెంట్‌లలోని "స్టార్ 'ఇ' బ్లాక్" లోని రెండవ అంతస్తులో, 1293 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం.12 (వాస్తవ ఫ్లాట్ నెం–312 ప్రకారం), రెండవ అంతస్తు, 163 చదరపు అడుగుల ఉమ్మడి ప్రాంతం, 80 చదరపు అడుగుల కారు పార్కింగ్ స్టిల్ట్ ఫ్లోర్‌లో (ప్రస్తుత డోర్ నెం–12–ఇ 312) అసెస్‌మెంట్ నెం.11430014071 అన్ని సౌకర్యాలతో సహా. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

తేది : 09.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తాడేపల్లిగూడెం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పోలీసు రక్షణలో తప్పిపోయిన బాలిక

- 36 గంటల్లో కేసు ఛేదన
- పెంపుడు తల్లిదండ్రుల నుంచి పారిపోయానన్న ఏడేళ్ల పాప

చిలకలూరిపేటలో తప్పిపోయిన పాపను పట్టుకున్న కారంచేడు పోలీసులు

కారంచేడు: తప్పిపోయిన ఏడు సంవత్సరాల బాలిక చెవుటూరి నాగేంద్రాన్ని పోలీసులు గురువారం కనుగొన్నారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు బృందాలుగా ఏర్పడి వెతకడం ప్రారంభించారు. కేసు నమోదు అయిన 36 గంటల్లో పాపను పట్టుకున్నారు. కారంచేడు ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా అందించిన సమాచారం మేరకు.. మండల కేంద్రమైన కారంచేడు గ్రామానికి చెందిన చెవుటూరి వెంకటేశ్వర్లు, లక్ష్మి దంపతుల పెంపుడు కుమార్తె నాగేంద్రం ఈనెల 9వ తేదీన ఇంటి నుంచి బైటకు వెళ్లి అదృశ్యమైంది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎస్ఐ ఖాదర్‌బాషా బాపట్ల ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ సూచనలతో ఇంకొల్లు సీఐ వైవీ రమణయ్య సారథ్యంలో కారంచేడు, ఇంకొల్లు ఎస్ఐ సురేష్, చినగంజాం ఎస్ఐ రమేష్‌లు తమ సిబ్బందితో ఎనిమిది బృందాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గురువారం తమ సిబ్బంది చిలకలూరిపేట ప్రాంతంలో వెతుకుతుండగా పాప ఆ ప్రాంతంలో సంచరించిన విషయం గమనించిన పోలీసులు పాపను జాగ్రత్తగా విచారించారు. తన పెంపుడు తల్లిదండ్రులు కొడుతుండటంతోనే తాను ఇంటి నుంచి పారిపోయానని తెలపడంతో పోలీసులు నిర్ఘాంతపోయారు. ఎస్ఐ ఖాదర్‌బాషా విషయాన్ని జిల్లా పోలీస్ యంత్రాంగానికి తెలపడంతో వారి సూచనలతో పాపను బాపట్ల వన్‌స్టాప్ సఖి సెంటర్‌కు తరలించామన్నారు. పాప ఇష్టప్రకారమే ఆమె పెంపుడు తల్లిదండ్రులకు అప్పగించలేదని తెలిపారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు శిక్ష

గుంటూరు లీగల్: ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు శిక్ష విధిస్తూ జిల్లా ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు తీర్పు చెప్పారు. గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో 2019 జనవరి 6న జరిగిన ప్రమాదంలో వృద్ధుడు మోతుకూరి కోటేశ్వరరావు (70) మృతి చెందాడు. ఈ కేసులో నిందితుడైన ఆర్టీసీ బస్సు డ్రైవర్ కమ్మిలి వెంకట శివనారాయణకు గుంటూరు జిల్లా ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి సంవత్సరం జైలుశిక్ష, రూ. 5వేలు జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు. డ్రైవర్ వేగంగా, నిర్లక్ష్యంగా, హారన్ కొట్టకుండా బస్సును నడిపి వెనుక నుంచి వృద్ధుడిని ఢీకొట్టాడు. బస్సు వెనుక చక్రం కింద పడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటనపై అదే రోజు మధ్యాహ్నం ఈస్ట్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మృతుని తరపున వాదనలు వినిపించారు.

లారీ, ఆటో ఢీ: మహిళ మృతి

ఆటోలో మృతి చెందిన మహిళ

తాడికొండ: లారీ, ఆటో ఎదురెదురుగా ఢీకొని క్వారీ గుంతలోకి దూసుకెళ్లడంతో మహిళ మృతి చెందిన ఘటన తాడికొండ మండలం లాం గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం.. జొన్నలగడ్డ వైపు నుంచి ధాన్యం లోడు దించి మితిమీరిన వేగంతో వస్తున్న లారీ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో క్వారీ గుంతలోకి దూసుకెళ్లింది. అందులో ప్రయాణిస్తున్న జొన్నలగడ్డ గ్రామానికి చెందిన ఇక్కుర్తి ఉమాదేవి (50) నలిగిపోయి మృతి చెందింది. ఆటో డ్రైవర్‌తో పాటు మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో మరో ఆటోలో గుంటూరు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ కె. వాసు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. వీఆర్వో మధు, కార్యదర్శి అరుణ్ కుమార్ సిబ్బంది, స్థానికుల సాయంతో రెండు జేసీబీలతో లారీ, ఆటోలను క్వారీ గుంతలో నుంచి బయటకు తీశారు. అప్పటికే మహిళ ఆటోలో నలిగిపోయి మృతి చెందింది. లారీ డ్రైవర్ ఘటనా స్థలం నుంచి పరారీ కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. రోడ్డు పక్కనే ప్రమాదకర లోతులో ఉన్న క్వారీయింగ్ గుంతలు ప్రమాదకరంగా తయారయ్యాయి. సంబంధిత అధికారులు స్పందించి ఫెన్సింగ్ వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గొట్టిపాడు-ఏబీ పాలెం రహదారికి రూ.2.17 కోట్లు మంజూరు

గుంటూరు వెస్ట్: ప్రత్తిపాడు మండలంలో గొట్టిపాడు–ఏబీ పాలెం రహదారికి ప్రభుత్వం రూ.2.17 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ గ్రామీణ రోడ్ల బలోపేత ప్రాజెక్టు గ్రాంట్ క్రింద 3.828 కిలో మీటర్ల మేర గొట్టిపాడు – ఏబీ పాలెం రహదారి బలోపేత చేయుటకు రూ.2.17 కోట్లు మంజూరు అయిందని చెప్పారు. ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని సంబంధిత గ్రామ ప్రజలు అనేక సార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో వినతులు సమర్పించారన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE

■ మాచర్ల, శ్రీశైలం రోడ్, అఖిల టవర్స్ 3వ ఫ్లోర్‌లో 1250 చ.అ.ల డబుల్‌బెడ్ రూమ్ ఫ్లాట్ SBI వేలం ద్వారా అమ్మకం రిజర్వు ధర: 25 లక్షలు. 99663 93649

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 88024 89999

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటుసంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును ✆ 8790741166

WANTED

■ SHO కు MLT, DMLT, BSc-MLT, ANM, GNM లు కావలెను. జీతం: 8–10వేలు, నం॥ SHO 2/1 బ్రాడీపేట, గుంటూరు. 9848391212

■ శ్రీ ఇన్‌ఫ్రా రియల్‌ఎస్టేట్ గుంటూరు నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎంప్లాయిస్ కావలెను. అర్హత: 7th–10th, జీతం: పార్ట్‌టైమ్- 6000/-, ఫుల్‌టైమ్-13000/-+ఇన్సెంటివ్. 9908886363

■ Wanted Experienced Lady Tele caller cum Computer Operater for Education Consultancy in Guntur, Lakshmipuram. Sal: 15k to 20K, Qua: Degree. 9052975353

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు గుంటూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత: 10th, వయస్సు 40సం॥లోపు, 12గం డ్యూటీ, జీతం 11k–13k నం॥ 9704060536

■ శ్రీవసుధ డెవలపర్స్ గుంటూరులో పని చేయుటకు మేనేజర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, డ్రైవర్స్, అకౌంటెంట్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 77319 51999

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F): 7893436019

■ సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ జీ: 15000 కోదాడ దగ్గర మేళ్ళచెరువులో కావలెను. 8 గం॥ డ్యూటీ, తక్కువ రేటుకు భోజనం. ఫ్రీ ఫ్యామిలీ రూం. ✆ 90143 51804, 86884 17132

■ యాడ్ ఏజెన్సీ నందు పనిచేయుటకు అకౌంటెంట్ Min 2 సం॥ అనుభవం కలిగిన (స్త్రీ) (M.S. Office, Excel & Word) కావలెను. (Salary 25,000) గ్రాఫిక్ డిజైనర్ Photoshop, Coreldraw లో 2 సం॥ అనుభవం కలిగిన వారు కావలెను. శాలరీ 30,000. లేజర్ యాడ్స్, అరండల్‌పేట, గుంటూరు. Cell: 77028 34555

■ ప్రభుత్వ సంస్థలలో కాంట్రాక్ట్ & ఔట్‌సోర్సింగ్ జాబ్స్ అటెండర్స్, క్లర్క్స్, డేటా ఎంట్రీ, ఆఫీసు అసిస్టెంట్స్. Cell : 9703602687

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు
7075167663
7075167541

గమనిక

క్లుప్తంగా

నిత్యావసర సరుకుల పంపిణీ

దుగ్గిరాల: పాఠశాలలో పనిచేసే ఆయాలు, నైట్ వాచ్‌మెన్‌కు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని హెచ్‌ఎం శోభాదేవి అన్నారు. మండల కేంద్రంలోని దుగ్గిరాల బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పద్మాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న పలువురికి సరుకులు అందించినట్లు శోభాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల వితరణ

దుగ్గిరాల: విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్‌లను చిలువూరు శౌరి జ్ఞాపకార్థం పంపిణీ చేశామని చిలువూరు నాగరాజు తెలిపారు. దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలోని విద్యార్థులకు ఆయన గురువారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. తన తండ్రి శౌరి 3వ వర్ధంతి సందర్భంగా పలు పాఠశాలల్లో చదువుతున్న సుమారు 300 మంది విద్యార్థులకు ప్యాడ్‌లను అందజేశామని ఆయన పేర్కొన్నారు.

బాలుర, బాలికల హాస్టల్‌లో తనిఖీ

దుగ్గిరాల: మండలంలోని బాలుర, బాలికల హాస్టల్‌లలో తహసీల్దార్ ఐ.సునీత గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను వివరంగా పరిశీలించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, వంట గది పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు.

ప్రత్యేకాధికారి సచివాలయం తనిఖీ

ఫిరంగిపురం: మండలంలోని రేపూడి సచివాలయాన్ని మండల ప్రత్యేకాధికారి వి.శంకర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవల గురించి సిబ్బందిని ప్రశ్నించారు. సిబ్బంది హాజరును పరిశీలించిన ఆయన సెలవులు తప్పని సరిగా హెచ్‌ఆర్‌ఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. రాత పూర్వకంగా ఇచ్చే సెలవులు పరిగణనలోకి తీసుకోమని స్పష్టం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో పి.శివసుబ్రహ్మణ్యం, తహసీల్దార్ కె.ప్రసాదరావు, వైస్ ఎంపీడీవో విష్ణువర్ధన్‌రావు, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

15న అద్దంకమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

పొన్నెకల్లు(తాడికొండ): తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో ఈనెల 15న అద్దంకమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు రామినేని రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 13, 14, 15 తేదీల్లో విశేష హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని అన్నారు. 15న వార్షికోత్సవం, భక్తులకు భారీ అన్నదానం జరగనుందని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

తెనాలి రూరల్: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథణం మేరకు సుమారు 60 ఏళ్ల వ్యక్తి తెనాలి–విజయవాడ రైలు మార్గంలోని చిలువూరు స్టేషన్ సమీపంలో మూడో లైను పై రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న తెనాలి జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీఇంచి మృతదేహాన్ని తెనాలి వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని, ఆచూకీ తెలిసిన వారు 9849234990 నంబరులో సంప్రదించాలని ఇన్‌చార్జి ఎస్ఐ పి. రమేష్‌బాబు కోరారు.

పేదల నివాసాల తొలగింపునకు యత్నం!

- నివాసితులను బెదిరిస్తున్న స్థానిక టీడీపీ నాయకులు
- ప్రత్యామ్నాయం చూపించాలంటున్న బాధితులు

అధికారులు కూల్చివేస్తామని హెచ్చరించిన నివాసాలు

మంగళగిరి టౌన్: మంగళగిరి మండలం పెదవడ్లపూడిలో నివాసం ఉంటున్న పేదల ఇళ్లను తొలగించేందుకు స్థానిక నాయకులు, అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానిక నివాసితులు ఆరోపిస్తున్నారు. నివాసితులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదవడ్లపూడి చైతన్య నగర్‌లో 21 నివాసాలను కూల్చివేస్తామంటూ గురువారం రాత్రి ఎంటీఎంసీ అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు బెదిరింపులకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపించారు. గత 40 ఏళ్లకు పైగా ఇక్కడే నివాసం ఉంటున్నామని.. రోడ్డు విస్తరణలో భాగంగా కొన్ని నెలలుగా ఖాళీ చేయమని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని.. ఇప్పటికిప్పుడు ఖాళీ చేసి ఎక్కడికి వెళతామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయం చూపించాలని అధికారులను కోరినట్లు తెలిపారు.

కూల్చివేస్తామంటూ బెదిరింపులు..

జేసీబీలను గురువారం రాత్రి తీసుకు వచ్చి ఇళ్లను కూల్చివేస్తామంటూ అధికారులు బెదిరింపులకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. మహిళలు అడ్డుకోవడంతో జేసీబీని పంపించివేసిన అధికారులు శుక్రవారం ఉదయంలోపు ఖాళీ చేయని పక్షంలో నివాసాలు కూల్చివేస్తామని అధికారులు చెప్పినట్లు బాధితులు వాపోయారు. స్థానిక టీడీపీ నాయకులు బలవంతంగా అయినా ఖాళీ చేయిస్తామని ఖరాఖండీగా చెప్పారని.. కొంత నగదును నష్టపరిహారంగా ఇస్తామని.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని బెదిరించారని స్థానిక మహిళలు పేర్కొన్నారు. గతంలో టీడీపీ నాయకులు ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తామని చెప్పి ఇప్పుడు ఇలా చేయడం ఎంతవరకు సబాబని వాపోయారు. ఇప్పుడు 21 నివాసాలను కూల్చివేస్తామని.. తదుపరి రోడ్డుకు ఎదురుగా ఉన్న మరో 30 నివాసాలను కూల్చివేసేందుకు ప్రణాళిక చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

స్పందించని అధికారులు..

సమస్యపై టౌన్ ప్లానింగ్ అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అధికారులు స్పందించలేదు. స్థానిక నాయకులు మాత్రం రోడ్డు విస్తరణలో భాగంగా ఖాళీ చేయమని గత కొన్ని నెలలుగా చెబుతున్నామని.. వారికి ప్రత్యామ్నాయంగా ఎదురుగా ఉన్న కొంత స్థలాన్ని చూపించినట్లు చెబుతున్నారు. ఆ స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందిస్తామని చెప్పినా, నివాసదారులు అక్కడే ఉంటున్నట్లు తెలియజేశారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యురాలు అనూష

మంగళగిరి టౌన్: మంగళగిరి ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో గురువారం స్క్రబ్ టైఫస్ జ్వరంపై ఏఎన్‌ఎంలు, ఆశాలు, ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు వైద్యులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూపీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ.. స్క్రబ్ టైఫస్ అనేది ఒక బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ అని, చిగ్గర్ మైట్ అనే నల్లిని పోలిన పురుగు కుట్టడం వల్ల వస్తుందని అన్నారు. అది కుట్టినప్పుడు చుట్టూ ఎర్రగా ఉండి మధ్యలో నల్లమచ్చ పడుతుందని.. చలి, జ్వరం, దగ్గు, వాంతులు, కండరాల నొప్పుల లక్షణాలు ఉంటాయని వివరించారు. స్క్రబ్ టైఫస్ జ్వరంపై అశ్రద్ధ వహిస్తే గుండె, మెదడు, ఊపిరితిత్తులు, లివర్ దెబ్బతిని ప్రాణాంతకంగా మారుతుందని పేర్కొన్నారు. పచ్చిక ఎక్కువగా ఉన్న ప్రదేశాలు, అడవులు, కొండ ప్రాంతాలు, తడినేల, పొదలు, తోటలు, పశువుల పాకల్లో జ్వరానికి గురిచేసే కీటకాలు ఉంటాయని అన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలో కొండప్రాంతం ఉండడం వల్ల ఆ ప్రాంతంలో పనిచేసే ఆశాలు, ఏఎన్‌ఎంలు ఈ వ్యాధిపై ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. కాళ్లకు చెప్పులు, సాక్సులు, శరీరంపై పొడవాటి దుస్తులు ధరించాలన్నారు. పైన తెలిపిన వ్యాధి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ఆరోగ్యకేంద్రాల్లో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ కార్తీక్, సీహెచ్‌వో వెంకటరమణ, ఎంపీహెచ్‌ఎస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిగతి పథంలో మేడికొండూరు

సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ మన్నవ స్వప్న

మేడికొండూరు: మండల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా మేడికొండూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం జరిగిన సర్వసభ్య సమావేశం అర్థవంతమైన చర్చలతో సాగింది. ఎంపీపీ మన్నవ స్వప్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజారోగ్యం, విద్యార్థుల భవిష్యత్తు, మహిళా సంక్షేమంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మండలంలోని ప్రజలను కలవరపెడుతున్న స్క్రబ్ టైఫస్ వ్యాధిపై పీహెచ్‌సీ వైద్యాధికారి సభకు నివేదిక అందించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, దీనిపై గ్రామాల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. రానున్న పదో తరగతి పరీక్షల కోసం 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రైతాంగం కోసం వ్యవసాయ శాఖ అధికారి రబీ సీజన్ పంటల సాగు, ఎరువుల లభ్యతపై సమగ్ర వివరణ ఇచ్చారు. సమావేశంలో ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గర్భిణిలు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. బాల్య వివాహాల నిరోధమే ధ్యేయంగా సభలో అధ్యక్షురాలు, అధికారులతో సహా సభ్యులందరూ సామూహిక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.డేవిడ్ ప్రభాకర్, ఈవోపీఆర్డీ పూర్ణ శంకర్‌రావు, ముంతాజ్ బేగం, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కార్మికులు మృతి చెందుతున్నా స్పందించని ప్రభుత్వం

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికులు ఒక్కొక్కరుగా మృతి చెందుతున్నా యాజమాన్యం గానీ.. ప్రభుత్వం గానీ స్పందించకపోవడం దారుణమని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలు 372వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని నాయకులు ఆదినారాయణ, నాగేశ్వరరావు, గురవయ్య, అంకయ్యలతో కలిసి స్టీవెన్ ప్రారంభించారు. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు శీలం బెనర్జీ(59) మృతికి సంతాపం తెలియజేశారు. ఏసీసీ యాజమాన్యం నిర్లక్ష్యానికి మరో కార్మికుడు మృతి చెందాడని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. బెనర్జీ 15 ఏళ్లు ఫ్యాక్టరీలో ఫిట్టర్‌గా పనిచేశారని గుర్తుచేశారు. ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ కారణంగా అనేక ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటూ గుండెపోటుతో డోలాస్‌నగర్‌లో తుదిశ్వాస విడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాంబశివరావు, రమాదేవి, శారమ్మ, సువర్ణకుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

వజ్రబాబుకు సత్తెనపల్లి పోలీసుల అడ్డగింత!

తాడికొండ: మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి సోదరులు కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో పరామర్శించేందుకు వెళుతున్న వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు(డైమండ్)ను సత్తెనపల్లి పోలీసులు అడ్డుకున్నారు. మేడికొండూరు మండలం కొర్రపాడు పెట్రోల్ బంక్ సమీపంలో అడ్డుకొని వెనక్కి వెళ్లాలని.. లేదంటే కేసు నమోదు చేస్తామని చెప్పడంతో ఆయన ముందుకెళ్లేందుకు యత్నించారు. వాహనానికి అడ్డునిలిచి వెనక్కి బలవంతంగా పంపించేయడంతో చేసేదేమీ లేక వజ్రబాబు వెనక్కి వచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, దీనికి పోలీసులు వత్తాసు పలుకుతూ ప్రజల హక్కులను హరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ తప్పుడు చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన మండిపడ్డారు.

సమ్మెకాలపు జీతాలు వెంటనే చెల్లించాలి

తాడేపల్లి రూరల్: మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై నెలలో చేసిన సమ్మెకాలపు జీతాలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. వడ్డేశ్వరంలోని కేబీ భవన్‌లో తాడేపల్లి మండల పారిశుద్ధ్య కార్మికుల మహాసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై సమ్మె చేసిన కార్మికులకు సమ్మెకాలపు వేతనం ఇస్తామని మున్సిపల్ శాఖ మంత్రి అంగీకరించారని గుర్తుచేశారు. ఇప్పటికీ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. అనంతరం 16 మందితో పారిశుద్ధ్య కార్మికుల తాడేపల్లి మండల కమిటీ ఏర్పరిచారు. గౌరవ అధ్యక్షులుగా పల్లె కృష్ణ, అధ్యక్షులుగా ఓర్సు వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా మేకల డేవిడ్, ఉపాధ్యక్షులుగా చొక్కా మరియదాసు, సహాయ కార్యదర్శిగా కె.కృష్ణతులసి, మరో 10 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ ఎంటీఎంసీ కార్యదర్శి చెంగయ్య, ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి బత్తుల సంసోను, పారిశుద్ధ్య కార్మికులు ప్రసాద్, కోటేశ్వరి, రాంబాబు, శ్రీను, సరోజని తదితరులు పాల్గొన్నారు.

మత విశ్వాసాల్లో జోక్యం తగదు

దుగ్గిరాల: రాజ్యాంగ ప్రాథమిక హక్కును కాలరాసే విధంగా మత విశ్వాసాల్లో జోక్యం చేసుకోవడం తగదని భారత ప్రజాస్వామ్యక లౌకిక పరిక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు షేక్.సుభానీ అన్నారు. గురువారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా మెడికల్ కళాశాలలో మంగళవారం పరీక్షల సమయంలో ఓ ముస్లిం విద్యార్థినిని హిజాబ్ తొలగించాలని ఓ అధికారి అనడం అమానుషమని అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే ముందే బాధిత ముస్లిం విద్యార్థినిని భద్రతా సిబ్బంది పూర్తిస్థాయిలో తనిఖీ చేశారని,.. అయినప్పటికీ పరీక్ష హాలులో మత విశ్వాసాల్లో జోక్యం చేసుకుంటూ హిజాబ్ తొలగించాలని ఒత్తిడి చేయడం మత పరమైన హక్కులకు భంగం కలిగించడమేనని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హుస్సేన్ సాహెబ్, మహబూబ్ సుభానీ పాల్గొన్నారు.

బావిలో దూకి యువకుడి ఆత్మహత్యాయత్నం

మంగళగిరి టౌన్: ఓ యువకుడు బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళగిరి మండలంలో గురువారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. బాపట్లకు చెందిన షేక్ బాషా, మున్నీ దంపతులు కొన్నేళ్ల క్రితం జీవనోపాధి కోసం మంగళగిరి మండల పరిధి యర్రబాలెం గ్రామానికి వచ్చారు. వీరికి ఇద్దరు కుమారులు. నాలుగేళ్ల క్రితం మున్నీ భర్త బాషా అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మరో వ్యక్తిని వివాహం చేసుకుని బసవతారకనగర్‌లో ఉంటోంది. ఈ నేపథ్యంలో వారం రోజుల క్రితం తల్లి మున్నీకి చిన్న కుమారుడు అబ్బాస్ అలియాస్ సన్నీ(24)కి మధ్య గొడవ జరిగింది. దీంతో తల్లి మున్నీ నులకపేటకు చెందిన ఇద్దరు వ్యక్తులతో అబ్బాస్‌ను కొట్టించింది. తీవ్రంగా గాయపడిన అబ్బాస్ తనపై దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులతో పాటు తల్లి మున్నీపై మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి నుంచి అబ్బాస్ మనస్థాపానికి గురై ఇంటివద్దనే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం తన అన్న ఆషితో కలిసి బహిర్భూమికి వెళ్లాడు. దగ్గరలోని బావిలోకి అబ్బాస్ అకస్మాత్తుగా దూకాడు. గమనించి అన్న ఆషి బిగ్గరగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు చేరుకున్నారు. ఘటనపై కుటుంబ సభ్యులు మంగళగిరి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

తాడికొండకు ఆర్టీసీ సౌకర్యం కల్పించాలి

బస్సు సేవలు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల వినతి

తాడికొండ: ఏపీ రాజధాని నియోజకవర్గ కేంద్రమైన తాడికొండకు విజయవాడ, మంగళగిరి నుంచి ఆర్టీసీ సేవలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ నుంచి తాడికొండకు రావాలంటే మంగళగిరి వద్ద దిగి ఆటో లేదా ప్రైవేటు బస్సులను ఆశ్రయించి రావాల్సిన పరిస్థితి నెలకొంది. విజయవాడ రైల్వేస్టేషన్‌కు వెళ్లాలంటే ప్రయాణికుల ఇక్కట్లు క్రమేణా అధికమవుతున్నాయి. గతంలో విజయవాడ నుంచి మంగళగిరి నాగార్జున యూనివర్సిటీ, తాడికొండ మీదుగా అమరావతికి ఆర్టీసీ సర్వీసులు తిరిగేవి. కాగా ఆదాయం లేదనే సాకుతో అధికారులు వాటిని నిలిపివేశారు. ఏపీ రాజధాని అమరావతి కావడంతో ఇక్కడ జనాభా, వివిధ వ్యాపార రంగాల అవసరాలు, ప్రయాణాల సంఖ్య పెరగింది. దీంతో రైల్వే స్టేషన్, బస్టాండ్‌కు వెళ్లేందుకు ప్రైవేటు సర్వీస్‌ను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకోవడంతో పాటు ప్రయాణం భారంగా మారిందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. ఓ వైపు మంగళగిరి నుంచి రెండు ప్రైవేటు బస్సు సర్వీసులు నడుస్తుండగా పదుల సంఖ్యలో ఆటోలు నిత్యం ప్రయాణికులను చేరవేస్తున్నప్పటికీ ఆర్టీసీ అధికారుల్లో చలనంలేదు. ప్రజల అవసరాలు, ప్రయాణికుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో అధికారులు మంగళగిరి, విజయవాడ ఆర్టీసీ డిపోల నుంచి తాడికొండకు సర్వీసులు విరివిగా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

ఎల్‌వోసీ చెక్కు అందజేత

తాడేపల్లి రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి తాడేపల్లి టీడీపీ నాయకులు గురువారం ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ.. తాడేపల్లి పట్టణ పరిధిలోని 3వ వార్డుకు చెందిన షేక్ షాకిరా అనారోగ్యంతో బాధపడుతున్నారని, అతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన ఎల్‌వోసీ చెక్కు రూ.1,70,000లను పట్టణ కార్యాలయంలో అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దారా దాసు, మేకా పుల్లారెడ్డి, అద్దంకి మురళి, షేక్ నాగుల్ మీరా, షేక్ మస్తాన్‌వలి, కేళి వెంకటేశ్వరరావు, మండవ గోపాలరావు, భాస్కరరావు, సలాం తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల వేతనాలు చెల్లించాలని వినతి

మంత్రి ఫరూక్‌కు వినతిపత్రం అందజేస్తున్న జయప్రకాష్

తాడేపల్లి రూరల్: గత 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న పాస్టర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ ప్రెసిడెంట్ బిషప్ జయప్రకాష్ గురువారం రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌కు తాడేపల్లిలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ.. పాస్టర్లకు ప్రభుత్వం నుంచి అందిస్తున్న గౌరవ వేతనం 2024 డిసెంబర్ నుంచి 2025 డిసెంబర్ వరకు (12నెలలు) ఒక్కో పాస్టర్‌కు పెండింగ్‌లో ఉన్న రూ.60 వేల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం నుంచి వెంటనే విడుదల చేయాలని కోరారు. 2024 మే నెల నుంచి 2023 నవంబర్ నెల వరకు (7నెలలు) 8,724 మంది పాస్టర్లకు రూ.30 కోట్లు గౌరవ వేతనంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉందని పేర్కొన్నారు. గౌరవ వేతనం అందక పాస్టర్లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని.. వెంటనే నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి ఫరూక్‌కు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్ల గౌరవ వేతనాన్ని కొనసాగిస్తామని, పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాన్ని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పులి నతానియేలు, జనరల్ సెక్రటరి పాస్టర్ ప్రకాష్, స్టేట్ కమిటి సభ్యులు పాస్టర్లు యెహోషువా, మోజెస్, సుందరరావు, దేవసహాయం, పలువురు రాష్ట్ర క్రైస్తవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యంపై విజిలెన్స్ తనిఖీలు

- అనధికార విద్యుత్ వాడకంపై రూ.4,84,000 లు అపరాధ రుసుము విధింపు
- 135 మంది సిబ్బందితో 3089 సర్వీసులు తనిఖీ
- విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్‌ఏ కరీం

మాట్లాడుతున్న ఈఈలు కరీమ్, సత్యనారాయణ

తెనాలిటౌన్: అనధికారికంగా విద్యుత్ వాడకాన్ని గుర్తించి బాధ్యులకు రూ.4.84 లక్షల అపరాధ రుసుము విధించినట్లు విద్యుత్ శాఖ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ఏ కరీం వెల్లడించారు. తెనాలి డి–3 సెక్షన్ పరిధిలోని సోమసుందరపాలెం, కొత్తపాలెం, నేలపాడు, బుర్రిపాలెం గ్రామాల్లో గురువారం విద్యుత్‌శాఖ ఆపరేషన్స్, విజిలెన్స్ విభాగాల ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అక్కల సత్యనారాయణ విజిలెన్స్ ఈఈ ఏస్ఎ కరిం తనిఖీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనుమతించిన కేటాగిరి కాక ఇతర కేటగిరిల్లో విద్యుత్ వాడుకుంటున్న ముగ్గురుకి రూ.62 వేలు, అనుమతించిన లోడ్ కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 61 మందికి రూ.4.02 లక్షలు, అసలైన వాడకం కంటే బిల్లు తక్కువగా ఇవ్వబడిన ఒకరిని గుర్తించి రూ.20 వేలు అపరాధ రుసుము విధించినట్లు చెప్పారు. వినియోగదారులందరూ విద్యుత్ చట్టాలకు లోబడి వారికి ప్రేమిసిస్‌లో ఉండే విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేటట్లు నిర్ధారించుకోవాలని సూచించారు. ఒకవేళ సీలు లేకపోయిన తుప్పపట్టి ఉండిపోయిన వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు రాత పూర్వకంగా తెలియజేయాలని కోరారు. ముఖ్యంగా పని చేయని మీటరు నుంచి విద్యుత్ వాడుతున్న ఉండవాల్సిన మీటరుకు బదులుగా వేరే మీటరు పెట్టి సీలు లేకపోయిన విద్యుత్ చౌర్యంగా నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి తప్పిదానికి అపరాద రుసుం, రెండోవ తప్పిదానికి అరెస్ట్, రిమాండ్, అపరాధ రుసుం కట్టలేని పరిస్థితిలో రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు. మొదటి తప్పిదానికి మూడురెట్లు, రెండోవ దానికి ఆరు రేట్లు జరిమానా విధించే అవకాశం విద్యుత్ చట్టంలో ఉన్నట్లు వివరించారు. సమావేశంలో డీఈలు బి.ఆశోక్‌కుమార్, ఎన్.మల్లిఖార్జున ప్రసాద్, కె.రవికుమార్, ఏఈలు ఎస్.శ్రీనివాసరావు, పీవీ.సుధీర్, వి.శివశంకర్, కె.కోటేశ్వరావు, ఎన్.సతీష్‌కుమార్, తదితరులు ఉన్నారు.

19 నుంచి ఒంగోలులో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు

ఏఎన్‌యూ(పెదకాకాని): ఒంగోలులో ఈనెల 19, 20,21 తేదీల్లో నిర్వహించనున్న ఏబీవీపీ రాష్ట్ర 44వ మహాసభల వాల్ పోస్టర్లను గురువారం యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ శివరాం ప్రసాద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు వేదశ్రీ మాట్లాడుతూ మహాసభల్లో రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యల మీద తీర్మానాలు చేసి వాటి పరిష్కారానికి పోరాటంపై రూపకల్పన జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లవరపు పవన్ కుమార్, స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ గంగాధర్, యూనివర్సిటీ సెక్రటరీ వంశీ, గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

గుంటూరు రూరల్: ప్రేమ పేరుతో బాలికపై లైంగిక దాడికి పాల్పడిన సంఘటనపై నల్లపాడు పోలీసులు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీ భానోదయ తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 23వ తేదీన కుమార్తె కనిపించడం లేదని నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో నగరాలు బాలాజీ నగర్ 11వ లైనుకు చెందిన కుంచాల పార్వతి ఫిర్యాదు చేసింది. స్టేషన్ సీఐ వంశీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలికను కొందరు వ్యక్తులు ప్రేమ పేరుతో తీసుకెళ్లినట్లు గుర్తించారు. బాలాజీ నగర్ 9వ లైనుకు చెందిన దేవళ్ల కొండా అలియాస్ పాండు కొన్నాళ్లుగా బాలికను ప్రేమిస్తున్నానని చెప్పి వేధించేవాడు. ఈ క్రమంలో గతనెల 23న గుంటూరు మార్కెట్ సెంటర్‌కు రమ్మని బెదిరించాడు. ఆమె భయపడి పాండు చెప్పినట్లు మార్కెట్ సెంటర్‌కు వచ్చింది. అక్కడ పాండు, స్నేహితుడైన సుబ్బుతో కలిసి ఆటోలో ఎక్కించుకుని గుంటూరు బస్టాండ్‌కు తీసుకు వెళ్లాడు. అక్కడ నుంచి పాండు బాలికను విజయవాడకు తీసుకు వెళ్లాడు. అక్కడి నుంచి రైలులో వరంగల్, అక్కడి నుంచి నిజామాబాద్‌కు తీసుకెళ్లాడు. అక్కడ స్నేహితుడైన గుంటూరు వైశ్యాబ్యాంక్ కాలనీకి చెందిన కంచర్ల అనిల్‌కుమార్‌కు బాలికను తీసుకొచ్చానని తెలిపాడు. అతడి సాయంతో చెంచోలి అనే ప్రాంతంలో ఒక గదిని తీసుకుని అక్కడ ఉంచాడు. తరువాత రోజు ఉదయం అనిల్, పాండులు కలిసి బాలికను నిర్మల్ ప్రాంతంలోని సాయిబాబా గుడికి తీసుకువెళ్లి మెడలో పసుపు కొమ్మును కట్టాడు. తమకు పెళ్లయిందని ఇకపై భార్యాభర్తలమని పాండు చెప్పాడు. కోరిక తీరిన తర్వాత బాలికను వదిలించుకోవాలని పాండు ప్రయత్నిస్తున్న తరుణంలో తన స్నేహితుల ద్వారా తల్లిదండ్రులు పోలీస్ కేసు పెట్టారని తెలిసింది. పాండు తల్లిదండ్రులతో కలిసి కేసు వాపస్ తీసుకోవాలని బాలిక తల్లిదండ్రులను సైతం బెదిరింపులకు పాల్పడినట్లు డీఎస్పీ తెలిపారు. తల్లి ఒప్పుకోకపోవడంతో పాండు బాలికను ఈనెల 7వ తేదీన గుంటూరుకు తెచ్చి ఇంటి సమీపంలో వదిలి వెళ్లాడు. బాలిక తల్లి పోలీసులకు సమాచారం అందించగా నిఘాతో నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. పాండుపై పోక్సో కేసు నమోదు చేశారు.

సచివాలయ తనిఖీ

కొల్లిపర: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజల వద్ద నుండి వచ్చే ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జీఎస్‌డబ్ల్యూ ఆఫీసర్, డిప్యూటీ ఎంపీడీవో దానయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని తూములూరు గ్రామంలో సచివాలయాన్ని గురువారం జీఎస్‌డబ్ల్యూ ఆఫీసర్ దానయ్య తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు అడుగులు వేయాలని అన్నారు.

చైతన్యపై పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాలి



తెనాలిఅర్బన్: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగ అధ్యక్షుడు పొన్నుగంటి చైతన్యపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం దుర్మార్గమని తెనాలి నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షుడు పల్లె రోహి శామ్యూల్ పేర్కొన్నారు. చైతన్య అరెస్ట్‌ను నిరసిస్తూ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం కొద్దిసేపు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జరిగిన జాప్యం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థి సంఘ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మదిర తేజ, నలుకుర్తి ఉదయ్‌కాంత్, మాదిరెడ్డి శ్రీనురెడ్డి, మంచాల సుకుమార్, పాటిబండ్ల హోసన్నా, చిన్ను, వేమ, రియాజ్, పెరికల ఫృద్వీ, ఇర్ఫాన్, షాహీద్ తదితరులు పాల్గొన్నారు.

ఫైబర్‌నెట్ కేసు క్లోజ్!

మరో కేసు విజయవంతంగా మూసివేయించిన చంద్రబాబు

- ఇప్పటికే అసైన్డ్ భూములు, మద్యం, ఉచిత ఇసుక కేసులు మూసివేత
- సీఐడీని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న వైనం..
- మాట వినని అధికారుల సస్పెన్షన్లు, బదిలీలు
- గతంలో ఫిర్యాదు చేసిన అధికారులపైనా ఒత్తిళ్లు
- సేకరించిన సాక్ష్యాలు.. నిర్ధారించిన అక్రమాలు అటకపైకి..
- ఛార్జిషీట్లు సైతం బుట్టదాఖలా..
- మరిన్ని కేసుల మూసివేతకు రంగం సిద్ధం

సాక్షి, అమరావతి: ఫైబర్ నెట్ కుంభకోణం కేసులో సైతం అనుకున్నదే జరిగింది. ఇప్పటికే పలు కుంభకోణాలకు సంబంధించి సీఐడీ గతంలో నమోదు చేసిన కేసులను కొట్టేయించుకున్న సీఎం చంద్రబాబు తాజాగా ఫైబర్ నెట్ కుంభకోణం కేసును కూడా విజయవంతంగా కొట్టేయించుకున్నారు. ప్రభుత్వం అధీనంలో పనిచేసే సీఐడీని పూర్తిగా అదుపులోకి తీసుకుని అధికారులను ప్రభావితం చేసి అనుకూలంగా మార్చుకున్నారు. మాటవినని అధికారులను సస్పెండ్ చేశారు. పలువురిని బదిలీ చేశారు. దాంతో సీఐడీ కేసులన్నీ ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి.

కుంభకోణాలపై అనేక ఆధారాలు సేకరించిన సీఐడీ...

2014–19 మధ్య కాలంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పలు కుంభకోణాలు జరిగాయి. అసైన్డ్ భూముల కుంభకోణంపై 2020లో, ఫైబర్ నెట్ కుంభకోణంపై 2021లో, మద్యం కుంభకోణం, ఉచిత ఇసుక కుంభకోణాలపై సీఐడీ 2023లో పలు కేసులు నమోదు చేసింది. చంద్రబాబు, ఆయన మంత్రివర్గంలో ఉన్న పలువురిని నిందితులుగా చేర్చింది. చాలా మంది కీలక సాక్షులను విచారించింది. చంద్రబాబు తదితరుల అక్రమాలను, అవకతవకలను, ఆశ్రిత పక్షపాతాన్ని రుజువుచేసే పలు సాక్ష్యాధారాలను సీఐడీ సేకరించింది. అక్రమాలను నిర్ధారించింది. సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి ఏసీబీ కోర్టులో చార్జిషీట్లు సైతం దాఖలు చేసింది.

నిందితులే పాలకులు కావడంతో...

ప్రభుత్వం మారడం, గతంలో పలు కుంభకోణాల కేసులో నిందితులుగా ఉన్న చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, అలాగే లోకేశ్, నారాయణ, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర తదితరులు మంత్రులు కావడంతో పరిస్థితి మారిపోయింది. పరిపాలన మొత్తం తమ చెప్పు చేతల్లో ఉండటంతో నిందితులుగా ఉన్న వారు సీఐడీ అధికారులను తీవ్రంగా ప్రభావితం చేశారు. తమపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసిన పలువురు అధికారులను సస్పెండ్ చేశారు. మరికొందరిని బదిలీ చేశారు. తమకు కావాల్సిన వారిని సీఐడీలోకి తీసుకొచ్చారు. ఇదే సమయంలో గతంలో తమపై సీఐడీకి ఫిర్యాదు చేసిన అధికారులు వాసుదేవరెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులను తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. దీంతో చంద్రబాబు, లోకేశ్, నారాయణ తదితరులపై కేసుల మూసివేతకు సీఐడీ రంగం సిద్ధం చేసింది. గతంలో దర్యాప్తు చేసి సేకరించిన కీలక సాక్ష్యాధారాలన్నింటినీ మూలనపడేసింది.

అంతా రహస్యమే...

చంద్రబాబు తదితరులపై నమోదు చేసిన కేసులను మూసివేయాలని కోరుతూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ పలు పిటిషన్లు దాఖలు చేసింది. వాటిని అత్యంత రహస్యంగా ఉంచింది. ఫిర్యాదుదారులైన వాసుదేవరెడ్డి, మధుసూధన్‌రెడ్డి వంటి అధికారులను కోర్టుకు తీసుకొచ్చింది. చంద్రబాబు తదితరులపై కేసుల ఉపసంహరణకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారి చేత చెప్పించింది. ఏసీబీ కోర్టు సైతం వాస్తవ ఫిర్యాదుదారులు ఎవరో తెలుసుకోకుండా చంద్రబాబు తదితరులపై దాఖలైన పలు కేసులను మూసివేస్తూ ఇటీవల ఉత్తర్వులు వెలువరించింది. ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా జరిగిపోయింది. చంద్రబాబుపై కేసులను మూసివేస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలు ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు. ఏ కారణంతో ఏసీబీ కోర్టు చంద్రబాబు తదితరులపై కేసులను మూసివేసిందో కూడా తెలియడం లేదు. చంద్రబాబుపై కేసుల మూసివేత వ్యవహారం ఇంత రహస్యంగా సాగుతుండటంపై న్యాయ నిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో సర్టిఫైడ్ కాపీలు ఇవ్వండి...

ఈ నేపథ్యంలో చంద్రబాబు, లోకేశ్, నారాయణ తదితరులపై అసైన్డ్ భూములు, మద్యం, ఉచిత ఇసుక కుంభకోణాలకు సంబంధించి సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు, దర్యాప్తులో భాగంగా నమోదు చేసిన వాంగ్మూలాలు, దర్యాప్తు పూర్తి చేసి దాఖలు చేసిన చార్జిషీట్లు, కేసులను మూసివేస్తూ ఇచ్చిన ఉత్తర్వుల సర్టిఫైడ్ కాపీలను అందచేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు విజయవాడ ఏసీబీ కోర్టులో థర్డ్ పార్టీ పిటిషన్లు దాఖలు చేశారు. అయితే ఆ కాపీలను అందచేసేందుకు ఏసీబీ కోర్టు నిరాకరిస్తూ 5వ తేదీన ఉత్తర్వులిచ్చింది. ఆ ఉత్తర్వుల కాపీ 6 రోజుల తర్వాత గురువారం బయటకు వచ్చింది. సువర్ణరాజు పిటిషన్ రాజకీయ ప్రేరేపితంగా కనిపిస్తోందని, అందుకే ఆయన అభ్యర్థనను అనుమతించడం లేదని ఉత్తర్వులో పేర్కొన్నారు.

గౌతంరెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్ కొట్టివేత..

ఫైబర్ నెట్ కుంభకోణానికి సంబంధించి చంద్రబాబుపై గతంలో తాము దాఖలు చేసిన కేసును మూసివేయాలని కోరుతూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతించింది. సీఐడీ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్ట్‌ని వ్యతిరేకిస్తూ ఫైబర్ నెట్ లిమిటెడ్ పూర్వ చైర్మన్, ఫిర్యాదుదారు అయిన పూనూరు గౌతంరెడ్డి దాఖలు చేసిన ప్రొటెస్ట్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టేసింది. ఈ మేరకు న్యాయాధికారి పి.భాస్కరరావు గురువారం తీర్పు వెలువరించారు. చంద్రబాబు తదితరులపై ఫైబర్ నెట్ మూసివేత కోసం సీఐడీ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్ట్‌ని వ్యతిరేకిస్తూ గౌతంరెడ్డి ఏసీబీ కోర్టులో ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. వాస్తవానికి ఫైబర్ నెట్ కుంభకోణం కేసులో తాను ఫిర్యాదుదారునని, కేసు మూసివేతకు ముందు తనకు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా, సీఐడీ ఆ పని చేయలేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఫైబర్‌నెట్ లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న మధుసూధన్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి ఆయన చేత కేసు మూసివేతకు అభ్యంతరం లేదని చెప్పించడం చట్ట విరుద్ధమని ఆయన వివరించారు.

ఫైబర్‌నెట్ రింగ్‌మాస్టర్ చంద్రబాబే

సాక్షి, అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాం (2024–19)లో యథేచ్ఛగా సాగిన దోపిడీ పర్వంలో ఫైబర్ నెట్ కుంభకోణం కూడా ఒక అంకం. చంద్రబాబే ఈ కుంభకోణం రింగ్ మాస్టర్. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌ను తన అస్మదీయుడైన వేమూరి హరికృష్ణకు చెందిన టెరాసాఫ్ట్ కంపెనీకి కట్టబెట్టి నిధులు కొల్లగొట్టారని సీఐడీ పూర్తి ఆధారాలతో నిగ్గు తేల్చింది. అందుకే ఏ1గా చంద్రబాబు, ఏ2గా టెరాసాఫ్ట్ కంపెనీ ఎండీ వేమూరి హరికృష్ణ, ఏ3గా ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్, ఇన్‌క్యాప్ సంస్థలకు అప్పటి ఎండీ కోగంటి సాంబశివరావులతోపాటు మరికొందరిని నిందితులుగా పేర్కొంది.

చంద్రబాబు పన్నాగం ప్రకారమే...

మొత్తం రూ.2 వేల కోట్ల ఈ ప్రాజెక్టు కింద మొదటి దశలో రూ.333 కోట్ల విలువైన పనుల్లో అక్రమాలకు చంద్రబాబు బరితెగించారు. తన సన్నిహితుడైన వేమూరి హరికృష్ణకు చెందిన టెరాసాఫ్ట్‌కే ఈ ప్రాజెక్టును అప్పగించడం కోసం ఆయన్ను ఏపీ ఈ-గవర్నింగ్ కౌన్సిల్‌లో సభ్యునిగా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఆయన్ని ఫైబర్‌నెట్ టెండర్ల మదింపు కమిటీలో సభ్యుడిగా కూడా నియమించారు. ప్రాజెక్టు కోసం బిడ్లు దాఖలు చేసే కంపెనీకి చెందిన వారు టెండర్ల మదింపు కమిటీలో ఉండకూడదన్నది నిబంధన. కానీ చంద్రబాబు ఆ నిబంధనను ఉద్దేశపూర్వకంగానే ఉల్లంఘించారు. ఎలాంటి మార్కెట్ సర్వే చేపట్టకుండానే ఈ ప్రాజెక్ట్ కింద సరఫరా చేయాల్సిన పరికరాలు, వాటి నాణ్యతను ఖరారు చేసి ప్రాజెక్ట్ విలువను అమాంతంగా పెంచేశారు. ఇక ఈ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియ చేపట్టేనాటికి టెరాసాఫ్ట్ కంపెనీ ప్రభుత్వ బ్లాక్ లిస్ట్‌లో ఉంది. కానీ చంద్రబాబు ఆ కంపెనీని బ్లాక్ లిస్టు నుంచి ఏకపక్షంగా తొలగించారు. అనంతరం పోటీలో ఉన్న పలు కంపెనీలను పక్కనబెట్టేశారు. టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని పట్టుబట్టిన అధికారి బి.సుందర్‌ను హఠాత్తుగా బదిలీ చేసి తమకు అనుకూలమైన అధికారులను నియమించారు.

నకిలీ ఇన్‌వాయిస్‌లతో నిధులు కొల్లగొట్టి..

ఇక ప్రాజెక్ట్‌ను అమలు చేయడంలో కూడా టెరాసాఫ్ట్ కంపెనీ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దాంతో 80 శాతం ప్రాజెక్టు పనులు నిరుపయోగంగా మారాయి. మరోవైపు షెల్ కంపెనీల ద్వారా ప్రజాధనాన్ని అక్రమంగా తరలించారు. వేమూరి హరికృష్ణ తన సన్నిహితుడు కనుమూరి కోటేశ్వరరావు సహకారంతో కథ నడిపించారు. వేమూరికి చెందిన కాఫీ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలలో కనుమూరి కోటేశ్వరరావు భాగస్వామిగా ఉన్నారు. వేమూరి హరికృష్ణ, తుమ్మల గోపీచంద్, రామ్‌కుమార్ రామ్మూర్తిలతో కలసి విజయవాడ కేంద్రంగా నెటాప్స్ ఫైబర్ సొల్యూషన్స్ ఎల్ఎల్‌పీ అనే మ్యాన్‌పవర్ సప్లై కంపెనీ పేరిట ఓ షెల్ కంపెనీని సృష్టించారు. ఆ కంపెనీ ఫైబర్ నెట్ ప్రాజెక్టుకు సిబ్బందిని సమకూర్చినట్టు, పర్యవేక్షించినట్టు కథ నడిపించారు. ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న టెరాసాఫ్ట్ కంపెనీ, ఇతర కంపెనీలకు చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా రూ.284 కోట్లు విడుదల చేసింది. నకిలీ ఇన్వాయిస్‌లతో ఆ నిధులను కొల్లగొట్టి, కనుమూరి కోటేశ్వరరావు ద్వారా అక్రమంగా తరలించారు. వాటిలో రూ.144 కోట్లను షెల్ కంపెనీల ద్వారా తరలించారు. ఇక నాసిరకమైన పనులతో కూడా ప్రభుత్వ ఖజానాకు రూ.119.8 కోట్ల నష్టం వాటిల్లిందని నిగ్గు తేల్చింది.

అక్రమాలు తేల్చిన మధుసూధన్‌రెడ్డితోనే అభ్యంతరం లేదని చెప్పించిన సీఐడీ...

ఫైబర్ నెట్ లిమిటెడ్ ఎండీగా మధుసూధన్‌రెడ్డి చంద్రబాబు ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను నిర్ధారించిన విషయాన్ని గౌతంరెడ్డి ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. భారీ మొత్తంలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేల్చిన విషయాన్ని కూడా కోర్టుకు తెలియచేశారు. అయినా మధుసూధన్‌రెడ్డి ఫైబర్ నెట్ కుంభకోణంపై చంద్రబాబు తదితరులపై నమోదు చేసిన కేసును మూసివేసేందుకు అభ్యంతరం లేదని చెప్పడంపై గౌతంరెడ్డి తన పిటిషన్‌లో విస్మయం వ్యక్తం చేశారు. ఈ కుంభకోణం కేసులో సీఐడీ సేకరించిన ఆధారాలను, చార్జిషీట్లు పరిశీలించి ఆ తరువాతనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. సీఐడీ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్ట్, గౌతంరెడ్డి దాఖలు చేసిన ప్రొటెస్ట్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు విన్న ఏసీబీ కోర్టు న్యాయాధికారి భాస్కరరావు గురువారం తన నిర్ణయాన్ని వెలువరించారు. చంద్రబాబు తదితరులపై కేసు మూసివేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతించారు. ఇదే సమయంలో గౌతంరెడ్డి దాఖలు చేసిన ప్రొటెస్ట్ పిటిషన్‌ను తోసిపుచ్చుతూ ఉత్తర్వులిచ్చారు. అయితే ఉత్తర్వుల కాపీ అందుబాటులోకి రాలేదు. ఏ కారణాలతో సీఐడీ పిటిషన్‌ను అనుమతించారు, ఏ కారణాలతో గౌతంరెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చారో అన్న వివరాలు తెలియాల్సి ఉంది.

వైఎస్సార్‌సీపీ ఎస్ఈసీ మెంబర్‌గా ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి

పార్టీ రాష్ట్ర కార్యదర్శులు (పార్లమెంట్)గా 15 మంది..

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(ఎస్ఈసీ) మెంబర్‌గా అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డిని నియమించారు. అలాగే పలువురు నాయకులను పార్టీ రాష్ట్ర కమిటీలో వివిధ హోదాల్లో నియమించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు(పార్లమెంట్)గా 15 మందిని నియమించారు. షేక్ గౌస్‌మొహిద్దీన్, అంబటి రాంబాబు(విజయవాడ పశ్చిమ నియోజకవర్గం), మీర్ హుస్సేన్(విజయవాడ తూర్పు), మీర్జా సంషీర్ అలీ బేగ్(ప్రకాశం జిల్లా మార్కాపురం), ఆర్.శ్రీనివాసులరెడ్డి, కె.కృష్ణమూర్తిరెడ్డి(చిత్తూరు జిల్లా పలమనేరు), పోలు సుబ్బారెడ్డి, ఉపేంద్రరెడ్డి(అన్నమయ్య జిల్లా రాయచోటి), డి.ఉదయ్‌కుమార్(మదనపల్లె), వి.చలపతి(ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కోవూరు), గువ్వల శ్రీకాంత్‌రెడ్డి(అనంతపురం జిల్లా సింగనమల), డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి (తాడిపత్రి), సుభాష్‌చంద్రబోస్(కర్నూలు), రఘునాథ్‌రెడ్డి(వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు), సమ్మటూరు ప్రసాద్‌రెడ్డి(కమలాపురం)లను రాష్ట్ర కార్యదర్శులు(పార్లమెంట్)గా నియమించారు. ఈ మేరకు తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది.

హైందవ ధర్మానికి బాబు సర్కారు తూట్లు

- తిరుమలను రాజకీయ వేదిక చేసుకున్న చంద్రబాబు
- వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట, మాడ వీధుల్లో మాంసం, మద్యం
- వాటి నుంచి దృష్టి మరల్చడానికే బాబు డైవర్షన్ పాలిటిక్స్
- వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీపై బురద జల్లుతున్నారు
- టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు ఫెయిల్
- ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ తిరుమలలో అపశకునాలు
- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ధ్వజం

సాక్షి ప్రతినిధి, తిరుపతి: అధికారం చేపట్టినప్పటి నుంచి చంద్రబాబు ప్రభుత్వం హైందవ ధర్మానికి తూట్లు పొడుస్తోందని, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మండిపడ్డారు. తిరుమలను రాజకీయ వేదిక చేసుకున్న చంద్రబాబు అనుక్షణం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలపై బురద జల్లడమే లక్ష్యంగా చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట, తిరుమలలో మాంసం, మద్యం వినియోగం ఘటనల ద్వారా తిరుమల క్షేత్ర పవిత్రత మంటగలుస్తుంటే.. తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని తేల్చి చెప్పారు. బీఆర్ నాయుడు టీటీడీ పాలకమండలి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే.. తిరుమలలో వరుసగా అపశకునాలు చోటు చేసుకుంటున్నాయని ఆక్షేపించారు. తన వెనుక ఓ న్యాయమూర్తి ఉన్నాడంటూ బీఆర్ నాయుడు, వర్ల రామయ్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడిన భూమన.. దమ్ముంటే ఆ న్యాయమూర్తి పేరు చెప్పాలన్నారు. మరోవైపు తన మీద చేస్తున్న ఆరోపణలపై ఏ విచారణకైనా తాను సిద్ధమేనని.. మరోసారి సవాల్ చేశారు. తిరుపతిలో వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో గురువారం భూమన మాట్లాడారు. పరకామణి వ్యవహారంలో ఏదైనా తప్పులుంటే దానిపై విచారణ చేసి, అందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని తమ నాయకుడు వైఎస్ జగన్ స్పష్టం చేశారని, అయితే దానిని వక్రీకరించి చాలా చిన్న చోరీ అన్నారని ఎల్లోమీడియా, సర్కారు దుష్ప్రచారం చేశాయని భూమన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉద్యమం నుంచి దృష్టి మరల్చేందుకే..

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ జగన్ నేతృత్వంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు అపూర్వ స్పందన లభించిందని, 1.30 కోట్ల మంది సంతకాలు చేశారని భూమన పేర్కొన్నారు. వైద్యకళాశాలల ప్రైవేటీకరణపై ఊపందుకున్న ప్రజా ఉద్యమాన్ని డైవర్ట్ చేయడానికి చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారని విమర్శించారు. దీనికోసమే తిరుమల పవిత్రతను పణంగా పెట్టి అవాస్తవాలను పుట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.

తిరుమల వైభవాన్ని కాపాడింది వైఎస్ జగన్

వైఎస్ జగన్ హయాంలో 2019–24 మధ్య తిరుమల వైభవాన్ని కాపాడడమే కాకుండా సనాతన ధర్మ పరిరక్షణకు రాష్ట్రంలో దాదాపు 3వేల దేవాలయాలను నిర్మించారని భూమన గుర్తుచేశారు. బీఆర్‌నాయుడు టీటీడీ చైర్మన్‌గా ఫెయిలయ్యారని విమర్శించారు. బీఆర్ నాయుడు లాంటి పాపాత్ముడు ఉన్నప్పుడు శ్రీవేంకటేశ్వరుడి దర్శనానికి వెళ్లొద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌పై బురదజల్లడమే పని..

వైఎస్ జగన్ లక్ష్యంగా ఎల్లో మీడియా, ప్రభుత్వం బురద జల్లుతున్నాయని భూమన మండిపడ్డారు. 2015 నుంచి 2025 వరకు టీటీడీ దేవస్థానంలో వాడిన కండువాలు పట్టువస్త్రాలు కావని, సింథటిక్ విజిలెన్స్ నివేదిక పేర్కొంటే అది అంతా వైఎస్సార్ సీపీ హయాంలోనే జరిగిందని తమపై రుద్దడానికి యత్నిస్తున్నారని భూమన ధ్వజమెత్తారు. ఏం జరిగినా అది వైఎస్సార్‌సీపీకి అంటగట్టడం తగదన్నారు. తనను తాను సనాతనిగా ప్రకటించుకున్న పవన్ తిరుమలలో మాత్రమే హడావుడి చేస్తున్నారని విమర్శించారు. అహోబిలంలో నాలుగు నెలల క్రితం దొంగతనం జరిగితే ఎందుకు ఏ రకమైన చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

ఇదేం ప్రజాస్వామ్యం.. ఇదేం విడ్డూరం!

2024 ఎన్నికల అవకతవకలపై రాజ్యసభ వేదికగా నిప్పులు చెరిగిన వైఎస్సార్‌సీపీ ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చతెచ్చేలా 2024 ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలను వైఎస్సార్‌సీపీ ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి మరోసారి దేశం దృష్టికి తీసుకొచ్చారు. రాజ్యసభలో గురువారం ఎన్నికల సంస్కరణల అంశంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏపీ ఎన్నికల్లో చోటుచేసుకున్న పలు అంశాలను సభదృష్టికి తీసుకొచ్చారు. ఎన్నికల సంఘం (ఈసీ) తీరును ఎండగట్టారు. చైర్మన్ స్థానంలో ఉన్న డిప్యూటీ చైర్మన్ పదేపదే అడ్డుకునే ప్రయత్నం చేసినా.. ఆయన వెనక్కి తగ్గకుండా ఏపీలో జరిగిన ప్రజాస్వామ్య హననాన్ని ఎలుగెత్తి చాటారు. రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు లాజిక్‌కు, చట్టానికి అందని విధంగా ఉన్నాయని చెప్పారు. 'ఒకేసారి, ఒకే రిజిస్టర్ ద్వారా ఓటింగ్ జరిగితే.. పార్లమెంటు, అసెంబ్లీ ఓట్ల మధ్య అంత భారీ వ్యత్యాసం ఎలా వస్తుంది?' అని నిలదీశారు. కడప నియోజకవర్గంలోని 28వ నంబర్ పోలింగ్ బూత్‌లో జరిగిన ఒక ఘటనను ఆయన సభ ముందుంచారు. 'అక్కడ వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థికి 472 ఓట్లు పోలయ్యాయి. కానీ.. అదే పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి కేవలం ఒక్క ఓటు మాత్రమే పడింది. ఒక పార్టీ అభిమాని ఎంపీ స్థానానికి ఓటేసి, ఎమ్మెల్యే స్థానానికి వేయకపోవడం నమ్మశక్యంగా ఉందా? ఇది కచ్చితంగా టెక్నికల్ మానిప్యులేషన్ (సాంకేతిక మోసం) కాదా?' అని ప్రశ్నించారు. అంతేగాక మైదుకూరులో ఓటర్ల సంఖ్య కంటే పోలైన ఓట్ల సంఖ్య ఎక్కువగా నమోదైందని, కానీ ఫామ్–20లో మాత్రం 'సున్నా' అని చూపించారని, ఇంతకంటే ఘోరం మరొకటి ఉంటుందా అని ఆవేదన వ్యక్తం చేశారు.

చీకటి పడ్డాక ఓట్లెలా పెరిగాయి?

మరోవైపు పోలింగ్ సమయం సాయంత్రం 6 గంటలకు ముగిసినప్పటికీ, ఆ తర్వాత గంటల తరబడి పోలింగ్ శాతాలు అమాంతం ఎలా పెరిగాయని ప్రశ్నించారు. 'అధికారిక సమయం ముగిశాక ఓట్లశాతం పెరగడం అసాధ్యం. దీనివెనుక ఏం జరిగింది? పోలింగ్ కేంద్రాల్లో ఏం జరిగిందో తెలుసుకునేందుకు అభ్యర్థులు సీసీటీవీ ఫుటేజీని అడిగితే.. ఈసీ ఎందుకు ముఖం చాటేసింది. పారదర్శకత పాటించాల్సిన ఎన్నికల సంఘం, ఫుటేజీని దాచిపెట్టడం ద్వారా ఎవరిని కాపాడాలని చూస్తోంది? దొంగను కాపాడేందుకే సీసీ ఫుటేజీని ఇవ్వలేదా?' అని ప్రశ్నించారు.

ఓటర్ల తొలగింపు కుట్ర

ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా సవరణ పేరుతో పెద్దఎత్తున కుట్ర జరిగిందని సుబ్బారెడ్డి ఆరోపించారు. క్షేత్రస్థాయిలో టీచర్లపై ఒత్తిడి తెచ్చి హడావుడిగా సర్వేలు చేసి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించారని చెప్పారు. సుబ్బారెడ్డి ఏపీ ఎన్నికల అక్రమాల చిట్టా విప్పుతుండగా.. సభలో డిప్యూటీ చైర్మన్ హరివంశ్ పదేపదే జోక్యం చేసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల గురించి మాట్లాడవద్దని, సబ్జెక్టుకే పరిమితం కావాలని వారించారు. అయినప్పటికీ, ఇది దేశవ్యాప్త సమస్య అని, ఎన్నికల సంఘం విశ్వసనీయతకు సంబంధించిన అంశమని స్పష్టం చేస్తూ సుబ్బారెడ్డి తన వాదనను బలంగా వినిపించారు.

చెరువులను చెరబట్టిన సీఆర్‌డీఏ

రాజధానిలో తుళ్లూరు, పిచ్చుకలపాలెం చెరువులను కబ్జా చేసి, వాటిలో రైతులకు ప్లాట్లు

- టీడీపీ సానుభూతిపరులు, ప్రభుత్వ పెద్దల సన్నిహితులకూ వీటిలో ప్లాట్లు!
- దొండపాడు చెరువును కబ్జా చేసి సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం
- సుప్రీం కోర్టు, ఎన్జీటీ తీర్పులనూ అపహాస్యం చేస్తున్న బాబు సర్కారు

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతి పేరుతో ఆ ప్రాంత రైతులకు చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు అన్నీ ఇన్నీ కావు. తొలి దశ కింద పదేళ్ల క్రితం భూ సమీకరణకు భూములిచ్చిన రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లలో కొన్ని రిజిస్ట్రేషన్ చేసినా, ఇప్పటి వరకు ఆ ప్లాట్లను అభివృద్ధి చేయలేదు. మరికొందరికి అసలు ప్లాట్లే ఇవ్వలేదు. ఇప్పుడు రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) చెరువు భూములను ప్లాట్లుగా మార్చి, రైతులకు ఇచ్చి, వారిని మోసం చేస్తోంది. ఇది రైతులకు ఇచ్చిన హామీకి పూర్తి విరుద్ధం. పైగా, భవిష్యత్తులో ఇవి చెరువు భూములంటూ ప్రభుత్వమే ఇక్కడి నుంచి రైతుల ఇళ్లను కూలగొట్టి, పంపించేసే అవకాశాలు అధికం. ఇలా చంద్రబాబు ప్రభుత్వం రైతులకు కూడా వెన్నుపోటు పొడుస్తోంది. సందట్లో సడేమియాగా అర్హులు కాని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులకూ ప్లాట్లు ఇచ్చుకుంటోంది. రాజధాని ప్రాంతంలో పలువురు రైతులను నిలువునా ముంచేందుకు చంద్రబాబు సర్కారు నేతృత్వంలోని సీఆర్‌డీఏ చెరువుల భూములను కబ్జా చేసింది. రాజధాని కోసం భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్) కింద భూములు ఇచ్చిన రైతులకు వాటిలో రెసిడెన్షియల్ ప్లాట్లు (నివాస స్థలాలు) రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చింది. ఆ ముసుగులో టీడీపీ సానుభూతిపరులు, ప్రభుత్వ పెద్దల సన్నిహితులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిందంటూ రైతులు ఆరోపిస్తున్నారు. తుళ్లూరు, పిచ్చుకలపాలెం చెరువు భూములలో రెసిడెన్షియల్ ప్లాట్లను సీఆర్‌డీఏ రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడమే అందుకు ఆధారం. దొండపాడు చెరువును కబ్జా చేసి, చదును చేసి సీడ్ యాక్సిస్ రోడ్డును నిర్మించడం మరో నిదర్శనం. గుంటూరు జిల్లా తుళ్లూరు, తాడికొండ, మంగళగిరి మండలాల్లో 29 గ్రామాలలోని 29,233 మంది రైతులు 34,937.33 ఎకరాలను రాజధాని నిర్మాణం కోసం 'భూ సమీకరణ' కింద సీఆర్‌డీఏకు ఇచ్చారు. ఈ రైతులకు మెట్ట భూమి ఎకరానికి అభివృద్ధి చేసిన 1000 గజాల రెసిడెన్షియల్, 200 గజాల వాణిజ్య (కమర్షియల్) ప్లాట్లు ఇస్తామని, మాగాణి (జరీబు) భూమైతే ఎకరానికి 1000 గజాల నివాస, 450 గజాల కమర్షియల్ ప్లాట్ ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ మేరకు 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్లను కేటాయించామని, ఇప్పటివరకూ 27,105 మంది రైతులకు 61,753 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామని సీఆర్‌డీఏ చెబుతోంది. ఇంకా 2,128 మంది రైతులకు 7,668 ప్లాట్లను ఇవ్వాల్సి ఉందని పేర్కొంది.



తుళ్లూరు చెరువు, దొండపాడు చెరువును ఆక్రమించి సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం

చెరువును అసైన్డు భూమిగా చిత్రీకరించి..

తుళ్లూరు మండలం పిచ్చుకలపాలెంలో రీసర్వే అండ్ రీసెటిల్‌మెంట్ రిజిస్టర్ (ఆర్ఎస్ఆర్) ప్రకారం సర్వే నంబరు 87లో 11.25 ఎకరాలు, సర్వే నంబరు 88లో 0.31, 89లో 0.59 ఎకరాలు చెరువు భూమి అని స్పష్టంగా ఉంది. ఆ గ్రామ భౌగోళిక మ్యాప్‌లోనూ సర్వే నంబరు 87లో చెరువు ఉన్నట్లు చూపుతోంది. కానీ, ఆ చెరువు భూమిలో 78 మందికి సీఆర్‌డీఏ రెసిడెన్షియల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ కూడా చేసి ఇచ్చేసింది. ఆ ప్లాట్ల రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే నంబరు 87లో భూమి అసైన్డు భూమిగా సీఆర్‌డీఏ పేర్కొనడం గమనార్హం. అంటే... పిచ్చుకలపాలెం చెరువులో 11.25 ఎకరాల భూమిని అసైన్డు భూమిగా మార్చేశారన్నది స్పష్టమవుతోంది. కొండవీటి వాగు వరదను మళ్లించేందుకు నెక్కల్లు నుంచి పిచ్చుకలపాలెం వరకూ 7.83 కిలోమీటర్ల పొడవున తవ్వుతున్న గ్రావిటీ కెనాల్‌ను పిచ్చుకలపాలెం చెరువులోనూ కొంత భాగం తవ్వారు. ఆ కెనాల్‌కు అటు ఇటుగా ఈ 78 మందికి ప్లాట్లు కేటాయించడం గమనార్హం. ఇక తుళ్లూరులో సర్వే నెంబరు 80లో 33.06 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉంది. 'మీ భూమి' వెబ్‌సైట్‌లో ఇప్పటికీ అది చెరువు భూమే అని అడంగల్ రికార్డు స్పష్టం చేస్తోంది. కానీ.. ఆ చెరువు భూమిలో 65 మందికి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేసింది. ఇక ప్రధాన రాజధాని ప్రాంతం (సీడ్ కేపిటల్)ను కోల్‌కత–చెన్నై జాతీయ రహదారితో అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న సీడ్ యాక్సెస్ రోడ్డు కోసం దొండపాడు చెరువును సీఆర్‌డీఏ కబ్జా చేయడం గమనార్హం. ఆ చెరువును చదును చేసి రోడ్డు నిర్మించింది.

చెరువును పరిరక్షించాల్సింది పోయి..

కొండవీటివాగు, పాలవాగు ముంపు నుంచి రాజధాని అమరావతిని తప్పించడానికి ప్రపంచ బ్యాంకు సూచనల మేరకు నెదర్లాండ్‌కు చెందిన నిపుణులు రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముంపు ముప్పు నివారణ పనులను సీఆర్‌డీఏ చేపట్టింది. చిన్నపాటి వర్షం కురిస్తే హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాలకు తరచుగా ముంపు సమస్య ఉత్పన్నమవుతోంది. దీనికి ప్రధాన కారణం చెరువులు, వాగులు, వంకలు ఆక్రమించడమేనన్నది బహిరంగ రహస్యమే. అసలే ముంపు ముప్పు ఉన్న రాజధాని ప్రాంతంలో చెరువులను కబ్జా చేసి, వాటి స్వరూపాన్ని మార్చేస్తే వరద ముప్పు మరింత పెరుగుతుందని పర్యావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వరద ముప్పు, భూగర్భ జలాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే.. ఎలాంటి పరిస్థితుల్లోనూ చెరువులు, వాగులు, వంకలు, నదులు, జలాశయాల భూమిని ఇతర అవసరాలకు మళ్లించకూడదని.. వాటిని పూర్తి స్థాయిలో పరిరక్షించే బాధ్యత ప్రభుత్వాలదేనని సుప్రీం కోర్టు, జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) అనేక సార్లు స్పష్టమైన ఆదేశాలిచ్చాయని గుర్తుచేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి చెరువు భూములను రెసిడెన్షియల్ ప్లాట్ల కింద ఇచ్చేయడం, సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మించడం సుప్రీంకోర్టు, ఎన్జీటీ ఆదేశాలను అపహాస్యం చేయడమేనని పర్యావరణవేత్తలు, న్యాయనిపుణులు అంటున్నారు.

అనర్హులే అధికం..

రాజధానికి భూములిచ్చిన రైతులకు మాత్రమే ల్యాండ్ పూలింగ్ స్కీం కింద అభివృద్ధి చేసిన రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు సీఆర్‌డీఏ ఇవ్వాలి. ఆ ప్లాట్లను భూసమీకరణ కింద తీసుకున్న భూములలోనే ఇవ్వాలి. కానీ.. పిచ్చుకలపాలెం చెరువు భూమిలో 78 మందికి, తుళ్లూరు చెరువు భూమిలో 65 మందికి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం బట్టి చూస్తే.. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకూ చంద్రబాబు సర్కారు వెన్నుపోటు పొడిచిందన్నది స్పష్టమవుతోంది. ఆ ప్లాట్లలో ఇళ్లను నిర్మించుకుంటే.. చట్టప్రకారం భవిష్యత్‌లో వాటిని కూల్చేయడం ఖాయమని, అప్పుడు తమ పరిస్థితి ఏమిటని రైతులు నిలదీస్తున్నారు. ఇక్కడ టీడీపీ సానుభూతిపరులు, ప్రభుత్వ పెద్దలకు సంబంధించిన వారికి కొన్ని ప్లాట్లు అక్రమంగా కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే చెరువు భూమిని సీఆర్‌డీఏ అసైన్డు భూమిగా చిత్రీకరించిందని మండిపడుతున్నారు. చెరువును మాయం చేస్తే భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, వాతావరణ సమతుల్యత దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడతామని పిచ్చుకలపాలెం, తుళ్లూరు వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చెరువు భూమిలో ప్లాట్లు ఎలా ఇస్తారు?

పిచ్చుకలపాలెంలో సర్వే నంబరు 87లో 11.25 ఎకరాల భూమిలో చెరువు ఉంది. ఆర్ఎస్ఆర్, రెవెన్యూ మ్యాప్ ప్రకారం ఆ సర్వే నంబరులో చెరువు ఉందన్నది స్పష్టం. సీఆర్‌డీఏ అధికారులు 78 మందికి రెసిడెన్షియల్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేశారు. ఇది అక్రమం కాదా? ఆ ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకుంటే భవిష్యత్తులో వాటిని కూల్చరని గ్యారంటీ ఇచ్చేదెవరు? రాజధానికి భూములు ఇచ్చిన పాపానికి మాకు చెరువు భూమిలో ప్లాట్లు అంటగట్టి మోసం చేస్తారా? పిచ్చుకలపాలెం చెరువు భూమిలో ప్లాట్లు ఇచ్చిన వారిలో రైతులు కాని వారు కూడా ఉన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

– బ్రహ్మంచౌదరి, రైతు, పిచ్చుకలపాలెం

క్లుప్తంగా...

రూ.15,651 కోట్లు ప్రభుత్వమే భరించే అవకాశం

ఏపీఎస్పీడీసీఎల్ సీజీఎం ఉమాపతి

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి, అమరావతి: విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు ప్రతిపాదించిన రూ.15,651 కోట్ల విద్యుత్ చార్జీల భారం వినియోగదారులపై పడదని, దానిని రాష్ట్ర ప్రభుత్వమే భరించే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఎస్పీడీసీఎల్) చీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం) ఎం.ఉమాపతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు, దక్షిణ, మధ్య ప్రాంత విద్యుత్ డిస్కంలు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సీ)కి సమర్పించిన ఆదాయ అవసరాల నివేదికలో ఆదాయ లోటును భర్తీ చేసుకోవడానికి రూ.15,651 కోట్ల టారిఫ్ ప్రతిపాదనలు చేశాయి. దీనిపై 'మళ్లీ రూ.15,651 కోట్ల కరెంట్ చార్జీల వడ్డన' శీర్షికతో గురువారం 'సాక్షి' ప్రచురించిన కథనంపై సీజీఎం స్పందించారు. విద్యుత్ ఫుల్ కాస్ట్ టారిఫ్‌కు, గృహ విద్యుత్ వినియోగదారుల నుంచి వసూలు చేసే యూనిట్ ధరకు మధ్య వ్యత్యాసాన్ని ఏటా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో డిస్కంలకు చెల్లిస్తుంటుందని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన సబ్సిడీ మొత్తాన్నీ రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తోందని, ఈ ఏడాదీ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ మొత్తాన్ని అందించే అవకాశం ఉందని ఆయన వివరించారు.

బెయిల్‌పై విడుదలైన పానుగంటి చైతన్య

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): గుంటూరు జిల్లా జైలు నుంచి వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య గురువారం రాత్రి బెయిల్‌పై విడుదలయ్యారు. రాష్ట్రంలోని విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు టీడీపీ కూటమి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలంటూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈనెల 8న తాడేపల్లిలోని సాంఘిక సంక్షేమ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ఘటనపై పానుగంటి చైతన్యతోపాటు పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని మంగళగిరి కోర్టులో హాజరుపరిచి, గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. మూడు రోజులుగా జిల్లా జైల్లో ఉన్న చైతన్య గురువారం రాత్రి విడుదలయ్యారు.

నానో ఎరువులు అంటగట్టొద్దు

ఏపీ వ్యవసాయమిషన్ మాజీ వైస్‌చైర్మన్ నాగిరెడ్డి

సాక్షి, అమరావతి: నానో ఎరువులను రైతులకు బలవంతంగా అంటగట్టే ఆలోచన విరమించుకోవాలని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) మాజీ సభ్యుడు, ఏపీ వ్యవసాయమిషన్ మాజీ వైస్‌చైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. రైతుకు లాభం ఉంటే వెళ్లి మళ్లీ కొనుక్కుంటాడని, బలవంతంగా అంటగట్టడం సరికాదని పేర్కొన్నారు. నానో యూరియా వినియోగంతో పంట పెరుగుదల, భూమి ఆరోగ్యంపై ఐదేళ్లపాటు అధ్యయనం చేసేందుకు రూ.21.2 కోట్ల విలువైన ప్రాజెక్టు కోసం ఐసీఏఆర్‌తో కేంద్రప్రభుత్వం ఎంవోయూ చేసుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ రాజీనామాలపై సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేయండి

హైకోర్టులో మండలి చైర్మన్ అప్పీల్

సాక్షి, అమరావతి: శాసన మండలి సభ్యుడు (ఎమ్మెల్సీ) జయమంగళ వెంకటరమణ తన పదవికి సమర్పించిన రాజీనామా విషయంలో తగిన విచారణ జరిపి నాలుగు వారాల్లో నిర్ణయం వెలువరించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు ధర్మాసనం ముందు అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై గురువారం ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య ధర్మాసనం విచారణ జరిపింది. మండలి చైర్మన్ తరపు న్యాయవాది వై.రాజారత్నం వాదనలు వినిపిస్తూ, ఈ అప్పీల్‌పై అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. ఈ అప్పీల్‌లో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తారని తెలిపారు. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

టీడీపీ ఆఫీసులో కాఫీ కబుర్లు

పాల్గొన్న సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: టీడీపీ నేతలు, కార్యకర్తలను కలిసేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో గురువారం మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో కాఫీ కబుర్లు పేరుతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీశక్తి, తల్లికి వందనం పథకాలు అమలు చేస్తున్నామని, మహిళల ఓటు బ్యాంక్ మెజార్టీ మనకే వచ్చేలా చూసే బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలను, భావజాలాన్ని ప్రతి కార్యకర్తకు తెలియాల్సిన అవసరం ఉందని చెప్పారు.

యూటీసీ–ఐఎస్‌టీకి తేడా తెలియదా?

వైఎస్ వివేకా హత్య కేసులో పాఠకులను తప్పుదారి పట్టించేందుకు ఈనాడు కథనం

- కిరణ్ యాదవ్ ఫోన్ నుంచి వైఎస్ అర్జున్ రెడ్డి ఫోన్‌కు మెసేజ్‌పై వక్రీకరణ
- అర్ధరాత్రి 1.42 గంటలకే మెసేజ్ అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం
- యూటీసీ కాలమానానికి– భారతీయ కాలమానానికి 5.30గంటల తేడాను ఉద్దేశపూర్వకంగా విస్మరించిన పచ్చపత్రిక
- మెసేజ్ వెళ్లింది భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 7.12 గంటలకు..
- వివేకా హత్య విషయం ఉదయం 6.30 గంటలకే అందరికీ తెలిసింది
- ఇక 7.12 గంటలకు మెసేజ్ వెళ్లడంతో అసాధారణం ఏముంది?
- పచ్చపత్రిక దుష్ప్రచారాన్ని ఎండగట్టిన వైఎస్సార్‌సీపీ నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి



60	To 7032025252 Reddy Arjun * Direction Outgoing	3/15/2019 1:42:42 AM(UTC+0)		Sent	Vivekam sir
61	To 7032025252 Reddy Arjun * Direction Outgoing	3/15/2019 1:42:32 AM(UTC+0)		Sent	Arjun anna sir chanipoyadu anna

యూటీసీ కాలమానం ప్రకారం అర్ధరాత్రి 1.42.గంటలకు ఫోన్ కు మెసేజ్ వచ్చినట్టు పిటిషన్ లో పేర్కొన్న విషయం.. అంటే ఐఎస్‌టీ సమయం ప్రకారం ఉదయం 7.12 గంటలు అని స్పష్టం అవుతోంది

సాక్షి, అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో పాఠకులను తప్పుదారి పట్టించేందుకు పచ్చ పత్రిక ఈనాడు కుతంత్రాలను కొనసాగిస్తూనే ఉందని వైఎస్సార్‌సీపీ నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి గురువారం విమర్శించారు. అందుకోసం తనదైన శైలిలో వక్రీకరణకు, దుష్ప్రచారానికి తెగబడుతోందని పేర్కొన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా, అధికారికంగా ఉత్తర్వుల కాపీ అందకుండా.. సీబీఐ దర్యాప్తునకు పాక్షిక అనుమతి వార్తను ప్రచురిస్తూ, తప్పుడు సమయాన్ని ముద్రించి పాఠకులకు అనుమానాలు కలిగేలా చేయాలని కుట్ర పన్నిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసును మరింత లోతైన దర్యాప్తునకు సీబీఐని ఆదేశించాలన్న సునీత పిటిషన్‌పై వెలువడిన పాక్షిక అనుమతి వార్తను 'ఉత్తర్వుల కాపీ అందకుండానే' వక్రీకరించే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. అర్ధరాత్రి 1.42 గంటలకే హత్య వార్త మెసేజ్ కిరణ్ యాదవ్ మొబైల్ ఫోన్ నుంచి అర్జున్‌రెడ్డి మొబైల్ ఫోన్‌కు వెళ్లిందని పాఠకుల మనస్సుల్లో విషబీజాలు నాటేందుకు ఎల్లో మీడియా కథనాన్ని ప్రచురించిందన్నారు. యూనివర్సల్ టైమ్ కోఆర్డినేటెడ్(యూటీసీ) కాలమానానికి, భారతీయ కాలమానం అయిన ఇండియన్ స్టాండర్డ్ టైమ్ (ఐఎస్‌టీ)కి తేడా కూడా గుర్తించకుండా విష ప్రచారానికి పాల్పడుతుండడాన్ని శ్రీకాంత్‌రెడ్డి ఎండగట్టారు. ఈ అంశంపై పచ్చపత్రిక దుష్ప్రచారాన్ని ఆయన మీడియాకు వివరించారు. ఈ హత్య కేసులో ఏ2గా ఉన్న సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్ యాదవ్ ఫోన్ నుంచి వైఎస్ ప్రకాశ్ రెడ్డి మనవడు వైఎస్ అర్జున్ రెడ్డి ఫోన్‌కు వచ్చిన మెసేజ్‌పై సమగ్ర దర్యాప్తు చేయాలని సునీత తన పిటిషన్‌లో కోరారు. అదే విషయాన్ని న్యాయస్థానం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఉత్తర్వులు రాకముందే చంద్రబాబు అనుకూల ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని షురూ చేసింది. సునీత తన పిటిషన్‌లో లేవనెత్తిన అంశాలకు వక్రభాష్యం చెబుతూ చంద్రబాబు డైరెక్షన్‌లో ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు ఎల్లోమీడియా యత్నిస్తోందని శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. ఈ అంశంపై పచ్చపత్రిక దుష్ప్రచారాన్ని ఆయన మీడియాకు వివరించారు.

వక్రీకరణకు నిలువుటద్దం

కిరణ్ యాదవ్ మొబైల్ ఫోన్ నుంచి 2019, మార్చి 14న అర్ధరాత్రి యూటీసీ కాలమానం ప్రకారం 1.42.42 గంటలకు అర్జున్‌రెడ్డి మొబైల్ ఫోన్‌కు మెసేజ్ వెళ్లిందని సీబీఐ వెల్లడించింది. అంటే యూటీసీ సమయానికి 5.30 గంటల సమయం కలిపితే భారతీయ కాలమానం ఐఎస్‌టీ వస్తుంది. ఆ ప్రకారం 1.42 గంటలకు 5.30 గంటల సమయం కలిపితే... ఉదయం 7.12 గంటలు అవుతుంది. అంటే కిరణ్ యాదవ్ మొబైల్ ఫోన్ నుంచి అర్జున్‌రెడ్డి మొబైల్ ఫోన్‌కు 2019, మార్చి 15 ఉదయం 7.12 గంటలకు వివేకానందరెడ్డి హత్యకు గురయ్యారని మెసేజ్ వచ్చింది. అయితే ఎల్లో మీడియా పాఠకులను తప్పుదారి పట్టిస్తూ అసత్య కథనాన్ని వండి వార్చింది. అర్ధరాత్రి 1.42 గంటలకే హత్య వార్త మెసేజ్ కిరణ్ యాదవ్ మొబైల్ ఫోన్ నుంచి అర్జున్‌రెడ్డి మొబైల్ ఫోన్‌కు వెళ్లిందని పాఠకుల మనస్సుల్లో విషబీజాలు నాటేందుకు ఎల్లో మీడియా కథనాన్ని ప్రచురించింది.

'యూటీసీ'కి 5.30గంటల తరువాత 'ఐఎస్‌టీ'

గూగుల్, ఇతర అంతర్జాతీయ సంస్థలు, దర్యాప్తు సంస్థలు తమ రికార్డుల్లో అంతర్జాతీయ కాలమానం అంటే యూటీసీని నమోదు చేస్తాయి. వాటిని వివిధ దేశాలు తమ కాలమానానికి అనుగుణంగా పరిగణనలోకి తీసుకుంటాయి. ఇది అంతర్జాతీయంగా సర్వసాధారణ ప్రక్రియ. ఇక యూటీసీ కాలమానం కంటే భారతీయ కాలమానం ఐఎస్‌టీ 5.30 గంటల తరువాత ఉంటుంది. అంటే యూటీసీలో పేర్కొన్న సమయానికి 5.30గంటలు కలిపితే భారతీయ కాలమానం–ఐఎస్‌టీ వస్తుంది. ఇది హైస్కూల్లోనే విద్యార్థులకు బోధించే విషయం. అదేమీ ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టిందీ కాదు. ఎవరికీ తెలియంది కూడా కాదు. అయినా సరే ఎల్లోమీడియా ఆ విషయాన్ని విస్మరిస్తూ దుష్ప్రచారానికి యత్నిస్తున్నాయి.

లొంగిపోవడానికి వస్తే అరాచకం!

• అక్రమ కేసులో పిన్నెల్లి సోదరులకు 14 రోజుల రిమాండ్ • నెల్లూరు జైలుకు తరలింపు

మాచర్ల/మాచర్ల రూరల్/నరసరావుపేట రూరల్/బాపట్ల : చంద్రబాబు ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన కేసులో సుప్రీంకోర్టు సూచన మేరకు పిన్నెల్లి సోదరులు పల్నాడు జిల్లా మాచర్ల కోర్టులో లొంగిపోవడానికి వచ్చిన సందర్భంగా ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు పోలీసులు ప్రజాస్వామ్యాన్ని మంటగలిపే రీతిలో వ్యవహరించారు. మాచర్ల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా అడుగడుగునా తనిఖీలు చేస్తూ షాపులు.. దుకాణాలను బంద్ చేయించారు. సంఘీభావం తెలపడానికి వచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులను బలవంతంగా అడ్డుకున్నారు. జిల్లా వ్యాప్తంగా, మాచర్లలో వైఎస్సార్‌సీపీకి చెందిన పలువురు పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు. పలువురిని హెచ్చరిస్తూ నోటీసులు ఇచ్చారు. కోర్టు వద్ద స్వయంగా జిల్లా ఎస్పీ బందోబస్తు పర్యవేక్షించారు. తుదకు పిన్నెల్లి కుటుంబ సభ్యులను, బంధువులను కూడా వారి ఇంట్లోకి అనుమతించక పోవడం ప్రభుత్వ అరాచకానికి అద్దం పడుతోంది. మాచర్ల నియోజకవర్గంలో మే 24వ తేదీన వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నాయకులు బోదిలవీడు వద్ద జవిశెట్టి వెంకటేశ్వర్లు, (అలియాస్ మొద్దయ్య) కోటేశ్వరరావులను తెలుగుదేశం పార్టీ వారే హత్య చేశారని అప్పటి ఎస్పీనే స్పష్టం చేశారు. అయినప్పటికీ ఈ ఘటనలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలపై అక్రమ కేసు బనాయించారు. ఈ హత్య కేసులో తమకు ఏమీ సంబంధం లేదని పీఆర్కే సోదరులు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించి, బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. సుప్రీంకోర్టు కొన్ని రోజుల పాటు మధ్యంతర బెయిల్ కూడా మంజూరు చేసింది. అనంతరం బెయిల్ రద్దు చేస్తూ లొంగిపోవాలని చెప్పింది. ఈ క్రమంలో గురువారం ఉదయం పీఆర్కే సోదరులు తమ లాయర్లతో కలిసి మాచర్ల కోర్టుకు హాజరయ్యారు. జూనియర్ సివిల్ జడ్జి, కోర్టు అడిషినల్ జడ్జి ప్రశాంత్ వారికి ఈ నెల 24 వరకు రిమాండ్ విధించగా వైద్య పరీక్షలు చేయించి నెల్లూరు జైలుకు తరలించారు.

పట్టణంలో పీఆర్కే, పీవీఆర్ గృహాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్న పోలీసులు

పిన్నెల్లి సోదరులను జైలులోకి తీసుకెళ్తున్న దృశ్యం

గృహ నిర్బంధాలు.. బెదిరింపులు

పిన్నెల్లి సోదరులకు సంఘీభావం తెలిపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పిన్నెల్లి నివాసం వద్దకు బయలుదేరగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. మాచర్ల పట్టణానికి నలువైపులా కంచె, బారికేడ్లను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ ఐడి కార్డు ఉంటేనే పట్టణంలోనికి అనుమతించారు. రాయవరం జంక్షన్, రచ్చమల్లపాడు, కొత్తపల్లి, గుంటూరు, నర్సరావుపేట రోడ్లు, జమ్మలమడక రహదార్లలో తనిఖీలు చేశారు. కోర్టు వద్ద స్వయంగా జిల్లా ఎస్పీ బందోబస్తు పర్యవేక్షించారు. పీఆర్కేను చూసేందుకు వారి సోదరి, పెద్దమ్మ, బంధువులు వచ్చినా అనుమతించ లేదు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల, పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. శ్యామల భర్త నర్సారెడ్డిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో ఉంచారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, సత్తెనపల్లి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డిలను అడ్డగించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో బ్లడ్ బుక్‌ను నడుపుతున్నారని మండిపడ్డారు. నీచ రాజకీయాలకు త్వరలోనే ప్రజలు చరమగీతం పాడతారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌లు నరసరావుపేటలో మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం పోలీసుల ద్వారా అడ్డుకుంటోందని ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లాలో పార్టీ నేతలు వరికూటి అశోక్ బాబు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, డాక్టర్ అశోక్ కుమార్, ఈవూరి గణేష్, గాదె మధుసూదన్‌రెడ్డి తదితరులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

ప్రజాస్వామ్యం ఖూనీ

న్యాయస్థానంపై గౌరవంతో, న్యాయంపై నమ్మకంతో వారి ఆదేశాల మేరకు కోర్టులో హాజరవుతున్నాం. ఈ సందర్భంగా మాకు సంఘీభావం తెలిపేందుకు వస్తున్న ప్రజలను, నాయకులను, కార్యకర్తలను అడుగడుగునా అడ్డుకోవటం దారుణం. నేతల అక్రమ నిర్బంధాలేంటి? రోడ్లపై అడ్డగింతలేంటి? ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి చర్యలు మంచివి కావు.

– పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

అఖండ-2కు హైకోర్టు షాక్

- టికెట్ రేట్లు పెంచుతూ ఇచ్చిన మెమో రద్దు
- కోర్టు వద్దన్నా.. ధరలెలా పెంచుతారని మండిపాటు
- తెలంగాణ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిపై ఆగ్రహం
- ధిక్కరణగా పరిగణించి ఎందుకు చర్యలు తీసుకోవద్దని నిలదీత

సాక్షి, హైదరాబాద్: టీడీపీ ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ నటించిన అఖండ-2 చిత్రానికి తెలంగాణ హైకోర్టులో భారీ షాక్ తగిలింది. టికెట్ల రేట్లు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన మెమోను నిలిపివేసింది. ఈ సందర్భంగా హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులో టికెట్ల అంశంపై విచారణ పెండింగ్‌లో ఉండగా మెమో ఎలా జారీ చేస్తారని ప్రశ్నించింది. న్యాయస్థానం అంటే లెక్కలేనితనాన్ని సహించమని.. సుమోటోగా ధిక్కరణ కింద చర్యలు ఎందుకు తీసుకోవద్దని ప్రభుత్వ న్యాయవాదిని అడిగింది. కోర్టులు ఇలాంటి మెమోలను నిలిపివేసిన తర్వాత కూడా పదేపదే ఇలా జారీ చేయడమేంటని అసహనం వ్యక్తం చేసింది. హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితోపాటు తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్ అండ్ థియేటర్ అభివృద్ధి సంస్థ, 14 రీల్స్ ప్లస్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నేటి (శుక్రవారం)కి వాయిదా వేస్తూ కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అఖండ-2 సినిమా టికెట్ల ధర పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో లంచ్ మోషన్ రూపంలో మూడు పిటిషన్లు దాఖలయ్యాయి. హైదరాబాద్ చందానగర్‌కు చెందిన కిలారు సుమన్‌తోపాటు మరో ఇద్దరు ఈ పిటిషన్లు వేశారు. వీటిపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.

ఇష్టం వచ్చినట్లు మెమో జారీ చేస్తారా?

పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఈ నెల 12 నుంచి 14 వరకు అఖండ-2 టికెట్ ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్‌పై రూ.50, మల్టీప్లెక్సుల్లో రూ.100 అదనంగా వసూలు చేసుకునేందుకు అనుమతిచ్చింది. డిసెంబర్ 11వ తేదీ ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించగా, దానికి కూడా హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అంగీకరిస్తూ మెమో జారీ చేశారు. చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా, సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా జారీ చేసిన ఈ మెమోను రద్దు చేయాలి. జీవో 120 ప్రకారం టికెట్ ధరలకు కట్టుబడి ఉండేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలి' అని కోరారు. ప్రభుత్వం తరఫున హోం శాఖ జీపీ మహేశ్‌రాజే వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్లు టికెట్లు కొనలేదని, వారికి పిటిషన్లు వేసే అర్హత లేదన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. 2021లో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలను, జీవో 120 నిబంధనలను పాటించకుండా ఇష్టం వచ్చినట్లు మెమోలు జారీ చేయడాన్ని తప్పుబట్టారు. టికెట్ల పెంపు అంశంపై విచారణ జరిపి మెమో జారీ చేయొద్దని ఈ నెల 9న కోర్టు చెప్పిన తర్వాత కూడా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేయడాన్ని నిర్లక్ష్యంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మెమోను తక్షణం రద్దు చేసిన న్యాయమూర్తి.. ఉత్తర్వుల కాపీని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వెంటనే పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

అవును.. 'అమరావతి'కి సాంకేతిక సమస్యలు

కేంద్ర మంత్రి పెమ్మసాని

సాక్షి, న్యూఢిల్లీ: 'అవును.. రాజధాని 'అమరావతి'కి సాంకేతిక సమస్యలున్నాయి' అని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆ సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా, నిశితంగా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. న్యాయ, చట్టపరమైన చిక్కులను అధిగమించే సూచనలతో రావాలని ఆ బిల్లును కేంద్రం వెనక్కు పంపిందని గురువారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో గురువారం ఢిల్లీలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'అమరావతి బిల్లులో చిన్న చిన్న టెక్నికల్ ఇష్యూస్ ఉన్నాయి. ఆ టెక్నికల్ ఇష్యూస్ గురించి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారు. ఒక నెల అటూ ఇటూ కావొచ్చు.. కానీ గెజిట్ నోటిఫికేషన్ తీసుకొచ్చేలా కృషి చేస్తాం. అమరావతి రాజధానిగా 2014 నుంచి గుర్తింపు ఇవ్వాలా? 2024 నుంచి ఇవ్వాలా.. అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం క్లారిఫికేషన్ అడిగింది' అని చెప్పారు.

చంద్రబాబు ప్రభుత్వంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎస్సీ పారిశ్రామికవేత్తల పట్ల చంద్రబాబు ప్రభుత్వానికి వివక్ష తగదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు చెప్పారు. విజయవాడలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమకు రావాల్సిన పారిశ్రామిక సబ్సిడీలను విడుదల చేయాలని మంగళగిరిలోని ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన దళిత పారిశ్రామికవేత్తల్లో మహిళలను వాష్‌రూముకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వడకపోవడం దుర్మార్గమని చెప్పారు. అందుకు కారణమైన చంద్రబాబు ప్రభుత్వంపైన, బాధ్యులపైన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసులం.. ఏదైనా చేసే హక్కు ఉంది!

అన్నాబత్తుని శివకుమార్ ఇంటి వద్ద పోలీసుల హల్‌చల్

- హౌస్ అరెస్ట్ చేసే ప్రయత్నం
- పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు
- దీంతో చేసేదిలేక వెనుదిరిగిన పోలీసులు

శివకుమార్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

తెనాలి అర్బన్: ప్రశాంతంగా ఉండే గుంటూరు జిల్లా తెనాలిలో 'పోలీసుల అత్యుత్సాహంవల్ల' గురువారం తీవ్ర రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. టుటౌన్ సీఐ రాములు నాయక్ పోలీసులతో మాజీ శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఇంటికి చేరుకుని, మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి ఇక్కడ ఉన్నట్లు సెల్ టవర్ ద్వారా సమాచారం ఉందని, ఇంటిని సోదా చేయాలని డ్రైవర్, వాచ్‌మన్ వద్ద హడావుడి చేయడం ప్రారంభించారు. విషయం తెలుసుకున్న శివకుమార్ ఇంటి బయటకు వచ్చి ఇదేమి పద్ధతని ప్రశ్నించారు. ఇంతలో మాట మార్చి మిమ్మల్ని హౌస్ అరెస్ట్ చేస్తున్నామని, నోటీసులు తీసుకోవాలంటూ హైడ్రామాకు తెరతీశారు. దీనిని వ్యతిరేకిస్తూ బయటకు నడుచుకుంటూ వస్తున్న ఆయనను సీఐ అడ్డుకుని బయటకు వెళ్ళేందుకు అనుమతి లేదని తెలిపారు. తనను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలని శివకుమార్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తాము పోలీసులమని ఏదైనా చేసే హక్కు ఉంటుందని సీఐ అత్యుత్సాహం ప్రదర్శించారు. వాగ్వివాదం నడుమ శివకుమార్ తన కారు ఎక్కటంతో సీఐ అడ్డుగా నిలుచున్నారు. అయితే అప్పటికే అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు శివకుమార్‌కు అండగా నిలిచాయి. ఈ క్రమంలో పోలీసుల వలయాన్ని ఆయన ఛేదించి గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. చేసేదిలేక పోలీసులు అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేయవద్దు: అన్నాబత్తుని

ఈ సందర్భంగా శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ, 'ప్రశాంతంగా ఉండే తెనాలి పట్టణాన్ని కలుషితం చేయాలని చూస్తే సహించేది లేదు. చంద్రబాబు ప్రభుత్వం పోలీసులతో రాజ్యం చేయాలని చేస్తే భయపడే వారు ఎవరు లేరు. ఈ వ్యవహారం మొత్తానికి మంత్రి నాదెండ్ల మనోహర్ బాధ్యత వహించాలి. వైఎస్సార్‌సీపీ పాలనలో ఇలాంటి వాటికి తావివ్వలేదు. పోలీసులు ఇదేవిధంగా వ్యవహరిస్తే వారి అక్రమాలను బయటపెట్టడానికి కూడా వెనుకాడబోము. ఎవరో మెప్పుకోసం పోలీస్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే ఊరుకోం' అని స్పష్టం చేశారు. పోలీసుల ప్రవర్తనపై మంత్రి మనోహర్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు బాటలోనే పవన్

- నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు. క్రెడిట్‌చోరీ మాటలు
- కారుమూరి వెంకట్‌రెడ్డి ఫైర్

సాక్షి,అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు తరహాలోనే ఆయన దత్తపుత్రుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతూ గత ప్రభుత్వంలో నాటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచిని తన ఖాతాలో వేసుకొని క్రెడిట్‌చోరీ ప్రయత్నం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్‌రెడ్డి విమర్శించారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ, 'దాదాపు 25 ఏళ్లుగా ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న ఎంపీడీఓలకు నాటి సీఎం జగన్ ప్రత్యేక చొరవ చూపి పదోన్నతి కల్పించారు. అలాగే ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ అత్యంత సమర్థంగా పని చేసేలా పంచాయతీరాజ్ శాఖలో కొత్తగా డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీఎల్‌డీఓ) పోస్టులు సృష్టించారు. ఆ పోస్టును 'డీఎల్‌డీఓ'గా పేర్కొనగా.. ఇప్పుడు అందులో నుంచి 'ఎల్' మాత్రం తొలగించి..'డీడీఓ'గా పేరు మార్చారు. పేరు మాత్రమే మార్చి 10 వేల మందికి ప్రమోషన్లు కల్పించినట్లు డిప్యూటీ సీఎం నిస్సిగ్గుగా ప్రచారం చేసుకుంటున్నారు. క్రెడిట్ చోరీకి ఉదాహరణ ఇది. ఎంత క్రెడిట్ చోరీ చేసినా, పవన్‌కు ఏ ప్రైజ్ మనీ రాదు. ప్రైజ్‌మనీని ఎప్పుడైనా సీఎం చంద్రబాబు తన కుమారుడు లోకేశ్‌కే ఇస్తారు. తాను బాప్టిజం తీసుకున్నట్లు పవన్‌కళ్యాణ్ గతంలో చెప్పారు. మరి ఆయన హిందువుగా ఎప్పుడు మారారు? 2014 –2019 మధ్య అప్పటి టీడీపీ కూటమి ప్రభుత్వం 40 ఆలయాలు కూల్చివేస్తే పవన్ ఏరోజు స్పందించలేదు. మరి ఆయన హిందూ రక్షకుడు ఎలా అవుతారు. అదే వైఎస్ జగన్ సీఎంగా ఉండగా శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 3,800 ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయినా ఆయనపై నిత్యం బురద చల్లుతూ దుష్ప్రచారానికి దిగుతున్నారు'' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కుట్రలను ప్రజలు అర్థం చేసుకున్నారని ఈ సందర్భంగా కారుమూరి పేర్కొన్నారు. స్వప్రయోజనాలు, స్వార్థ రాజకీయాలే లక్ష్యంగా రోజుకో ఆరోపణ చేస్తూ తిరుమల దేవస్థానాన్ని రాజకీయాల్లోకి లాగి, కోట్లాది భక్తుల మనోభావాలతో ఈ కూటమి ప్రభుత్వం ఆటలాడుతోందని కారుమూరి ఆవేదన వ్యక్తం చేశారు.

క్లుప్తంగా...

విజయనగరంలో 10 స్క్రబ్ టైఫస్ కేసులు

విజయనగరం ఫోర్ట్: జిల్లాలో 10 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ల్యాబ్‌లో నిర్వహించిన పరీక్షల్లో వీరికి వ్యాధి నిర్ధారణ అయింది. వీరంతా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని, వ్యాధిగ్రస్తులంతా ఆరోగ్యంగానే ఉన్నారని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి తెలిపారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణకు మార్గదర్శకాల జారీ

ప్రతి నెలా 10, 20 తేదీల్లో స్పెషల్ డ్రైవ్

సాక్షి,అమరావతి: మునిసిపాలిటీలు, నగర పాలక సంస్థలతో పాటు నగర పంచాయతీల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణపై మార్గదర్శకాలను ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. ఈ మార్గదర్శకాల మేరకు..మునిసిపాలిటీ, నగరపాలక సంస్థ, నగరపంచాయతీ అధికారులు తమ ప్రాంత పరిధిలో నోడల్ ఆఫీసర్‌ను నియమించాలి. ఇక నుంచి పాడైపోయిన కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను వేరుగా సేకరించాలి. ఈ– వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయకపోతే తలెత్తే పరిణామాలపై ప్రజలకు అవగాహన కలిగించాలి. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, నిర్వహణ కార్యక్రమం ప్రారంభించినా కేవలం 46 పట్టణ స్థానిక సంస్థల్లోనే సజావుగా సాగుతోందని ప్రభుత్వం తెలిపింది. ఈ–వ్యర్థాల నిర్వహణకు ఆర్ఈ సస్టెయినబిలిటీ (హైదరాబాద్)తో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సంస్థ ఆయా మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలకు సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు అందించాలని ఆదేశించింది. అలాగే, ఈ– వ్యర్థాల సేకరణకు రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల్లో ప్రతి నెలా 10, 20 తేదీల్లో ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని సూచించింది.

కొత్త ఔషధాలపై గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ పరిశోధన

సాక్షి, అమరావతి: క్వాంటం వ్యాలీ ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ రంగాల్లో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో గురువారం వివిధ దేశాల నుంచి వచ్చిన పరిశోధకులు, విద్యావేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల బృందంతో సీఎం సమావేశం అయ్యారు. వైద్య రంగంలో మెటీరియల్ సైన్స్‌పై పరిశోధనలకుగానూ గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీని ఏర్పాటు చేసేందుకు సిద్ధమని పరిశోధకులు, విద్యావేత్తల బృందం సీఎంకి తెలిపింది. సీఎం మాట్లాడుతూ.. క్వాంటం పరిశోధనలతో బయో సెన్సార్ల వంటి అప్లికేషన్లు అందుబాటులోకి తేవాలన్నారు. బయో మెడికల్ రీసెర్చ్‌తో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, రవాణా సహా వేర్వేరు రంగాల్లోని భాగస్వాములు క్వాంటం వ్యాలీ సేవలను వినియోగించుకునేలా ఎకో సిస్టం అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై కమిటీ

సాక్షి, అమరావతి: ఉద్యోగుల ఆరోగ్య కార్డుల సమస్యలను పరిశీలించడానికి కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సీఎస్ అధ్యక్షతన ఏడుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి(సర్వీసెస్), ఆర్థికశాఖ కార్యదర్శి, వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, ఏపీ నాన్ గెజిటెడ్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉంటారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ సీఈవో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీ 8 వారాల్లోపు నివేదికను ప్రభుత్వానికి అందిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఈ చిత్రంలో ఉన్నవారంతా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మున్సిపాల్టీ బ్రాహ్మణ స్ట్రీట్ పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు. బాబు సర్కారు ఇచ్చిన బ్యాగులు వెంటనే చిరిగిపోవడంతో మార్కెట్‌లో కొనుక్కున్న వాటితో రోజూ పాఠశాలకు వస్తున్నారు.

4,300 మంది విద్యార్థులు.. 3 వేల బ్యాగులు చిరిగాయి.. ప్రకాశం జిల్లా కురిచేడు మండలంలోని పాఠశాలల్లో 4,326 మంది చదువుతున్నారు. వీరికిచ్చిన బ్యాగులు 2 నెలలు కూడా నిలవలేదు. 3 వేల బ్యాగులు చిరిగిపోయాయి. విద్యార్థులు సొంత డబ్బు పెట్టి మార్కెట్లో కొనుక్కున్నారు. కొనలేనివారు చిరిగినవాటినే కుట్టుకుని పాఠశాలకు తెచ్చుకుంటున్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇస్తున్న నాణ్యమైన బ్యాగులివి అంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో చెప్పినవి ఇవే. ప్రత్యేక జాగ్రత్తలు పాటిస్తూ, హ్యాండిల్స్ ఊడిపోకుండా బాగా స్టిచ్చింగ్ చేసినట్టు గొప్పలు పోయారు. కానీ, ఆయన చెప్పినదానికి ఇచ్చిన బ్యాగులకు పొంతన లేదు. కొన్ని రోజులకే చిరిగిపోయాయి. కుట్టే వారి వద్దకు కుప్పలు తెప్పలుగా చేరుతున్నాయి.

బాబూ.. ఇదేం 'బ్యాగు'?

సాక్షి, అమరావతి, సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళంభుజాలకు తగిలించుకునే బందులు ఊడిపోయాయి.. జిప్పులు పనిచేయడం మానేశాయి.. కుట్టించి వాడుకున్నా మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది.. విసుగు చెంది కొన్ని రోజుల్లోపే మూలనపడేసే పరిస్థితి వచ్చింది..! ఇదీ విద్యార్థి మిత్ర పేరుతో చంద్రబాబు సర్కారు అందజేసిన కిట్లలోని స్కూల్ బ్యాగుల దుస్థితి..! రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసిన బ్యాగ్‌లు పూర్తిగా డ్యామేజ్ అయ్యాయి. విద్యా సంవత్సరం ఏడు నెలలు ముగిసినా ఇంకా కిట్లు అందాల్సినవారు ఉండడం గమనార్హం. ఇదంతా చూస్తుంటే ప్రభుత్వ విద్యకు సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఏమాత్రం ప్రాధాన్యం ఇస్తున్నదో అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాటి సీఎం వైఎస్ జగన్ అందించిన విద్యా కానుక నాణ్యతను విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో ఇచ్చిన కిట్‌లోని బ్యాగులు సహా ప్రతి వస్తువును వైఎస్ జగన్ ఆసాంతం పరిశీలించిన వైనాన్ని ప్రస్తావిస్తున్నారు. ఈ ప్రభుత్వంలో మూడంచెల తనిఖీ తర్వాత బ్యాగులు ఇచ్చామని విద్యాశాఖ మంత్రి లోకేశ్ చెబుతున్నారు. కానీ, ఏమాత్రం నాణ్యత లేని బ్యాగులను చూశాక ఆయన పరిశీలించింది 'కమీషన్ల కోసం' అనే ఆరోపిస్తున్నారు. ఇక బాబు సర్కారు ఇచ్చిన కిట్లలోని బూట్లు కూడా నాసిరకంగా ఉన్నాయి. సైజు తీసుకోకుండా ఇష్టారీతిన పంపిణీ చేసేశారు. దీంతో హైస్కూల్ వారికి రెండో తరగతి విద్యార్థుల బూట్లు వచ్చాయి. చాలాచోట్ల సాక్సులు ఇవ్వకపోవడంతో వాటిని పక్కన పెట్టేశారు.

కాపీ కొట్టి.. ఎగ్గొట్టి...

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చక్కగా అమలు చేసిన 'జగనన్న విద్యాకానుక' పథకాన్ని చంద్రబాబు సర్కారు కాపీ కొట్టింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర అని పేరుతో అమలు చేస్తోంది. అయితే, వైఎస్ జగన్ సీఎంగా ఉండగా ఏటా సగటున 43 లక్షల మందికి బడి తెరిచిన రోజే కిట్‌లను పంపిణీ చేశారు. ప్రస్తుతం బాబు ప్రభుత్వం 35.60 లక్షల మంది విద్యార్థులకే కిట్లనే కొనుగోలు చేసింది. అంటే, విద్యార్థుల సంఖ్యలో ఏడు లక్షల మందికిపైగా కోతపెట్టింది. ఇక రూ.800 కోట్లకు పైగా ఖర్చు చేసి ఒక్కోటి రూ.2,279 విలువతో 35.60 లక్షల కిట్లను కొనుగోలు చేసింది. కానీ, ఈ పథకంలో గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లాబీయింగ్‌తో పెద్దఎత్తున అవినీతికి పాల్పడడంతో బ్యాగుల నాణ్యత అత్యంత నాసిరకంగా ఉన్నట్లు విద్యార్థుల బ్యాగుల సాక్షిగా స్పష్టమవుతోంది. మూడు దశల్లో తనిఖీ చేసిన బ్యాగులు కనీసం రెండు నెలలు కూడా మనలేదు. ఇక పాఠశాలలు పునఃప్రారంభమైన రోజే కిట్లు అందజేశామని గొప్పలు పోయారు. కానీ, అవినీతి కారణంగా నాణ్యత లేని బ్యాగులు అందాయి. చిరిగిపోయిన వాటికి అతుకులు వేసుకుని వెళ్లాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు.

అనంతపురం రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్లో ప్రభుత్వం ఇచ్చిన బ్యాగులు చూపుతున్న విద్యార్థులు

విజయవాడలోని కుమ్మరిపాలెం సెంటర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థి బూట్ల దుస్థితి

ఒకటి ఉంటే మరొకటి లేదు

'గత ప్రభుత్వం విద్యా కానుక పేరుతో నిధులు దుర్వినియోగం చేసింది. మా సర్కారులో విద్యార్థి కిట్ల ఖర్చు తగ్గించి ప్రజాధనం ఆదా చేశాం' అని విద్యాశాఖ మంత్రి లోకేశ్ గొప్పలు పోయారు. తీరా కిట్‌లోని బ్యాగులు చూస్తే అత్యంత నాసిరకంగా ఉన్నాయి. బూట్లు సైజు సరిపోవడమే లేదు. కిట్‌లో ఒక వస్తువు ఇస్తే మరో వస్తువు లేదు. బ్యాగులతో పాటు చాలా జిల్లాల్లో డిక్షనరీలు, యూనిఫాం, సాక్సులు తదితరాలను విద్యార్థుల తల్లిదండ్రులు సొంతంగా కొనివ్వాల్సి వచ్చింది. దీంతో జగనన్న విద్యా కానుక కిట్లకు చంద్రబాబు విద్యా మిత్రకు పూర్తి వ్యత్యాసం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసినా చిరిగిన బ్యాగులు గుట్టలుగా పడి ఉన్నాయి.

20 రోజులకే చిరిగిపోయింది

ఐదో తరగతి చదువుతున్న మా అబ్బాయి ప్రదీప్‌నకు చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన బ్యాగ్ 20 రోజులకే చిరిగిపోయింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన బ్యాగ్ రెండేళ్ల పాటు మన్నికగా ఉంది. ప్రస్తుతం నాణ్యత లేని బ్యాగు, సైజ్ తక్కువ ఉన్న బూట్లు పంపిణీ చేశారు. –ముప్పాళ్ల ఎస్తేరు, కొత్తపేట, కంచికచర్ల మండలం, ఎన్టీఆర్ జిల్లా

పీచులు పీచులుగా ఊడిపోయింది...

మా అమ్మాయి 7వ తరగతి చదువుతోంది. ఈ ఏడాది జూన్ 17న ఇచ్చిన బ్యాగు 20 రోజులైనా గడవక ముందే కుట్లు పీచులుగా పీచులుగా ఊడిపోయింది. పలుసార్లు కుట్టినా లాభం లేకపోయింది. మార్కెట్లో కొని స్కూల్‌కు పంపుతున్నాం. జగనన్న ఇచ్చిన బ్యాగులు ఎంతో నాణ్యంగా ఉండేవి. నీటిలో కడిగినా చెక్కుచెదరలేదు. మూడేళ్ల పాటు ఉపయోగించాం.

– భాగ్యమ్మ, విద్యార్థిని తల్లి, తిరుపతి

నాలుగైదు సార్లు కుట్లు వేయించినా...

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను చిన్నచూపు చూడడం సరికాదు. నా ఇద్దరు పిల్లలకు ఇచ్చిన బ్యాగులు కొన్ని నెలలు కూడా ఉపయోగపడలేదు. బ్యాగులను నగరి వెళ్లి నాలుగు సార్లు కుట్లు వేయించా. అయినా నిలువలేదు. చివరికి కొత్తవి కొనిచ్చా.

– రామ్మూర్తి, విద్యార్థి తండ్రి, నగరి మండలం, చిత్తూరు జిల్లా

కొనుక్కోవడానికి డబ్బులు లేవు

నేను 8వ తరగతి చదువుతున్నాను. బడిలో ఇచ్చిన బ్యాగు కొద్ది రోజులకే పాడైంది. కుట్టుకొని వాడుకుంటున్నా. కొత్త బ్యాగు కొనుక్కోవాలంటే డబ్బులు కావాలి. మాది పేద కుటుంబం కావడంతో తల్లిదండ్రులను అడగలేకపోతున్నా.

– మాలతీ బెహరా, 8వ తరగతి, ఈదుపురం, ఇచ్ఛాపురం

ఈ విద్యా సంవత్సరంలో బాబు సర్కారు ఇచ్చిన బ్యాగు ఇది...

ఇదేమో వైఎస్ జగన్ ప్రభుత్వం రెండేళ్ల కిందట ఇచ్చిన బ్యాగు

ఆసాంతం నాణ్యమైన 'జగనన్న విద్యా కానుక'

వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. పేద పిల్లలు చదువుకునే పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. తల్లిదండ్రులకు రూపాయి ఖర్చు ఉండకూడదని తపించారు. కార్పొరేట్ స్కూల్ వారితో సమానంగా ఆత్మవిశ్వాసంతో బడికి వెళ్లాలని 'జగనన్న విద్యా కానుక' కిట్‌ను అందించారు. ఏటా సగటున 43 లక్షల మంది విద్యార్థులకు బడి పునఃప్రారంభం మొదటి రోజే పంపిణీ చేశారు. బ్యాగ్, టెక్ట్స్ బుక్స్, నోట్ పుస్తకాలు, జత బూట్లు, రెండు జతల సాక్సులు, వర్క్‌బుక్స్ (ప్రాథమిక పాఠశాల వారికి), ఇంగ్లిష్–తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ (హైస్కూల్), పిక్టోరియల్ డిక్షనరీ, మూడు జతల యూనిఫారం క్లాత్, బెల్టు, టై ఉన్న ఈ కిట్‌లోని ప్రతి వస్తువు నాణ్యతను స్వయంగా పరిశీలించారు.

- వస్తువుల నాణ్యత పరిశీలించే బాధ్యతను 'క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా'కు అప్పగించారు. ఇది భారత ప్రభుత్వం మద్దతుతో లాభాపేక్ష లేకుండా నడుస్తున్న సంస్థ. ఇలా నాలుగు విద్యా సంవత్సరాలు రూ.3,366.53 కోట్లతో విద్యా కానుక అందించారు. 2024–25 విద్యా సంవత్సరానికి కూడా జగన్ ప్రభుత్వంలోనే ఆర్డర్ ఇచ్చారు. కానీ, తర్వాత వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం సరఫరాను నిర్లక్ష్యం చేసింది. వైఎస్ జగన్ ప్రభుత్వం హయాంకు పూర్తి భిన్నంగా ఇప్పుడు జరుగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

ఏ విద్యార్థిని అడిగినా... ఆవేదన

- ఉత్తరాంధ్రలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఎవరిని కదిపినా చిరిగిన బ్యాగులు, పనికిరాని బూట్ల గురించే చెబుతున్నారు.
- అనంతపురం జిల్లాలో పదిశాతం బ్యాగులు కూడా మన్నిక లేవు. మూణ్నాళ్లు కూడా రాలేదని ఉపాధ్యాయ సంఘాల నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.
- తిరుపతి జిల్లాలో 3 లక్షల మంది విద్యార్థులకు గాను 2.42 లక్షలమందికే పంపిణీ చేశారు. ఇందులో 80 శాతం బ్యాగ్‌లు పక్కనపడేశారు. చిత్తూరు జిల్లాలో రెండు నెలల్లోపే చినిగిపోయాయి.
- కర్నూలు జిల్లాలో ప్రతి స్కూల్‌లో బ్యాగ్‌లు చిరిగాయి. పాతవాటితోనే పిల్లలు పాఠశాలలకు వెళ్తున్నారు.
- నెల్లూరు జిల్లాలో 2 నెలలకే జిప్‌లు ఊడి చినిగిపోయాయి. నెల్లూరులో 30 శాతం మంది కొత్తవి కొనుక్కున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఏ పాఠశాలలోనూ విద్యార్థుల వద్ద బ్యాగులు లేవు. బయట కొనుక్కుని వస్తున్నారు. మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం, పెనుకొండలో అధ్వాన పరిస్థితులున్నాయి.
- నంద్యాల జిల్లాలో మూడేళ్ల కిందట ఇచ్చిన జగనన్న విద్యాకానుకలోని వాటినే విద్యార్థులు వాడుకుంటున్నారు.
- వైఎస్సార్ కడప జిల్లాలో 1,34,275 బ్యాగులను సరఫరా చేయగా అధిక శాతం చినిగిపోయాయి.
- ఎన్టీఆర్ జిల్లాలో లక్షమంది విద్యార్థులకు ఇచ్చినా నాసిరకంగా ఉండడంతో చినిగిపోయాయి.
- ప్రకాశం జిల్లాలో 60శాతం బ్యాగులు పూర్తిగా పాడయ్యాయి. బాపట్ల జిల్లాలో 87 వేల మందికి బ్యాగ్‌లు ఇవ్వగా 90 శాతం మొదట్లోనే చిరుగుపట్టాయి.
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో బ్యాగ్‌లు నాసిరకంగా ఉండడంతో రెండు నెలలకే పాడయ్యాయి.
- ఏలూరు జిల్లాలో 90 శాతంపైగా విద్యార్థులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన బ్యాగులతోనే పాఠశాలలకు వెళ్తున్నారు.

ఏపీ ఇన్ పార్లమెంట్

లోక్‌సభ

ఏపీలో 19,115 గ్రామాలకు అందని ఉచిత మంచినీరు

లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు మిథున్‌రెడ్డి, అవినాశ్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రం జవాబు

సాక్షి, న్యూఢిల్లీ: జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా 19,115 గ్రామాలకు ఉచిత మంచినీరు అందటంలేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ ఏడాది జూన్ 30 నాటికి ఈ గ్రామాలు ఇంకా 55 లీటర్ల సురక్షిత తాగునీటి సరఫరాను అందుకోలేకపోతున్నట్లు జలశక్తిశాఖ సహాయమంత్రి వి.సోమన్న చెప్పారు. లోక్‌సభలో గురువారం వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్షనేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పార్టీ ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిల ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 74.39 శాతం గ్రామీణ గృహాలకు నల్లానీరు అందుతోందని చెప్పారు.

ఖాదీ కళాకారులకు రూ.3.80 కోట్లు

ఆంధ్రప్రదేశ్‌లోని 8,368 మంది ఖాదీ కళాకారులకోసం ఈ ఏడాది రూ.3.80 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ సహాయమంత్రి శోభ కరాన్‌ద్లాజే.. వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.

దేశంలో భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు

దేశంలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వాహనాలపై ఈ–చలాన్లు విధించినట్లు కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజా రాణి ప్రశ్నకు ఆయన లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 2022–24 మధ్య మొత్తం 197.44 కోట్ల చలాన్లు విధించినట్టు తెలిపారు. రూ.1,161.47 కోట్ల వసూళ్లు చేయగా.. రూ.1,942.22 కోట్లు రావాల్సి ఉందని పేర్కొన్నారు.

ఏటా 4.6 లక్షల రోడ్డు ప్రమాదాలు

దేశంలో ఏటా సుమారు 4.3 లక్షల నుంచి 4.6 లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు కేంద్ర రోడ్లు, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి ప్రశ్నకు ఆయన జవాబిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. 196 ట్రామా కేర్ సెంటర్లను ఆమోదించామని పేర్కొన్నారు.

రాజ్యసభ

ఈఎస్ఐ వేతన పరిమితి రూ.21 వేలు

చంద్రుని ఉపరితలంపై దిగడమే 'చంద్రయాన్–4' లక్ష్యం

రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీల ప్రశ్నోత్తరాలు

సాక్షి, న్యూఢిల్లీ : ఈఎస్ఐ ఉద్యోగుల వైద్య ప్రయోజనాలకు వేతన పరిమితి రూ.21 వేలు మాత్రమేనని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే స్పష్టం చేశారు. రూ.40 వేలకు వేతన పరిమితిని పెంచే అవకాశం లేదన్నారు. రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీనేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. అయితే వికలాంగులకు మాత్రం పరిమితి రూ.25 వేలు ఉన్నట్లు తెలిపారు. చంద్రుని ఉపరితలంపై విజయవంతంగా దిగడమే 'చంద్రయాన్–4' యొక్క ప్రధాన లక్ష్యమని కేంద్ర ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ(ప్రధాన మంత్రి కార్యాలయం) సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ మేడా రఘునాథ రెడ్డి ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. ఈ ఏడాది నవంబర్ 21 నుంచి దేశవ్యాప్తంగా నాలుగు కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వచ్చినట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే చెప్పారు. ఎంపీ గొల్ల బాబూరావు ప్రశ్నకు ఆమె రాతపూర్వకంగా బదులిచ్చారు. గతంలో ఉన్న 29 పాత కార్మిక చట్టాలను కలిపి, సరళీకరించి ఈ నాలుగు రూపొందించినట్లు తెలిపారు. 'కోడ్ ఆన్ వేజెస్–2019', ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్–2020', కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ–2020', ఓఎస్‌హెచ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్–2020' అందుబాటులోకి వచ్చినట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న కాలుష్య నివారణ కోసం 'క్లౌడ్ సీడింగ్' పైలట్ ప్రాజెక్ట్‌ను ఆమోదించినట్లు కేంద్ర భూవిజ్ఞాన శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఎంపీ ఎస్.నిరంజన్ రెడ్డి ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

'రెవిన్యూ'లో గందరగోళం

ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు

సాక్షి, అమరావతి : రెవెన్యూ అంశాలకు సంబంధించి ప్రధానంగా భూముల విషయాలపై ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆ అంశాలన్నింటినీ ఏడాదిలోగా పరిష్కరించేందుకు మంత్రులందరూ దృష్టి సారించాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని సమాచార శాఖ మంత్రి కె.పార్థసారధి చెప్పారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. భూ రికార్డులను ట్యాంపర్ చేయడంతో పాటు నలుగురు అన్నదమ్ములుండే కుటుంబంలో మొత్తం ఆస్తిని ఒకరే రాయించుకోవడం, ఎటువంటి ఆధారాలు లేకుండా భూములను 22–ఏలో పెట్టడం, పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వక పోవడం, రెవెన్యూ సిబ్బంది అవినీతికి పాల్పడటంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి సమస్యలతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని సీఎం తెలిపారన్నారు. మంత్రులందరూ ప్రత్యేక దృష్టితో ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించడంతో పాటు మొత్తం భూ రికార్డులను ట్యాంపరింగ్‌కు ఆస్కారం లేకుండా బ్లాక్ చైన్‌లో ఉంచాలని ఆదేశించారని చెప్పారు. భవిష్యత్‌లో రెవెన్యూ, భూముల సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సీఎం స్పష్టం చేశారన్నారు. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలు ఇలా..

- అమృత–2 పథకం కింద పట్టణ స్థానిక సంస్థల్లో రూ.9,514.63 కోట్లతో 506 ప్రాజెక్టులు చేపట్టేందుకు జారీ చేసిన జీవోకు ఆమోదం. మిగిలిన 281 ప్రాజెక్టులను లంప్సమ్ విధానంలో ప్యాకేజీలుగా విభజించి అమలు చేసేందుకు అనుమతి మంజూరు.
- అమరావతిలో లోక్‌భవన్ నిర్మాణాన్ని ఎల్–1 బిడ్డర్‌కు అప్పగించేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతి.
- ఏపీలోని ఎన్‌హెచ్–16తో అనుసంధానించే 3.5 కిలోమీటర్ల మేర ఇ–3 రోడ్డు (ఫేస్–3) విస్తరణ ప్యాకేజీని రూ.532.55 కోట్లకు ఎల్–1 బిడ్డర్‌కు ఇచ్చేందుకు ఏడీసీఎస్ చైర్మన్‌కు అనుమతి.
- చిత్తూరు జిల్లా కుప్పం మండలంలో పలార్ నదిపై చెక్‌డ్యామ్ మరమ్మతులకు రూ.15.96 కోట్లు.. సవరించిన ప్రతిపాదనలకు ఆమోదం.
- గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న 227 మంది తెలుగు పండిట్లు, 91 మంది హిందీ పండిట్లు, 99 మంది వ్యాయామ ఉపాధ్యాయులను మొత్తం 417 మందిని స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు పునర్ నిర్మాణం చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులకు ఆమోదం.
- కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రూపొందించిన మోడల్ ప్రిజన్స్ చట్టం–2023ను రాష్ట్రంలో అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ చట్టం –2025 ముసాయిదా బిల్లుకు ఆమోదం. ఇందులో భాగంగా ప్రిజన్స్ చట్టం –1894, ప్రిజన్స్ చట్టం–1900, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రిజన్స్ చట్టం 1950లను రద్దు చేస్తూ కొత్త చట్టం అమలుకు కేబినెట్ ఆమోదం. ముసాయిదా బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెడతారు.
- ఇటీవల సీఎం అధ్యక్షతన జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో పలు క్వాంటమ్ కంప్యూటింగ్ కంపెనీలు, సంస్థలకు, పర్యాటక ప్రాజెక్టులపై తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం.

ముగా పట్టు చీర

పట్టు చీరలంటే మనకు వెంటనే గుర్తొచ్చేవి కంచి, ఇక్కత్, గద్వాల్, బనారస్, ధర్మవరం, ఉప్పాడ... బనారస్ మినహాయిస్తే మిగిలినవన్నీ తెలుగు రాష్ట్రాలు, సమీప ప్రాంతాల్లో తయారయ్యేవే. దేశీయ మార్కెట్లో వీటి పరపతి అంతా ఇంతా కాదు. అయితే ఇంతకు మించి పరపతి సాధించిన మరో రకమే ముగా సిల్క్. 'గోల్డన్ సిల్క్ ఆఫ్ అస్సాం'గా పేరుగాంచిన ముగా పట్టు చీరలు అస్సాం రాష్ట్రంలోని సువాల్‌కుచి కేంద్రంగా తయారవుతున్నాయి.

* గోల్డన్ సిల్క్ ఆఫ్ అస్సాం

మనసు దోచే ముగా..!

అస్సాంలో తయారై అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ముగా చీరలు దేశంలో తయారయ్యే అత్యంత ఖరీదైన చీరల్లో ముందు వరుసలో ఉన్నాయి. జీఐ ట్యాగింగ్‌తో నాణ్యత గుర్తింపు ఉన్న ఈ చీరలకు జపాన్, జర్మనీ, ఫ్రాన్స్ తదితర దేశాల మార్కెట్‌లో బోలెడంత క్రేజ్.

మనకు తెలిసిన కంచి, బనారస్ పట్టు చీరల్లో మేలిమిరకం చీరలు రూ.25 వేల నుంచి లభ్యమైతే ముగా పట్టు చీరలు మాత్రం కనిష్టంగా రూ.50 వేలు ఉంటే... డిజైన్ బట్టి చీర ధర రూ.5 లక్షల వరకు ఉంది. ఈ చీరల మన్నిక కూడా వందేళ్లకు పైగా చెక్కుచెదరకుండా ఉంటుందని తయారీదారులు చెబుతున్నారు. ఈ చీరలకు దేశీయంగా మార్కెట్ ఉన్నప్పటికీ... వీటి ధర మాత్రం సంపన్న వర్గాలు మాత్రమే కొనుగోలు చేసే విధంగా ఉంది. అయితే ఈ చీరలకు జపాన్, యూరప్ మార్కెట్‌లో మాత్రం మంచి డిమాండ్ ఉంది. ప్రధానంగా అతినీల లోహిత కిరణాలకు రక్షగా ఈ పట్టు చీర ఉంటుందనే నమ్మకం అక్కడి మార్కెట్‌ను భారీగా పెంచింది. అంత ఖరీదైన చీరలు తయారు చేస్తున్నా కార్మికులకు మాత్రం అరకొర ఆదాయమే!

- చీర పాత బడిన కొద్దీ మెరుస్తుంది.
- చీరల మన్నిక 150 సంవత్సరాలు దాటినా చెక్కుచెదరదు.
- ఒక్కో చీర ధర రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు ఉంటుంది.
- అత్యంత ఖరీదైన చీరల తయారీ కేంద్రంగా సువాల్‌కుచి.
- ముగా చీరలకు అంతర్జాతీయ ఖ్యాతి

సువాల్‌కుచిలో వేలాది మగ్గాలు...

అస్సాం రాష్ట్రంలోని పాలసబరి, బొకాఖత్, బర్పేట, నల్బరీ, ధుబ్రి జిల్లాల్లోనూ ఈ చీరల తయారీ కేంద్రాలు ఉన్నప్పటికీ పెద్ద సంఖ్యలో మగ్గాలు, డిజిటల్ మగ్గాలు మాత్రం సువాల్‌కుచిలో మాత్రమే చూస్తాం. ఇక్కడ పట్టు పురుగుల నుంచి దారం తీయడం, ఆ దారాన్ని ప్రాసెస్ చేసి చీర తయారీకి అనువైన విధంగా మార్చేవరకు అవసరమైన ప్రక్రియంతా ఇక్కడ జరుగుతుంది. ముగా పట్టు పురుగు కకూన్ (గూడు/కవచం) నుంచి పట్టు దారాన్ని తీస్తారు. ఒక కిలో పట్టు గూళ్ల ధర ప్రస్తుత మార్కెట్‌లో రూ.45 వేలుగా ఉంది. ఇందులో దాదాపు 5వేల గూళ్లు ఉంటాయి. వీటిని ప్రాసెస్ చేస్తే ఒకటిన్నర చీరలకు సరిపడా దారం తయారవుతుంది. ఒక్కో చీర తయారైన తర్వాత సగటున 700 గ్రాములుంటుంది. డిజైన్, జరీ వినియోగాన్ని బట్టి చీర బరువు మారుతుంది. ఒక చీర తయారీకిగాను దారం ప్రాసెస్ నుంచి చివరి వరకు సగటున నెల రోజుల నుంచి 3 నెలల సమయం పడుతుందని, డిజైన్‌ను బట్టి తయారీకి మరింత సమయం కూడా పడుతుందని నేత కార్మికులు చెబుతున్నారు.

యూవీ రక్షణకు ప్రత్యేకం

ముగా చీరలకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. యూరప్‌లోని జర్మనీ, ఫ్రాన్స్ తదితర దేశీలతో పాటు జపాన్‌లోనూ ఈ పట్టు చీరలు, వస్త్రాలకు డిమాండ్ ఉంది. దీంతో అస్సాంలో ఉత్పత్తి అయ్యే ముగా వస్త్రాల్లో 80 శాతం పైగా ఎగుమతి చేస్తామని సువాల్‌కుచి వ్యాపారి హీరాలాల్ వివరించారు. ముగా పట్టు అతి నీలలోహిత కిరణాల నుంచి రక్షణ స్తుందని, వీటిని గొడుగులుగా కూడా తయారు చేస్తున్నట్లు ఆయన వివరించారు. వాటితోపాటు ఆభరణాలు కూడా తయారు చేస్తున్నామన్నారు.

రసాయనాలు లేవు..

- అత్యంత ఖరీదైన చీర... మార్కెట్‌లో ఈ రకానికి బ్రాండింగ్ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంది. నార్త్ ఈస్ట్ హ్యాండిక్రాఫ్ట్ అండ్ హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఈహెచ్‌హెచ్‌డీసీ)ఆధ్వర్యంలో ఈ చీరలకు జీఐ (జీయోగ్రాఫికల్ ఇండికేషన్) ట్యాంగింగ్ చేస్తున్నారు. జీఐ ట్యాగ్ ఉన్న చీరలు మాత్రమే మన్నికైనవనే సంకేతాన్ని మార్కెట్‌లోకి తీసుకెళ్తున్నారు.
- జీఐ ట్యాగింగ్ కోసం సువాల్‌కుచిలోని ఎన్‌ఈహెచ్‌హెచ్‌డీసీలో ప్రత్యేకంగా ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఇక్కడ మూడు రకాల పరీక్షలు చేసి చీర వాస్తవికతను నిర్ధారిస్తారు. ఒక్కో చీర పరిశీలించి జీయో ట్యాగ్ వేసినందుకు అక్కడ రూ.100 ఫీజు వసూలు చేస్తున్నారు. మూడేళ్ల క్రితం ప్రారంభించిన ఈ ల్యాబ్‌లో దాదాపు 30 లక్షల పరీక్షలు జరిపినట్లు ఎన్‌ఈహెచ్‌హెచ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ మారా కోచో తెలిపారు.
- దేశంలోనే అత్యంత విలువైన చీరల తయారీలో కీలక ప్రాత పోషిస్తున్న నేత కార్మికులు, కూలీలు మాత్రం ఆర్థికంగా బక్కచిక్కి ఉన్నారు. వీరికి రోజుకు సగటున రూ.400 మేర కూలి చెల్లిస్తున్నారు. వాస్తవానికి ఈ చీరలకు విదేశాల్లో మార్కెట్ ఉండడంతో నేత కార్మికుల నుంచి కొనుగోలు చేస్తున్న చీరలను వ్యాపారులు ఎగుమతి చేస్తున్నారు. దీంతో వ్యాపారులు మాత్రమే అధిక లాభాలను గడిస్తున్నారు.
- ముగా దారం సహజంగా బంగారు రంగులో మెరుస్తూ ఉంటుంది. సూర్యకాంతి పడినప్పుడు ఈ మెరుపు మరింత ప్రకాశవంతమవుతుంది. దారం వయసుతో పాటు మెరుపు పెరుగుతుంది. ఇతర పట్టు రకాలు కాలక్రమంలో మసకబారితే, ముగా పట్టు మాత్రం కడిగిన కొద్దీ, ధరించిన కొద్దీ బంగారంలా మరింత మెరుస్తుంది. ప్రపంచంలోని అన్ని సహజ పట్టు రకాల్లో ముగా పట్టు ఎక్కువ బలమైందిగా పేరొందింది.
- సోము–సోలు చెట్లు తగ్గిపోవడం వల్ల ముగా పట్టు పురుగుల సంఖ్య తగ్గుతోంది. ఈ పురుగులు అత్యంత సున్నితమైనవి కావడంతో వాతావరణంలో మార్పులు జరిగినా, కనీసం పురుగుమందులూ, ఇతర పొగ వాసన తగిలిన వెంటనే ఈ ముగా పట్టు పురుగులు వెంటనే చనిపోతాయి. ప్రస్తుతం ముగా పట్టు పరిశ్రమకు ఇదే అతిపెద్ద సవాలు. మరోవైపు ముగా చీరలు మార్కెట్లో ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయి. పాలిస్టర్, టస్సర్ మిక్స్ వెరైటీలు మరో సవాలు.
- ముగా పట్టు పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు అస్సాం ప్రభుత్వం 'ముగా మిషన్' పథకం అమలు చేస్తోంది. సోము చెట్ల పెంపకం, సీడ్ బ్యాంకులు, నేతకారులకు శిక్షణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సువాల్‌కుచిలో 'ముగా సిల్క్ విలేజ్' ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం లాంటి కార్యక్రమాలూ కొనసాగుతున్నాయి.

– సువాల్‌కుచి నుంచి
చిలుకూరి అయ్యప్ప, సాక్షి

● న్యూస్ మేకర్

సుప్రియా సాహు

ఐక్యరాజ్య సమితి అత్యున్నత పర్యావరణ పురస్కారం 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ 2025'ను డిసెంబర్ 10న నైరోబీలో తమిళనాడు ఐ.ఏ.ఎస్. అధికారి సుప్రియా సాహూ అందుకున్నారు. ఈ అవార్డు కోసం ప్రపంచవ్యాప్తంగా ఐదుగురిని ఎంపిక చేయగా వారిలో సుప్రియ ఒకరు. 2002లో ఐ.ఏ.ఎస్‌గా చేరినప్పటి నుంచి నీలగిరి కొండల్లో ఏనుగుల సంరక్షణ, సునామీ పరిష్కారానికి మడ అడవులు పెంచడం, పర్యావరణ రంగంలో అవిశ్రాంత కృషి సుప్రియాకు ఈ అత్యున్నత పురస్కారం తెచ్చి పెట్టాయి. వివరాలు....

భూతల్లిని కాచే బిడ్డ

సుప్రియా సాహు... ప్రస్తుతం దేశవ్యాప్తంగా వినిపిస్తున్న పేరు. ఐక్యరాజ్య సమితి అత్యున్నత పర్యావరణ పురస్కారం 'యూఎన్ ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ 2025' బుధవారం నైరోబీ (కెన్యా)లో ఆమె అందుకున్న దరిమిలా అంత సమున్నత అవార్డు రావడంలో ఆమె కృషి ఏమిటా అని అందరూ ఆసక్తి కనబరుస్తున్నారు. వన్య ప్రాణుల సంరక్షణతో సహా భారత దేశంలో కీలకమైన పర్యావరణ సవాళ్లపై ఆమె చూపిన శ్రద్ధ, నాయకత్వ బాధ్యతలకు గుర్తింపుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారని తెలుసుకుని హర్షం వెలిబుచ్చుతున్నారు.

ఏనుగులంటే ఎందుకంత ఇష్టం?

సుప్రియా సాహు ప్రస్తుతం తమిళనాడు అడిషనల్ చీఫ్ సెక్రటరీ మాత్రమే కాదు పర్యావరణం, వాతావరణ మార్పు, అటవీశాఖ విభాగానికి సర్వోన్నత అధికారి కూడా. అటవీ శాఖకు సంబంధించి ఆమె నిర్వహిస్తున్నది కేవలం బాధ్యత కాదనీ స్వాభావికంగానే ఆమె ప్రకృతి రక్షకురాలనీ తెలిసినవారు అంటారు. తండ్రి ఉద్యోగరీత్యా దేశంలోని అనేక ప్రాంతాలు తిరుగుతున్నప్పుడు ప్రకృతి రమణీయతను చూసి దాని పై మక్కువ పెంచుకున్న సుప్రియ ఆ సమయంలోనే ఏనుగులపై ఆసక్తి పెంచుకున్నారు. ఆ ఇష్టం నేటికీ కొనసాగుతోంది. ఆమె ఇన్‌స్టా అకౌంట్ మొత్తం ఏనుగుల చిత్రాలతో నిండి ఉంటుంది. ఏనుగులంటే ఎందుకంత ఇష్టం అని అడిగితే కష్టాలలో నుంచి బయట పడటం, కుటుంబ బంధాలు నిలబెట్టుకోవడం, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండటం ఏనుగుల నుంచి నేర్చుకోవచ్చని అంటారు సుప్రియ.

> **జంతువులు ప్లాస్టిక్ తినడం చూసి..**
> 2002 నుంచి కలెక్టర్‌గా పని చేస్తున్న సుప్రియ తన మొదటి పోస్టింగ్ చేస్తున్నప్పటి నుంచి ప్రకృతిని రక్షించేందుకు తాను, తన అధికారం ఏం చేయచ్చా అని తీవ్రంగా ఆలోచించారు. బాధ్యతారహితంగా ప్రవర్తించే మనుషుల వల్లే పర్యావరణానికి తీవ్రమైన నష్టమని ఆమె గుర్తించారు. 'నీలగిరి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో జంతువులు ప్లాస్టిక్, చెత్త తినడం చూశాను. అది చాలా దారుణమైన విషయం అనిపించింది' అని ఆనాటి రోజుల్ని గుర్తు చేసుకుంటారు సుప్రియ. వెంటనే ఆమె నీలగిరిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తొలగించే లక్ష్యంతో 'ఆపరేషన్ బ్లూ మౌంటెన్' ప్రచారాన్ని ప్రారంభించారు. ప్లాస్టిక్ కాలుష్యం గురించి జనానికి పెద్దగా తెలియని సమయంలోనే ఆమె ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా పోరు చేపట్టారు. అంతేకాదు ఏనుగుల సంరక్షణ కేంద్రాలతో పాటు పులులు తిరుగాడేందుకు అడవుల జోన్‌ను విస్తరించారు.

భూతాపం తగ్గాలని..

ఇటీవల తమిళనాడు ప్రభుత్వ సారథ్యంలో 'గ్రీన్ క్లైమేట్ కంపెనీ'ని ప్రవేశపెట్టి తమిళనాడులో ఉన్న, రాబోయే పరిశ్రమలు పర్యావరణ హితంగా ఉండటానికి అవసరమైన అనుసంధాన కర్త పాత్రను పోషించేలా రూపొందించారు సుప్రియ. అడవులను రక్షించడం, అక్కడ ప్లాస్టిక్ చెత్త వేయకుండా చూడటం, భూతాపం తగ్గే వ్యవస్థలు ఏర్పాటు చేయడం, దెబ్బతిన్న పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరించడం వంటివి తమిళనాడు రాష్ట్రమంతా జరిగేలా ఈ వ్యవస్థ ద్వారా చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో సుమారు 10 కోట్లకు పైగా మొక్కలు నాటడానికి, 65 కొత్త రిజర్వ్ ఫారెస్ట్‌లను స్థాపించడానికి ఆమె నాయకత్వం వహించారు. సునామీ సమయంలో మడ అడవులు అలల ధాటిని నిలువరించడం చూసిన సుప్రియ వాటి పెంపుదల కోసం విశేషంగా కృషి చేశారు. ఆమె ఆధ్వర్యంలో మడ అడవులు రెట్టింపు కావడం దేశవ్యాప్తంగా చెప్పుకోదగ్గ విషయంగా మారింది. అంతరించిపోతున్న జీవజాతుల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ఆమె నిధిని సేకరించారు.

1.2 కోట్ల మందికి మేలు

పర్యావరణ పరిరక్షణకు సుప్రియ చూపిన మార్గాలన్నీ ప్రభుత్వానికి అనుకూలంగా, ప్రకృతికి మేలు చేకూర్చేవిగా ఉండటంతో ఉన్నతాధికారులు ఆమె కృషిని అభినందించారు. ఈ క్రమంలో లక్షలాది హరిత ఉద్యోగాలను ఆమె సృష్టించారు. ఆమె చేసిన పనుల కారణంగా అటవీ విస్తీర్ణం పెరిగి సమారు 1.2 కోట్ల మందికి మేలు జరిగింది. 'స్థానిక గ్రామాల్లో నాకు మద్దతుగా నిలిచి, మడ అడవులను సొంతంగా శుభ్రం చేయడానికి నాతో కలిసి పని చేస్తున్న ప్రజలే నాకు ప్రేరణ. వారి నుంచి స్ఫూర్తి పొందుతూ ఎంతటి పనైనా చేయగలననిపిస్తోంది' అని వివరిస్తున్నారు సుప్రియా సాహు.

మేలుకో నారీ...

ఇదిగో నా దారి

ఐశ్వర్య నాగర్కర్

పూణేకు చెందిన 32 ఏళ్ల సోలో ఉమెన్ బైకర్ ఐశ్వర్య నాగర్కర్ అలియాస్ సఖి–రైడర్ తమ ఊరి బైపాస్‌ల మీదుగా సాగిపోతున్నట్టు రాష్ట్రంలోని పలు ఊర్లలో ఉన్న ప్రజలకి తెలియకపోవచ్చు. కానీ ఆధునిక మహిళకు ఆమె పంచుతున్న స్ఫూర్తి మాత్రం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిందే. స్వర్ణ చతుర్భుజి ప్రయాణం (గోల్డెన్ క్వార్డిలేటరల్ జర్నీ)లో భాగంగా గత 8వ తేదీ నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, విశాఖపట్టణం, శ్రీకాకుళం పట్టణాల మీదుగా ప్రయాణించారు ఐశ్వర్య. పలు చోట్ల స్థానికులతో సంభాషించారు. ఈ సందర్భంగా 'సాక్షి'తో ఆమె పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే...

''చిన్నప్పటి నుంచే బైక్ నడిపేదాన్ని. నాకు బైక్ మీద ఇష్టం పెరగడానికి కారణం మా నాన్న. అయితే లాంగ్ డ్రైవ్స్‌కి వెళ్లడం మాత్రం పెళ్లి అయ్యాకే మొదలైంది. నా భర్త హార్దిక్ నాగర్కర్, కుమార్తె ఆర్య నాగర్కర్ (8) ఇద్దరూ నాకు చెరోవిధంగా స్ఫూర్తిని అందించారు. రెండురోజుల్లో పూర్తి చేసిన పూణే – హుబ్లీ – పూణే సోలో రైడ్, అలాగే రెండు రోజుల్లో పూణే – హైదరాబాద్ – పూణే సోలో రైడ్ లు నా రైడింగ్ అనుభవాల్లో బెస్ట్ అనాలి. ఇంకా చాలామంది మహిళలు సంకోచాలతో తమ జీవితాలను కుంచింపజేసుకుంటున్నారు. వారికి స్ఫూర్తిగా నిలవాలని, ఇప్పటివరకూ ఏ సోలో మహిళా రైడర్ చేయని సాహసం చేయాలని 350సిసి మోటార్ సైకిల్‌పై భారతదేశంలోని పలు రాష్ట్రాల మీదుగా సాగే సుదూర స్వర్ణ చతుర్భుజి బైక్ రైడ్ ఎంచుకున్నా. గత 6వ తేదీన పూణేలో నా ప్రయాణాన్ని ప్రారంభించి, బెంగళూరు, చెన్నై, నెల్లూరు, ఒంగోలు, విశాఖపట్నం నగరాల మీదుగా సాగిపోయాను. తూర్పు ఉత్తర భారత ప్రాంతాల్లో పూర్తి సర్క్యూట్ పూర్తి చేసిన తర్వాత ఈ నెల 22న పూణేకు చేరుకుంటాను.

కుమార్తెకు ఇచ్చిన మాట మేరకు...

నేను ప్రయాణించే ప్రతి రాష్ట్రం నుంచి నేను గుప్పెడు మట్టిని సేకరిస్తానని నేను నా కుమార్తెకు ఒక ప్రత్యేకమైన వాగ్దానం చేశా. ఎందుకంటే మన దేశం సంస్కృతిలో... ఆహారంలో, భాషలో సుసంపన్నమైనది. కానీ దేశపు నిజమైన ఆత్మ దాని మట్టిలోనే ఇమిడి ఉంటుందని నా అభిప్రాయం. గత కొంత కాలంగా నా ప్రయాణాన్ని సేవతో మిళితం చేస్తున్నాను.

నా ఈ తాజా ప్రయాణంలో అద్భుతమైన వ్యక్తులను కలుస్తున్నాను. ప్రతి ప్రాంతం ఎంత అందంగా ఉంటుందో గమనిస్తున్నాను. ప్రతి మహిళా తాను సాధించగలదని చెప్పడమే నా లక్ష్యం. అయితే అందుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి. నా ధైర్యంతోపాటు నా కుటుంబ సహకారం కూడా చాలా ఉపయోగపడింది. నా భర్త మద్దతు లేకుండా ఈ ప్రయాణం సాధ్యం కాదనే చెప్పాలి. ఎందుకంటే నేను 15 రోజులుగా ఇంట్లో లేకుండా రోడ్లమీద ప్రయాణిస్తుంటే ఆయనే నా కూతురి బాగోగులు చూసుకుంటున్నాడు, నా తల్లిదండ్రులు, నా అత్తమామలు కూడా తమకు చేతనైనంతగా నాకు మద్దతు ఇస్తున్నారు. అందరికీ మనసారా ధన్యవాదాలు'' అంటూ ముగించారు ఐశ్వర్య. ఆమె సగటు భారతీయ మహిళకు ఇస్తున్న సందేశం ఆమె ప్రయాణించే మార్గంలాగే చాలా స్పష్టంగా ఉంది.

– సత్యబాబు, సాక్షి

● ముగ్గు-ముచ్చట

ధనుర్మాసం వచ్చిందంటే ఇంటిముంగిట తీర్చిదిద్దిన అందమైన రంగవల్లులు... ముచ్చటైన గొబ్బెమ్మలు... తెలుగింటి ఆడపడచులందరూ తమకు వచ్చిన ముగ్గులను మరొకరితో పంచుకుంటూ... తెలియని వాటిని నేర్చుకుంటూ కనిపిస్తుంటారు. మరి మీరు కూడా ముగ్గులు బాగా వేస్తారా? అలా అయితే ముచ్చటైన మీ ముగ్గులను అందమైన రంగులతో కాగితం మీద పెట్టండి. చుక్కల వివరాలతో సహా వాటిని మాకు పంపండి. అందిన వాటిలో చక్కటి ముగ్గును మీ ఫొటోతో సహా మేము ప్రచురిస్తాం.

ముగ్గులు పంపవలసిన చిరునామా
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్–34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

● ఆగేదే ల్యా

బైకర్ బామ్మలు

మందాకినీ షా వయసు కేవలం 87 సంవత్సరాలు. ఉషాబెన్ వయసు 84 సంవత్సరాలు. ఈ ఇద్దరు అక్కాచెల్లెళ్లు 'షోలే' సినిమాలో ధర్మేంద్ర, అమితాబ్‌లా జంట బైక్‌పై వీధుల్లో చక్కర్లు కొడుతుంటారు.

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 'బైకర్ దాదీస్ తెలుసా?' అంటే...'తెలియదు' అని చెప్పే వాళ్లు చా...లా తక్కువ. వీధుల్లో స్కూటర్‌పై దూసుకుపోతున్న ఈ బామ్మలను చూసి 'వావ్' అనుకోని వారంటూ ఉండరు. ఈ అక్కాచెల్లెళ్లు 'లోకల్ స్టార్స్'గా పేరు తెచ్చుకున్నారు. వీరు బైక్‌పై దూసుకుపోతున్న వీడియోను ప్రముఖ వార్తాసంస్థ పీటీఐ 'ఎక్స్'లో షేర్ చేసింది.

'అహ్మదాబాద్ రోడ్లపై పద్మవ్యూహంలాంటి ట్రాఫిక్‌ను ఎదుర్కొంటూ ఆనంద మార్గంలో ప్రయాణిస్తున్నారు' అనే క్యాప్షన్ పీటీఐ పోస్ట్‌లో కనిపిస్తుంది.

మందాకిని, ఉషాబెన్ నాన్న స్వాతంత్ర్య సమరయోధుడు. మందాకినికి బైక్ నడపాలనే కోరిక ఉండేది. రకరకాల కారణాల వల్ల అది నెరవేరలేదు. 62 సంవత్సరాల వయసులో స్కూటర్ నడపడం నేర్చుకుంది. ఇక అప్పటి నుంచి వెనక్కి చూడలేదు. తన ఆనందాన్ని చెల్లి ఉషకు కూడా పంచుతోంది.'ఈ బండి పుణ్యమా అని నేను సెలబ్రిటీ అయ్యాను. డాక్టర్లు, పెద్ద ఆఫీసర్‌లు నాతో ఫొటోలు దిగుతుంటారు' సంతోషంగా చెబుతుంది మందాకిని.

'నాకు తెలిసిన ఒక వ్యక్తి చెన్నైలో ఉన్నారు. ఆయన వయసు 97 సంవత్సరాలు. ఈ వయసులోనూ ఎలాంటి తడబాటు లేకుండా హాయిగా డ్రైవింగ్ చేస్తారు' అని ఒక యూజర్ రాశాడు.

● సమ్‌థింగ్ స్పెషల్

ఇండిగో...ఇదిగో!

'ఇండిగో' అనే మాట వినబడగానే... 'అయ్ బాబోయ్' అంటున్నారు ప్రయాణికులు. అయితే ఈ 'ఇండిగో'ను చూసి మాత్రం హాయిగా నవ్వుకుంటారు. ఇంతకీ ఈ ఇండిగో విమానం కాదు. అచ్చం ఇండిగో విమానంలా కనిపించే ఆటోరిక్షా. సోషల్ మీడియాలో ఈ ఇండిగో ఆటోరిక్షా వీడియో హల్‌చల్ చేస్తోంది.

అసలు విషయం ఏమిటంటే ఇది ఉత్తుత్తి వీడియోనే!

కంటెంట్ క్రియేటర్ శైలేంద్ర సింగ్ ఈ ఏఐ జనరేటెడ్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. సామాన్యులు మొదలు హర్ష్ గోయెంకాలాంటి పారిశ్రామికవేత్తల వరకు ఈ వీడియోపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

'నో డిలేస్, నో డైవర్షన్స్... అండ్ వెరీ రీజనబుల్' అని ఈ ఇండిగో ఆటోపై 'ఎక్స్' వేదికగా కామెంట్ రాశారు హర్ష్ గోయెంకా.

ఈ ఏఐ వీడియో చూసి నవ్వు ఆపుకోవడం కష్టమే!

ఇండిగో ఆటో రోడ్డు మీద పరుగులు తీస్తూ తీస్తూ సడన్‌గా గాల్లోకి ఎగురుతుంది!బ్యాక్ గ్రౌండ్ నుంచి వాయిస్ ఇలా వినిపిస్తుంటుంది...

'ఛలో... పది రూపాయలకే భోపాల్ నుంచి ముంబైకి... ఇరవై రూపాయలకే ముంబై నుంచి దుబాయ్‌కు, దుబాయ్ నుంచి యూకేకు... రండి... రండి'

బులియన్
(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
డిసెంబర్ 11న ముగింపు రూ.లలో

	బంగారం (24 క్యారెట్లు)	బంగారం (22 క్యారెట్లు)	వెండి
హైదరాబాద్	1,29,410	1,19,110	1,87,000
విజయవాడ	1,32,880	1,19,350	1,93,600
విశాఖపట్నం	1,30,750	1,19,850	2,09,000
రాజమండ్రి	1,32,880	1,22,930	1,93,600
ప్రొద్దుటూరు	1,28,400	1,18,130	1,87,000
చెన్నై	1,31,450	1,20,500	2,09,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ఆదర్శ్

● సక్సెస్ స్టోరీ

డ్రాపౌట్ టు బిలియనీర్

సెల్ఫ్-మేడ్ బిలియనీర్ల సక్సెస్ స్టోరీలు ఎంతో ఆసక్తిగా వినేవాడు ఆదర్శ్ హిరేమఠ్. 'మెర్కోర్' స్టార్టప్‌తో తాను కూడా సెల్ఫ్- మేడ్ బిలియనీర్ల జాబితాలో చిన్న వయసులోనే చేరిపోయాడు. ఇది రాత్రికి రాత్రే జరిగిన అద్భుతం కాదు. ఎన్నో నిద్రలేని రాత్రుల శ్రమఫలం. తన ఇద్దరు స్నేహితులతో కలిసి ఏఐ మోడల్ ట్రైనింగ్ స్టార్టప్ 'మెర్కోర్'తో విశిష్ఠ విజయాన్ని సాధించాడు 22 సంవత్సరాల ఆదర్శ్...

బ్రెండన్ ఫుడీ, సూర్య మిదా (ఇద్దరి వయసు 22 ఏళ్లు)తో కలిసి ఏఐ మోడల్ ట్రైనింగ్ స్టార్టప్ 'మెర్కోర్' ప్రారంభించాడు ఆదర్శ్. ఈ స్టార్టప్ ఇటీవల పది బిలియన్ డాలర్ల విజయాన్ని అందుకొని అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఫేస్‌బుక్‌ను ప్రపంచానికి పరిచయం చేసిన 'టెక్ టైటాన్' మార్క్ జుకర్‌బర్గ్ రెండు దశాబ్దాల రికార్డ్‌ను బ్రేక్ చేసింది. సిలికాన్‌వ్యాలీలోని బే ఏరియాకు చెందిన ఈ ముగ్గురు స్నేహితులు ఒక స్కూల్‌లో జరిగిన డిబేట్ సందర్భంగా మొదటిసారిగా కలుసుకున్నారు. బెల్లార్మైన్ కాలేజిలో చదువుకునే రోజుల్లో ప్రతిష్ఠాత్మకమైన థీల్ ఫెలోషిప్ అందుకున్నారు. ఆ తరువాత కాలేజికి గుడ్‌బై చెప్పారు.

స్టార్టప్ ప్రారంభించారు..

డాటా లేబులింగ్, ఏఐ మోడలింగ్ ట్రైనింగ్‌కు సంబంధించి తక్కువ టైమ్‌లోనే ఈ స్టార్టప్ మంచి పేరు తెచ్చుకుంది. డాక్టర్లు, లాయర్లు, కన్సల్టెంట్స్, బ్యాంకర్ల రూపంలో కంపెనీలో 30,000 మంది ఉద్యోగులు ఉన్నారు. కంపెనీ వార్షిక రికరింగ్ రెవెన్యూ(ఏఆర్ఆర్) 500 మిలియన్ డాలర్లు.

'ఇది నిజమేనా అని ఇప్పటికీ అనిపిస్తుంది. ఈ స్టార్టప్ లేకపోతే కాలేజీలోనే చదువుతూ ఉండేవాడిని' నవ్వుతూ అంటాడు ఆదర్శ్. కాలేజీ రోజుల్లో క్రమశిక్షణ, కొత్త విషయాలపై ఆసక్తితో ఉండేవాడు ఆదర్శ్. ఆ రెండూ తనకు స్టార్టప్ ప్రయాణంలో ఉపయోగపడ్డాయి. పని బాగా నచ్చితే పనిలాగా అనిపించదు. ఆదర్శ్ విషయంలోనూ ఇదే జరిగింది. కంపెనీ ప్రారంభించిన తరువాత ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదు. తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తున్నప్పుడు కూడా పని గురించే ఆలోచిస్తుంటాడు!

'మెర్కోర్' స్టార్టప్ సూపర్ సక్సెస్‌కు కారణం ఏమిటి?

ఆదర్శ్ మాటల్లో చెప్పాలంటే.. 'ఏఐ ల్యాబ్‌లు, కస్టమర్‌లు ప్రత్యామ్నాయం కోసం చూస్తున్న సమయం అది. ఆ సమయంలోనే మేము మెర్కోర్‌తో ఏఐ ప్రపంచంలోకి అడుగుపెట్టాం. కొద్ది కాలంలోనే వారు ఎదురుచూస్తున్న ప్రత్యామ్నాయం మేము కావడం సంతోషంగా ఉంది' అమెరికాలో పుట్టి పెరిగినప్పటికీ ఆదర్శ్‌కు మన దేశంతో బలమైన భావోద్వేగ బంధం ఉంది. అతడి తల్లిదండ్రులు కర్నాటకకు చెందిన వారు..'ఇండియాలో ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నారు' అంటాడు ఆదర్శ్.

సైజబుల్ ఆపరేషన్స్, ప్రాడక్ట్స్, ప్రతిభావంతులైన ఇంజినీరింగ్ టీమ్‌తో గ్లోబల్ ఏఐ టాలెంట్‌లో తనదైన పేరు తెచ్చుకుంది మెర్కోర్. 'ఏఐ రెవల్యూషన్ వల్ల ఉద్యోగాలు పోతున్నాయి' అనే విమర్శతో ఆదర్శ్ ఏకీభవించడు. 'ఏఐ ద్వారా సరికొత్త లేబర్ మార్కెట్ ఏర్పడుతుంది. ఎంతో మందికి ఉద్యోగాలు వస్తాయి. ఏఐతో ఎలాంటి భయం అవసరం లేదు. ప్రతి సాంకేతిక విప్లవం మనిషి జీవితాన్ని మెరుగుపరిచింది' అంటాడు ఆదర్శ్.

నెక్స్ట్ ఏమిటి!

కొత్త విషయాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తి నా చిన్నప్పటి నుంచి ఉంది. ఆ ఆసక్తి నాకు స్టార్టప్ ప్రయాణంలో ఉపయోగపడింది. ఇప్పుడు అసలు సిసలు సవాలు ఏమిటంటే నెక్స్ట్ ఏమిటి? అనేది. ప్రజలు ఇప్పుడు దీని గురించే ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారు. అందుకే మా ప్రాధాన్యత జాబితాలో....'నెక్స్ట్ ఏమిటీ?' అనేది కూడా ఉంటుంది.

– ఆదర్శ్

యువర్స్

● టెక్.. టాక్

నథింగ్ ఫోన్ (3ఏ)

డిస్‌ప్లే: 6.77 అంగుళాలు **రిఫ్రెష్‌రేట్:** 120 హెచ్‌జడ్ **మెమోరీ:** 128జీబి 8జీబి ర్యామ్/ 256జీబి 8జీబి ర్యామ్ **వోఎస్:** ఆండ్రాయిడ్ 15 **బరువు:** 199 గ్రా. **ఫ్రంట్ కెమెరా:** 16 ఎంపీ **బ్యాటరీ:** 5000 ఎంఏహెచ్

హానర్ మ్యాజిక్ 8 లైట్

డిస్‌ప్లే: 6.79 అంగుళాలు **వోఎస్:** ఆండ్రాయిడ్ 15 **రిజల్యూషన్:** 1200×2640 పిక్సెల్స్ **మెమోరీ:** 256 జీబి 8జీబి ర్యామ్/ 256 జీబి 12జీబి ర్యామ్/ 512 జీబి 12జీబి ర్యామ్ **బరువు:** 120 హెచ్‌జడ్ **రిఫ్రెష్‌రేట్:** 120 హెచ్‌జడ్

ఆల్ట్రా స్క్రీన్ ఫోన్ డిస్‌ప్లే బూస్టర్

బ్రాండ్: హెలెక్సీ **బరువు:** 100 గ్రా. ● హెచ్‌డీ 3 ఎక్స్ ఎన్‌లార్జ్‌డ్ మొబైల్ డిస్‌ప్లే ● 12-అంగుళాల ఆప్టికల్ హెచ్‌డీ లెన్స్ ● ఫోల్డబుల్ ● ఐ స్ట్రెయిన్ నుంచి ఉపశమనంగా తమ ఆప్టికల్ జూమ్ టెక్నాలజీ ఉపయోగపడుతుందని చెబుతోంది కంపెనీ.

న్యూ లాప్‌ట్యాబ్!

మీకు లాప్‌టాప్ తెలుసు. ట్యాబ్ కూడా తెలుసు. మరి ల్యాప్‌ట్యాబ్ గురించి తెలుసా? బొత్తిగా తెలియదు అంటే ఇది చదవాల్సిందే... లాప్‌టాప్, ట్యాబ్ సమ్మేళనంతో నిర్మితమైన 'లాప్‌ట్యాబ్'ను 'ఏఐ ప్లస్' కంపెనీ 2026లో లాంచ్ చేయనుంది. ప్రాడక్టివిటీ టూల్స్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సరికొత్త 'లాప్‌ట్యాబ్'కు రూపకల్పన చేసింది కంపెనీ. 11 అంగుళాలు, 12 అంగుళాలు, 13 అంగుళాల మూడు సిరీస్‌లతో లాప్‌ట్యాబ్ మార్కెట్‌లోకి రానుంది.'వినియోగదారులకు సరికొత్త డిజిటల్ అనుభవాన్ని అందించడానికి లాప్‌ట్యాబ్‌ను పరిచయం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది' అంటున్నాడు 'ఏఐ ప్లస్' చీఫ్ మాధవ్ శేత్.

ప్రైవసీ ఫస్ట్ ఫిలాసఫీ ఆధారంగా లాప్‌ట్యాబ్‌ను రూపొందించినట్లు చెబుతుంది కంపెనీ. 'వ్యక్తిగత సమాచార నియంత్రణపై రాజీ పడకుండా ఉండే వినియోగదారులను ఆకట్టుకునే విధంగా ఉంటుంది. ప్రైవసీకి భంగం కలిగించే లోడెడ్ బ్లోట్‌వేర్, హిడెన్ ట్రాకర్స్, బిహేవియర్ డేటాను లాగే యాప్స్‌కు ఇందులో చోటు లేదు' అంటున్నాడు 'ఏఐ ప్లస్' చీఫ్.

● క్రియేటివ్ కార్నర్

లైన్ డ్రాయింగ్ కోసం..

బొమ్మల పుస్తకంలోకి వెళితే పుస్తకంలోకి వెళ్లినట్లు మాత్రమే ఉండదు. మరో ప్రపంచంలో అడుగు పెట్టినంత ఆనందంగా ఉంటుంది. బొమ్మల ప్రపంచానికి 'ఏఐ లైన్ డ్రాయింగ్ జనరేటర్' అనేది మైండ్-బ్లోయింగ్ అప్‌గ్రేడ్. 'నాకు బొమ్మలు అంటే చాలా ఇష్టం. కానీ గీయడం మాత్రం రాదు' అనేవారికి ఏఐ లైన్ డ్రాయింగ్ జనరేటర్‌లు బెస్ట్ ఫ్రెండ్స్! బొమ్మలు గీయడం ఏమాత్రం రాకపోయినా తమ ఊహలను 'ఏఐ లైన్ డ్రాయింగ్'తో బొమ్మలుగా మలచవచ్చు.

కొన్ని ప్లాట్‌ఫామ్స్....

● ఓపెన్‌ఆర్ట్ (ఏఐ లైన్ ఆర్ట్ జనరేటర్) దీనిలో పోర్టయిట్స్, అబ్‌స్ట్రాక్ట్, ఫ్లోరల్, ఫ్యాషన్ అనే విభాగాలు ఉన్నాయి ● ఏఐలైన్ ఆర్ట్.కామ్ ● పోర్టయిట్.యాప్/ఫొటో-టు-లైన్ ఆర్ట్ ● 'కన్వర్ట్ ఇమేజ్ టు లైన్ డ్రాయింగ్ ఇన్ సెకండ్స్' అంటోంది ఐకలరింగ్.ఏఐ ● ఫోటర్ (ఫ్రీ ఆన్‌లైన్ ఏఐ లైన్ ఆర్ట్ జనరేటర్) ● న్యూ ఆర్క్. ఏఐ ● ప్రోమీఏఐ.ప్రో ● కాన్వా.కామ్/ఏఐ-ఆర్ట్-జనరేటర్ ● ఏఐ-డ్రా.టోక్యో

● ఇన్నోవేషన్

ఎలాన్ మస్క్ మల్టీ మిలియన్ డాలర్ల ఆఫర్... కాదన్నారు!

చెన్ గువాన్

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ భారీ ఆఫర్‌ను తిరస్కరించారు మిచిగాన్‌కు చెందిన బాల్య స్నేహితులు 22 ఏళ్ల విలియం చెన్, గువాన్ వాంగ్.

'ఏదో ఒకరోజు మనిషిని మించిపోయే ఏఐ మేధావి వస్తుంది. అలాంటి ఏఐ మేధావిని మేము తయారు చేయకపోతే ఎవరో ఒకరు తయారు చేస్తారు కాబట్టి ఆ విషయంపై ఆసక్తి చూపాం. మనిషిని మించిపోయే ఏఐ మేధావిని సృష్టించడంలో అందరికంటే ముందుగా ఉండాలని ఆశిస్తున్నాం' అంటాడు చెన్. ప్రస్తుతం ఉన్న లార్జ్-లాంగ్వేజ్ మోడల్స్‌ను ఈ స్నేహితులు సవాలు చేస్తున్నారు 'లార్జ్-లాంగ్వేజ్ మోడల్స్‌కు నిర్మాణాత్మక పరిమితులు ఉన్నాయి' అంటాడు చెన్. 'ఆ పరిమితులను అధిగమించే కొత్త ఆర్కిటెక్చర్‌ను తీసుకురావడమే మా లక్ష్యం' అంటాడు వాంగ్. చైనాలో పుట్టి మిచిగాన్‌లోని ఒక ప్రైవేట్ స్కూల్‌లో చదువుకున్న చెన్‌కు వైజ్ఞానిక విషయాలపై ఆసక్తి ఉండేది. అతడికి వాంగ్ తోడు కావడంతో ఆ ఆసక్తి మరోస్థాయికి చేరింది. 'భవిష్యత్‌లో మన లక్ష్యాలు ఇవి' అంటూ గొప్ప గోల్స్ సెట్ చేసుకున్నారు.

వీరు రూపొందించిన స్మాల్ లార్జ్-లాంగ్వేజ్ మోడల్ 'ఓపెన్‌చాట్' చాలా త్వరగా పాపులర్ అయింది. అకాడమిక్ సర్కిల్స్‌లో 'ఓపెన్‌చాట్'కు వస్తున్న అద్భుత స్పందన గమనించిన ఎలాన్ మస్క్ ఈ స్నేహితులకు మల్టీమిలియన్-డాలర్ల భారీ ఆఫర్ ఇచ్చారు. ఆ ఆఫర్‌ను కాదనుకొని నెక్స్ట్ జెన్ ఏఐ కంపెనీ 'సాపియెంట్ ఇంటెలిజెన్స్'ను లాంచ్ చేశారు.

● ఇంగ్లీష్ ఇడియమ్స్

ఆల్ స్వీట్‌నెస్ అండ్ లైట్

వెరీ స్వీట్, ఇన్నోసెంట్, హెల్ప్‌ఫుల్....ఇలా ఒక వ్యక్తి గురించి చెప్పే సందర్భంలో వాడే మాట...ఆల్ స్వీట్‌నెస్ అండ్ లైట్.

ఉదా: ఎట్ ది రిసెప్షన్ ది హోల్ ఫ్యామిలీ వాజ్ ఆల్ స్వీట్‌నెస్ అండ్ లైట్.

థిక్ యాజ్ థీవ్స్

'చాలా సన్నిహితంగా ఉంటారు' అని చెప్పడానికి సంబంధించి వాడే మాట...థిక్ యాజ్ థీవ్స్

ఉదా: దోజ్ టూ ఫ్యామిలీస్ ఆర్ థిక్ యాజ్ థీవ్స్

బెగ్ ఆఫ్

ఒక ఆహ్వానాన్ని తిరస్కరించడానికి సంబంధించి వాడే మాట...బెగ్ ఆఫ్.

ఉదా: ఐ హ్యావ్ యాన్ ఇంపార్టెంట్ మీటింగ్, సో ఐ విల్ హ్యావ్ టు బెగ్ ఆఫ్

బెగ్గర్ డిస్క్రిప్షన్

చెప్పడానికి, వివరించడానికి, వర్ణించడానికి కష్టంగా, క్లిష్టంగా ఉన్నప్పుడు వాడే మాట.... బెగ్గర్ డిస్క్రిప్షన్.

ఉదా: అవర్ రియాక్షన్ టు ది ప్రపోజల్ బెగ్గర్స్ డిస్క్రిప్షన్. వుయ్ వర్ డీప్లీ డిస్టర్బ్‌డ్ ఫర్ డేస్.

సాక్షి సినిమా

తేదీ తారు మారు

తార్ మార్ తక్కర్ మార్ అన్నట్లు... ఈ వారంలో విడుదల కావాల్సిన సినిమాల విడుదల తేదీలు తారుమారయ్యాయి. భారీ చిత్రం 'అఖండ 2' విడుదల అటూ ఇటూ కావడంతో ఈ వారంలో విడుదల కావాల్సిన కొన్ని చిత్రాలు వాయిదా పడ్డాయి. అయితే కార్తీ 'అన్నగారు వస్తారు' చిత్రం ఆర్థిక సమస్యల కారణంగా శుక్రవారం (డిసెంబరు 12) విడుదల కావడం లేదు. ఈ చిత్రం కొత్త తేదీ త్వరలో ప్రకటిస్తారు. ఇక... వాయిదా పడిన చిత్రాల గురించి తెలుసుకుందాం.

● కార్తీ

అన్నగారు... కమింగ్ సూన్

కార్తీ హీరోగా నటించిన తాజా తమిళ చిత్రం 'వా వాత్తియార్'. కృతీ శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం తెలుగులో 'అన్నగారు వస్తారు' టైటిల్‌తో విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని నలన్ కుమారస్వామి దర్శకత్వంలో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ సినిమా డిసెంబరు 12న రిలీజ్ కావాల్సింది. కానీ కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణాల వల్ల ఈ చిత్రం నేడు విడుదల కావడం లేదు. త్వరలోనే కొత్త విడుదల తేదీని వెల్లడిస్తామని మేకర్స్ గురువారం తెలిపారు.

● అనుపమ

లాక్ డౌన్ మరోసారి వాయిదా

అనుపమా పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన 'లాక్ డౌన్' చిత్రం మరోసారి వాయిదా పడింది. ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా పోస్ట్‌పోన్ అయింది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ప్రకటించింది. ఏఆర్ జీవా దర్శకత్వంలో అనుపమా పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో రూపొందిన తమిళ చిత్రం 'లాక్ డౌన్'. కరోనా సమయంలో ఏర్పడిన లాక్ డౌన్ నేపథ్యంలో ఈ సినిమా రూపొందింది. ఈ సినిమాను నవంబరు 23న గోవాలో జరిగిన 56వ 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా'లో ప్రదర్శించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 5న విడుదల చేయనున్నట్లు తొలుత చిత్రబృందం ప్రకటించింది. అయితే చెన్నైలో వర్షాల కారణంగా 5వ తేదీ నుంచి 12కు వాయిదా వేశారు. కానీ నేడు కూడా విడుదల చేయడం లేదంటూ... రిలీజ్‌కి ఒక్క రోజు ముందు (గురువారం) లైకా ప్రొడక్షన్స్ ఓ ప్రకటన విడుదల చేసింది. ''కొన్ని పరిస్థితుల వల్ల మా 'లాక్ డౌన్' విడుదలను వాయిదా వేస్తున్నాం. మా మూవీ వాయిదా వల్ల ప్రేక్షకులకు, థియేటర్ భాగస్వాములకు, డిస్ట్రిబ్యూటర్లకు ఇబ్బంది కలుగుతున్నందుకు విచారణ వ్యక్తం చేస్తున్నాం. త్వరలో కొత్త రిలీజ్ డేట్ ప్రకటిస్తాం'' అని లైకా ప్రొడక్షన్స్ సంస్థ పేర్కొంది.

న్యూ ఇయర్‌కి సైక్ సిద్ధార్థ

శ్రీ నందు హీరోగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీ 'సైక్ సిద్ధార్థ'. యామినీ భాస్కర్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రీ, మౌనిక కీలక పాత్రల్లో నటించారు. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్‌తో శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించిన ఈ చిత్రం ఈ డిసెంబరు 12న విడుదల కావాల్సింది. కానీ ఈ సినిమాను జనవరి 1కి వాయిదా వేశారు.

● యామిని, శ్రీ నందు

వారం ఆలస్యంగా సఃకుటుంబానాం

రామ్ కిరణ్, మేఘా ఆకాశ్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'సఃకుటుంబానాం'. ఉదయ్ శర్మ దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మించారు. ఈ సినిమా నేడు (డిసెంబరు 12న) రిలీజ్ కావాల్సింది. కానీ ఈ నెల 19కి వాయిదా వేసినట్లుగా మేకర్స్ గురువారం ప్రకటించారు. ''బాలకృష్ణగారి 'అఖండ 2: తాండవం' డిసెంబరు 12న రిలీజ్‌కు సిద్ధమైంది. దీంతో మా సినిమా రిలీజ్‌ను 19కి వాయిదా వేశాం'' అని యూనిట్ పేర్కొంది.

● 'సఃకుటుంబానాం' పోస్టర్

ఆలస్యంగా మిస్ టీరియస్

'రక్త కన్నీరు' సినిమా ఫేమ్, దివంగత నటుడు నాగభూషణం మనవడు అబిద్ భూషణ్‌తో పాటు రోహిత్ సహాని, రియా కపూర్, మేఘనా రాజ్‌పుత్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'మిస్ టీరియస్'. మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో జై వల్లందాస్ నిర్మించిన ఈ సినిమా నేడు విడుదల కావాల్సి ఉండగా వాయిదా పడింది. ఈ నెల 19న రిలీజ్ చేస్తామని జై వల్లందాస్ తెలిపారు.

● రామ్‌చరణ్

హైదరాబాద్ టు ఢిల్లీ

చిన్న బ్రేక్ తర్వాత పెద్ది' సినిమా షూటింగ్ మళ్లీ మొదలైంది. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ముగిసిన ఓ లాంగ్ షూటింగ్ షెడ్యూల్‌లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ తర్వాత 'పెద్ది' టీమ్ చిన్న బ్రేక్ తీసుకుంది. కొత్త షెడ్యూల్ మళ్లీ హైదరాబాద్ లోనే ప్రారంభమైంది. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. అలాగే కొన్ని సన్నివేశాలను ఢిల్లీలో చిత్రీకరించేందుకు 'పెద్ది' టీమ్ ప్లాన్ చేసింది. జనవరి నెలాఖరు వరకు ఈ షూటింగ్ షెడ్యూల్ కొనసాగుతుంది. ఈ షెడ్యూల్‌తో ఈ సినిమా టాకీ పార్ట్ మొత్తం పూర్తయ్యేలా టీమ్ ప్లాన్ చేసింది. ''పెద్ది' షూటింగ్ అంతా ప్లాన్ ప్రకారమే జరుగుతోంది. నిర్మాణ పనులన్నీ సజావుగా సాగుతున్నాయి. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి'' అని చిత్రయూనిట్ పేర్కొంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థల సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 27న విడుదల కానుంది.

● ప్రభాస్

పోలీస్ స్టేషన్‌లో పాట... ఫైట్

వరుస పాన్ ఇండియా సినిమాలతో బిజీ బిజీగా దూసుకెళుతున్నారు ప్రభాస్. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రంలో 'స్పిరిట్' ఒకటి. 'అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్'కి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో 'యానిమల్' మూవీ ఫేమ్ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటి కాంచన, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. భద్రకాళి పిక్చర్స్, టీ-సిరీస్ బ్యానర్స్‌పై ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ సెట్స్‌లోకి ఇంకా ఎంట్రీ ఇవ్వలేదు. ఇతర నటీనటులపై సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు సందీప్. ఇదిలా ఉంటే.. 'స్పిరిట్'లో ప్రభాస్ ఒక అకాడమీ టాపర్ ఐపీఎస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఈ మూవీ కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా ఓ భారీ పోలీస్ స్టేషన్ సెట్‌ను రూపొందిస్తున్నారట మేకర్స్. ఈ సెట్‌లో ప్రభాస్‌కు ఒక వైల్డ్ ఎంట్రీ సాంగ్ ఉంటుందట. అంతేకాదు... ఇదే సెట్‌లో సినిమాలో కీలకమైన యాక్షన్ సన్నివేశాలను కూడా చిత్రీకరించనున్నారని తెలుస్తోంది. త్వరలో ఈ పాట, ఫైట్ షూట్‌లో ప్రభాస్ పాల్గొంటారట. ఈ ఎపిసోడ్స్ 'స్పిరిట్'కి హైలైట్‌గా నిలుస్తాయని ఫిల్మ్‌నగర్ టాక్. అక్టోబరు 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా 'స్పిరిట్' నుంచి 'సౌండ్ స్టోరీ' పేరుతో టీమ్ ఒక యునిక్ ఆడియో టీజర్‌ని విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదల కానుంది.

టాప్ ప్లేస్‌లో సైయారా

ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ ఈ ఏడాదికి గాను అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ చిత్రాల జాబితాను విడుదల చేసింది. హిందీ చిత్రం 'సైయారా' తొలి స్థానంలో నిలిచింది. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన ఈ మ్యూజికల్ లవ్‌స్టోరీ సినిమాలో అహన్ పాండే, అనీత్ పడ్డా లీడ్ రోల్స్‌లో నటించారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం ఈ ఏడాది జులైలో విడుదలై, బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇక రెండో స్థానంలో యాని మేషన్ ఫిల్మ్ 'మహావతార్ నరసింహ', మూడో స్థానంలో విక్కీ కౌశల్ 'ఛావా', నాలుగో స్థానంలో రిషబ్ శెట్టి 'కాంతారా: చాప్టర్ 1' చిత్రాలు నిలిచాయి. రజనీకాంత్ 'కూలీ', ప్రదీప్ రంగనాథన్ 'డ్రాగన్', ఆమిర్ ఖాన్ 'సితారే జమీన్ పర్', షాహిద్ కపూర్ 'దేవా', అజయ్ దేవగణ్ 'రైడ్ 2', కల్యాణీ ప్రియదర్శన్ 'లోక చాప్టర్1: చంద్ర' చిత్రాలు వరుసగా 5, 6, 7, 8, 9, 10 స్థానాల్లో నిలిచాయి. అలాగే ఐఎండీబీ పోర్టల్ టాప్ టెన్ వెబ్ సిరీస్ జాబితాలో 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3'కి తొమ్మిదో స్థానం దక్కింది. షారుక్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్ తొలి స్థానంలో నిలిచింది.

● 'సైయారా' పోస్టర్

● మురళీ మనోహర్

తెలివైనవాళ్లు తెలివి తక్కువ పని చేస్తే..!

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన చిత్రం 'గుర్రం పాపిరెడ్డి'. మురళీ మనోహర్ దర్శకత్వంలో డా. సంధ్య గోలీ సమర్పణలో వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో చిత్రదర్శకుడు మురళీ మనోహర్ మాట్లాడుతూ– ''శివ, నాయకుడు' వంటి సినిమాలు చూసి, సినిమా ఇండస్ట్రీపై ఆసక్తి కలిగింది. ఎమ్‌బీఏ పూర్తి చేసిన తర్వాత లండన్‌లోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరాను. వార్నర్ బ్రదర్స్ సినిమాలకు టెక్నికల్ వర్క్ చేశాను. ఆ తర్వాత ఇండియా వచ్చాను. 2010 నుంచి టాలీవుడ్‌లోనే ఉంటున్నాను. సంపత్ నందిగారి దగ్గర వర్క్ చేశాను. 'సింబా' చిత్రంతో ఆయన నన్ను డైరెక్టర్‌గా లాంచ్ చేశారు. నా దర్శకత్వంలోని తాజా సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. తెలివైనవాళ్ళు, తెలివి తక్కువవాళ్ల మధ్య జరిగే యుద్ధమే ఈ సినిమా కథ. తెలివైనవాడు తెలివి తక్కువ పని చేసినా, తెలివి తక్కువవాడు తెలివైన పని చేసినా... వారి జీవితాలు ఏ విధంగా తారుమారు అవుతాయి? అన్నది ప్రధానాంశం. కథలో కొందరు తమ తెలివి తక్కువ పనులతో ఇబ్బందులు పడుతుంటారు. వాళ్ల ఇబ్బందులు మనకు నవ్వు పుట్టిస్తాయి. సినిమాలో మంచి ఆర్గానిక్ కామెడీ ఉంది. నాకు రెగ్యులర్ సినిమాలు చేయడం ఇష్టం లేదు. నా తొలి సినిమా 'సింబా'తో పోలిస్తే, 'గుర్రం పాపిరెడ్డి' పూర్తిగా విభిన్నమైన చిత్రం. నరేష్ అగస్త్య నటించిన గత చిత్రాలు చూసి, ఈ సినిమాలోని గుర్రం పాపిరెడ్డి క్యారెక్టర్ కోసం అతన్ని తీసుకున్నాను. బ్రహ్మానందంగారు జడ్జ్ పాత్రలో కనిపిస్తారు. సినిమాలో ఆయనది ఫుల్ లెంగ్త్ రోల్ ఉంటుంది. యోగిబాబు వంటి ఇతర భాషల తారలు కూడా నటించారు. ఇక ఈ చిత్రనిర్మాతలతోనే ఓ హారర్ మూవీ కమిట్‌మెంట్ ఉంది. అలాగే ఓ మ్యూజికల్ రొమాంటిక్ మూవీ చేయాలనుకుంటున్నాను'' అని చెప్పారు.

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
427	141
84,818	25,899

విదేశీ సూచీలు

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	23,523	▽	130
డోజోన్స్	48,622	▲	564
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,689	▲	33
డాక్స్	24,259	▽	129
షాంఘై	3,873	▽	27
నికాయ్	50,149	▽	454

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.75	90.77
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	119.10	122.14
€	యూరో	ఎస్‌బీఐ	103.20	103.03
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	57.25	58.66
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	57.38	61.24
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.56	71.28
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.21	24.71
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.71	24.97
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.93	13.75

బ్యాంక్ ఉద్యోగ నియామకాల్లో మార్పులు

ఫలితాల షెడ్యూల్‌లో కొత్త క్రమం

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఉద్యోగ నియామక పరీక్షలు, ఫలితాల వెల్లడికి కేంద్ర ఆర్థిక శాఖ కీలక మార్పులను ప్రతిపాదించింది. ఎస్‌బీఐ, ఇతర జాతీయ బ్యాంకులు (ఎన్‌బీలు) ప్రాంతీయ సహకార బ్యాంకుల్లో (ఆర్‌ఆర్‌బీలు) ఖాళీల భర్తీని ఐబీపీఎస్ నిర్వహిస్తుంటుంది. ''కొత్తగా నియమితులైన వారు ఆర్‌ఆర్‌బీల నుంచి ఎన్‌బీలకు, అక్కడి నుంచి ఎస్‌బీఐకి వలస వెళుతున్న ధోరణి కనిపిస్తోంది.'' అని కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ పేర్కొంది. దీంతో నియామక పరీక్షలు, ఫలితాల వెల్లడి క్రమంపై సమగ్రమైన సమీక్ష నిర్వహించి, ఫలితాల విడుదలపై ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)కు కీలక మార్పులు సూచించినట్లు తెలిపింది. ''దీని ప్రకారం ఇకపై ముందుగా ఎస్‌బీఐ నియామక ఫలితాలు వెల్లడించాల్సి ఉంటుంది. అనంతరం ఎన్‌బీలు, ఆ తర్వాత ఆర్‌ఆర్‌బీ ఉద్యోగ నియామక ఫలితాలు విడుదల చేయాలి. అలాగే, ఆఫీసర్ స్థాయి నియామక పరీక్షలను ముందుగా విడుదల చేసిన తర్వాతే క్లరికల్‌స్థాయి ఫలితాలను వెల్లడించాల్సి ఉంటుంది''అని ప్రకటించింది.

2025లో ఐపీవోల సెంచరీ

ప్రస్తుత కేలండర్ ఏడాది(2025) ముగింపునకు వచ్చింది. విశేషమేమిటంటే ప్రైమరీ మార్కెట్లలో ఒక కొత్త చరిత్ర నమోదైంది. పబ్లిక్ ఇష్యూల ద్వారా అత్యధికంగా రూ. 1.7 లక్షల కోట్లను కంపెనీలు సమీకరించాయి. ఇది సరికొత్త రికార్డ్‌కాగా.. 2024లోనూ రూ. 1.59 లక్షల కోట్లతో రికార్డ్ నెలకొల్పడం గమనార్హం! ఇక దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ ఏడాది ఐపీవోలు సెంచరీ కొట్టడం విశేషం! వివరాలు చూద్దాం.. –సాక్షి, బిజినెస్ డెస్క్

- 2 దశాబ్దాల తదుపరి మళ్లీ రికార్డ్
- రూ. 1.7 లక్షల కోట్ల సమీకరణ
- ప్రైమరీ మార్కెట్లో ఇది కొత్త చరిత్ర
- ఒక్క సెప్టెంబర్‌లోనే 25 ఇష్యూలు

మెయిన్‌బోర్డ్‌లో లిస్టింగ్‌కు కంపెనీలు క్యూకడుతుండటంతో రెండేళ్లుగా ప్రైమరీ మార్కెట్లు కదం తొక్కుతున్నాయి. ఓవైపు సెకండరీ మార్కెట్లు ఆటుపోట్లను ఎదుర్కొంటున్నప్పటికీ పబ్లిక్ ఇష్యూల వెల్లువ కొనసాగుతోంది! అయితే ఆటుపోట్ల మధ్య ప్రామాణిక ఇండెక్సులు సెన్సెక్స్, నిఫ్టీ సరికొత్త గరిష్టాలకు చేరడం విశేషం! కాగా.. తాజాగా పబ్లిక్ ఇష్యూకి వచ్చిన పార్క్ మెడి వరల్డ్, కరోనా రెమిడీస్, నెఫ్రోప్లస్ హెల్త్, వేక్‌ఫిట్ ఇన్నోవేషన్స్‌తో 2025లో ప్రైమరీ మార్కెట్లు సెంచరీ కొట్టాయి. 2007 తరువాత ఇది రికార్డ్‌కాగా.. తద్వారా రూ. 1.7 లక్షల కోట్లను సమీకరించడం ద్వారా కొత్త చరిత్రను లిఖించాయి. ఈ బాటలో వచ్చే వారం ఐపీవో ద్వారా ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ రూ. 10,000 కోట్లు సమీకరించనుండటం విశేషం!

రికార్డులతో రెండేళ్లు

ప్రైమరీ మార్కెట్లలో సరికొత్త రికార్డ్ నెలకొల్పుతూ గత కేలండర్ ఏడాదిలో 91 కంపెనీలు రూ. 1.59 లక్షల కోట్లను సమీకరించాయి. ప్రస్తుత ఏడాది జోరు మరింత పెరిగి ఐపీవోల సెంచరీ మోత మోగింది. తద్వారా రూ. 1.7 లక్షల కోట్ల సమీకరణతో కొత్త చరిత్రను సైతం నెలకొల్పాయి. నిజానికి గత వారాంతానికల్లా 96 ఇష్యూలు రూ. 1.6 లక్షల కోట్లను సమీకరించడం ద్వారా 2024ను అధిగమించాయి. ఏడాది ముగిసేసరికి ఐసీఐసీఐ ప్రు ఏఎంసీ, కేఎస్‌హెచ్ ఇంటర్నేషనల్ తదితర ఇష్యూలతో ఈ రికార్డులు మరింత మెరుగుపడనున్నట్లు మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇందుకు ప్రధానంగా రిటైల్ విభాగంసహా.. దేశీ ఫండ్స్(డీఐఐలు) నుంచి పెట్టుబడులు వెల్లువెత్తుతుండటం సహకరిస్తున్నట్లు తెలియజేశారు.

పీఈ సంస్థలకు ఓకే

ఈ ఏడాది టాటా క్యాపిటల్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, లెన్స్‌కార్ట్, బిలియన్‌బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్(గ్రో) తదితర భారీ ఇష్యూలు విజయవంతమయ్యాయి. దీంతో పీఈ దిగ్గజాలకు లాభదాయక ఎగ్జిట్ అవకాశాలు లభిస్తున్నట్లు నిపుణులు పేర్కొన్నారు. ఇది ఐపీవోలకు మరింత ప్రోత్సాహన్నిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ఏడాది 96 ఇష్యూలలో 80 లాభాలతో లిస్ట్‌కాగా.. కొన్ని కంపెనీలు 75 శాతం ప్రీమియం సాధించడం విశేషం! వెరసి రిటైల్ ఇన్వెస్టర్లు సైతం పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నట్లు నిపుణులు వివరించారు.

సవాళ్లలోనూ గుడ్

యూఎస్ టారిఫ్‌ల విధింపు, ప్రపంచవ్యాప్త రాజకీయ భౌగోళిక అస్థిరతలు, ఓమాదిరి కార్పొరేట్ ఫలితాలు వంటి ప్రతికూలతల కారణంగా విదేశీ ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐలు) ఈ ఏడాది అధిక శాతం అమ్మకాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అయినప్పటికీ దేశీ ఫండ్స్, రిటైలర్ల భారీ పెట్టుబడులతో ప్రైమరీ మార్కెట్లు మాత్రం కళకళలాడుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో జూలై, ఆగస్టులలో నిఫ్టీ, మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్సులు నీరసించినప్పటికీ ఐపీవో ద్వారా 25 కంపెనీలు రూ. 26,579 కోట్లు సమీకరించాయి. ఈ బాటలో ఒక్క సెప్టెంబర్‌లోనే 1997 జనవరి తదుపరి అత్యధికంగా 25 కంపెనీలు లిస్టింగ్‌కు క్యూ కట్టాయి.

దిగ్గజాల లిస్టింగ్

కంపెనీ పేరు	ఇష్యూ విలువ
టాటా క్యాపిటల్	15,512
హెచ్‌డీబీ ఫైనాన్షియల్	12,500
ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్	11,604
ఐసీఐసీఐ ప్రు ఏఎంసీ*	10,603
బిలియన్‌బ్రెయిన్స్	6,632

(విలువ రూ. కోట్లలో) (* ఈ నెల 19న లిస్ట్‌కానుంది)

వెండి మరో కొత్త రికార్డు

- కిలో రూ.2,400 ప్లస్
- ఢిల్లీ మార్కెట్లో రూ.1,94,400

న్యూఢిల్లీ: వెండి నాన్‌స్టాప్ ర్యాలీ కొనసాగుతోంది. గురువారం సైతం ఢిల్లీ మార్కెట్లో కిలోకి రూ.2,400 ర్యాలీ చేసింది. ఫలితంగా రూ.1,94,400కు చేరి సరికొత్త జీవిత కాల గరిష్టాన్ని నమోదు చేసింది. బుధవారం కిలోకి ఏకంగా రూ.11,500 లాభపడి రూ.1,92,000కు చేరడం తెలిసిందే. డాలర్‌తో రూపాయి మరింత క్షీణించడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలమైన సంకేతాలు ధరల పెరుగుదలకు దారితీసినట్టు విశ్లేషకులు పేర్కొన్నారు. మొత్తం మీద ఈ ఏడాది ఇప్పటి వరకు వెండి కిలోకి రూ.1,04,700 (117 శాతం) పెరిగింది. అంతర్జాతీయంగా పెట్టుబడుల పరంగానూ, భౌతిక కొనుగోళ్ల పరంగా వెండికి డిమాండ్ నెలకొన్నట్టు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ సీనియర్ అనలిస్ట్ దిలీప్ పార్మర్ తెలిపారు. మార్కెట్‌లో సరఫరా కఠినంగా ఉండడం, రూపాయి బలహీనత కూడా ఇందుకు తోడైనట్టు చెప్పారు. బంగారం ధర (99.9 శాతం స్వచ్ఛత) 10 గ్రాములకు రూ.90 పెరిగి రూ.1,32,490 స్థాయికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 15 డాలర్ల వరకు తగ్గి 4,213 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యింది. వెండి మాత్రం ఔన్స్‌కు ఒక డాలర్ పెరిగి 62.88 డాలర్ల స్థాయిని తాకింది.

మార్కెట్‌కు ఫెడోత్సాహం

మూడు రోజుల నష్టాలకు చెక్



ముంబై: ఫెడరల్ రిజర్వ్ పావుశాతం వడ్డీరేట్ల తగ్గింపుతో మెటల్, ఆటో షేర్లకు డిమాండ్ లభించింది. ఫలితంగా స్టాక్ మార్కెట్ మూడురోజుల నష్టాల నుంచి గట్టెక్కింది. అమెరికా పదేళ్ల బాండ్లపై రాబడులు తగ్గడంతో భవిష్యత్తులో విదేశీ అమ్మకాలు క్రమంగా తగ్గొచ్చనే ఆశావహ అంచనాలు సెంటిమెంట్‌ను బలపరిచాయి. సెన్సెక్స్ 427 పాయింట్లు పెరిగి 84,818 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 141 పాయింట్లు బలపడి 25,899 వద్ద నిలిచింది. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సూచీలు ప్రారంభంలో కాస్త అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. అయితే వెంటనే పుంజుకొని తిరిగి లాభాల్లోకి మళ్లాయి. ఒక దశలో సెన్సెక్స్ 516 పాయింట్లు బలపడి 84,907 వద్ద, నిఫ్టీ 165 పాయింట్లు ఎగసి 25,923 వద్ద ఇంట్రాడే గరిష్టాలు నమోదు చేశాయి. కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత కంపెనీల షేర్ల వాల్యుయేషన్ల(విలువలు) ఆందోళనలు, జపాన్ బాండ్లపై అధిక రాబడులతో ఆసియా మార్కెట్లు డీలాపడ్డాయి.

రూపాయి మళ్లీ డౌన్

దేశీయ కరెన్సీ రూపాయి మారకం విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. డాలర్ మారకంలో 38 పైసలు క్షీణించి జీవితకాల కనిష్టం 90.32 వద్ద స్థిరపడింది. అమెరికా–భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందంపై నెలకొన్న అనిశ్చితి పరిస్థితులు ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. ఉదయం ఫారెక్స్ మార్కెట్లో 89.95 వద్ద మొదలైంది. ఒక దశలో 54 పైసలు క్షీణించి 90.48 వద్ద ఇంట్రాడే రికార్డు కనిష్టాన్ని నమోదు చేసింది.

ఫెడ్ వడ్డీరేటు 0.25% కోత



అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ 2 రోజుల పాలసీ సమీక్షలో వడ్డీ రేటును పావు శాతం (0.25%) తగ్గించేందుకు నిర్ణయించింది. ఫెడ్ చైర్మన్ జెరోమీ పావెల్ అధ్యక్షతన సమావేశమైన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ(ఎఫ్‌ఓఎంసీ) తాజాగా వడ్డీ రేటులో 0.25% కోత పెట్టింది. దీంతో ఫెడ్ ఫండ్స్ రేట్లు 3.50 – 3.75 శాతంగా అమలుకానున్నాయి.

జనవరి 21 నుంచి ఇమ్‌టెక్స్ ఫార్మింగ్ ఎక్స్‌పో

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 25 వరకు బెంగళూరులో ఇమ్‌టెక్స్ ఫార్మింగ్ 2026 ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు ఇండియన్ మెషిన్ టూల్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహిని కేల్కర్ తెలిపారు. మెటల్ ఫార్మింగ్, తయారీ సాంకేతికతలకు ఇది ఆసియాలోనే అతి పెద్ద ఎగ్జిబిషన్ అని ఆమె చెప్పారు. 20 దేశాల నుంచి 600కు పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నారన్నారు. దేశీయంగా మెషిన్ టూల్ మార్కెట్లో మెటల్ ఫార్మింగ్ వాటా 29 శాతమని తెలిపారు.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
మళ్లీ ఈక్విటీ ఫండ్స్ జోరు..!
కీలక టెక్నాలజీల్లో భారత్ స్వావలంబన సాధించాలి

యువరాజ్, హర్మన్ కౌర్ స్టాండ్‌ల ఆవిష్కరణ

న్యూ చండీగఢ్‌లో పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ (పీసీఏ) నిర్మించిన ఈ మహరాజా యద్వీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇదే తొలి పురుషుల అంతర్జాతీయ మ్యాచ్. గతంలో ఐపీఎల్ మ్యాచ్‌లతో పాటు మూడు నెలల క్రితం భారత్, ఆస్ట్రేలియా మహిళల జట్ల మధ్య రెండు వన్డేలు జరిగాయి. గురువారం టి20 సందర్భంగా రెండు కొత్త స్టాండ్‌లను ఆవిష్కరించారు. వన్డే, టి20 వరల్డ్ కప్‌ల విజేత, మాజీ స్టార్ యువరాజ్ సింగ్‌తో పాటు ఇటీవల భారత్‌కు వరల్డ్ కప్‌ను అందించిన మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పేర్లతో ఈ స్టాండ్‌లను ఏర్పాటు చేశారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ స్టేడియంలో ఇప్పటికే మరో మాజీ స్పిన్నర్ హర్భజన్ పేరిట పెవిలియన్ ఉంది.

కనీస ధర రూ.100

టి20 ప్రపంచ కప్ తొలి దశ టికెట్ల అమ్మకాలు షురూ

దుబాయ్: భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించే టి20 వరల్డ్ కప్–2026 కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తొలి దశ టికెట్ల అమ్మకాలను మొదలు పెట్టింది. ఫేజ్–1లో భాగంగా ఎంపిక చేసిన మ్యాచ్‌లు, కొన్ని వేదికలకు సంబంధించిన టికెట్లు ప్రేక్షకుల కోసం అందుబాటులో ఉన్నాయి. వీటి కోసం కనీస టికెట్ ధర రూ.100గా ఐసీసీ నిర్ణయించింది. శ్రీలంక వేదికగా జరిగే మ్యాచ్‌ల కోసం 1000 శ్రీలంక రూపాయలు కనీస ధరగా ఉంది. టి20 ప్రపంచ కప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు నిర్వహిస్తారు. భారత్‌లో ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్ వేదికలు కాగా... శ్రీలంకలో కొలంబో, క్యాండీలలో మ్యాచ్‌లు జరుగుతాయి. డిఫెండింగ్ చాంపియన్ భారత్ లీగ్ దశలో ఫిబ్రవరి 7, 12, 15, 18 తేదీల్లో వరుసగా అమెరికా (ముంబై), నమీబియా (ఢిల్లీ), పాకిస్తాన్ (కొలంబో), నెదర్లాండ్స్ (అహ్మదాబాద్) జట్లతో తలపడుతుంది. ఫ్యాన్స్ టికెట్లను ఐసీసీ వెబ్‌సైట్/బుక్ మై షో ద్వారా కొనుగోలు చేయవచ్చు. అయితే ఈ లింక్ https://in. bookmyshow.com /sports/india-icc-men-s-t20-wc-2026/ ET00473676 లో అమెరికా, నమీబియాలతో భారత్ ఆడే తొలి రెండు మ్యాచ్‌ల టికెట్లన్నీ ఇప్పటికే పూర్తిగా అమ్ముడుపోయినట్లుగా చూపిస్తుండగా... ఒక్క భారత్, నెదర్లాండ్స్ మధ్య మ్యాచ్ టికెట్లు మాత్రమే కనిపిస్తున్నాయి. కొలంబోలో జరిగే భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను మాత్రం ఇంకా ఐసీసీ విడుదల చేయలేదు. ఈ మ్యాచ్ టికెట్లు రెండో దశలో అందుబాటులోకి రావచ్చు.

తిలక్ పోరాడినా... తప్పని ఓటమి

రెండో టి20లో భారత్ పరాజయం ● 51 పరుగులతో దక్షిణాఫ్రికా గెలుపు
క్వింటన్ డికాక్ 90 ● ఆదివారం మూడో టి20 మ్యాచ్

తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్ తర్వాతి పోరులో సునాయాసంగా తలవంచింది. పేలవ బౌలింగ్‌తో 22 అదనపు పరుగులు ఇచ్చి మరీ ప్రత్యర్థి భారీ స్కోరుకు కారణమైన జట్టు బ్యాటింగ్‌లోనూ తేలిపోయింది. బ్యాటింగ్‌లో డికాక్ మెరుపులతో పాటు మంచులో కూడా పట్టు తప్పకుండా వేసిన బౌలింగ్‌తో సఫారీలు పైచేయి సాధించారు. హైదరాబాదీ తిలక్ వర్మ ఒంటరి పోరాటం మినహా ఇతర బ్యాటర్లు విఫలం కావడంతో టీమిండియాకు పరాజయం తప్పలేదు.

న్యూ చండీగఢ్: భారత్, దక్షిణాఫ్రికా మధ్య టి20 సిరీస్ 1–1తో సమమైంది. గురువారం జరిగిన రెండో టి20లో దక్షిణాఫ్రికా 51 పరుగుల తేడాతో భారత్‌పై గెలిచింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (46 బంతుల్లో 90; 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) త్రుటిలో సెంచరీ చేజార్చుకోగా... చివర్లో డొనొవాన్ ఫెరీరా (16 బంతుల్లో 30 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. భారత్ ఏకంగా 22 ఎక్స్‌ట్రాలు ఇవ్వగా, ఇందులో 16 వైడ్‌లు ఉన్నాయి. అనంతరం భారత్ 19.1 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌటైంది. తిలక్ వర్మ (34 బంతుల్లో 62; 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధ సెంచరీ చేయగా, బార్ట్‌మన్‌కు 4 వికెట్లు దక్కాయి. ఇరు జట్ల మధ్య మూడో టి20 ఆదివారం ధర్మశాలలో జరుగుతుంది.

సమష్టి ప్రదర్శన...

ఓపెనర్ డికాక్ దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను దూకుడుగా మొదలు పెట్టగా, హెన్‌డ్రిక్స్ (8) విఫలమయ్యాడు. అర్ష్‌దీప్ ఓవర్లో 4, 6 కొట్టిన డికాక్ బుమ్రా ఓవర్లో మరో సిక్స్ బాదాడు. పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 53 పరుగులకు చేరింది. మార్క్‌రమ్ (26 బంతుల్లో 29; 1 ఫోర్, 2 సిక్స్‌లు) నెమ్మదిగా ఆడగా, జోరు కొనసాగిస్తూ డికాక్ 26 బంతుల్లోనే (4 ఫోర్లు, 4 సిక్స్‌లతో) అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వరుణ్ ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టిన మార్క్‌రమ్ అదే ఓవర్లో వెనుదిరిగాడు. మరోవైపు అర్ధ సెంచరీ తర్వాత డికాక్ తాను ఆడిన తర్వాతి 19 బంతుల్లోనే 43 పరుగులు రాబట్టాడు. అయితే సెంచరీకి చేరువైన దశలో కీపర్ జితేశ్ చురుకుదనం కారణంగా డికాక్ దురదృష్టవశాత్తూ రనౌటయ్యాడు. బ్రెవిస్ (14) ఎక్కువ సేపు నిలవలేకపోయినా... ఫెరీరా, మిల్లర్ (12 బంతుల్లో 20 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) భాగస్వామ్యం జట్టుకు భారీ స్కోరును అందించింది. బుమ్రా వేసిన చివరి ఓవర్లో ఫెరీరా రెండు సిక్సర్లు బాదాడు. తొలి 10 ఓవర్లలో 90 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా తర్వాతి 10 ఓవర్లలో 123 పరుగులు రాబట్టింది.

తిలక్ వర్మ

ఓపెనర్లు విఫలం...

శుబ్‌మన్ గిల్ (0) తాను ఆడిన తొలి బంతికే వెనుదిరగ్గా, 2 సిక్స్‌లు బాదిన అభిషేక్ శర్మ (17) కూడా ఎక్కువ సేపు నిలవలేదు. సూర్యకుమార్ (5) వైఫల్యాల బాట కొనసాగగా, మూడో స్థానంలో వచ్చిన అక్షర్ పటేల్ (21) పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే ఫోర్, సిక్స్‌తో ఖాతా తెరిచిన తిలక్ ఆ తర్వాత కూడా నాలుగు బంతుల వ్యవధిలో రెండు సిక్స్‌లు బాది ఆధిపత్యం ప్రదర్శించాడు. ఎన్‌గిడి బౌలింగ్‌లో మరో సిక్స్‌తో 27 బంతుల్లో అతని హాఫ్ సెంచరీ పూర్తయింది. అయితే హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 20; 1 సిక్స్) ఆశించినంత వేగంగా ఆడలేకపోయాడు. ఆ తర్వాత తిలక్, జితేశ్ శర్మ (17 బంతుల్లో 27; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కలిసి గెలిపించేందుకు పోరాడినా లాభం లేకపోయింది. 14 బంతుల్లో 57 పరుగులు చేయాల్సిన స్థితిలో భారత్ 9 బంతుల వ్యవధిలో 5 పరుగులు మాత్రమే జోడించి చివరి 5 వికెట్లు కోల్పోయింది. సఫారీలు ఒకే ఒక వైడ్ వేయడం విశేషం!

స్కోరు వివరాలు

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (రనౌట్) 90; హెన్‌డ్రిక్స్ (బి) వరుణ్ 8; మార్క్‌రమ్ (సి) అక్షర్ (బి) వరుణ్ 29; బ్రెవిస్ (సి) తిలక్ (బి) అక్షర్ 14; ఫెరీరా (నాటౌట్) 30; మిల్లర్ (నాటౌట్) 20; ఎక్స్‌ట్రాలు 22; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 213.** **వికెట్ల పతనం:** 1–38, 2–121, 3–156, 4–160. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4–0–54–0, బుమ్రా 4–0–45–0, వరుణ్ 4–0–29–2, అక్షర్ 3–0–27–1, పాండ్యా 3–0–34–0, దూబే 2–0–18–0. **భారత్ ఇన్నింగ్స్:** అభిషేక్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 17; గిల్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) ఎన్‌గిడి 0; అక్షర్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) బార్ట్‌మన్ 21; సూర్యకుమార్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 5; తిలక్ (సి) మార్క్‌రమ్ (బి) ఎన్‌గిడి 62; పాండ్యా (సి) బ్రెవిస్ (బి) సిపామ్లా 20; జితేశ్ (సి) బార్ట్‌మన్ (బి) సిపామ్లా 27; దూబే (బి) బార్ట్‌మన్ 1; అర్ష్‌దీప్ (సి) మిల్లర్ (బి) బార్ట్‌మన్ 4; వరుణ్ (సి) మార్క్‌రమ్ (బి) బార్ట్‌మన్ 0; బుమ్రా (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 162.** **వికెట్ల పతనం:** 1–9, 2–19, 3–32, 4–67, 5–118, 6–157, 7–158, 8–162, 9–162, 10–162. **బౌలింగ్:** ఎన్‌గిడి 3.1–0–26–2, యాన్సెన్ 4–0–25–2, సిపామ్లా 4–0–46–2, ఫెరీరా 1–0–14–0, బార్ట్‌మన్ 4–0–24–4, లిండే 3–0–23–0.

డికాక్

బార్ట్‌మన్

అర్ష్‌దీప్ 13 బంతుల ఓవర్!

6, వైడ్, వైడ్, 0, వైడ్, వైడ్, వైడ్, వైడ్, 1, 2, 1, వైడ్, 1...అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఒక ఓవర్లో 13 బంతుల వరుస ఇది! దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ వేసిన అర్ష్‌దీప్ ఏకంగా 7 వైడ్‌లు వేశాడు. తొలి బంతిని డికాక్ లాంగాఫ్ మీదుగా భారీ సిక్సర్ బాదగా... మిగతా 5 లీగల్ బంతులను కూడా చక్కగా వేసిన అతను 5 పరుగులే ఇచ్చాడు. అయితే మంచు కారణంగా బంతిపై పట్టుతప్పి అతను వేసిన వైడ్‌లు భారత శిబిరంలో అసహనాన్ని పెంచాయి.



క్వార్టర్స్‌లో తరుణ్

కటక్: ఒడిశా మాస్టర్స్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–100 బ్యాడ్మింటన్ టోర్నీలో హైదరాబాద్ ప్లేయర్, టాప్ సీడ్ తరుణ్ మన్నేపల్లి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 39వ ర్యాంకర్ తరుణ్ 21–16, 12–21, 21–11తో భారత్‌కే చెందిన గోవింద్ కృష్ణపై గెలుపొందాడు. భారత్‌కే చెందిన కిరణ్ జార్జి, రిత్విక్ సంజీవి, శంకర్ ముత్తుస్వామి, రౌనక్ చౌహాన్ కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో శంకర్ 21–8, 19–21, 21–15తో ఆర్య (భారత్)పై, కిరణ్ జార్జి 21–12, 21–18తో డెండి ట్రియాన్సి (ఇండోనేసియా)పై, రిత్విక్ 15–21, 21–6, 21–17తో సిద్ధాంత్ గుప్తా (భారత్)పై, రౌనక్ 21–18, 19–21, 21–17తో వరుణ్ కపూర్‌పై గెలుపొందారు.

శ్రియాన్షి పరాజయం

మహిళల సింగిల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ శ్రియాన్షి వలిశెట్టి పోరాటం ప్రిక్వార్టర్ ఫైనల్లో ముగిసింది. శ్రియాన్షి 18–21, 18–21తో తాన్యా హేమంత్ (భారత్) చేతిలో ఓడిపోయింది. భారత్‌కే చెందిన ఉన్నతి హుడా, అనుపమ, తస్నిమ్ మీర్, తన్వీ శర్మ, అన్‌మోల్, ఇషారాణి బారువా కూడా క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. పురుషుల డబుల్స్ విభాగంలో అరిగెల భార్గవ్ రామ్–గొబ్బూరి విశ్వతేజ్ (భారత్) జోడీ క్వార్టర్ ఫైనల్ చేరింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో భార్గవ్ రామ్–విశ్వతేజ్ ద్వయం 18–21, 24–22, 21–17తో నితిన్–వీరంరెడ్డి వెంకట హర్షవర్ధన్ నాయుడు (భారత్) జంటపై గెలిచింది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

SOUTH INDIA shopping mall
ఓల్డ్ వీనస్ టాకీస్, బోస్ రోడ్, తెనాలి
షోరూం ప్రారంభోత్సవానికి ఇదే మా ఆత్మీయ ఆహ్వానం...
ముఖ్య అతిథులు
Sri. Dr. Pemmasani Chandra Sekhar Garu
Minister of State in the Ministry of Communications & Minister of State in the Ministry of Rural Development, Govt of India.
Sri. Nadendla Manohar Garu
Minister of Civil Supplies, Food & Consumer Affairs, Govt of A.P.
Sri. Alapati Rajendra Prasad Garu
Member of Legislative Council, A.P.
ఇప్పుడు తెనాలిలో
ఉ॥ గం॥ 10:30 లకు
నేడే గొప్ప ప్రారంభం
ప్రముఖ సినీతార
కుమారి మీనాక్షి చౌదరి గారిచే
(సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్)
Sri. Pasupuleti Trimurthi Garu
ప్రారంభోత్సవ ఆఫర్
కాస్ట్ to కాస్ట్ సేల్
అన్ని రకాల వస్త్రాలపై
PATTU SAREES
TISSUE PATTU BUY 3 ₹2999
MEENA PATTU BUY 3 ₹3999
3 FINGERS PATTU BUY 3 ₹4999
BUY 1 ALAMKARI SAREE @3995 & GET 2ND SAREE @ ₹39
BUY 1 KALAMKARI SAREE @4995 & GET 2ND SAREE @ ₹49
BUY 1 VASUDHRA SAREE @350 & GET 2ND SAREE @ ₹9
BUY 1 MANGLAM PATTU SAREE @650 & GET 2ND SAREE @ ₹9
BUY 1 MANGAL SUTRA SAREE @650 & GET 2ND SAREE @ ₹9
SOUTH INDIA shopping mall
SAREES
₹2895 ₹1950 KANCHI BROKET GET VADDANAM FREE
BUY 3 ₹598 LINEN COTTON
BUY 3 ₹550 TURKEY SILK
₹325 ₹119 KAVERI PRINT
₹450 ₹295 SPRING SILK
₹795 ₹350 SOUTH SILK
BUY 5 ₹300 VENKATGIRI PRINT
₹850 ₹395 DEEPIKA WORK SAREES
₹895 ₹450 BANGALORE SILK
₹950 ₹495 SRI VALLI SILKS
₹1395 ₹650 CHINNON PATTU
BUY 3 ₹1199 CHANDRI PRINT
BUY 3 @ ₹895 BANARAS ORGANJA SAREES
BANARAS FANCY SAREES
BUY 3 @ ₹1995 BANARAS ORGANJA SAREES
BUY 3 ₹2495 KOLKATA DESIGNER SAREE
BUY 3 ₹2999 KOLKATA DESIGNER SAREE
BUY 3 ₹2999 BANARAS CRUSH SAREES
BUY 3 ₹2999 BANARAS ORGANJA STONE WORK
BUY 3 ₹4995 KOLKATA DESIGNER SAREE
SAREES FLAT 50% OFF
50% OFF ₹398 ₹199 NAVYA TISSUE
50% OFF ₹550 ₹275 RICCO PATTU
50% OFF ₹596 ₹298 VISTARA PRINT
50% OFF ₹598 ₹299 DOLA PRINT
50% OFF ₹650 ₹325 VISCOS SILK
50% OFF ₹698 ₹349 GATTU SILK
50% OFF ₹798 ₹399 TUSSER SILK
50% OFF ₹950 ₹475 DHARMAVARAM
50% OFF ₹1198 ₹599 TISSUE PATTU
50% OFF ₹1198 ₹599 MYSORE SILK
50% OFF ₹1498 ₹749 MAHESHARI PATTU
50% OFF ₹1550 ₹775 VARANASI BROKET SAREE
WOMENS WEAR
BUY 4 ₹500 NIGHTY
BUY 2 ₹799 COTTON DRESS MATERIALS
BUY 3 ₹999 PALAZZO SET
BUY 3 ₹1199 NIGHT DRESS
BUY 2 ₹1398 PATIYALA SUIT
BUY 2 ₹1399 LEHANGAS
BUY 3 ₹500 LEGGINGS
BUY 5 ₹500 DUPATAS
BUY 3 ₹555 PRINTED PLAZOS
BUY 5 ₹500 PRINTED PLAZOS
₹299 ₹199 ONE PIECE MIDDY
FLAT 50% OFF KURTIS & WOMENS PANTS ON SELECTED ITEMS
HANDLOOMS
1 PC ₹99 DOOR CURTAINS
4 PCS ₹499 SINGLE BEDSHEETS SET
2 PCS ₹168 PILLOWS
4 PCS ₹999 DOUBLE BEDSHEETS SET
4 PCS ₹199 COTTON TOWELS
BUY 1 @ 295 GET 1 FREE BLANKETS
MENS WEAR
3 PCS ₹500 T-SHIRTS
3 PCS ₹999 CASUAL SHIRTS
3 PCS ₹999 JEANS
3 PCS ₹999 COTTON TROUSERS
3 PCS ₹999 FORMAL TROUSERS
ADAM PARKER 15% OFF
PURCHASE ANY 2 & GET STYLISH DUFFLE BAG@ 199
PURCHASE ANY 3 & GET STYLISH DUFFLE BAG@ FREE
10% OFF
REPUBLICAN 50% OFF
4 PCS ₹500 GIRLS SHORTS & PYJAMA
6 PCS ₹550 GIRLS T-SHIRTS
4 PCS ₹600 GIRLS TRACK PANT 3/4
4 PCS ₹550 BOYS SHORTS
4 PCS ₹595 BOYS T-SHIRTS
BOYS PANTS FLAT 50% OFF
buy 1 @ 245 buy 3 @ 695 GIRLS COTTON FROCKS
4 PCS ₹600 BOYS SHORTS
FLAT 50% OFF BOYS SHIRTS
BOYS T-SHIRTS & NICKER SET buy 1 @ 295 buy 3 @ 745
buy 1 @ 345 buy 3 @ 895 GIRLS COTTON FROCKS
KIDS WEAR
SCAN FOR THE LOCATION
Raymond LINEN CLUB DIGJAM Siyaram's ARVIND
ALL LEADING BRANDS AVAILABLE ON SUITING & SHIRTING
1800 570 0999 CALL US
Shop Online 24x7 @ www.SISMO.in Follow us on: SouthIndiaShoppingMalls SouthIndiaShopping

క్లుప్తంగా...

ఎంఎస్‌ఎంఈడీసీలో డైరెక్టర్ల నియామకం

సాక్షి, అమరావతి: ఏపీ ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్‌ఎంఈడీ)లో 13 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్ల పాటు వీరు డైరెక్టర్లుగా కొనసాగుతారంటూ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పోరుమామిళ్ల చెరువు బాధిత రైతులను ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్

సాక్షి, అమరావతి: వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో పోరుమామిళ్ల చెరువు ముంపు వల్ల నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డిలు గురువారం నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడికి వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ చెరువు ముంపు కారణంగా 10 గ్రామాల పరిధిలో 1,149 ఎకరాల పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వరి, మొక్కజొన్న, సద్ద, చిక్కుడు, కాకర, బీర, చౌలకాయలు వంటి కూరగాయల పంటలు ముంపునకు గురికావడంతో ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.40 వేల పెట్టుబడిని నష్టపోయారని పేర్కొన్నారు. కృష్ణా జలాల ముంపు నుంచి ఈ భూములను రక్షించాలని, లేని పక్షంలో 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం ఇచ్చి ఆ భూములను సేకరించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, అక్టోబర్ చివరి వారంలో తెలుగు గంగ నీటి కారణంగా మునిగిపోయిన పంటలకు తక్షణ సహాయంగా ఎకరాకు రూ.40 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆ 16 ప్రాజెక్టులను అడ్డుకోండి

కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శికి రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేఖ

సాక్షి, అమరావతి: కృష్ణా నదీ పరీవాహక ప్రాంతం(బేసిన్)లో కొత్తగా 16 ప్రాజెక్టుల నిర్మాణానికి సమగ్ర అధ్యయనాలు జరిపి, సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ల తయారీకి సెప్టెంబరు 16న తెలంగాణ సర్కార్ జారీ చేసిన ఉత్తర్వుల(జీవో 34)పై కేంద్ర జల్‌శక్తి శాఖకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. కృష్ణా బోర్డు, కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ), అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తెలిపే వరకూ ఆ ప్రాజెక్టులను చేపట్టకుండా తెలంగాణ సర్కార్‌ను నిలువరించాలని కోరుతూ ఈ నెల 5న కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావుకు రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ లేఖ రాశారు. ఆ లేఖ ప్రతులను సీడబ్ల్యూసీ చైర్మన్ అనుపమ్ ప్రసాద్, కృష్ణా బోర్డు చైర్మన్ బిశ్వాస్‌కు పంపారు.

23న నదుల అనుసంధానంపై కీలక భేటీ

అజెండాలో గోదావరి–కావేరి అనుసంధానం

సాక్షి, అమరావతి: జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) 39వ వార్షిక సమావేశం, నదుల అనుసంధానంపై ప్రత్యేక సమావేశాలను ఢిల్లీలో ఒకే వేదికపై ఈనెల 23న కేంద్ర జల్ శక్తి శాఖ నిర్వహిస్తోంది. కేంద్ర జల్ శక్తి శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశాల్లో సీడబ్ల్యూసీ చైర్మన్ అనుపమ్ ప్రసాద్, ఎన్‌డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్ బలేశ్వర్ ఠాకూర్, అన్ని రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారు. ఇందులో ప్రధాన అజెండాగా గోదావరి-కావేరి అనుసంధానం ప్రాజెక్టును చేర్చారు. దీనిపై బేసిన్ పరిధిలోని రాష్ట్రాలను ఒప్పించేందుకు మరోసారి సంప్రదింపులు జరపనున్నారు.

24,690 కిలోల గంజాయి పట్టివేత

ఏడుగురి అరెస్టు

నిందితులను చూపుతున్న పోలీసు అధికారులు

కిర్లంపూడి: కాకినాడ జిల్లా కిర్లంపూడి పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. 16వ నంబర్ జాతీయ రహదారిపై గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ తన సిబ్బందితో గురువారం బూరుగుపూడి గ్రామ శివారున మాటు వేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుంచి కాకినాడ జిల్లా పెద్దాపురం వైపు మూడు మోటార్ సైకిళ్లపై వెళ్తున్న ఏడుగురు అనుమానితులను తనిఖీ చేశారు. వారి నుంచి 17 ప్యాకెట్లలో ఉంచి తరలిస్తున్న రూ.13,29,500 విలువ చేసే 24,690 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అల్లూరి జిల్లా హకుంపేటకు చెందిన జోగ్ నకుల్ సింగ్, పంజా దుర్గాప్రసాద్, పెద్దాపురానికి చెందిన పంచదార స్వామి, వనపర్తి రాజేష్, సప్పా అశోక్, లంక శ్రీకల్యాణ్, గొంపు అప్పారావులుగా గుర్తించారు. నిందితులపై కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. వారి నుంచి మూడు మోటార్ సైకిళ్లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

చీనీ, అరటి బాటలోనే బొప్పాయి

వరుస నష్టాలతో జిల్లాలో ఉద్యాన రైతులు కుదేలవుతున్నారు. మార్కెట్‌లో ధరల పతనంతో మొన్న చీనీ... నిన్న అరటి రైతులు నష్టాలు మూటగట్టుకోగా... తాజాగా అదే దిశలో బొప్పాయి రైతులూ పయనిస్తున్నారు. రూ.లక్షల పెట్టుబడితో సాగు చేసిన పంటల దిగుబడి చేతికి వచ్చే సమయంలో ధరలు పతనమయ్యాయి. ఆదుకునే దిశగా ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడంతో రైతుల ఆవేదనకు అంతులేకుండా పోతోంది.

- గిట్టుబాటు కాని ధరతో తప్పని నష్టాలు
- గతంలో టన్ను రూ.24 వేలకు పైగా ధర.. నేడు రూ.9వేలలోపే
- తెగుళ్లు, వాతావరణంలో మార్పులతో తగ్గిన దిగుబడి



తాడిపత్రి రూరల్: అనంతపురం జిల్లాలో బొప్పాయి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. మూడింతలు తగ్గిన ధరతో పాటు తెగుళ్లు, పెరిగిన ఎరువులు, పురుగు మందుల ధరలతో రైతులు అప్పుల పాలయ్యారు. గత ఏడాది టన్ను రూ.24వేలు చొప్పున ధర పలికిన బొప్పాయి... ప్రస్తుతం రూ.9 వేలకు మించి పైకి ఎగబాకడం లేదు. జిల్లాలోనే తాడిపత్రి, పెద్దపప్పూరు, యాడికి మండలాల్లో బొప్పాయి ఎక్కువగా సాగులో ఉంది. అనంతపురం పరిసర ప్రాంతాల్లోని నర్సరీల నుంచి రూ.14 నుంచి రూ.16తో రైతులు మొక్కలను కొనుగోలు చేసి సాగు చేశారు. ఎకరాకు 1,100 చొప్పున మొక్కలు నాటారు. సేద్యం, ఎరువులు, పురుగు మందులు తదితరాలకు ఎకరాకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు పెట్టుబడులు పెట్టారు.

మూడింతలు తగ్గిన ధర

గత ఏడాదితో పోల్చుకుంటే ప్రస్తుతం మార్కెట్‌లో బొప్పాయికి మూడింతల ధర తగ్గింది. గతంలో ఎకరాకు 20 నుంచి 25 టన్నుల వరకు దిగుబడిని రైతులు సాధించారు. 20 టన్నుల లెక్కించుకున్నా అప్పట్లో ఎకరాకు రూ.4.80 లక్షల మేర ఆదాయం రైతులకు సమకూరింది. ప్రస్తుతం మార్కెట్‌లో టన్ను రూ.9 వేలకు మించి అమ్ముడు పోవడం లేదు. దీనికి తోడు తెగుళ్లు, మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరాకు రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టినా.. 10 టన్నులకు మించి దిగుబడిని రైతులు సాధించలేకపోయారు. టన్ను రూ.9 వేల చొప్పున ఎకరాకు రూ.90 వేలకు మించి ఆదాయం సమకూరడం లేదు. ఈ లెక్కన రైతులకు పెట్టుబడులు సైతం చేతికి అందకుండా పోతోంది.

ప్రభుత్వమే ఆదుకోవాలి

ఆరు ఎకరాల్లో బొప్పాయి సాగు చేశా. తెగుళ్ల కారణంగా దిగుబడి తగ్గింది. పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెట్‌లో ఒక్కసారిగా ధరలు తగ్గిపోయాయి. టన్ను రూ.9 వేలకు మించి దళారులు కొనడం లేదు. ఓ వైపు అరకొర దిగుబడి ముంచేయగా.. మరో వైపు ధరలు పతనమై నిండా మునిగిపోయాం. ప్రభుత్వమే ఆదుకోవాలి.

– శివశంకరరెడ్డి, రైతు, నిట్టూరు, తాడిపత్రి మండలం

ఎట్టెట్టా?

కుంకీల కథ ముగియడంతో తెరపైకి మరో ప్లాన్!

కౌండిన్యలోని ఏనుగుల మెడకు త్వరలో జీపీఎస్ ట్యాగ్‌లు

జగరాజుల రాకపై ప్రజల మొబైళ్లకు అలెర్ట్ ఎస్ఎంఎస్‌లు

వాటి సిగ్నల్స్ ద్వారా ఎప్పటికప్పుడు లొకేషన్ ట్రాకింగ్

పలమనేరు ప్రాంతంలో సంచరించే ఏనుగులు (ఫైల్)

పలమనేరు: చిత్తూరు జిల్లాలో కుంకీ ఏనుగుల కథ అటకెక్కింది. కుంకీల సంరక్షణ ప్రభుత్వానికి పెను భారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పుడు టెక్నాలజీ ద్వారా ఏనుగుల మెడకు జీపీఆర్ఎస్ ట్రాకర్స్‌ను అమర్చనున్నట్టు తెలిపింది. ఇది ఎంతమేరకు సాధ్యమవుతుందో త్వరలో తేలనుంది.

ముందస్తు వర్ష సూచనలాగే..

వాతావరణ శాఖ నుంచి మొబైళ్లకు అలెర్ట్ మెసేజీలు వస్తుంటాయి. ఇదే విధంగా ఏనుగుల కదలికల ద్వారా అవి ఏమార్గంలో సంచరిస్తున్నాయే ట్రాక్ ద్వారా పసిగట్టి ఏ గ్రామం వైపు వెళుతున్నాయో ఆ గ్రామస్తుల ఫోన్లకు సందేశాలు పంపేలా అటవీశాఖ ప్లాన్ చేస్తోంది.

కాలర్లకు కట్టడం కష్టమే

ఇంతకీ అటవీశాఖ భావిస్తున్నట్టు ఏనుగుల మెడకు జీపీఆర్ఆర్ కాలర్లని అమర్చడం అంత సులభం కాదనే మాట వినిపిస్తోంది. గుంపులోని ఏనుగులను నిలువరించడం ఇక్కడున్న కుంకీల నుంచే సాధ్యం కాదని తేలిపోయింది. మరోవైపు మదపుటేనుగులు జోలికెళ్లే కుంకీలను సైతం ఇవి ఎదిరించి దాడులు చేస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఏనుగుల మెడకు జీపీఆర్ టాగ్‌ను ఎలా వేస్తారనేది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మారింది.

ఏనుగు మెడకు జీపీఆర్ఎస్ ట్యాగ్!

బ్యాటరీతో పనిచేసే జీపీఆర్ఎస్ ట్రాకింగ్ ట్యాగ్

ప్రస్తుతం పలమనేరు ప్రాంతంలో 14, తమిళనాడు సరిహద్దు అడవుల్లో ఆరు, సోమల ప్రాంతంలో మూడు, గుడిపాల వద్ద రెండు ఏనుగులతోపాటు నాలుగు ఒంటరి ఏనుగులు సంచరిస్తున్నాయి. గుంపులోని ఏనుగుల కంటే ఒంటరిగా సంచరిస్తున్న మదపుటేనుల కారణంగానే ఎక్కువగా ప్రజలపై దాడులు, పంటలకు నష్టం జరుగుతోంది. వీటిని అదుపులోకి తీసుకురావడం కుంకీ ఏనుగులతో కాదని ఇప్పటికే ఫారెస్ట్ అధికారులకు తెలిసిపోయింది. దీంతో సాంకేతికంగా కొత్త మార్గంపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఏనుగుల గుంపులో ఓ ఏనుగు మెడకు రెండేళ్ల బ్యాటరీతో పనిచేసే జీపీఆర్ఎస్ ట్రాకర్‌ను తగిలించి.. దాని సంచారం ద్వారా ఏనుగుల గుంపు ప్రాంతాన్ని లొకేషన్ ద్వారా చూస్తూ ఆ ప్రాంతానికి సమీపంలోని రైతులు, ప్రజల మొబైళ్లకు సందేశాలను పంపేలా ప్లాన్ చేస్తున్నట్టు ఇక్కడి ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.

వెలుగుల చామంతి

రాత్రి సమయాల్లో విద్యుత్ వెలుగుల్లో చామంతి సాగు

- విద్యుత్ వెలుగుల్లో పూలసాగు
- ద్వారనాల రైతు వినూత్న పద్ధతులు

గాండ్లపెంట: విద్యుత్ వెలుగుల కాంతిలో చామంతి పూల సాగు చేపట్టి సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం ద్వారనాల గ్రామానికి చెందిన రైతు శ్రీనాథ్‌రెడ్డి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. గ్రామ సమీపంలో కదిరి – రాయచోటి ప్రధాన రహదారి పక్కన తనకున్న ఐదు ఎకరాల్లో ఆయన చామంతి పూల సాగుచేపట్టాడు. బెంగళూరు రూరల్ పరిధిలోని ఆనేకల్లు ప్రాంతం నుంచి ఒక్కో మొక్కను రూ.1.50 నుంచి రూ.3 వరకూ వెచ్చించి కొనుగోలు చేశాడు. పంట సాగులో వినూత్న పద్ధతులు అవలంభించడంతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధిస్తూ వచ్చాడు. ఈ క్రమంలో పంటను హైదరాబాద్, తమిళనాడు ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ లాభాలు గడిస్తున్నాడు.

పొరుగు రాష్ట్రాల మార్కెట్‌కు తరలిస్తా

విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం ద్వారా మొక్క నాటిన నెలన్నరకే ఏపుగా పెరిగి పూలు కోతకు వస్తాయి. ఆ సమయంలో విద్యుత్ దీపాలను తొలగించేస్తా. ఎకరాకు 4 టన్నుల నుంచి 10 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. దిగుబడిని తమిళనాడు, తెలంగాణ ప్రాంతాలకు పంటను తరలిస్తా.

– శ్రీనాథ్‌రెడ్డి, రైతు, ద్వారనాల

కృత్రిమ కాంతితో సత్ఫలితాలు

సాధారణంగా చామంతి మొక్క ఏపుగా ఎదిగి అధిక దిగుబడి ఇవ్వాలంటే రోజుకు 14 గంటల వెలుగు ఉండాలి. అయితే శీతాకాలంలో పగటి సమయం తక్కువగా ఉండడంతో రైతు శ్రీనాథ్‌రెడ్డి తన పొలంలో చేపట్టిన చామంతి సాగులో ప్రత్యేకంగా విద్యుత్ దీపాలను అమర్చాడు. పగటి వేళ సూర్య కాంతితో పాటు రాత్రి సమయంలో విద్యుత్ దీపాల వెలుగు కారణంగా మొక్క నాటిన నెల రోజులకే ఒకటిన్నర ఎత్తుకు ఏపుగా పెరిగి నెలన్నరకే పంట కోతకు వచ్చింది. ఆ తర్వాత విద్యుత్ బల్బులు తొలగించేశాడు. ఈ విధానం ద్వారా నాలుగు నుంచి ఆరు నెలల వరకూ అధిక దిగుబడి వచ్చింది. ఎలాంటి రసాయనిక ఎరువుల అవసరం ఉండదు. పశువుల పేడ ఎరువు మాత్రమే వినియోగిస్తే చాలు. నీటి తడులు కూడా చాలా తక్కువ. దీంతో పెట్టుబడుల భారం కూడా తగ్గింది.

కుంటనక్కలు..!

ఒంగోలు నగర శివారు చెరువుకొమ్ముపాలెం ఎగదాల చెరువును అధికార పార్టీ నేతలు చెరబట్టారు. ఈ చెరువు 20.18 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇందులో సుమారు 15 ఎకరాలు అధికార టీడీపీ నేతలు ఆక్రమించేశారు. ఈ చెరువు సమీపంలో పెద్దా, చిన్నా పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ ఎకరా రూ.80 లక్షల ధర పలుకుతోంది. అయితే ఆక్రమణదారులు ఎకరా రూ.25 లక్షలకు విక్రయించేసి సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అధికార పార్టీ నాయకులు కావడంతో అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. మా చెరువును కాపాడండి మహా ప్రభో అని గ్రామస్తులు వేడుకుంటున్నా పట్టించుకునే వారే కరువయ్యారు.

- 20.18 ఎకరాల విస్తీర్ణంలో ఎగదాల చెరువు
- 15 ఎకరాలు ఆక్రమించిన అధికార టీడీపీ నేతలు
- అందులో ఎక్కువగా ఒక టీడీపీ నాయకుడి చేతివాటం
- కుంచించుకుపోయి చెరువు కాస్తా కుంటగా మారిన వైనం
- చెరువు సమీపంలో ఎకరా రూ.80 లక్షలు
- చెరువు స్థలం సైతం ఎకరా రూ.20 నుంచి రూ.25 లక్షలకు విక్రయాలు
- చెరువును కాపాడండి మహాప్రభో అంటున్నా పట్టని అధికారులు

ఆక్రమణకు గురై కనపడీ కనపడకుండా ఉన్న ఎగదాల చెరువు

కబ్జాదారుల నుంచి చెరువును రక్షించాలి

గ్రామానికి ఎంతో ప్రయోజనకరంగా ఉండే ఎగదాల చెరువును కబ్జా కోరల నుంచి రక్షించాలి. కొందరు స్వార్థపరులు యథేచ్ఛగా ఆక్రమించుకున్నారు. ఆక్రమించుకున్న కబ్జాదారులు ఎకరా రూ.25 లక్షలకు పైగా అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని కబ్జా చెరనుంచి చెరువును కాపాడాల్సిన అవసరం ఉంది. లేకుంటే భవిష్యత్తు తరాలకు నీటి నిల్వ కుంటలు, చెరువులు లేకపోతే ప్రజలకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది. దానికి తోడు అభివృద్ధి చెందుతున్న ఒంగోలు నగర పాలక సంస్థకు ఆ చెరువు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు మాదిరిగా కూడా ఉపయోగపడుతుంది.

– పూసపాటి సమర సింహా రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, చెరువుకొమ్ముపాలెం.

సర్వే చేసి చెరువును పునరుద్ధరించాలి

ఎగదాల చెరువు మొత్తాన్ని సర్వేచేసి రెవెన్యూ రికార్డుల ప్రకారం నిర్ధారించాలి. తద్వారా చెరువు పాత పద్ధతిలో మాదిరిగా పునరుద్ధరించాలి. ఆక్రమణ చెర నుంచి కాపాడకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేసి అయినా చెరువును కాపాడుకుంటాం. చెరువుకు హద్దులు వేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువుకొమ్ముపాలెం ప్రజలు, రైతులను ఆదుకోవాలి. చుట్టూ ఉన్న రైతుల అవసరాలను తీర్చేలా చెరువును తయారు చేయాలి. గ్రామంలోని పశువులకు కూడా తాగునీటి సమస్యను తీర్చాలి. కొందరు స్వార్థపరులు చెరువును తమ కబంద హస్తాల్లోకి తీసుకొని నిలువునా అమ్ముకుంటున్నారు. దానిని అధికారులు అడ్డుకోవాలి.

– తాటిపర్తి రాగయ్య, చెరువుకొమ్ముపాలెం

ఒంగోలు సబర్బన్:

ఒంగోలు నగర పాలక సంస్థ పరిధి 18వ డివిజన్ చెరువుకొమ్ముపాలెం గ్రామంలోని ఎగదాల చెరువు ఉంది. ఆర్ఎస్ఆర్‌లో ఆ చెరువు పేరు రెడ్డివాని కుంటగా రికార్డుల్లో నమోదై ఉంది. కానీ చెరువుకొమ్ము పాలెం గ్రామానికి పై వైపున ఉండటంతో పాటు మరికొన్ని కుంటలు చెరువులు ఉండటంతో ఆ చెరువును గుర్తుగా ఉండటం కోసం ఎగదాల చెరువుగా పిలుచుకుంటుంటారు. చెరువుకొమ్ముపాలెం గ్రామ సర్వే నెం. 243లో కుంట పోరంబోకుకు చెందిన దాదాపు 20.18 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉంది. ఇందులో దాదాపు 15 ఎకరాలు పైగా ఆక్రమణలకు గురైంది. కుంచించుకుపోయి చెరువు ప్రస్తుతం 5 ఎకరాలలోపునకు చేరింది. చెరువు కాస్తా కుంటగా మారిపోయింది. ఈ చెరువు తరాల నుంచి ఆ గ్రామస్తుల సాగు నీటి అవసరాలు తీరుస్తూ వస్తోంది. అదేవిధంగా పశువుల దాహార్తిని తీర్చుకోవటానికి కూడా ఈ చెరువును వినియోగించేవారు. గ్రామస్తుల వ్యవసాయ పనులకు ఉపయోగకరంగా ఉండేది. పంట పొలాలకు ఆ చెరువులోని నీటిని ఇంజన్ల ద్వారా, తాగాణీల ద్వారా, ఎత్తిపోసుకోవడం ద్వారా రైతులు వినియోగించుకునేవారు. ఈ చెరువు చుట్టూ దాదాపు 100 ఎకరాలకు సాగు నీరు అందుతోంది.

రూ.20 నుంచి రూ.25 లక్షలకు

అమ్ముకుంటున్న టీడీపీ నేత...

ఎగదాల చెరువు ఆక్రమించుకొని యథేచ్ఛగా అమ్ముకుంటున్నారు. దొంగ సర్వే నంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు కూడా చేస్తున్నారు. గ్రామానికి చెందిన ఒక టీడీపీ నేత 4.5 ఎకరాలు కబ్జా చేశాడు. అందులో ఇటీవల ఎకరా రూ.25 లక్షలకు విక్రయించాడన్న ఆరోపణలు ఉన్నాయి. అతనిని చూసి మరికొందరు కబ్జాదారులు కూడా ఇటీవల ఎకరా రూ.20 లక్షలకు బేరం పెట్టినట్లు సమాచారం.

ఆ చెరువు పరిసర ప్రాంతాల్లో పెద్దా, చిన్నా పరిశ్రమలు రావడంతో ఆ ఎగదాల చెరువు స్థలాలకు కూడా గిరాకీ పెరిగింది. దాంతో అధికార టీడీపీ నేత చెరువు పోరంబోకు స్థలాలను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. చెరువుకొమ్ముపాలెం నుంచి కొణిజేడు వెళ్లే రోడ్డు ఫేస్‌లో ఇటీవల ఎకరా రూ.80 లక్షలు పలికింది. ఇప్పటికే దాదాపు ఐదు ఎకరాలకు పైగా స్థలం పలు చేతులు కూడా మారాయి. చెరువు ఆక్రమించుకుని దర్జాగా విక్రయించేస్తున్నా మామూళ్లు తీసుకున్న అధికారులు పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఆక్రమించి ఇటీవల టీడీపీ నాయకుడు అమ్ముకున్న ఎగదాల చెరువు స్థలం

ఎగువ ప్రాంతాల నుంచి నీరు రాకుండా అడ్డుకట్ట..

20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువుపై అధికార టీడీపీ నేతలు కన్నేశారు. దాదాపు 15 ఎకరాల వరకూ కబ్జా చేసేశారు. ఆక్రమణదారులు కొంత మంది వీటిని వ్యవసాయ భూములుగా ఉపయోగించుకొంటున్నారు. ఎగువ ప్రాంతం నుంచి చెరువులోకి వచ్చే నీటిని కూడా రానీయకుండా ఆక్రమణ దారులు అడ్డుకట్టలు వేసేశారు. అంతేకాదు చుట్టు పక్కల ఉన్న రైతులకు చెరువు నీరు రాకుండా చేసి ఇబ్బందులు పెడుతున్నారు. ఆక్రమణ దారుల నుంచి ఈ చెరువు కాపాడి అభివృద్ధి చేసి నీటి నిల్వ సామర్థ్యం పెంచాలని చెరువుకొమ్ముపాలెం గ్రామస్తులు కోరుతున్నారు. నీటి నిల్వ సామర్థ్యం పెరిగితే భూగర్భ జలాల నీటి మట్టం పెరిగి చుట్టూ ఉన్న రైతుల బోర్లలో నీళ్లు పుష్కలంగా అందుబాటులోకి వస్తాయి. వేసవికాలంలో కూడా చుట్టు పక్కల రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవటానికి ప్రయోజనకరంగా ఉంటుంది. చెరువును పరిరక్షించాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నా పట్టించుకున్న దాఖలాల్లేవు.

సాగుబడి

జ్యేష్ఠ కార్తె: డిసెంబర్ 15 వరకు
మూల కార్తె: 16 నుంచి

ఆహార ధాన్యపు పంటలు (సెరియల్స్) సాధారణంగా స్వల్పకాలిక/వార్షిక పంటలు (సీజనల్/యాన్యువల్ క్రాప్స్). 3-4 నెలల్లో కోతకొచ్చేస్తాయి. ప్రతి సారీ దుక్కి చేయాలి. నాట్లు వేయాలి లేదా విత్తనాలు చల్లాలి. పదే పదే నేలను దున్నుతూ ఉంటే భూసారం అడుగంటి పోతూ ఉంటుంది. నేల పై పొరలోని భూసారం ముఖ్యంగా సేంద్రియ కర్బనం దున్నిన ప్రతి సారీ గాలిలో కలుస్తూ ఉంటుంది. నేలకూ నష్టం. వాతావరణానికీ నష్టమే. ఈ ముప్పు తప్పించుకోవాలంటే పండించే ధాన్యపు పంటలను కూడా దీర్ఘకాలిక పంటలు (పెరెన్నియల్ గ్రెయిన్ క్రాప్స్)గా మార్చితే ఎలా ఉంటుంది? ఒక్కసారి నాటితే / విత్తితే వరుసగా అనేక పంట కాలాల పాటు ధాన్యం కోసుకునేలా దీర్ఘకాలిక పంటలుగా మార్చితే ఖర్చూ తగ్గుతుంది. భూసారం పాడవ్వకుండా ఉంటుంది కదా? ఈ అంశంపై అమెరికాలోని లాండ్ ఇన్‌స్టిట్యూట్ ఏభయ్యేళ్లుగా పరిశోధనలు చేస్తోంది. ఆ పరిశోధనలు ఏం చెబుతున్నాయి? మనకేమైనా అవి ఉపయోగపడతాయా? తరచి చూద్దాం..!

శాశ్వత ధాన్యాలు!



ధాన్యపు పంటలను శాశ్వత ధాన్యపు పంటలుగా మార్చితే?

భూసారాన్ని పది కాలాల పాటు పరిరక్షించుకోవటానికి ఇది మంచి మార్గమేనా?

ప్రతి సీజన్‌లో మళ్లీ మళ్లీ దుక్కి చేసే నాట్లువేయటం లేదా విత్తుకోవాల్సిన అవసరం లేకుండా ఉంటే?

అవునంటున్న అమెరికాలోని లాండ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు...

'పెరెన్నియల్ గ్రెయిన్ క్రాప్స్'ను అమెరికాలోని లాండ్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ 'శాశ్వత ధాన్యాలు' అని పిలుస్తోంది. 'శాశ్వత ధాన్యాల' పై ఈ సంస్థ అభిప్రాయం: 'శాశ్వత ధాన్యాలు.. వ్యవసాయానికి సరి కొత్త హార్డ్‌వేర్‌ను అందిస్తాయి. ఇవి మనం పండించే వంగడాల్లో మార్పు చేయటం ద్వారా మనం వ్యవసాయం చేసే విధానాన్ని మార్చగలం. ఆహార ధాన్యాలు, చిక్కుళ్ళు, నూనెగింజలు వంటి ప్రధాన ధాన్యపు వార్షిక పంటలకు ఇవి దీర్ఘకాలిక ప్రత్యామ్నాయాలు. రైతులు ఒకసారి నాటి.. తిరిగి నాటకుండా.. చాలా సంవత్సరాలు పంటను కోసుకోడానికి శాశ్వత ధాన్యాలు వీలు కల్పిస్తాయి. మన ఆధునిక వ్యవసాయ వ్యవస్థ వరి, గోధుమ, చిరుధాన్యాలు వంటి వార్షిక ధాన్యపు పంటలపై ఆధారపడి ఉంటుంది. వీటిని సాధారణంగా సంవత్సరానికి రెండు లేదా మూడు దఫాలు పండిస్తారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు, శిలాజ ఇంధన ఉత్పాదకాలు అవసరం. నేల కోతకు గురవుతుంది. ఈ తరహా వ్యవసాయం చేసే క్రమంలో హరిత గృహ వాయువులు విడుదలవుతాయి.

శాశ్వత పంటలు దీనికి భిన్నం. వైవిధ్య భరితమైన శాశ్వత పంటలు మన వ్యవసాయ భూములను కప్పి ఉంచుతాయి. సాధారణ వార్షిక పంటల వేర్ల కన్నా ఈ పంటల వేర్లు అనేక మీటర్ల లోతుకు చొచ్చుకెళ్లి పోషకాలను, తేమను తీసుకుంటాయి. కరువును తట్టుకుంటాయి. ఆరోగ్యకరమైన నేలలను నిర్మిస్తాయి. జలమార్గాలను పునరుద్ధరిస్తాయి. రైతులకు, వారి సమాజాలకు సమృద్ధిగా ఆహారాన్ని, ఆర్థిక వృద్ధిని సృష్టించే భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. మానవత్వం, ప్రకృతి కలిసి సహకార వ్యవస్థగా అభివృద్ధి చెందే నిజమైన పునరుత్పాదక భవిష్యత్తుకు అవసరమైన సామర్థ్యాన్ని శాశ్వత పంటలు ఇవ్వగలవు..' అని లాండ్ ఇన్‌స్టిట్యూట్ బలంగా నమ్ముతోంది.

50 ఏళ్ల క్రితం అంకురార్పణ

ల్యాండ్ ఇన్స్టిట్యూట్ లాభాపేక్షలేని పరిశోధన, విద్య, విధాన రూపకల్పన సంస్థ. అమెరికాలో ఆగస్టు 1, 1976న వెస్ జాక్సన్, డానా జాక్సన్ నెలకొల్పారు. అలోని కాన్సాస్‌లోని సలీనాలో 370 ఎకరాల భూమిలో ప్రధాన కార్యాలయం ఉంది. పర్యావరణ స్థిరత్వం, వార్షిక పంటల నుంచి వచ్చే ధాన్యం దిగుబడికి సమానమైన శాశ్వత ధాన్యపు పంటలతో కూడిన వ్యవసాయ వ్యవస్థను అభివృద్ధి చేయటం.. భూసారానికి నష్టం జరగకుండా, విషపూరితం కాకుండా కాపాడటం, అదే సమయంలో సంపన్నమైన, శాశ్వతమైన సామాజిక జీవితాన్ని ప్రోత్సహించటం వెస్ జాక్సన్, డానా జాక్సన్ లక్ష్యం.

20 దేశాలతో భాగస్వామ్యం

ల్యాండ్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ శాశ్వత వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ప్రపంచవ్యాప్తంగా 20 దేశాలలో 50కి పైగా భాగస్వాములతో కలసి పనిచేస్తోంది. పరిశోధనతోపాటు గ్రాడ్యుయేట్ పరిశోధన ఫెలోషిప్‌లను కూడా ఆఫర్ చేస్తోంది. ఈ సంస్థ ప్రతి ఏటా 'ప్రైరీ ఫెస్టివల్'ను నిర్వహిస్తుంది. ల్యాండ్ ఇన్స్టిట్యూట్ విజయానికి అంతిమ కొలమానం ఏమిటంటే, తక్కువ వైవిధ్యం కలిగిన వార్షిక పంటల నుంచి అధిక వైవిధ్యం కలిగిన శాశ్వత ధాన్యాలను రూపొందించటం. పర్యావరణ వ్యవస్థ సమగ్రతను పునరుద్ధరించడంతో పాటు ఆహార ఉత్పత్తిని సురక్షితం చేయటం.

కీలక విజయం 'కెర్న్జ'

ల్యాండ్ ఇన్స్టిట్యూట్ యొక్క పరిశోధన రెండు ప్రధాన పద్ధతులను ఉపయోగించి గోధుమ, వరి, జొన్న, పొద్దుతిరుగుడు వంటి ప్రధాన పంటలకు సంబంధించి ఒక్కసారి నాటితే శాశ్వతంగా చాలా ఏళ్లపాటు ధాన్యపు దిగుబడులను ఇచ్చే శాశ్వత వెర్షన్లను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టింది. ఈ పరిశోధనలో రెండు విభాగాలు ఉన్నాయి. 1. అడవి శాశ్వత మొక్కల పెంపకం: విత్తన దిగుబడి, నాణ్యతను పెంచడానికి అడవిలో అనాదిగా ఉన్న శాశ్వత పంట మొక్కలను ఎంపిక చేసి అభివృద్ధి చేయటం. 2. హైబ్రిడ్ సంకరజాతులు: ఇప్పటికే ఉన్న వార్షిక ధాన్యపు పంట వంగడాలకు వాటికి సంబంధించి అడవిలో ఉండే శాశ్వత రకాల రకాలతో సంకరపరచి శాశ్వత లక్షణాన్ని చొప్పించి కొత్త హైబ్రిడ్లను తయారు చేయటం.

ఈ సంస్థ సాధించిన అత్యంత ముఖ్యమైన విజయం ఏమిటంటే.. ఇంటర్మీడియట్ వీట్ గ్రాస్ (ఐడబ్ల్యుజి) అనే గోధుమ పంటకు సంబంధించి శాశ్వత ధాన్యపు పంట వంగడాన్ని లాండ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు విజయవంతంగా అభివృద్ధి చేయటం. మిన్నెసోటా విశ్వవిద్యాలయం, జనరల్ మిల్స్, పటగోనియా ప్రొవిజన్స్ వంటి సంస్థలతో కలసి ఐడబ్ల్యుజి ధాన్యాన్ని 'కెర్న్జ' పేరుతో మార్కెట్‌లోకి విడుదల చేశారు. దీన్ని ఇప్పుడు వివిధ ఆహార ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తున్నారు.

కెర్న్జ + పప్పుధాన్యాల సాగు

కెర్న్జ గోధుమ శాశ్వత రకం పొలంలో పప్పుధాన్య శాశ్వత రకం పంటలను అంతర పంటలుగా సాగు చేయటంపై ప్రయోగాలు చేశారు. అల్ఫాల్ఫా వంటి పప్పు ధాన్య పంటలను సాళ్లుగా అంతర పంటగా సాగు చేస్తే పంటల ఉత్పాదకతను పెంపొందించవచ్చని ఈ పరిశోధనలో తేలింది. అదే సమయంలో కృత్రిమ ఎరువుల వాడకాన్ని పరిమితం చేయడం లేదా పూర్తిగా మానేయటం కూడా సాధ్యమేనని పరిశోధకులు చెబుతున్నారు. మిన్నెసోటా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అలెగ్జాండ్రా గ్రిఫిన్, జాకబ్ జంగర్స్ 2 సంవత్సరాల పాటు అధ్యయనం నిర్వహించారు. ఇందులో కెర్న్జను చిక్కుళ్ళుతో అంతర పంటగా సాగు చేయడం వల్ల కెర్న్జ ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం ఉండదని, రసాయనిక నత్రజని ఎరువుల వాడకాన్ని పరిమితం చేయటానికి అంతర పంట సాగు వల్ల అవకాశం ఉంది. కెర్న్జ ధాన్యం ఉత్పాదకత సాంప్రదాయ వార్షిక గోధుమ పంట దిగుబడులతో పోల్చితే తక్కువగా ఉంది. అయితే, పరిశోధన, బ్రీడింగ్ ప్రయత్నాల కారణంగా దిగుబడి కొంత మెరుగుపడుతోంది. అల్ఫాల్ఫా పప్పు ధాన్యాల దిగుబడి సంవత్సరానికి గరిష్ఠంగా హెక్టారుకు 5,993 కిలోల దిగుబడినిచ్చిందని శాస్త్రవేత్తలు తెలిపారు.

కెర్న్జ.. తొలి శాశ్వత పంట!

- ఇంటర్మీడియట్ వీట్ గ్రాస్ (ఐడబ్ల్యుజి). దీని వాణిజ్య నామం 'కెర్న్జ'. వాణిజ్యపరంగా మార్కెట్‌లోకి అందుబాటులోకి వచ్చిన మొదటి శాశ్వత ధాన్యపు పంట.

- ఒక్కసారి నాటితే పంట కోసిన తర్వాత ఏటేటా తిరిగి పెరుగుతుంది.
- వార్షిక వరి, గోధుమ పంటల మాదిరిగా మేత, ధాన్యం ఉత్పత్తికి ఉపయోగపడుతుంది.
- కెర్న్జ ధాన్యాన్ని బేకింగ్, పాస్తా, పాన్‌కేక్‌లు, బీర్, మద్యం ఉత్పత్తికి ఉపయోగిస్తున్నారు.
- గ్లూటెన్ తక్కువగా ఉంటుంది, కానీ గ్లూటెన్ రహితం కాదు.
- 1.5 మీటర్ల ఎత్తుకు పెరిగే పొడవైన పంట.

- చాలా లోతైన, దట్టమైన వేరు వ్యవస్థను కలిగి ఉంటుంది. అందువల్ల నేలలో చాలా కర్బనాన్ని స్థిరీకరించగలదు.

– నిర్వహణ: **పంతంగి రాంబాబు**
సాక్షి సాగుబడి డెస్క్



నవారకు ఊపిర్లూదిన నారాయణన్ ఇక లేరు!



అద్భుతమైన దేశీ వరి వంగడం నవార పునరుజ్జీవానికి ఊపిర్లూది అంతర్జాతీయ ఖ్యాతి గడించిన కేరళకు చెందిన రైతు పి. నారాయణన్ ఉన్ని (67) ఈ నెల 9న తుది శ్వాస విడిచారు. చిట్టూర్ సమీపంలో గల కరుకమనికలంలోని స్వగృహంలో మరణించారు. చిట్టూర్‌లో జరిగిన అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు పాల్గొని నివాళులర్పించారు. దృఢచిత్తం, అవిరళ కృషితో నవార బియ్యానికి పునర్జన్మనివ్వటం ద్వారా కేరళ సంప్రదాయ వరి వంగడాల సుసంపన్న సాంస్కృతిక, ఆహార వారసత్వానికి ఖ్యాతిని చేకూర్చిన గొప్ప రైతు శాస్త్రవేత్తగా నారాయణన్ చరిత్రలో నిలిచిపోతారు. ఆయన జీవితం యువతకు, రైతులకు ఒక పాఠం. ఔషధ, పోషక విలువలున్న ఒక్క వరి వంగడాన్ని తన 12 ఎకరాల భూమిలో పండించటం ద్వారా సమాజం దృష్టిని తన వైపు తిప్పుకున్న అకుంఠిత దీక్ష ఆయనది.

నవార.. అద్భుతమైన ఔషధ విలువలున్న ధాన్యపు పంట. ఆయుర్వేదంలోనూ ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకొని ఔషధాహారంగా, ఔషధంగానూ అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందింది. 2 వేల ఏళ్ల క్రితం నుంచే సాగులో ఉన్నప్పటికీ ఆధునిక వరి వంగడాల రాకతో మరుగునపడిపోయింది. అంతరించిపోయే దశలో ఉండగా నారాయణన్ అనే రైతు ఉద్యమ స్ఫూర్తితో నవార దేశీ వరి రకాన్ని పరిరక్షించి, పునర్జన్మ ఇచ్చారు.12 ఎకరాల్లో నవార ఎకో ఫార్మ్‌ను నెలకొల్పి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. 'సమర నారాయణన్' పేరుగాంచారు.

నవార ఫార్మర్స్ సొసైటీ తరఫున జీఐ గుర్తింపు పొందారు. నవార సేంద్రియ ఉత్పత్తులను దేశ విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. నవార ప్రత్యేకతలపై ఐసీఏఆర్ ప్రత్యేక గ్రంథాన్ని ప్రచురించింది. ప్రొటెక్షన్ ఆఫ్ ప్లాంట్ వెరైటీస్ అండ్ ఫార్మర్స్ రైట్స్ ఆథారిటీ (పిపివి ఆండ్ ఎస్ ఆర్ఎ) ప్రతిష్టాత్మకమైన ప్లాంట్ జీనోమ్ సేవియర్ కమ్యూనిటీ రికగ్నిషన్ పురస్కారాన్ని ప్రదానం చేసి నారాయణన్‌కు గౌరవించింది. రాజీలేని ప్రకృతి సేద్య పద్ధతుల్లో ఎకరానికి 3 క్వింటాళ్ల నవార ధాన్యాన్ని నారాయణన్ పండించేవారు. ధాన్యం మిల్లు పట్టిస్తే 180 కిలోల బియ్యం వస్తాయి. బియ్యం, అటుకులు, పిండిని తయారు చేసి నేనుగా విక్రయించేవారు. నారాయణన్ ఎకరానికి రూ.1 లక్షకు పైగా ఆదాయం పొందారని ఐసీఏఆర్ పేర్కొంది. నారాయణన్ మరణించినా ఆయన కృషితో పునర్జన్మ పొంది అలరారుతున్న నవార క్షేత్రాలు ఆయన పేరును స్మరించుకుంటూనే ఉంటాయి.



బిజినెస్ రీల్

సిట్రాన్‌తో ఇండస్‌ఇండ్ జనరల్ ఇన్సూరెన్స్ జట్టు

న్యూఢిల్లీ: ఇండస్‌ఇండ్ జనరల్ ఇన్సూరెన్స్ (గతంలో రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్).. సిట్రాన్ ఇండియాతో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు ప్రకటించింది. ప్రతి సిట్రాన్ కారు యజమాని ఆందోళన లేని ప్రయాణానికి వీలుగా తగిన రక్షణ కల్పించేందుకు ఈ భాగస్వామ్యం వీలు కల్పిస్తుందని ఇండస్‌ఇండ్ జనరల్ ఇన్సూరెన్స్ పేర్కొంది. కస్టమర్ల అవసరాల కోసమే ఉద్దేశించిన ప్రత్యేకమైన మోటారు ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందించనున్నట్టు తెలిపింది.

నెక్సియన్ ఎనర్జీ రూ. 200 కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: సోడియం అయాన్ ఆధారిత ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ తయారీ సంస్థ నెక్సియన్ ఎనర్జీ (గతంలో సోడియాన్ ఎనర్జీ) ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునే దిశగా రూ. 200 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. అలాగే సిబ్బంది సంఖ్యను ప్రస్తుతమున్న 120 నుంచి రెట్టింపు స్థాయికి పెంచుకోనున్నట్లు కంపెనీ సీఈవో అభిషేక్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలోని పాశమైలారంలో అసెంబ్లింగ్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని, ఇది వచ్చే ఏడాది అందుబాటులోకి రాగలదని చెప్పారు. ప్రస్తుతం కంపెనీకి కోయంబత్తూర్‌లో ప్లాంటు ఉండగా, ఇప్పటివరకు సుమారు రూ. 40 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. రెసిడెన్షియల్, వాణిజ్య, పారిశ్రామిక, డిఫెన్స్ రంగాల్లో వినియోగానికి ఈ ఉత్పత్తులు అనుకూలంగా ఉంటాయని అభిషేక్ రెడ్డి చెప్పారు. సాంప్రదాయ బ్యాటరీ సిస్టమ్‌లలో ఉండే పరిమితులతో పోలిస్తే సోడియం అయాన్ టెక్నాలజీ ఎంతో మెరుగ్గా ఉంటుందని ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఆర్‌డీవో మాజీ చైర్మన్ జి. సతీష్ రెడ్డి చెప్పారు.

రూ. 120 కోట్లతో ఆంకాలజీ రేడియేషన్ సెంటర్లు: ఆస్టర్ డీఎం

బెంగళూరు: కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా దేశీయంగా ఐదు అత్యాధునిక ఆంకాలజీ రేడియేషన్ లినాక్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆస్టర్ డీఎం వెల్లడించింది. ఇందుకోసం రూ. 120 కోట్లు వెచ్చిస్తున్నట్లు పేర్కొంది. నిరుపేద క్యాన్సర్ రోగులకు నాణ్యమైన రేడియేషన్ థెరపీ సేవలను అందించేందుకు వీటిని వినియోగించనున్నట్లు కంపెనీ 39వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ చైర్మన్ ఆజాద్ మూపెన్ తెలిపారు. తొలి కేంద్రాన్ని కేరళలోని వయనాడులో ఏర్పాటు చేస్తున్నామని, ఇది ఆరు నెలల్లో సిద్ధమవుతుందని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యల కారణంగా మధ్యలో చికిత్స ఆపేసినవారికి తొలి ప్రాధాన్యం ఉంటుంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

12-12-2025

విశాఖ	645-00
చిత్తూరు	663-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	655-00
విజయవాడ	675-00
రిటైల్ ధర (డజను)	90.00
హైదరాబాద్	651-00
వరంగల్	653-00
రిటైల్ ధర	7.11

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TRENT	7,050.00	2.5
BAJFINANCE	7,099.00	2.35
BRITANNIA	4,888.00	2.1
SHRIRAMFIN	3,247.00	1.9
HEROMOTOCO	4,652.00	1.39

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
JSWSTEEL	998	-1.48
ADANIPORTS	1,231.95	-1.35
NTPC	365.9	-0.88
SBIN	861.8	-0.66
AXISBANK	1,147.00	-0.58

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	7,524
ఎన్ఎస్ఈ	79,301
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,36,223
ఎఫ్ఐఐ	- 2,021
డీఐఐ	+ 3,796

ముడిచమురు... (బ్యారెల్)

	రాత్రి 11.30కు		క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	57.32	$	58.46
బ్రెంట్	61.02	$	62.21

మళ్లీ ఈక్విటీ ఫండ్స్ జోరు..!

- నవంబర్‌లో రూ.29,911 కోట్ల పెట్టుబడులు
- అక్టోబర్ కంటే 21 శాతం అధికం
- కొనసాగిన సిప్ హవా

న్యూఢిల్లీ: ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ పట్ల ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ సానుకూలంగా మారింది. మూడు నెలల వరుస బలహీనత అనంతరం ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి నవంబర్‌లో పెట్టుబడుల రాక మెరుగైంది. రూ.29,911 కోట్ల పెట్టుబడులను ఈక్విటీ పథకాలు ఆకర్షించాయి. అక్టోబర్ నెలలో వచ్చిన పెట్టుబడులు రూ.24,690 కోట్ల కంటే 21 శాతం అధికం కావడం గమనార్హం. కానీ, సెప్టెంబర్‌లో రూ.30,421 కోట్లు, ఆగస్ట్‌లో వచ్చిన రూ.33,430 కోట్ల కంటే తక్కువే. అంతేకాదు, 2024 నవంబర్‌లో ఈక్విటీ పథకాల్లోకి వచ్చిన నికర పెట్టుబడులు రూ.35,943 కోట్ల కంటే 17 శాతం తగ్గినట్టు తెలుస్తోంది. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లోకి రూ.29,445 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అక్టోబర్‌లో ఈ మొత్తం రూ.29,631 కోట్లుగా ఉంది. అంటే స్వల్పంగా తగ్గినట్టు తెలుస్తోంది. ఈ వివరాలను మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) విడుదల చేసింది.

విభాగాల వారీ పెట్టుబడులు..

- ఈక్విటీల్లో 11 ఉప విభాగాలకు గాను డివిడెండ్ ఈల్డ్, ఈఎల్ఎస్ఎస్ ఫండ్స్ మినహా మిగిలిన అన్నీ కూడా నికరంగా పెట్టుబడులను ఆకర్షించాయి.
- అత్యధికంగా రూ.8,135 కోట్ల పెట్టుబడులను ఫ్లెక్సీక్యాప్ ఫండ్స్ రాబట్టాయి. అక్టోబర్‌లో ఇదే విభాగంలోకి వచ్చిన రూ.8,928 కోట్ల కంటే 9 శాతం తగ్గాయి.
- లార్జ్ అండ్ మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.4,503 కోట్లు వచ్చాయి. అక్టోబర్‌లో వచ్చిన రూ.3,177 కోట్ల కంటే 42 శాతం పెరిగాయి.
- మిడ్‌క్యాప్ ఫండ్స్ రూ.4,486 కోట్లు, స్మాల్‌క్యాప్ ఫండ్స్ రూ.4,406 కోట్ల చొప్పున ఆకర్షించాయి.
- వ్యాల్యూ/కాంట్రా ఫండ్స్‌లోకి రూ.1,219 కోట్లు వచ్చాయి. అక్టోబర్ కంటే 231 శాతం పెరగడం గమనార్హం.
- డెట్ మ్యూచువల్ ఫండ్స్ నికరంగా రూ.25,692 కోట్లను నవంబర్‌లో కోల్పోయాయి. అక్టోబర్‌లో రూ.1.59 లక్షల కోట్ల నికర పెట్టుబడులతో పోల్చితే పరిస్థితి తలకిందులైంది.
- డెట్ విభాగంలో అత్యధికంగా ఓవర్‌నైట్ ఫండ్స్ నుంచి రూ.37,624 కోట్లు, లిక్విడ్ ఫండ్స్ నుంచి రూ.14,050 కోట్ల చొప్పున ఇన్వెస్టర్లు వెనక్కి తీసుకున్నారు.
- మనీ మార్కెట్ ఫండ్స్ రూ.11,104 కోట్లు, అల్ట్రా షార్ట్ డ్యురేషన్ ఫండ్స్ రూ.8,360 కోట్లు, లో డ్యురేషన్ ఫండ్స్ రూ.4,980 కోట్ల చొప్పున ఆకర్షించాయి.
- హైబ్రిడ్ ఫండ్స్ (ఈక్విటీ-డెట్‌తో కూడిన)లోకి అక్టోబర్ కంటే 6 శాతం తక్కువగా రూ.13,299 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.
- గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (గోల్డ్ ఈటీఎఫ్‌లు)లోకి పెట్టుబడులు రూ.3,742 కోట్లకు తగ్గాయి. అక్టోబర్‌లో ఇవి రూ.7,743 కోట్లను ఆకర్షించడం గమనార్హం. ఇతర ఈటీఎఫ్‌ల్లోకి రూ.9,720 కోట్లు, ఇండెక్స్ ఫండ్స్‌లోకి రూ.1,726 కోట్ల చొప్పున పెట్టుబడులు వచ్చాయి.
- నవంబర్‌లో 24 కొత్త మ్యూచువల్ ఫండ్స్ పథకాలు (ఎన్ఎఫ్‌వోలు) మార్కెట్లోకి వచ్చి ఇన్వెస్టర్ల నుంచి రూ.3,126 కోట్లను సమీకరించాయి.
- మొత్తం మీద నవంబర్‌లో మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమలోకి వచ్చిన పెట్టుబడులు రూ.33,222 కోట్లకు పరిమితమయ్యాయి. అక్టోబర్‌లో ఇవి రూ.2.15 లక్షల కోట్లుగా ఉన్నాయి.
- మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ నిర్వహణ ఆస్తుల (ఏయూఎం) విలువ నవంబర్ చివరికి రూ.80.80 లక్షల కోట్లకు పెరిగింది. అక్టోబర్ చివరికి ఇది రూ.79.87 లక్షల కోట్లుగా ఉంది.

కీలక టెక్నాలజీల్లో భారత్ స్వావలంబన సాధించాలి

రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ

గాంధీనగర్: దేశ పురోగతికి అవరోధాలుగా మారే భౌగోళిక, రాజకీయ సవాళ్లను అధిగమించే దిశగా కీలక టెక్నాలజీలను సమకూర్చుకోవడం, పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడంలో భారత్ స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ధీమా సడలిపోతుంటే భారత్ మాత్రం ఆకాంక్షలు, ఆత్మ విశ్వాసంతో ఉత్సాహంగా ముందుకు ఉరకలేస్తోందని.. అధిక ఆర్థిక వృద్ధి సాధిస్తోందని పండిట్ దీనదయాళ్ ఎనర్జీ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం తెలిపారు. 'దశాబ్దం క్రితం మిగతా దేశమంతా వైబ్రెంట్ గుజరాత్ గురించి మాట్లాడుకునేది. ఇప్పుడు మిగతా ప్రపంచమంతా వైబ్రెంట్ ఇండియా గురించి మాట్లాడుకుంటోంది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ సుమారు 8 శాతం వృద్ధి సాధిస్తోంది. కృత్రిమ మేధ, నూతన ఇంధనాలు, స్పేస్, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్‌లాంటి క్రిటికల్ టెక్నాలజీలు, పరిశ్రమల విషయంలో స్వావలంబన సాధించాలి. ఈ రేసులో గెల్చినవారే విశ్వవిజేతలు' అని అంబానీ పేర్కొన్నారు. టెక్నాలజీ శరవేగంగా మారిపోతున్న నేపథ్యంలో ఆసక్తి, ధైర్యాన్ని మార్గదర్శక సూత్రాలుగా పాటించాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

మాకంటూ సొంత బాట

- మెజారిటీ నిపుణుల మనోగతం
- లింక్డ్‌ఇన్ తాజా సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ: దేశంలో మెజారిటీ నిపుణులు తమ కోసం తాము కష్టపడాలన్న అభిలాషతో ఉన్నారు. కృత్రిమ మేధ (ఏఐ), కొత్త నైపుణ్యాల పట్ల ఆసక్తి, ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌ల మద్దతుతో వ్యాపారాన్ని ప్రారంభించి, దాన్ని విస్తరించుకోవడం సులభమన్న అభిప్రాయం లింక్డ్‌ఇన్ సర్వేలో వెల్లడైంది. ఇందుకు సంబంధించి లింక్డ్‌ఇన్ ఒక నివేదికను విడుదల చేసింది. నిపుణుల లింక్డ్‌ఇన్ ప్రొఫైల్స్‌లో 'ఫౌండర్' (వ్యవస్థాపకుడు) అని జోడించినవి గత ఏడాది కాలంలో 104 శాతం పెరిగాయి. ప్రతి పది మందిలో ఏడుగురు నిపుణులు తమకోసం కష్టపడాలని అనుకుంటున్నట్టు చెప్పారు. ఇందుకు పలు అంశాలు అనుకూలిస్తున్నట్టు లింక్డ్‌ఇన్ నివేదిక తెలిపింది.

- చిన్న సంస్థల వ్యాపార కార్యకలాపాల్లో ఏఐ ఒక భాగంగా మారిపోయింది.
- వ్యాపారాన్ని ప్రారంభించి, నిర్వహించడం సులభమని 82 శాతం మంది చిన్న, మధ్య స్థాయి వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.
- వ్యాపార వృద్ధికి ఏఐని కీలకంగా 83 శాతం మంది పరిగణిస్తున్నారు. 11-200 మధ్య ఉద్యోగులు కలిగిన కంపెనీల్లో ఏఐపై అవగాహన 52 శాతం పెరిగింది.
- 81 శాతం చిన్న, మధ్యస్థ వ్యాపార సంస్థలు ఏఐ సామర్థ్యాలపై పెట్టుబడులు పెడుతున్నాయి.

భారత్ స్థానం ప్రత్యేకం..

''భారత్‌లో చిన్న వ్యాపార సంస్థలు అసాధారణ వేగం, ఆకాంక్షలతో ముందుకు సాగుతున్నాయి. ఏఐని వేగంగా స్వీకరించడం, నైపుణ్యాలను పెంచుకోవాలన్న అభిలాష, విశ్వసనీయమైన నిపుణుల నెట్‌వర్క్‌ల కలయిక భారత్‌ను ప్రత్యేకంగా నిలుపుతున్నాయి. ఇవన్నీ కలసి వ్యాపారాన్ని ప్రారంభించడం, విస్తరించడం, విజయవంతం చేయడాన్ని పునర్‌నిర్మిస్తున్నాయి'' అని లింక్డ్‌ఇన్ భారత్ మేనేజర్ కుమరేష్ పట్టాభిరామ్ తెలిపారు.

జీవిత బీమాపై అపోహలు తగ్గాలి

ముంబై: భవిష్యత్ ఆర్థిక భద్రత, దీర్ఘకాలిక పొదుపు, రిటైర్మెంట్ అనంతరం ఆదాయ రక్షణ వంటి కీలక అంశాలపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో జీవిత బీమా రంగం స్థిరంగా వృద్ధి చెందుతోంది. డిజిటల్ టెక్నాలజీ, మొబైల్ ప్లాట్‌ఫామ్‌లు, త్వరిత పాలసీ జారీ వ్యవస్థలతో బీమా కొనుగోలు ప్రక్రియ మరింత సులభతరం అవుతోంది. అయినప్పటికీ జీవిత బీమాపై ప్రజల్లో ఇంకా కొన్ని అపోహలు కొనసాగుతూనే ఉన్నాయి. వాటిని తొలగించాల్సిన అవసరం ఉందని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు.

ఆర్జన మొదలుపెట్టిన యువతలో బీమా అవసరం లేదన్న భావన ఎక్కువగా కనిపిస్తోంది. కానీ చిన్న వయసులో పాలసీ తీసుకుంటే ప్రీమియం తక్కువగా ఉండడమే కాక, దీర్ఘకాల కవరేజీ లభిస్తుంది. ఆర్థిక స్వాతంత్ర్యం, ముందస్తు రిటైర్మెంట్ లక్ష్యంగా పెట్టుకున్న యువత కోసం ప్రస్తుతం నెలకు రూ.1,000 నుంచి ప్రారంభమయ్యే సేవింగ్స్ ఆధారిత ప్రణాళికలు అందుబాటులోకి వచ్చాయి. ఒకప్పుడు సంక్లిష్టంగా అనిపించిన బీమా ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా డిజిటల్ అయింది. మొబైల్ యాప్‌ల నుంచి పాలసీ కొనుగోలు, డాక్యుమెంటేషన్, అదే రోజున పాలసీ జారీ వరకు అన్నీ సరళతరం కావడంతో బీమా ఇప్పుడు అందరికీ సులభంగా అర్థమయ్యే విధంగా మారింది. దేశీయ బీమా రంగంలోని కంపెనీలు ప్రస్తుతం 98-99% క్లెయిమ్ సెటిల్మెంట్ రేటు సాధిస్తున్నాయి. అవసరమైన పత్రాలు సమర్పించగానే మరుసటి రోజే సెటిల్మెంట్ చేసే సంస్థలు కూడా ఉన్నాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.పొగ తాగే అలవాటు లేని 30 ఏళ్ల వ్యక్తి రూ.1 కోటి టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకుంటే రోజుకు రూ.30 కన్నా తక్కువే ప్రీమియం అవుతుంది. కాఫీ ధర కంటే కూడా తక్కువ. దీంతో పాటు పన్ను ప్రయోజనాలు కూడా లభిస్తాయి. కుటుంబ ఆదాయ రక్షణకు, గృహ రుణాలు వంటి ఆర్థిక భారం తీర్చేందుకు టర్మ్ ప్లాన్ కీలకంగా ఉపయోగపడుతుంది. కొత్త తరహా లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలు పాలసీదారుల జీవితకాలంలోనే అనేక ప్రయోజనాలు అందిస్తున్నాయి. ఉదాహరణకు క్రిటికల్ ఇల్‌నెస్ కవర్లు చికిత్స ఖర్చులను భర్తీ చేసి కుటుంబ పొదుపులను రక్షిస్తాయి. స్మార్ట్ ఆర్థిక ప్రణాళికలో లైఫ్ ఇన్సూరెన్స్ కీలకం . ప్రస్తుత పరిస్థితుల్లో జీవిత బీమా కేవలం భద్రతకే పరిమితం కాకుండా, భవిష్యత్ అవసరాలను తీర్చే ఆర్థిక సాధనంగా మారిందని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రైవేటు, చిన్న బ్యాంకులపై ఫిర్యాదులెక్కువ

ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్ వద్ద దాఖలు

ముంబై: ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్ వద్ద 2024-25 ఆర్థిక సంవత్సరంలో 13 శాతం అధికంగా ఫిర్యాదులు నమోదయ్యాయి. ముఖ్యంగా ప్రైవేటు బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లపై అధికంగా వచ్చినట్టు ఆర్‌బీఐ తాజా డేటా తెలియజేస్తోంది.

- 2024-25లో మొత్తం 13,34,244 ఫిర్యాదులు ఆర్‌బీఐ ఇంటెగ్రేటెడ్ అంబుబ్స్‌మన్ వద్ద దాఖలయ్యాయి. 2023-24లో 11,75,075 ఫిర్యాదులు వచ్చాయి. కాకపోతే 2023-24లో 33 శాతం అధిక ఫిర్యాదులతో పోల్చితే తర్వాతి సంవత్సరంలో తగ్గాయి.
- సెంట్రలైజ్డ్ రిసీప్ట్ అండ్ ప్రాసెసింగ్ సెంటర్ (సీఆర్‌పీసీ) 9,11,384 ఫిర్యాదులను అందుకుంది. ఇందులో 1,08,331 ఫిర్యాదులను దేశవ్యాప్తంగా ఉన్న 24 అంబుడ్స్‌మన్ ఆఫీసులకు బదిలీ చేసింది. 10,589 ఫిర్యాదులను కన్జ్యూమర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ సెల్స్ (సీఈపీసీ)కు బదిలీ చేసింది. మిగిలిన 7,76,336 ఫిర్యాదులు నిబంధల ప్రకారం లేనివిగా పరిగణిస్తూ కొట్టివేసింది.
- 2025 మార్చి 31 నాటికి 16,128 ఫిర్యాదులు అపరిష్కృతంగా ఉన్నాయి.
- రుణాలపైనే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ఆ తర్వాత క్రెడిట్ కార్డులపై ఎక్కువగా ఉన్నాయి.
- మొబైల్/ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్‌పై ఫిర్యాదులు 12.74 శాతం తగ్గాయి.
- అత్యధికంగా 2,41,601 ఫిర్యాదులు (81.53 శాతం) బ్యాంకులకు సంబంధించి రాగా, 43,864 ఫిర్యాదులు ఎన్‌బీఎఫ్‌సీలకు వ్యతిరేకంగా దాఖలయ్యాయి.
- ప్రవేటు బ్యాంకులకు వ్యతిరేకంగా వచ్చిన ఫిర్యాదుల్లో 37.53 శాతం పెరుగుదల ఉంది.
- ప్రభుత్వరంగ బ్యాంకులపై 8.45 శాతం మేర ఫిర్యాదులు తగ్గాయి.

నెమ్మదించిన కరెంట్ అకౌంట్ లోటు

క్యూ2లో జీడీపీలో 1.3 శాతానికి తగ్గుదల

ముంబై: వాణిజ్య లోటు తగ్గడం, సేవల ఎగుమతులు.. ప్రవాసుల నుంచి రెమిటెన్సులు పెరగడంలాంటి సానుకూలాంశాల దన్నుతో సెప్టెంబర్ త్రైమాసికంలో కరెంట్ అకౌంటు లోటు (క్యాడ్) నెమ్మదించింది. స్థూల దేశీయోత్పత్తిలో 1.3 శాతానికి (12.3 బిలియన్ డాలర్లు) దిగివచ్చింది. గతేడాది ఇదే వ్యవధిలో క్యాడ్ 2.2 శాతంగా (20.8 బిలియన్ డాలర్లు) నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో కరెంట్ అకౌంట్ లోటు 0.8 శాతానికి (15 బిలియన్ డాలర్లు) నెమ్మదించింది. గతేడాది సమీక్షాకాలంలో ఇది 1.3 శాతంగా (25.3 శాతం) నమోదైంది. వార్షిక ప్రాతిపదికన ఉత్పత్తులపరమైన వాణిజ్య లోటు 88.5 బిలియన్ డాలర్ల నుంచి 87.4 బిలియన్ డాలర్లకు తగ్గింది. సర్వీసుల ఎగుమతుల ద్వారా నికరంగా ఆదాయం 44.5 బిలియన్ డాలర్ల నుంచి 50.9 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రధానంగా కంప్యూటర్ సర్వీసుల ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. అటు విదేశాల నుంచి రెమిటెన్సులు 34.4 బిలియన్ డాలర్ల నుంచి 38.2 బిలియన్ డాలర్లకు చేరాయి.

ప్రతి ఐదు షాపింగ్ కేంద్రాల్లో ఒకటి ఖాళీయే

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 32 పట్టణాల్లో రిటైల్ షాపింగ్ మాల్స్‌లో ఖాళీ వసతులు పెరుగుతున్నాయి. ఈ పట్టణాల్లోని మొత్తం 365 రిటైల్ ప్రాపర్టీలకు సంబంధించి రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్‌ఫ్రాంక్ సర్వే చేయగా.. 74 మాల్స్‌లో 40 శాతానికి పైగా వసతి ఖాళీగా ఉన్నట్టు తెలిసింది. ఇలా అధిక భాగం రిటైల్ వసతి, మూడేళ్లకు పైగా ఖాళీతో ఉంటే వాటిని ఘోస్ట్ మాల్స్‌గా అభివర్ణిస్తుంటారు. దేశంలో ఐదింట ఒక వంతు నిర్వహణలోని షాపింగ్ కేంద్రాలు ఈ విభాగం కిందకు వస్తాయని నైట్‌ఫ్రాంక్ పేర్కొంది. అధిక భాగం ఖాళీగా ఉండడం, కిరాయిదారుల ఎంపిక బలహీనంగా ఉండడం, కాలం చెల్లిన వసతులను కారణాలుగా ప్రస్తావించింది. ఇక 15 షాపింగ్ కేంద్రాలను (4.8 మిలియన్ చదరపు అడుగులు) నవీకరించగా, వీటి ద్వారా రూ.357 కోట్ల వార్షిక అద్దె ఆదాయం వస్తున్నట్టు తెలిపింది.

జేఎఫ్ఈ స్టీల్ భారీ పెట్టుబడులు

జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌తో జేవీలో రూ. 15,750 కోట్లు

న్యూఢిల్లీ: మెటల్ రంగ జపాన్ దిగ్గజం జేఎఫ్ఈ స్టీల్ కార్పొరేషన్ దేశీ దిగ్గజం జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌తో ఏర్పాటు చేయనున్న భాగస్వామ్య కంపెనీ(జేవీ)లో రూ. 15,750 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. జేవీలో జేఎస్‌డబ్ల్యూ అనుబంధ సంస్థ భూషణ్ పవర్ అండ్ స్టీల్(బీపీఎస్ఎల్)కు ఒడిశాలోగల స్టీల్ ప్లాంటును సైతం చేర్చనున్నారు. ఇందుకు జేఎఫ్ఈ స్టీల్ కార్పొరేషన్(జపాన్)తో వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు జేఎస్‌డబ్ల్యూ స్టీల్ పేర్కొంది. సమాన వాటా(50:50)తో ఏర్పాటు చేయనున్న జేవీకి బీపీఎస్ఎల్ స్టీల్ బిజినెస్‌ను స్లంప్ సేల్ పద్ధతిలో రూ. 24,483 కోట్ల నగదు విలువకు బదిలీ చేయనున్నట్లు వెల్లడించింది. 50 శాతం వాటాకుగాను జేఎఫ్ఈ రెండు దశలలో రూ. 15,750 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు తెలియజేసింది. దివాలా చట్ట నిబంధనల ప్రకారం 2021లో బీపీఎస్ఎల్‌ను జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సొంతం చేసుకున్న విషయం విదితమే.

టాటా ప్లాంట్లలో ఇంటెల్ చిప్‌ల తయారీ

రెండు సంస్థల మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ: అమెరికాకు చెందిన ఇంటెల్ భారత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సెమీకండక్టర్లు (చిప్‌లు) తయారీ, అసెంబ్లింగ్ కోసం టాటా గ్రూప్‌తో చేతులు కలిపింది. ఈ విషయాన్ని టాటా గ్రూప్ ప్రకటించింది. ''స్థానిక మార్కెట్ల కోసం ఇంటెల్ ఉత్పత్తుల తయారీ, ప్యాకేజింగ్‌ను త్వరలో ప్రారంభం కానున్న టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాబ్, అండ్ ఓఎస్ఏటీ కేంద్రాల్లో నిర్వహించేందుకు, అత్యాధునిక ప్యాకేజింగ్‌పై సహకారాన్ని కూడా ఇంటెల్-టాటా పరిశీలించనున్నాయి''అని టాటా గ్రూప్ తన ప్రకటనలో పేర్కొంది. అలాగే, కన్జ్యూమర్, ఎంటర్‌ప్రైజ్ మార్కెట్ కోసం ఉద్దేశించిన ఏఐ పీసీ పరిష్కారాల విస్తరణకు ఉన్న అవకాశాలను సైతం పరిశీలించనున్నట్టు తెలిపింది. టాటా గ్రూప్ రూ.1.18 లక్షల కోట్ల పెట్టుబడులతో గుజరాత్‌లోని దొలెరాలో చిప్ తయారీ యూనిట్‌ను, అలాగే అసోంలో ప్యాకేజింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుండడం తెలిసిందే. ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న కంప్యూటర్ మార్కెట్, కృత్రిమ మేధ సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకుంటున్న భారత మార్కెట్‌లో వేగంగా విస్తరించేందుకు టాటా గ్రూప్‌తో భాగస్వామ్యం వీలు కల్పిస్తుందని భావిస్తున్నట్టు ఇంటెల్ కార్పొరేషన్ సీఈవో లిప్ బు టన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

''ఇంటెల్‌తో ఒప్పందం పట్ల ఎంతో ఉత్సాహంగా ఉన్నాం. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం మా ప్రయత్నాలను మరింత వేగవంతం చేస్తాయి. ఇరు సంస్థలూ కలసి సెమీకండక్టర్లు, సిస్టమ్ సొల్యూషన్లను అందించడం ద్వారా.. భారీగా విస్తరించనున్న ఏఐ మార్కెట్‌లో గణనీయమైన వాటాను సొంతం చేసుకోగలవు''అని టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ప్రకటించారు.

రిలయన్స్ రిటైల్ సీఈవోగా ఫ్లిప్‌కార్ట్ మాజీ ఎగ్జిక్యూటివ్

జేయంద్రన్ వేణుగోపాల్ నియామకం

న్యూఢిల్లీ: ఫ్లిప్‌కార్ట్‌లో చీఫ్ ప్రొడక్ట్, టెక్నాలజీ ఆఫీసర్‌గా లోగడ పనిచేసిన జేయంద్రన్ వేణుగోపాల్‌ను రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ (ఆర్ఆర్‌వీఎల్) ప్రెసిడెంట్, సీఈవోగా నియమించుకుంది. ఆర్ఆర్‌వీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ, రిలయన్స్ రిటైల్ నాయకత్వ బృందంతో కలసి.. ముకేశ్ అంబానీ, మనోజ్ మోదీ మార్గదర్శకం కింద వేణుగోపాల్ పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ ప్రకటించింది. రిటైల్, ఈ-కామర్స్, టెక్నాలజీ, బిజినెస్ ట్రాన్స్‌ఫార్మేషన్‌లో 25 ఏళ్ల అనుభవం ఉన్న వేణుగోపాల్.. రిటైల్ పోర్ట్‌ఫోలియోని బలోపేతం చేస్తారని, ఓమ్నిఛానల్ (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్) వృద్ధిని వేగవంతం చేస్తారని, రిలయన్స్ రిటైల్ వ్యాల్యూ చైన్ వ్యాప్తంగా సాంకేతిక, నిర్వహణ సామర్థ్యాలను తీసుకొస్తారని భావిస్తున్నట్టు పేర్కొంది. మింత్రాను దేశంలోనే అతిపెద్ద ఫ్యాషన్, లైఫ్ స్టయిల్ ప్లాట్‌ఫామ్‌గా తీర్చిదిద్దడంలో వేణుగోపాల్ ముఖ్యపాత్ర పోషించారు. అంతకు ముందు యాహూ, అమెజాన్ వెబ్ సర్వీసెస్‌లోనూ పనిచేశారు.

గెట్.. సెట్... కిక్

సౌమ్య

ఈనెల 20 నుంచి భారత మహిళల ఫుట్‌బాల్ లీగ్

- బరిలో 8 జట్లు
- ఈస్ట్ బెంగాల్ క్లబ్ తరఫున బరిలోకి తెలంగాణ ప్లేయర్ సౌమ్య గుగులోత్

న్యూఢిల్లీ: పురుషుల జట్లకు నిర్వహించే ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) ఫుట్‌బాల్ టోర్నీపై ఒక వైపు సందిగ్ధత కొనసాగుతున్నా... మరోవైపు ఇండియన్ ఉమెన్స్ లీగ్ (ఐడబ్ల్యూఎల్) 2025–2026 సీజన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ తేదీలను అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ప్రకటించింది. కోల్‌కతాలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఈనెల 20న ఈ లీగ్ మొదలవుతుంది. వచ్చే ఏడాది మే 10వ తేదీ వరకు జరిగే ఈ లీగ్‌లో 8 జట్లు పోటీపడుతున్నాయి. ఈస్ట్ బెంగాల్ ఎఫ్‌సీ (కోల్‌కతా), గర్వాల్ యునైటెడ్ ఎఫ్‌సీ (న్యూఢిల్లీ), గోకులం కేరళ ఎఫ్‌సీ (కోజికోడ్), కిక్‌స్టార్ట్ ఎఫ్‌సీ (బెంగళూరు), నీతా ఫుట్‌బాల్ అకాడమీ (కటక్), సెసా ఫుట్‌బాల్ అకాడమీ (సిర్కయిమ్, గోవా), సేతు ఎఫ్‌సీ (మదురై), శ్రీభూమి ఎఫ్‌సీ (కోల్‌కతా) తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటాయి. తొలి మ్యాచ్‌లో సేతు ఫుట్‌బాల్ క్లబ్‌తో కిక్‌స్టార్ట్ ఎఫ్‌సీ జట్టు తలపడుతుంది. తొలి అంచె డిసెంబర్ 20 నుంచి జనవరి 9వ తేదీ వరకు... రెండో అంచె ఏప్రిల్ 20 నుంచి మే 10వ తేదీ వరకు జరుగుతుంది. ఒక్కో జట్టు 14 మ్యాచ్‌ల చొప్పున ఆడుతుంది. అత్యధిక పాయింట్లు సాధించిన జట్టుకు టైటిల్ లభిస్తుంది. లీగ్‌లో చివరి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఐడబ్ల్యూఎల్–2కు పడిపోతాయి. ఐడబ్ల్యూఎల్–2లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఐడబ్ల్యూఎల్‌కు ప్రమోట్ అవుతాయి.

కోల్‌కతాకు చెందిన ఈస్ట్ బెంగాల్ ఎఫ్‌సీ జట్టు 2024–2025 ఐడబ్ల్యూఎల్ చాంపియన్‌గా నిలిచింది. తెలంగాణకు చెందిన సౌమ్య గుగులోత్ ఈస్ట్ బెంగాల్‌కు తొలి టైటిల్ దక్కడంలో ముఖ్యపాత్ర పోషించింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన 24 ఏళ్ల సౌమ్య గత ఐడబ్ల్యూఎల్ సీజన్‌లో 9 గోల్స్ సాధించి అత్యధిక గోల్స్ చేసిన భారత ప్లేయర్‌గా నిలిచింది. గోకులం కేరళ ఎఫ్‌సీ జట్టుకు ఆడిన ఉగాండా ప్లేయర్ ఫాజిలా ఇక్వాపుట్ 24 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా... ఈస్ట్ బెంగాల్ జట్టుకు చెందిన ఘనా ప్లేయర్ ఎల్షాదాయ్ అచీమ్‌పోంగ్ 10 గోల్స్‌తో రెండో స్థానంలో, సౌమ్య 9 గోల్స్‌తో మూడో స్థానంలో నిలిచారు.

విన్నర్స్ ట్రోఫీతో ఎనిమిది జట్ల కెప్టెన్‌లు

యువ భారత్‌కు ఎదురుందా!

నేటి నుంచి అండర్–19 ఆసియాకప్ క్రికెట్ టోర్నీ

తొలి మ్యాచ్‌లో యూఏఈతో భారత్ ‘ఢీ’ • ఆదివారం భారత్, పాకిస్తాన్ పోరు
- మ్యాచ్‌లన్నీ ఉదయం గం. 10:30 నుంచి ప్రారంభం
- సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీ లివ్ యాప్‌లో ప్రత్యక్షప్రసారం

దుబాయ్: యువ ఆటగాళ్ల ప్రతిభ ప్రపంచానికి తెలిసే మరో టోర్నమెంట్‌కు రంగం సిద్ధమైంది. దుబాయ్ వేదికగా నేటి నుంచి అండర్–19 ఆసియా కప్ వన్డే టోర్నమెంట్‌కు తెరలేవనుంది. మొత్తం 8 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో నేడు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)తో యువ భారత జట్టు తలపడనుంది. గ్రూప్ ‘ఎ’లో భాగంగా జరగనున్న ఈ పోరులో ఆయుశ్ మాత్రే సారథ్యంలోని భారత జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. ఐపీఎల్ సహా దేశవాళీ టోర్నీల్లో విధ్వంసక సెంచరీలతో ఇప్పటికే స్టార్‌గా ఎదిగిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి నిలవనుంది. వచ్చే ఏడాది ఆరంభంలో అండర్–19 ప్రపంచకప్ జరగనుండగా... దానికి ముందు ఈ టోర్నీ మన ప్లేయర్లకు రిహార్సల్‌గా ఉపయోగపడనుంది. అయితే సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ ప్లేయర్లతో భారత ఆటగాళ్లు ‘హ్యాండ్ షేక్’ చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో... ఇటీవల జరిగిన పురుషుల సీనియర్ ఆసియాకప్, మహిళల వన్డే ప్రపంచకప్, రైజింగ్ స్టార్స్ ఆసియాకప్ టి20 టోర్నమెంట్‌లో భారత ప్లేయర్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. ‘హ్యాండ్ షేక్‌పై ప్లేయర్లు ఏమీ చెప్పలేరు. టీమ్ మేనేజర్ ఆనంద్ దాతర్‌కు బోర్డు నుంచి స్పష్టమైన సూచనలు అందుతాయి. ఒకవేళ కరచాలనం చేయకూడదని భారత జట్టు నిర్ణయించుకుంటే ఆ విషయాన్ని మ్యాచ్ రిఫరీకి ముందే తెలుపుతాం’ అని ఓ అధికారి తెలిపారు. క్రీడల్లో రాజకీయాలకు తావులేదని తెలిసినా... బోర్డు నిర్ణయం మేరకే నడుచుకుంటామని ఆయన అన్నారు. భారత్ బరిలోకి దిగుతున్న గ్రూప్ ‘ఎ’లోనే దాయాది పాకిస్తాన్ కూడా ఉండగా... ఇరు జట్ల మధ్య ఆదివారం మ్యాచ్ జరగనుంది. ఈ రెండు జట్లతో పాటు యూఏఈ, మలేసియా జట్లు కూడా గ్రూప్ ‘ఎ’లో ఉన్నాయి. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక జట్లు గ్రూప్ ‘బి’ నుంచి పోటీ పడుతున్నాయి.

భారత్ బలంగా...

అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో భారత జట్టు పటిష్టంగా కనిపిస్తోంది. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున, దేశవాళీల్లో ముంబై జట్టు తరఫున బరిలోకి దిగే ఆయుశ్ మాత్రే యంగ్ ఇండియాకు సారథిగా వ్యవహరిస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టి20 టోర్నీలో వరుస సెంచరీలతో చెలరేగిన మాత్రేపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక మొత్తం టోర్నమెంట్‌కు ప్రధాన ఆకర్షణ అయిన వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి నిలవనుంది. సీనియర్ క్రికెట్‌లోనే తన దూకుడుతో ప్రకంపనలు సృష్టిస్తున్న వైభవ్... ముస్తాక్ అలీ టోర్నీలో శతకం బాదిన అతి పిన్నవయస్కుడిగా రికార్డు సృష్టించాడు. 15 మందితో కూడిన భారత జట్టులో ఈ ఇద్దరూ సీనియర్ స్థాయిలో వేర్వేరు ఫార్మాట్లలో కలిపి 30కి పైగా మ్యాచ్‌లు ఆడారు. వాటిలో 9 శతకాలు తమ పేరిట లిఖించుకున్నారు. ఈ నయా జనరేషన్ జోరును మిగిలిన జట్లు ఏమాత్రం అడ్డుకుంటాయో చూడాలి. వైస్ కెప్టెన్ విహాన్ మల్హోత్రా, వేదాంత్ త్రివేది, అభిజ్ఞ, హైదరాబాద్ ప్లేయర్ ఆరోన్ జార్జి కూడా బ్యాటింగ్‌లో భారీ ఇన్నింగ్స్‌లు ఆడగల సమర్థులే. ముఖ్యంగా ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్‌కు మినహా... ఇతర జట్లకు 50 ఓవర్ల ఆటలో పెద్దగా అనుభవం లేదు. ఈ నేపథ్యంలో భారత్, పాకిస్తాన్ గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన సెమీఫైనల్‌కు చేరడం దాదాపు ఖాయమే.

భారత అండర్–19 జట్టు: ఆయుశ్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, అభిజ్ఞ కుండు, హర్‌వంశ్ సింగ్, యువరాజ్ గోహిల్, కనిష్క చౌహాన్, ఖిలాన్ పటేల్, నమన్ పుష్పక్, దీపేశ్, హెనిల్ పటేల్, కిషన్ కుమార్ సింగ్, ఉధవ్ మోహన్, ఆరోన్ జార్జి.

న్యూజిలాండ్‌కు ఆధిక్యం

కాన్వే, హే అర్ధ సెంచరీలు • వెస్టిండీస్‌తో రెండో టెస్టు

కాన్వే

మిచెల్ హే

వెల్లింగ్టన్: సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 24/0తో గురువారం రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన న్యూజిలాండ్ చివరకు 74.4 ఓవర్లలో 278 పరుగులకు ఆలౌటైంది. మిచెల్ హే (93 బంతుల్లో 61; 9 ఫోర్లు, 1 సిక్స్), డెవాన్ కాన్వే (108 బంతుల్లో 60; 8 ఫోర్లు) అర్ధ సెంచరీలు సాధించారు. కేన్ విలియమ్సన్ (37; 7 ఫోర్లు), డారిల్ మిచెల్ (25; 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. విండీస్ బౌలర్ల ధాటికి కివీస్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోగా... మిచెల్ హే చివరి వరకు పోరాడి జట్టుకు 73 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం అందించాడు. ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డ బ్లెయిర్ టిక్నెర్ బ్యాటింగ్‌కు రాలేదు. కరీబియన్ బౌలర్లలో అండర్సన్ ఫిలిప్ 3, రోచ్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన వెస్టిండీస్ ఆట ముగిసే సమయానికి 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 32 పరుగులు చేసింది. జాన్ క్యాంప్‌బెల్ (14), అండర్సన్ ఫిలిప్ (0) అవుట్ కాగా... బ్రాండన్ కింగ్ (15 బ్యాటింగ్; 3 ఫోర్లు), కవెమ్ హడ్జ్ (3 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. చేతిలో 8 వికెట్లు ఉన్న విండీస్ జట్టు... ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 41 పరుగులు వెనుకబడి ఉంది. కివీస్ బౌలర్లలో జాకబ్ డఫీ, మిచెల్ రే చెరో వికెట్ పడగొట్టారు.

అర్జున్‌కు ఆరో స్థానం

కేప్‌టౌన్: ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్‌స్లామ్ చివరి టోర్నమెంట్‌లో భారత నంబర్‌వన్, తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ ఆరో స్థానం సంపాదించాడు. 5–6 స్థానాల కోసం జరిగిన మ్యాచ్‌లో అర్జున్ 0.5–1.5 పాయింట్ల తేడాతో ఫాబియానో కరువానా (అమెరికా) చేతిలో ఓడిపోయాడు. తొలి గేమ్‌లో నల్ల పావులతో ఆడిన కరువానా 48 ఎత్తుల్లో గెలుపొందగా... రెండో గేమ్‌ను తెల్ల పావులతో ఆడి 60 ఎత్తుల్లో ‘డ్రా’ చేసుకున్నాడు. అమెరికా గ్రాండ్‌మాస్టర్ లెవోన్ అరోనియన్ ఈ టోర్నీలో విజేతగా నిలిచాడు. నార్వే దిగ్గజం, ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌తో జరిగిన ఫైనల్లో అరోనియన్ 1.5–0.5తో విజయం సాధించాడు. తెల్ల పావులతో ఆడిన తొలి గేమ్‌లో అరోనియన్ 45 ఎత్తుల్లో నెగ్గగా... నల్ల పావులతో ఆడిన రెండో గేమ్‌ను 64 ఎత్తుల్లో ‘డ్రా’ చేసుకొని చాంపియన్‌గా అవతరించాడు. ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టూర్‌లో భాగంగా నాలుగు టోర్నీలు (జర్మనీ, ఫ్రాన్స్, అమెరికా, దక్షిణాఫ్రికా) జరిగాయి. ఓవరాల్ టైటిల్ మాత్రం కార్ల్‌సన్ సొంతం చేసుకున్నాడు.

ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ పోటీలకు సింధు

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది జరిగే ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు స్టార్ ఆటగాళ్లతో భారత్ సిద్ధమైంది. ఫిబ్రవరి 3 నుంచి 8వ తేదీ వరకు జరిగే ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనే భారత పురుషుల, మహిళల జట్లను భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) గురువారం ప్రకటించింది. రెండేళ్లకోసారి జరిగే ఈ పోటీల్లో మహిళల విభాగంలో భారత జట్టు డిఫెండింగ్ చాంపియన్‌కాగా... పురుషుల విభాగంలో టీమిండియా రెండుసార్లు కాంస్య పతకాలు సాధించింది. ‘ర్యాంకింగ్, ప్రదర్శన, అనుభవం ఆధారంగా జట్లను ఎంపిక చేశాం. మహిళల జట్టును రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు ముందుండి నడిపిస్తుంది’ అని ‘బాయ్’ ఒక ప్రకటనలో తెలిపింది. పురుషుల జట్టులో భారత నంబర్‌వన్, ప్రపంచ 13వ ర్యాంకర్ లక్ష్య సేన్‌తోపాటు ప్రపంచ మాజీ నంబర్‌వన్ కిడాంబి శ్రీకాంత్, రైజింగ్ స్టార్స్ ఆయుశ్ శెట్టి, హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లి ఉన్నారు.

భారత మహిళల బ్యాడ్మింటన్ జట్టు: పీవీ సింధు, ఉన్నతి హుడా, తన్వీ శర్మ, రక్షిత శ్రీ, మాళవిక బన్సోద్, ట్రెసా జాలీ, పుల్లెల గాయత్రి, ప్రియా కొంజెంగ్‌బమ్, శ్రుతి మిశ్రా, తనీషా క్రాస్టో.

భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టు: లక్ష్య సేన్, ఆయుశ్ శెట్టి, కిడాంబి శ్రీకాంత్, ప్రణయ్, తరుణ్ మన్నేపల్లి, సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి, పృథ్వీ కృష్ణమూర్తి రాయ్, సాయిప్రతీక్, హరిహరన్.

‘మా అంచనాలను అందుకున్నాయి’

డబ్ల్యూటీసీ ఫైనల్స్‌పై ఐసీసీ

దుబాయ్: వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్స్ టెస్టు క్రికెట్‌లో అన్నింటికంటే అత్యుత్తమ స్థాయిలో ఉండాలని తాము ఆశించామని... మూడు ఫైనల్ మ్యాచ్‌లు కూడా తమ అంచనాలను అందుకున్నాయని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సీఈఓ సంజోగ్ గుప్తా అభిప్రాయపడ్డారు. 2025లో జరిగిన ఫైనల్స్ కోసం లార్డ్స్ స్టేడియం పూర్తిగా నిండిపోవడం ఐసీసీ చరిత్రలో నిలిచిపోయే క్షణమని ఆయన అన్నారు. ఇప్పటి వరకు మూడు డబ్ల్యూటీసీ ఫైనల్స్ జరగ్గా... వరుసగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా విజేతలుగా నిలిచాయి. ‘డబ్ల్యూటీసీ ఫైనల్స్ అంటే మిగతా టెస్టుల తరహాలో కాదు. ఈ ఫార్మాట్‌లో రెండేళ్ల శ్రమ తర్వాత రెండు అత్యుత్తమ జట్లు తలపడే సందర్భం. టెస్టు క్రికెట్ విలువ ఏమిటో ఈ మ్యాచ్‌లు చూపించాయి. డబ్ల్యూటీసీ మొదలు పెట్టినప్పుడు మేం ఆశించిన స్పందన ఇక్కడ వచ్చింది. మా అంచనాలు ఫైనల్స్ అందుకున్నాయి. లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో భారత్ గానీ ఇంగ్లండ్ గానీ ఆడలేదు. అయినా సరే స్టేడియం నిండిపోయింది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య మ్యాచ్‌పై అభిమానులు ఎంత ఆసక్తిని ప్రదర్శించారో ఇది చూపించింది. అన్నింటికి మించి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు మరో ఆరు నెలల సమయం ఉన్నా కూడా ఎవరు ఫైనల్ చేరతారనే చర్చ అన్ని జట్లలో కనిపిస్తోంది. దీనికి అర్హత సాధించే క్రమంలో ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌ల ప్రాధాన్యం ఎంతో పెరిగింది’ అని సంజోగ్ వ్యాఖ్యానించారు.

సంజోగ్

ప్రొ హాకీ లీగ్ విజేతలకు ఒలింపిక్ బెర్త్

2028 ఒలింపిక్స్ అర్హత ప్రక్రియకు ఐఓసీ ఆమోదం

న్యూఢిల్లీ: 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే హాకీ జట్లను ఎంపిక చేసే ప్రక్రియను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) గురువారం వెల్లడించింది. విశ్వక్రీడల్లో పురుషుల, మహిళల విభాగాల్లో 12 జట్ల చొప్పున పోటీ పడనుండగా... ఆతిథ్య జట్టు హోదాలో అమెరికా నేరుగా పాల్గొననుంది. ఇక మిగిలిన 11 జట్లను ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్, ఐదు కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌ల ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేయనున్నారు. ‘ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ 2025–26, 2026–27 సీజన్‌లలో విజేతగా నిలిచిన జట్లు విశ్వక్రీడలకు ఎంపికవుతాయి. ఒకవేళ రెండు సీజన్‌లలో ఒకే జట్టు విజేతగా నిలిస్తే... రెండో సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన జట్టు ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తుంది. కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన జట్లు కూడా విశ్వక్రీడలకు అర్హత పొందుతాయి. ఒకవేళ కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు అప్పటికే ప్రొ లీగ్ ప్రదర్శన ఆధారంగా ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకుంటే... తదుపరి స్థానంలో ఉన్న జట్టుకు ఆ అవకాశం దక్కుతుంది’ అని ఎఫ్ఐహెచ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. 2028 ఆరంభంలో ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లను సైతం నిర్వహించనున్నారు. ఇందులో పురుషుల, మహిళల విభాగాల్లో 16 జట్ల చొప్పున పాల్గొననున్నాయి. ఇందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు కూడా ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకుంటాయి.

ఆస్ట్రేలియా జట్టులో ఆర్యన్ శర్మ, జాన్ జేమ్స్

ఇద్దరు భారత సంతతి ఆటగాళ్లకు చోటు • అండర్–19 వరల్డ్ టోర్నీకి ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

ఆర్యన్ శర్మ

జాన్ జేమ్స్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా అండర్–19 క్రికెట్ జట్టులో ఇద్దరు భారత సంతతి ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. వచ్చే ఏడాది ఆరంభంలో జరగనున్న ఐసీసీ అండర్–19 ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియా జట్టు గురువారం 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. ఇందులో భారత సంతతి ఆటగాళ్లు ఆర్యన్ శర్మ, జాన్ జేమ్స్ ఎంపికయ్యారు. వచ్చే ఏడాది జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 వరకు నమీబియా, జింబాబ్వే వేదికగా అండర్–19 వరల్డ్‌కప్ జరగనుంది. ఇటీవల భారత అండర్–19 జట్టుతో జరిగిన సిరీస్‌లో ఆర్యన్ బ్యాటింగ్‌లో, జాన్ జేమ్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ జట్టులో నాదెన్ కూరే, నితేశ్ సామ్యూల్ రూపంలో ఇద్దరు శ్రీలంక సంతతి ఆటగాళ్లు ఉండగా... చైనీస్ సంతతికి చెందిన అలెక్స్ లీ యంగ్ సైతం స్థానం సంపాదించాడు. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనున్న ఆసీస్ జట్టుకు ఒలీవర్ పీక్ సారథిగా వ్యవహరిస్తాడు. ‘ఐసీసీ అండర్–19 ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన జట్టులో నైపుణ్యం గల ఆటగాళ్లు ఉన్నారు. అన్ని రంగాల్లో టీమ్ పటిష్టంగా ఉంది. మెరుగైన ప్రదర్శనే లక్ష్యంగా బరిలోకి దిగుతాం. జట్టులోని పలువురు ఆటగాళ్లకు ఇప్పటికే సీనియర్ జట్టుతో కలిసి ఆడిన అనుభవం ఉంది. తమ ప్రతిభను ప్రపంచానికి చాటేందుకు ఆటగాళ్లకు వరల్డ్ కప్ కంటే మంచి వేదిక మరొకటి ఉండదు’ అని కోచ్ టిమ్ నీల్సన్ అన్నాడు. ప్రధాన టోర్నీ ప్రారంభానికి ముందే నమీబియా చేరుకోనున్న ఆసీస్ జట్టు వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. ఐర్లాండ్, జపాన్, శ్రీలంకతో కలిసి ఆస్ట్రేలియా గ్రూప్ ‘ఎ’ నుంచి బరిలోకి దిగనుంది.

ఆస్ట్రేలియా అండర్–19 జట్టు: ఒలీవర్ పీక్ (కెప్టెన్), బార్టన్, నాదెన్ కూరే, జేడెన్ డ్రేపర్, బెన్ గోర్డన్, స్టీవెన్ హోగన్, థామస్ హోగన్, జాన్ జేమ్స్, చార్లెస్ లచ్‌ముండ్, విల్ మాలాజుక్, నితేశ్ సామ్యూల్, హెడెన్ షిల్లర్, ఆర్యన్ శర్మ, విలియమ్ టేలర్, అలెక్స్ లీ యంగ్.

ఐఎస్ఐ మాజీ బాస్‌కు 14 ఏళ్ల జైలు

తీర్పు ప్రకటించిన పాకిస్తానీ మిలటరీ కోర్టు

ఇస్లామాబాద్: పాకిస్తాన్ సైనిక న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. అధికార రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించడం, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం సహా పలు ఆరోపణలను ఎదుర్కొంటున్న శక్తివంతమైన నిఘా విభాగం ఐఎస్ఐ(ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్) మాజీ చీఫ్ ఫయాజ్ హమీద్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. పాకిస్తాన్ సైనిక చట్టం ప్రకారం ఫీల్డ్ జనరల్ కోర్టు మార్షల్ విచారణ 2024 ఆగస్టు 12వ తేదీ నుంచి మొదలైందని, 15 నెలలపాటు కొనసాగిందని ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది. రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న నేరంపై జరిగిన విచారణలో ప్రభుత్వ అధికారాన్ని, వనరులను దుర్వినియోగం చేసి దేశ భద్రతకు ప్రమాదం, వ్యక్తులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరించినట్లు రుజువైందని తెలిపింది. ఎదుర్కొంటున్న కీలకమైన నాలుగు ఆరోపణల్లోనూ ఆయనపై నేర నిర్ధారణయినందున కోర్టు, 14 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించిందని ఆర్మీ వెల్లడించింది. ఈ శిక్షపై హమీద్ మరో కోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశముందని కూడా తెలిపింది. అత్యంత శక్తివంతమైన నిఘా విభాగం ఐఎస్ఐ మాజీ చీఫ్‌ను దోషిగా నిర్ధారించి, శిక్ష విధించడం పాక్ చరిత్రలో ఇదే మొదటిసారి. ఫయాజ్ హమీద్ 2019–2021 మధ్యకాలంలో ఐఎస్ఐ అధిపతిగా వ్యవహరించారు. 2022 డిసెంబర్‌లో ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాక ఫయాజ్ హమీద్‌తో ముందుగానే పదవీ విరమణ చేయించారు. అంతకు ముందు హమీద్ లెఫ్టినెంట్ జనరల్‌గా ఉన్నారు. గత ఆర్మీ చీఫ్ కమర్ బజ్వాకు హమీద్ సన్నిహితుడనే పేరుంది. ప్రైవేట్ హౌసింగ్ సొసైటీలో జరిపిన సోదాల సమయంలో ఆ యజమాని నుంచి ఖరీదైన వస్తువులను దొంగిలించారని, భూ ఆక్రమణలకు పాల్పడ్డారని సొసైటీ అధికారి ఒకరు గతేడాది సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేశారు. దీంతో, ఆయన్ను అధికారులు అరెస్ట్ చేశారు. అయితే, ఈ కేసు సహా వివిధ ఆరోపణలపై ఆర్మీ కోర్టు విచారణ చేపట్టింది. సైనిక న్యాయస్థానం ఐఎస్ఐ మాజీ చీఫ్ ఫయాజ్ హమీద్‌కు జైలు శిక్ష విధించడపై సమాచార శాఖ మంత్రి అత్తా తరార్ స్పందించారు. ఇది చారిత్రక పరిణామమన్నారు.

అమెరికాలోని ఉటాహ్‌లో తుఫాను అనంతరం డెడ్ హార్స్ పాయింట్ స్టేట్ పార్కుపై ఆకాశంలో సాక్షాత్కరించిన అరుదైన డబుల్ ఇంద్ర ధనస్సు. ఆసక్తిగా తిలకిస్తున్న సందర్శకులు

ఆమె టైమ్ బాలేదు!

సాధారణంగా ఉద్యోగులు ఆలస్యంగా ఆఫీసుకు వస్తేనే కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయి. కానీ, స్పెయిన్‌లో ఒక మహిళ.. చాలా ముందుగా ఆఫీసుకు వస్తోందన్న కారణంతో ఆమెను ఉద్యోగం నుంచి పీకేశారు. మీరు చదివింది నిజమే.. స్పెయిన్‌లో రూల్ అంటే రూలే మరి.

మేనేజర్ల ఆదేశాలు బేఖాతర్..

స్పెయిన్‌కు చెందిన 22 ఏళ్ల ఒక ఉద్యోగిని అధికారికంగా ఉదయం 7.30 గంటలకు పని ప్రారంభించాలి. కానీ, ఆమె అలవాటు ప్రకారం రోజూ దాదాపు 6.45 గంటలకే కార్యాలయానికి చేరుకునేది. ఒకరోజు, రెండు రోజులు కాదు.. ఏకంగా ఏడాదికి పైగా ఇదే పద్ధతిని పాటించింది. ఈ విషయంలో కంపెనీ ఆమెకు చాలాసార్లు హెచ్చరికలు జారీ చేసింది. ఆ సమయంలో ఆమెకు కేటాయించిన పనులేవీ లేవని, ముందే రాకూడదని స్పష్టంగా చెప్పినా.. ఆమె వినిపించుకోలేదు.

ఎందుకు ముందే వచ్చావ్!

కంపెనీ యాజమాన్యానికి సహనం నశించింది. ఆదేశాలను ఉద్యోగిని పట్టించుకోకపోవడం, నియమాలను ఉల్లంఘించడం తీవ్రమైన దుష్ప్రవర్తనగా భావించింది. 'ఇది కేవలం ఉత్సాహం కాదు, కంపెనీ ఆదేశాలను పదేపదే ధిక్కరించడమే'.. అని మేనేజర్లు స్పష్టం చేశారు. ఆ సమయంలో చేయగలిగిన ముఖ్యమైన పనులేవీ లేనప్పటికీ, కావాలనే పదేపదే ఆదేశాలను బేఖాతర్ చేయడంతో ఆమెను ఉద్యోగం నుండి తొలగించారు.

న్యాయస్థానంలోనూ చుక్కెదురు

కంపెనీ నిర్ణయంతో ఆగ్రహించిన ఆ మహిళ.. తన తొలగింపు అన్యాయమని వాదిస్తూ అలికెంట్ సోషల్ కోర్టులో సవాలు చేసింది. అయితే, కోర్టులో విచారణ సందర్భంగా.. సంస్థ ఎన్ని హెచ్చరికలు చేసినా ఆమె అదే అలవాటును కొనసాగించిందని తేలింది. కొన్నిసార్లు, ఆమె ఆఫీసుకు రాకముందే కంపెనీ యాప్‌లో లాగిన్ కావడానికి కూడా ప్రయత్నించినట్లు కోర్టు దృష్టికి వచ్చింది.

రూల్ అంటే రూలే మరి..

న్యాయమూర్తి.. ఉద్యోగం నుండి తొలగించడానికి కారణం 'ముందే ఆఫీస్‌కు రావడం'కాదని, పనిచేసే చోట నియమాలను పాటించడానికి నిరాకరించడమే ప్రధాన కారణమని తన తీర్పులో స్పష్టం చేశారు. ఉద్యోగుల చట్టం ఆర్టికల్ 54 ప్రకారం ఇది నిబంధనల ఉల్లంఘనే అని తేల్చి, కంపెనీ తొలగింపు నిర్ణయాన్ని కోర్టు సమర్థించింది. ప్రస్తుతానికి తీర్పు మారకపోయినా, ఆమె ఇంకా వాలెన్సియా సుప్రీంకోర్టుకు వెళ్లడానికి అవకాశం ఉంది. - సాక్షి, నేషనల్ డెస్క్

బాల్కనీకి వేలాడింది..

బాల్కనీ నుంచి.. ఆపై పైపు పట్టుకుని కిందికి జారుతున్న యువతి

అది చైనాలోని ఒక నగరం. అందులో ఓ హై-రైజ్ అపార్ట్‌మెంట్‌లోని 10వ అంతస్తు.. అకస్మాత్తుగా ఓ మహిళ బాల్కనీ నుంచి వేలాడటం కనిపించింది. అది చూసినవారంతా హడలిపోయారు. చెమటలు పట్టించిన ఈ దృశ్యం వెనుక కథ తెలిసి ముక్కున వేలేసుకున్నారు. ఒక వ్యక్తి భార్య లేని సమయంలో.. అతని ఇంటికి ప్రియురాలు వెళ్లింది. వారిద్దరూ ఇంట్లో ఉన్న సమయంలో.. భార్య హఠాత్తుగా ఇంటికి తిరిగి వచ్చేసింది. దీంతో భయపడిన ఆ వ్యక్తి.. తన ప్రియురాలిని దాచిపెట్టే ప్రయత్నంలో ఆమెను బాల్కనీలోకి నెట్టేశాడు. పది అంతస్తుల ఎత్తులో ఆ మహిళ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వేలాడటం మొదలుపెట్టింది. అది చుట్టుపక్కల వారు గమనించారు, పట్టు కోల్పోకుండా నిలబడటానికి ఆమె విఫలయత్నం చేసింది. ఇది గమనించిన వారు అరుపులతో, ఆందోళనతో గంటల తరబడి ఆ దృశ్యాన్ని చూస్తూ ఉండిపోయారు. తీవ్ర ఉత్కంఠ రేపిన ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇంట్లో ప్రియుడు.. బయట ప్రియురాలు

ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలో, ఫ్లాట్ లోపల ఉన్న ప్రియుడు.. కిటికీలోంచి ప్రియురాలితో ఏదో మాట్లాడటం కనిపించింది. ఇంతకీ ఆమె వేలాడటానికి కారణం ఏంటంటే... ఆ మహిళ ప్రియుడి భార్యకు దొరక్కుండా దాక్కోవడానికి ప్రయత్నించడమే.. తన భార్య రాగానే ప్రియుడు ఆ మహిళను హడావిడిగా బాల్కనీ వైపు నెట్టేశాడని, దాక్కోవాలని సూచించాడని స్థానిక మీడియా పేర్కొంది. పరువు పోతుందనే భయం.. ఆమెను చావు అంచుల్లోకి నెట్టింది. ప్రాణభయంతో వణికిపోతున్న ఆ మహిళ చేతిలో ఫోన్ పట్టుకునే ఉంది. ఏం చేయాలో తోచక, చివరికి బలం తెచ్చుకుని.. డ్రైన్‌పైపులను, కిటికీ అంచులను పట్టుకుని ధైర్యంగా కిందకు దిగడం ప్రారంభించింది.

పక్కింట్లో ఆపద్బంధువు!

భవనం పక్క గోడకు వేలాడుతూ, అతి కష్టం మీద ఓ వాటర్ పైప్ పట్టుకుని పక్క ఫ్లాట్ కిటికీ వైపు ఆమె జారింది. పక్క ఫ్లాట్ యజమాని కిటికీ తట్టగా.. చివరకు ఆ ఆపద్బాంధవుడు ఆమెను లోపలికి సురక్షితంగా లాగాడు. ఎట్టకేలకు ప్రాణాలను దక్కించుకున్నా.. ఈ సంఘటన మాత్రం ఆమె పరువును, ప్రియుడి పరువును నిలువునా బజారున పడేసింది.

- సాక్షి, నేషనల్ డెస్క్

సామాన్యుడి మొహంలో చిరునవ్వే మేం కోరుకునేది

- 23 ఏళ్ల తర్వాత రైలు ప్రమాద బాధిత కుటుంబానికి అందిన పరిహారం
- సుప్రీంకోర్టు సీజేఐ సూర్యకాంత్ హర్షం

న్యూఢిల్లీ: రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఓ వ్యక్తి కుటుంబానికి రైల్వే శాఖ దాదాపు 23 ఏళ్లకు పరిహారం అందజేసింది. రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్, హైకోర్టు పరిహారం అవసరం లేదంటూ తీర్పు వెలువరించినా, సుప్రీంకోర్టు జోక్యంతో యంత్రాంగం కదిలింది. రైల్వే శాఖ, పోలీసులు కలిసి వృద్ధురాలైన మృతుడి భార్య జాడ కనుక్కొని పరిహారంగా రూ.8.92 లక్షలను ఆమెకు అందజేశారు. ఈ విషయాన్ని రైల్వే శాఖ గురువారం సుప్రీంకోర్టుకు తెలిపింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హర్షం వ్యక్తం చేశారు. తమకు కావాల్సింది ఇలాంటివేనన్నారు. 'మేం కోరుకునేది ఒక్కటే. అదే నిరుపేద మొహంలో చిరునవ్వు. అంతకు మించి మాకేం వద్దు..'అంటూ ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ ధర్మాసనంలో జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి కూడా ఉన్నారు. 2002లో జరిగిన ఘటన ఇది.. విజయ్ సింగ్ అనే వ్యక్తి భక్తియార్‌పూర్‌లో రైలు టిక్కెట్ కొనుక్కుని భాగల్పూర్–దానాపూర్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లో లక్నోకు బయలుదేరారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఎలాగోలా లోపలికి ఎక్కేందుకు ప్రయత్నించారు. కొద్దిదూరం వెళ్లాక పట్టుతప్పి, పట్టాలపై పడిపోయారు. అటుగా వచ్చిన మరో రైలు ఢీకొనడంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. పరిహారం కోసం విజయ్ సింగ్ భార్య దేవి రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. విజయ్ సింగ్‌కు మతి స్థిమితం లేనందున, పరిహారానికి అర్హుడు కాదని ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. అనంతరం ఆమె హైకోర్టుకు వెళ్లారు. అక్కడ నిరాశే ఎదురైంది. తీర్పును సవాల్ చేస్తూ వృద్ధురాలైన దేవీ సింగ్ తరఫున లాయర్ ఫౌజియా షకీల్ సుప్రీంకోర్టులో కేసు వేశారు. 2023 ఫిబ్రవరి 2వ తేదీన విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. రైల్వే ట్రిబ్యునల్, పట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పులను తప్పుబట్టింది. మతి స్థిమితం లేని వ్యక్తి తనంతానే రైలు టిక్కెట్ ఎలా కొంటారని, పట్నా వెళ్లేందుకు తనొక్కడే ఎలా రైలు ఎక్కుతారని ప్రశ్నించింది. విజయ్ సింగ్ మృతికి కారణమైనందుకు రూ.4 లక్షల పరిహారాన్ని పిటిషన్ వేసినప్పటి నుంచి 6 శాతం వడ్డీ చొప్పున ఆయన కుటుంబానికి రెండు నెలల్లోగా చెల్లించాలని తీర్పు వెలువరించింది. అయితే, వృద్ధురాలైన దేవీ సింగ్ తనున్న చోటు నుంచి కుటుంబసభ్యులతో కలిసి వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. దీంతో, పరిహారం అందుకోవాలంటూ రైల్వే శాఖ రాసిన లేఖలు ఆమెను చేరలేదు. ఆమె కోసం హిందీ, ఇంగ్లిష్ పత్రికల్లో ప్రకటనలు వేయించాలని, స్థానిక పోలీసుల సహకారం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దేవీ సింగ్‌కు పరిహారం అందేలా చూడాలంటూ నలంద ఎస్ఎస్‌పీ, భక్తియార్‌పూర్ ఎస్‌హెచ్‌వోలకు ప్రత్యేకంగా ఆదేశాలిచ్చింది. చివరికి ఎలాగోలా దేవీ సింగ్ జాడను యంత్రాంగం కనిపెట్టింది.

జాతీయ గీతం, గేయానికి సమాన హోదా దక్కాలి

రాజ్యసభలో జేపీ నడ్డా వినతి

న్యూఢిల్లీ: జాతీయ గీతం వందేమాతరం జాతీయవాదానికి సంబంధించిన అంశమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా చెప్పారు. జాతీయ గీతానికి జాతీయ గేయం జనగణమన, జాతీయ జెండాతో సమాన హోదా, గౌరవం దక్కాలని అన్నారు. ఈ మేరకు ప్రజలంతా సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. నడ్డా గురువారం రాజ్యసభలో మాట్లాడారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత వందేమాతర గీతానికి కాంగ్రెస్ తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించారు. ఈ గీతం దేశాన్ని ఐక్యం చేసిందని, అది చూసి బ్రిటిష్ పాలకులు వణికిపోయారని పేర్కొన్నారు. జాతీయ గేయం జనగణమనను సైతం ఎంతగానో గౌరవిస్తున్నానని వ్యాఖ్యానించారు. రాజ్యసభలో వందేమాతరం 150వ వార్షికోత్సవంపై ప్రత్యేక చర్చను నడ్డా ముగించారు. చరిత్ర గురించి ప్రజలకు వాస్తవాలు తెలియజేయడమే ఈ చర్చ ఉద్దేశమని వివరించారు. జవహర్‌లాల్ నెహ్రూ పాలనలో జాతీయ గీతానికి తగిన గౌరవం దక్కలేదని అన్నారు. దీనిపై ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు. చరిత్రను వక్రీకరించొద్దని సూచించారు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ సైతం స్పందించారు. జాతీయ గీతానికి, జాతీయ గేయానికి సమాన స్థాయి, హోదా ఉన్నాయని తేల్చిచెప్పారు.

మానసిక ఒత్తిడిలో అమిత్ షా

రాహుల్ గాంధీ వ్యాఖ్య

న్యూఢిల్లీ: ఓట్ల చోరీపై తాను లేవనెత్తిన ప్రశ్నలకు పార్లమెంట్‌లో సమాధానం చెప్పాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు నేరుగా సవాలు విసిరితే ఆయన నుంచి ఎలాంటి సమాధానం రాలేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. తన సవాలుకు అమిత్ షా స్పందించలేకపోయారని చెప్పారు. ఆయన తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నట్లు కనిపిస్తోందని అన్నారు. లోక్‌సభలో అమిత్ షా తప్పుడు భాష ఉపయోగించారని, ఆయన చేతులు వణికాయని తెలిపారు. మానసికంగా ఒత్తిడి ఎదుర్కొంటున్నట్లు పార్లమెంట్ సాక్షిగా అందరూ చూశారని వ్యాఖ్యానించారు. బుధవారం లోక్‌సభలో రాహుల్, అమిత్ షా మధ్య మాటల యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని రాహుల్ ఆరోపించగా, అమిత్ షా తిప్పికొట్టారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, సోనియా గాంధీ మాత్రమే ఓట్ల చోరీ చేశారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. సభలో తాను ప్రస్తావించిన అంశాలపై అమిత్ షా స్పందించలేదని ఆక్షేపించారు. దేశంలో జరుగుతున్న ఓట్ల చోరీపై గతంలోనే స్పష్టమైన ఆధారాలు బయటపెట్టానని గుర్తుచేశారు. దీనిపై సభ సాక్షిగా చర్చిద్దామని కోరితే అమిత్ షా ముందుకు రాలేదన్నారు. వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని చెప్పారు. తన ప్రశ్నలకు ప్రభుత్వం వద్ద నిజంగా సమాధానం ఉందా? అని రాహుల్ నిలదీశారు.

కోవిడ్ విధుల్లో మరణించిన ప్రైవేట్ వైద్యుల కుటుంబాలు

పీఎంజీకేవైకి అర్హులే: సుప్రీం

న్యూఢిల్లీ: కోవిడ్–19 మహమ్మారి సమయంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వైద్యుల కుటుంబాలు ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన(పీఎంజీకేవై) కింద రూ.50 లక్షల బీమా పరిహారానికి అర్హమైనవేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ పీఎంజీకేవై ప్యాకేజీకి ప్రైవేట్ వైద్యులు అర్హులు కారంటూ బాంబే హైకోర్టు వెలువరించిన తీర్పును గురువారం జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం పక్కనబెట్టింది. చట్టాలు, నిబంధనల ప్రకారం వైద్యులకు ఉపయోగపడేందుకు గల అన్ని అవకాశాలను పరిశీలించాలి. పైపెచ్చు, కోవిడ్ సమయంలో ఫ్రంట్‌లైన్ వైద్యులకు, ఆరోగ్య నిపుణులకు యావత్తూ దేశం దన్నుగా ఉంటుందనే హామీ ఇవ్వడానికి ఉద్దేశించిన బీమా పథకమిది'అని ధర్మాసనం తెలిపింది. 'పీఎంజీకేవై–ప్యాకేజీ కింద చేసిన బీమా కోసం వ్యక్తిగత క్లెయిమ్‌లు చట్టానికి లోబడి రుజువుల ప్రాతిపదికన పరిశీలించాలి. అనుగుణంగా పరిహారాన్ని నిర్ణయించాలి'అని పేర్కొంది. 'కోవిడ్ సంబంధిత విధి నిర్వహణలోనే ఆ వ్యక్తి తన ప్రాణాన్ని కోల్పోయినట్లు నిరూపించే బాధ్యత క్లెయిమ్ చేసిన కుటుంబీకులపై ఉంటుంది. నమ్మదగిన సాక్ష్యం ఆధారంగా దానిని ధ్రువీకరించాల్సి ఉంటుంది'అని ధర్మాసనం స్పష్టం చేసింది. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాల తరఫున పనిచేస్తేనే తప్ప, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులకు పీఎంజీకేవై ప్యాకేజీ వర్తించదంటూ బాంబే హైకోర్టు 2021లో వెలువరించిన తీర్పును ప్రదీప్ అరోరా తదితరులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అంతకుముందు, మహారాష్ట్రలోని థానెలోని ఓ ప్రైవేట్ క్లినిక్‌లో వైద్యుడైన తన భర్త 2020లో కోవిడ్ సమయంలో చనిపోయారని, పీఎం జీకేవై ఆయనకు వర్తింప జేయాలంటూ కిరణ్ భాస్కరే సుర్గాడే వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఆయన పనిచేసే ఆస్పత్రిని కోవిడ్–19 ఆస్పత్రిగా ప్రభుత్వం గుర్తించనందున బీమా వర్తింజేయలేమని బీమా కంపెనీ తెలిపింది. కోవిడ్ సేవల్లో ప్రాణాలు కోల్పోయిన వైద్యుల కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు కేంద్రం 2020 మార్చిలో పీఎం జీకేవైను ప్రకటించింది.

దేశంలోనే తొలిసారిగా హైడ్రో నావ!

కాశీలో ప్రారంభం

వారాణసి: స్వచ్ఛ ఇంధన వాడకాన్ని ప్రోత్సహించే దిశగా భారత్ మరో కీలక ముందడుగు వేసింది. దేశంలో తొలిసారిగా హైడ్రోజన్ సాయంతో వాణిజ్యపరమైన నావికా సేవలకు తెర తీసింది. వారాణసిలోని నమో ఘాట్ ఇందుకు వేదికైంది. హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ నావను కేంద్ర జల వనరులు, నౌకాయాన మంత్రి శర్బానంద్ సోనోవాల్ గురువారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. సంప్రదాయేతర, దీర్ఘకాలిక ఇంధన వాడకాన్ని ప్రోత్సహించే దిశగా భారత చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. 'మనమిప్పుడు హైడ్రో ఇంధనాన్ని వాడుతున్న చైనా, నార్వే, నెదర్లాండ్స్, జపాన్ వంటి అతి కొద్ది దేశాల సరసన సగర్వంగా నిలిచాం. ఇది కేవలం సాంకేతిక ప్రగతి మాత్రమే కాదు. స్వచ్ఛ ఇంధనం, దాని వాడకం నిమిత్తం దేశీయ మార్గాల రూపకల్పన దిశగా మనం వడివడిగా వేస్తున్న ముందడుగు తిరుగులేని సూచిక. అంతర్గత జల మార్గాలు దేశాభివృద్ధిలో కీ పాత్ర పోషించే స్థాయికి ఎదుగుతున్నాయి. జాతీయ జల మార్గాల సంఖ్య గడచిన పదేళ్లలో సంఖ్య 5 నుంచి ఏకంగా 111కు పెరిగింది! వాటిలో 13 జల మార్గాల్లో పర్యాటకం నానాటికీ ఇతోధికంగా పెరిగిపోతోంది. ఇదెంతో శుభసూచకం. ప్రధాని నరేంద్ర మోదీ విజన్ వల్లే ఇది సాధ్యపడింది' అన్నారు. హైడ్రో ఇంధన సేవలను పూర్తిస్థాయిలో వినియోగించాలంటే మరిన్ని పరిశోధనలు, కీలక పరీక్షలు చేయాల్సి ఉంది.

లోయలో పడిన ట్రక్కు

అస్సాంకు చెందిన 18 మంది మృతి, ముగ్గురు గల్లంతు

తిన్‌సుకియా/దిబ్రూగఢ్: అరుణాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. అంజావ్ జిల్లాలో ఓ ట్రక్కు అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో అస్సాం రాష్ట్రం తిన్‌సుకియా జిల్లాకు చెందిన 18 మంది మృతి చెందారు. మరో ముగ్గురు గల్లంతయ్యారు. ఈ నెల 8న రాత్రిపూట ఈ ప్రమాదం జరగ్గా, సమాచారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అరుణాచల్ ప్రదేశ్‌లో హాస్టల్ నిర్మాణం కోసం తిన్‌సుకియా జిల్లా నుంచి 22 మంది కార్మికులను ట్రక్కులో తీసుకెళ్తుండగా మధ్యలో ప్రమాదం జరిగింది. రెండు రోజుల తరువాత ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానిక పోలీసులు, జిల్లా అధికార యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది. అంజావ్ ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ట్రక్కు పడిపోయిన లోయలో దట్టమైన చెట్లు ఉండటంతో ప్రమాదం జరిగిన స్థలాన్ని గుర్తించడం కష్టమైంది. 18 మృతదేహాలను వెలికి తీసి, గుర్తించారు. మరో ముగ్గురి జాడ తెలియాల్సి ఉంది.

చైనీయుడి బహిష్కరణ

శ్రీనగర్: వీసా నిబంధనలను ఉల్లంఘించి లద్దాఖ్, జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన చైనా జాతీయుడు హు కాంగ్‌తాయ్‌ను హాంకాంగ్‌కు తిప్పి పంపారు. అతడు టూరిస్ట్ వీసాపై నవంబర్ 19న ఢిల్లీకి వచ్చాడు. వారణాసి, ఆగ్రా, న్యూఢిల్లీ, జైపూర్, సారనాథ్, గయ, కుషీనగర్‌లోని బౌద్ధ క్షేత్రాల సందర్శనకు అనుమతి ఉంది. కానీ, నవంబర్ 20 లేహ్‌కు వెళ్లాడు. విమానాశ్రయంలో ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో నమోదు చేసుకోలేదు. లద్దాఖ్, జమ్మూ కశ్మీర్‌లోని వ్యూహాత్మకంగా ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శించాడు. అంతేకాదు ఇండియన్ సిమ్‌కార్డును కూడా కొనుగోలు చేశాడు. శ్రీనగర్‌లోని రిజిస్టర్ కాని గెస్ట్‌హౌస్‌లో బస చేశాడు. అతడి కదలికలు అసాధారణగా ఉన్నట్లు గుర్తించిన ఒక ఆర్మీ యూనిట్ అదుపులోకి తీసుకుంది. అనంతరం హును డిపోర్ట్ చేయడంతోపాటు బ్లాక్‌లిస్ట్ చేయాలని నిర్ణయించుకున్నట్లు అధికారులు తెలిపారు.

పాక్ వాయుసేనకు అమెరికా గిఫ్ట్

ఇస్లామాబాద్: పాకిస్తాన్ వాయుసేన బలోపేతానికి అమెరికా భారీ కానుకనిచ్చింది. ఎఫ్–16 యుద్ధ విమానాల ఆధునీకరణకు అమెరికా అంగీకారం తెలిపింది. ఈ ఫైటర్ జెట్లకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, సహకారం అందించే రూ.5,700 కోట్ల విలువైన ఒప్పంద ప్రతిపాదనను అమెరికా ఆమోదించింది. డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ(డీఎస్‌సీఏ) ఈ లేఖలను కాంగ్రెస్‌లోని కీలక కమిటీలకు సోమవారం పంపింది. ఎఫ్–16 యుద్ధ విమానాల నిర్వహణ, కార్యాచరణ భద్రతను మెరుగుపరిచేందుకే ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు అమెరికా తెలిపింది.

పాకిస్తాన్ బోట్ సీజ్..11 మంది అరెస్ట్

అహ్మదాబాద్: భారత ప్రాదేశిక జలాల్లోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ మత్స్యకారుల పడవను భారత తీర రక్షక దళం(ఐసీజీ) స్వాధీనం చేసుకుంది. అందులోని 11 మందిని అదుపులోకి తీసుకుంది. భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్(ఈఈజెడ్)లోకి ప్రవేశించిన వీరిని పడవను అడ్డుకున్నట్లు ఐసీజీ గురువారం తెలిపింది. పట్టుబడిన వారిని గుజరాత్‌లోని జఖౌ మరైన్ పోలీసులకు తదుపరి దర్యాప్తు నిమిత్తం అప్పగించినట్లు వెల్లడించింది.

బంగ్లాదేశ్‌లో ఫిబ్రవరి 12న ఎన్నికలు

ఢాకా: బంగ్లాదేశ్‌లో వచ్చే ఏడాది ఫిబ్రవరి 12వ తేదీన సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. 2024 ఆగస్టులో విద్యార్థుల సారథ్యంలో కొనసాగిన ఆందోళనల్లో షేక్ హసీనా సారథ్యంలోని అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోయాక జరగనున్న మొదటి ఎన్నికలివి. 2026 ఫిబ్రవరి 13వ తేదీన ఉదయం 7.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పోలింగ్ ఉంటుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ నసీరుద్దీన్ గురువారం తెలిపారు. అధ్యక్షుడు మహమ్మద్ షహాబుద్దీన్‌తో సమావేశం అనంతరం ఆయనీ విషయం ప్రకటించారు.

యూకే మ్యూజియంలో భారీ చోరీ

భారత కళాఖండాలు సహా 600 వస్తువులు మాయం

లండన్: ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్ మ్యూజియంలో భారీ చోరీ చోటుచేసుకుంది. వలస పాలన కాలం నాటి భారత్ కళాఖండాలు సహా 600కు పైగా అమూల్యమైన వస్తువులు తస్కరణకు గురయ్యాయి. సెప్టెంబర్ 25వ తేదీన మ్యూజియంలోని బ్రిటిష్ అంపైర్ అండ్ కామన్‌వెల్త్ కలెక్షన్ విభాగంలో చోరీ జరిగిందని ఏవన్ అండ్ సోమర్సెట్ పోలీసులు గురువారం తెలిపారు. సీసీటీవీ ఫుటేజీలో నమోదైన నలుగురు శ్వేతజాతీయుల కోసం గాలింపు చేపట్టామన్నారు. ఏనుగుదంతం చేసిన బుద్ధుని విగ్రహం వంటి అరుదైన కళాఖండాలున్నాయన్నారు. ఘటన జరిగిన రెండు నెలల తర్వాత పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించడం వెనుక కారణాలు తెలియరాలేదు.

ఆస్పత్రిపై మయన్మార్ సైన్యం దాడి

34 మంది మృతి, 80 మందికి గాయాలు

బ్యాంకాక్: మయన్మార్ సైనిక ప్రభుత్వం దారుణ చర్యకు ఒడిగట్టింది. తిరుగుబాటుదార్ల స్వాధీనంలో ఉన్న ఓ ఆస్పత్రిపై జరిపిన వైమానిక దాడిలో కనీసం 34 మంది చనిపోగా, 80మందికి పైగా క్షతగాత్రులయ్యారు. బుధవారం రాత్రి రఖైన్ రాష్ట్రంలో అరాకన్ ఆర్మీ ఆధీనంలో ఉన్న ఎమ్‌రౌక్–యూలో ఈ దారుణం జరిగిందని స్థానిక సహాయక సిబ్బంది తెలిపారు. యుద్ధ విమానమొకటి రాత్రి 9 గంటల వేళ ఆస్పత్రి ప్రధాన భవనంపై రెండు బాంబులను జార విడిచిందని వివరించారు. మృతుల్లో 17 మంది మహిళలున్నారన్నారు. రఖైన్‌లోని ఆస్పత్రులన్నీ అంతర్యుద్ధం కారణంగా చాలా వరకు మూతబడ్డాయి. దీంతో, ఈ ఆస్పత్రే అక్కడి వారికి ప్రాణాధారంగా మారింది.

కులశేఖరపట్టణం నుంచీ రాకెట్ ప్రయోగం: ఇస్రో

తిరునల్వేలి: 2027వ సంవత్సరం నుంచి తమిళనాడులోని కులశేఖరపట్టణం నుంచి కూడా రాకెట్ ప్రయోగాలను చేపడతామని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ గురువారం తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీహరి కోటలోని షార్ నుంచి రాకెట్ ప్రయోగాలు జరుగుతుండటం తెల్సిందే. ట్యుటికోరిన్ జిల్లా కులశేఖరపట్టణంలో దేశంలోనే రెండో స్పేస్‌పోర్ట్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని నారాయణన్ అన్నారు. ఇక్కడ్నుంచి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగాలు జరుగుతాయని వివరించారు.

వాషింగ్టన్ రాష్ట్రాన్ని వణికిస్తున్న తుఫాను

మౌంట్ వెర్నాన్: అమెరికాలోని పశ్చిమ ప్రాంత వాషింగ్టన్ రాష్ట్ర ప్రజలు తుఫాను భయంతో వణికిపోతున్నారు. నదులు పొంగిప్రవహిస్తుండటంతో వరదల భయం వారిని వెన్నాడుతోంది. దీంతో, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణమవుతున్నారు. సియాటెల్‌కు సమీపంలోని స్కగిట్, స్నోహోమిష్, వైట్ రివర్ తదితర నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. నదికి సమీప ప్రాంతాల్లోని వారంతా ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా మౌంట్ వెర్నాన్ అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. వాషింగ్టన్ గవర్నర్ బాబ్ ఫెర్గుసన్ బుధవారం రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

నాలుగేళ్లలో 21 లక్షల రోడ్డు ప్రమాదాలు

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో నాలుగేళ్లలో 21.06 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు లోక్‌సభలో కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వకంగా తెలిపారు. 2019–2023 మధ్య కాలంలో ప్రమాదకరమైన, అజాగ్రత్త కారణాలతో 5.22 లక్షల ప్రమాదాలు సంభవించాయి.

దేశంలో భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో ప్రతిరోజూ ట్రాఫిక్ ఉల్లంఘనలు జరుగుతున్నట్లు కేంద్రం పేర్కొంది. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వాహనాలపై ఈ–చలాన్లు విధించినట్లు రోడ్లు, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. లోక్‌సభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజా రాణి ప్రశ్నకు ఆయన లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. మూడేళ్లలో అంటే 2022–24 మధ్య 197.44 కోట్ల జరిమానాలు విధించినట్లు చెప్పారు. మూడేళ్లలో 197.44కోట్ల చలాన్లకు గాను రూ.1,161.47కోట్ల వసూలు చేయగా.. రూ.1,942.22 కోట్లు బకాయిలు ఉన్నట్లు మంత్రి గడ్కరీ తెలిపారు.

జీరో అవర్ కాలపరిమితి ఎంత?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

పార్లమెంటరీ పద్ధతులు - పారిభాషిక పదజాలం

పార్లమెంట్ సమావేశాల్లో వివిధ చర్చలు, తీర్మానాలు, ఓటింగ్ మొదలైన ప్రక్రియలుంటాయి. పార్లమెంట్‌లో ఉపయోగించే ప్రతి పదానికి ప్రత్యేక అర్థం ఉంది. పార్లమెంటరీ ప్రక్రియను బ్రిటన్ రాజ్యాంగం నుంచి గ్రహించారు.

Session - సమావేశ కాలం: పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు ఉన్న మధ్య కాలాన్ని సమావేశ కాలం అంటారు. సమావేశాలను అవసరాన్ని బట్టి ఎన్ని రోజులైనా నిర్వహించుకోవచ్చు. నిబంధన- 85 ప్రకారం ఆరు మాసాలకు ఒకసారి, సంవత్సరానికి రెండుసార్లు జరపాలి.

Agenda - ఎజెండా: పార్లమెంటులో చర్చించాల్సిన కార్యక్రమాల పట్టికను ఎజెండా అంటారు. ఎజెండాను సభ వ్యవహారాల కమిటీ నిర్ణయిస్తుంది. ఈ కమిటీలో 15 మంది సభ్యులు ఉంటారు. వీరిలో 10 మందిని లోక్‌సభ నుంచి, 5 గురిని రాజ్యసభ నుంచి తీసుకుంటారు. దీని అధ్యక్షుడిగా స్పీకర్ ఉంటారు.

Dissolution - సభ రద్దు: రాజకీయ అనిశ్చిత పరిస్థితి సమయంలో లోక్‌సభ పదవీ కాలం పూర్తి కాకముందు లేదా అయిన తర్వాత నిబంధన- 85 ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేస్తారు.

Adjournment - సభ వాయిదా: సభా కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన పరిస్థితి లేనప్పుడు సభ అధ్యక్షులు సభలను వాయిదా వేస్తారు. తిరిగి ఎప్పుడు సమావేశం అవుతాయో వాయిదా వేసినప్పుడే ప్రకటిస్తారు. దాని ప్రకారం తిరిగి సభలు సమావేశం అవుతాయి.

Sine-die - నిరవధిక వాయిదా: సభ కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన పరిస్థితి లేనప్పుడు సభాధ్యక్షులు సభను వాయిదా వేస్తారు. తిరిగి ఎప్పుడు సమావేశం అవుతాయో తర్వాత ప్రకటిస్తారు. దాని ప్రకారం సభలు సమావేశం అవుతాయి.

Prorogue - దీర్ఘకాలిక వాయిదా: సభ సమావేశాలు ముగియడం లేదా పరిసమాప్తం కావడాన్ని దీర్ఘకాలిక వాయిదా అంటారు. రాష్ట్రపతి దీర్ఘకాలిక వాయిదా వేస్తారు. తిరిగి రాష్ట్రపతి పిలుపు ఇచ్చేంత వరకు సభలు వాయిదా పడతాయి. గరిష్ఠంగా ఆరు నెలలు వాయిదా పడొచ్చు.

Question Hour - ప్రశ్నోత్తరాల సమయం: సమావేశాల్లోని ప్రతిరోజు మొదటి గంటనే ప్రశ్నోత్తరాల సమయంగా పేర్కొంటారు. ఈ సమయంలో సభ్యులు ముందుగానే పూర్వానుమతితో సభ్యులు ప్రశ్నలు అడుగుతారు. వాటికి సంబంధిత మంత్రి సమాధానం ఇస్తారు. ప్రశ్నలు ప్రధానంగా రెండు రకాలు..

1. **నక్షత్రం గుర్తు ఉన్న ప్రశ్నలు:** అంటే ప్రాధాన్యత గల ప్రశ్నలు. వీటికి సమాధానాలను మౌఖికంగా ఇస్తారు. వీటి విషయంలో అనుబంధ ప్రశ్నలను అడగవచ్చు.
2. **నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలు:** అంటే ప్రాధాన్యత లేని ప్రశ్నలు. వీటికి సమాధానాన్ని సంబంధిత మంత్రి లిఖిత పూర్వకంగా ఇస్తారు. వీటి విషయంలో అనుబంధ ప్రశ్నలను అడిగే అవకాశం లేదు.

Zero Hour - శూన్య కాలం: ప్రశ్నోత్తరాలు - భోజన సమయానికి మధ్య గల సమయమే.. శూన్య కాలం. ఈ టైమ్‌లో సభాధ్యక్షుడి అనుమతి తీసుకొని అప్పటికప్పుడు వివిధ సమస్యలపై సభ్యులు ప్రశ్నలు అడుగుతారు. మంత్రులు సమాధానం ఇస్తారు. ఇది పార్లమెంట్ ప్రక్రియలో పేర్కొనలేదు. ఈ పదాన్ని మీడియా ప్రవేశపెట్టింది. 1962 నుంచి పాటిస్తున్నారు.

Calling attention motion - సావధాన తీర్మానం: ఏదైనా అత్యంత ముఖ్యమైన, ప్రజాసంబంధ అంశంపై సంబంధిత మంత్రి నుంచి అధికారికంగా సమాధానం రాబట్టేందుకు ఈ తీర్మానం ప్రవేశపెడతారు. దీన్ని ప్రవేశపెట్టేందుకు ఇద్దరు సభ్యుల మద్దతుతో సభాధ్యక్షుడికి నోటీస్ జారీ చేయాలి. అధ్యక్షుడు అంగీకరిస్తే సంబంధిత మంత్రి సమాధానం ఇస్తారు. దీన్ని 1954 నుంచి ఉపయోగిస్తున్నారు.

Half an Hour Discussion - అరగంట చర్చ: లోక్‌సభలో సోమ, బుధ, శుక్రవారాల్లో, రాజ్యసభలో ఏ రోజైనా లేదా ప్రతిరోజైనా చివరి అరగంటను కేటాయించుకోవచ్చు. ఈ సమయంలో ప్రశ్నోత్తరాలకు తగిన ప్రాధాన్యత లభించని అంశాలపై చర్చిస్తారు.

Short Duration Discussion - స్వల్ప కాలిక చర్చ: ప్రజా సంబంధమైన ముఖ్యాంశాల మీద సభ్యులు చర్చ లేవనెత్తవచ్చు. సభా కార్యక్రమాల చివర దీన్ని స్పీకర్ అనుమతిస్తారు. ఇందులో ఓటింగ్ ఉండదు.

No confidence Motion - అవిశ్వాస తీర్మానం: ప్రభుత్వం ప్రజా విశ్వాసం కోల్పోయిందని భావించినా లేదా ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఆ ప్రభుత్వాన్ని తొలగించేందుకు ఈ తీర్మానాన్ని ప్రతిపక్షాలు ప్రవేశపెడతాయి. దీన్ని ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సభ్యుల్లో 50 మంది మద్దతుతో స్పీకర్‌కు నోటీస్ జారీ చేయాలి. స్పీకర్ అనుమతిస్తే తీర్మానం చర్చకు వస్తుంది. అనంతరం ఓటింగ్ జరుపుతారు. ఈ ఓటింగ్‌కు హాజరై ఓటువేసిన సభ్యులు సాధారణ మెజార్టీతో తీర్మానాన్ని ఆమోదిస్తే ప్రభుత్వం కూలిపోతుంది. మొట్టమొదట 1961లో నెహ్రూ ప్రభుత్వంపై జె.బి. కృపలానీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఎక్కువసార్లు (8) పి.వి. నరసింహారావు ప్రభుత్వంపై ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం ద్వారా 1999లో అటల్ బిహారి వాజ్‌పేయి ప్రభుత్వం కూలిపోయింది.

Confidence Motion - విశ్వాస తీర్మానం: ప్రజా విశ్వాసం తమ ప్రభుత్వానికి ఉందని నిరూపించుకునేందుకు అధికార పక్షం తనపై తాను పెట్టుకునే తీర్మానం. ఇది లోక్‌సభలో సాధారణ మెజార్టీతో నెగ్గాలి. లేకుంటే ప్రభుత్వం కూలిపోతుంది. ఈ తీర్మానం ద్వారా వి.పి.సింగ్ (1990) ప్రభుత్వం పడిపోయింది.

Quorum - నిర్దిష్ట పూర్వక సంఖ్య: నిబంధన -100 ప్రకారం పార్లమెంట్ కోరం సభాధ్యక్షుడితో కలుపుకొని 1/10. కోరం అంటే పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావాల్సిన సభ్యుల సంఖ్య. కోరం లేకుంటే సమావేశాలను వాయిదా వేయవచ్చు.

Adjournment motion - వాయిదా తీర్మానం: అత్యంత ముఖ్యమైన సమకాలీన సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. దీన్ని ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సభ్యుల్లో 50 మంది మద్దతుతో నోటీస్ జారీ చేయాలి. స్పీకర్ అనుమతిస్తే తీర్మానం చర్చకు వస్తుంది.

Lame duck session: గత లోక్‌సభలో సభ్యులుగా ఉండి ప్రస్తుత లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయిన వారితో ప్రస్తుత లోక్‌సభ సభ్యులు జరిపే చివరి సమావేశం. ఇది బ్రిటన్‌లో ఉంటుంది. మన దేశంలో లేదు.

Filibustering - ఫిలిబస్టరింగ్: పార్లమెంట్ కార్యక్రమాల్లో ఒక బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు సభ్యులు ఉద్దేశపూర్వకంగా చేసే దీర్ఘకాలిక ఉపన్యాసం. సభ సమయం ముగిసేందుకు ఇబ్బందులు సృష్టించడం.

Gerry mandering-గెర్రిమాండరింగ్: అధికార పార్టీ నియోజకవర్గాల సరిహద్దులను తమకు అనుకూలంగా మార్చుకోవడం. ఎన్నికల్లో విజయం సాధించేందుకు వేసే ప్రయత్నం.

Floor Crossing - ఫ్లోర్ క్రాసింగ్: ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పక్షంలోకి పార్టీ ఫిరాయిస్తే ఫ్లోర్ క్రాసింగ్‌గా పేర్కొంటారు.

Carpet Crossing - కార్పెట్ క్రాసింగ్: అధికార పక్షం నుంచి ప్రతిపక్షంలోకి పార్టీ ఫిరాయిస్తే కార్పెట్ క్రాసింగ్‌గా పేర్కొంటారు.

Crossing - క్రాసింగ్: ఒక ప్రతిపక్ష పార్టీ నుంచి మరో ప్రతిపక్ష పార్టీలోకి మారడం.

Carpetbagger - కార్పెట్ బేగర్: ఒక స్థానికేతర అభ్యర్థి స్థానిక అభ్యర్థిపై ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నిక కావాలనుకోవడమే కార్పెట్ బేగింగ్.

గిలెటిన్: పార్లమెంట్ సమావేశాల ముగింపు దశలో వివిధ బిల్లులపై సమగ్రమైన చర్చ జరిపేందుకు తగిన సమయం లేని సందర్భంలో ఎలాంటి చర్చ లేకుండానే బిల్లులను ఆమోదించడాన్ని 'గిలెటిన్' అని పేర్కొంటారు.

హంగ్ పార్లమెంట్: లోక్‌సభకు జరిగిన సాధారణ ఎన్నికల్లో ఏ పార్టీ సంపూర్ణమైన మెజార్టీని సాధించనప్పుడు ఏర్పడే పరిస్థితిని 'హంగ్ పార్లమెంట్' లేదా 'త్రిశంకు సభ' అంటారు.

Horse Trading - హార్స్ ట్రేడింగ్: లోక్‌సభ లేదా విధాన సభ ఎన్నికల్లో ఏ పార్టీ పూర్తి మెజార్టీ సాధించనప్పుడు ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీని సాధించేందుకు సభ్యులను కొనుగోలు కోసం జరిపే బేరసారాలను 'హార్స్ ట్రేడింగ్' అంటారు.

గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

1. జీరో అవర్ (Zero Hour) అంటే?
   1) ముందుగా నోటీస్ ఇవ్వకుండానే అత్యంత ముఖ్యమైన విషయాలు లేవనెత్తడం
   2) లోక్‌సభలో ద్రవ్య బిల్లును ప్రవేశపెట్టడం
   3) ప్రతిపక్ష పార్టీల మనవిని పరిశీలించడం
   4) ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లకు మధ్య భోజన విరామం
2. అవిశ్వాస తీర్మాన మనవిని స్పీకర్ అనుమతించాలంటే ఎంత మంది లోక్‌సభ సభ్యుల మద్దతు ఉండాలి?
   1) 35 2) 50
   3) 25 4) 20

సమాధానాలు: 1) 1; 2) 2;

మాదిరి ప్రశ్నలు

1. గ్యాలప్‌పోల్ అంటే ఏమిటి?
   1) ప్రతిపక్షాల అభిప్రాయాన్ని తీసుకోవడం
   2) సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరడం
   3) ప్రజాభిప్రాయాన్ని సేకరించడం
   4) ఎన్నికల ప్రచారం
2. గెర్రి మాండరింగ్ అంటే అర్థం?
   1) నియోజకవర్గ సరిహద్దులను మార్చడం
   2) ఓటర్లను ప్రభావితం చేయడం
   3) సైనిక పరిపాలన విధించడం
   4) ఏదీ కాదు
3. పార్లమెంటరీ ప్రక్రియలో పేర్కొనని పదం?
   1) ప్రశ్నల గంట (Question Hour)
   2) శూన్య కాలం (Zero Hour)
   3) దీర్ఘకాలిక వాయిదా (Prorogue)
   4) వాయిదా తీర్మానం (Adjournment Motion)
4. 'గిలెటిన్' తీర్మానం అంటే?
   1) బిల్లులను చర్చించి ఓటింగ్ జరపడం
   2) సమావేశ గడువు ముగిసేలోగా బిల్లులన్నింటినీ మూకుమ్మడిగా ఆమోదించడం
   3) 1, 2 4) ఏదీకాదు
5. మనదేశంలో మొదట ఏ లోక్‌సభ ద్వారా 'హంగ్ పార్లమెంట్' ఆవిర్భవించింది?
   1) 9వ లోక్‌సభ
   2) 10వ లోక్‌సభ
   3) 8వ లోక్‌సభ
   4) ఏదీకాదు
6. మన పార్లమెంట్‌లో ఉపయోగించని పదం ఏది?
   1) Lame - duck - session
   2) Point of order
   3) Censure motion
   4) Vote on Account
7. పార్లమెంట్ కమిటీల్లో అతిపెద్ద కమిటీ?
   1) ప్రభుత్వ ఖాతాల సంఘం
   2) ప్రభుత్వ అంచనాల సంఘం
   3) ప్రభుత్వ ఉపక్రమాల సంఘం
   4) సభ వ్యవహారాల సంఘం
8. ఏ కమిటీకి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ 'మిత్రునిగా, మార్గదర్శిగా, తాత్వికునిగా' వ్యవహరిస్తారు?
   1) జీతభత్యాల కమిటీ
   2) సభ హక్కుల కమిటీ
   3) ప్రభుత్వ ఖాతాల సంఘం
   4) గ్రంథాలయ కమిటీ
9. వీటిలో ఏ కమిటీకి స్పీకర్ అధ్యక్షుడిగా కొనసాగుతారు?
   1) ప్రభుత్వ ఉపక్రమాల కమిటీ
   2) ప్రభుత్వ ఖాతాల కమిటీ
   3) సభ వ్యవహారాల కమిటీ
   4) ప్రభుత్వ అంచనాల కమిటీ
10. ఒక బిల్లు స్వభావాన్ని బట్టి నిబంధన 110 ప్రకారం ఆ బిల్లు సాధారణ బిల్లు లేదా ఆర్థిక బిల్లు అని ఎవరు నిర్ణయిస్తారు?
    1) రాష్ట్రపతి
    2) కేంద్ర ఆర్థిక మంత్రి
    3) లోక్‌సభ స్పీకర్
    4) అటార్నీ జనరల్
11. జీరో అవర్ కాలపరిమితి ఎంత?
    1) ఒక గంట
    2) 45 నిమిషాలు
    3) అర్ధ గంట
    4) నిర్దిష్ట సమయం ఉండదు
12. నక్షత్రం గుర్తు గల ప్రశ్నలకు సమాధానాలను ఎలా ఇస్తారు?
    1) లిఖితపూర్వకంగా
    2) మౌఖికంగా
    3) 1, 2
    4) ఏదీకాదు
13. ఆర్థికేతర బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపినప్పుడు?
    1) ఆమోదించవచ్చు
    2) పునఃపరిశీలనకు పంపవచ్చు
    3) తన వద్దే ఉంచుకోవచ్చు
    4) పైవన్నీ
14. నిబంధన 120 ప్రకారం పార్లమెంట్ వ్యవహారాల్లో ఏ భాషను ఉపయోగించాలి?
    1) సభ్యుని మాతృభాష
    2) హిందీ
    3) ఇంగ్లిష్
    4) అన్నీ

సమాధానాలు

1) 3; 2) 1; 3) 2; 4) 2; 5) 1; 6) 1. 7) 2; 8) 3; 9) 3; 10) 3; 11) 4; 12) 2; 13) 4; 14) 4;

అర్థ వ్యాకోచానికి ఉదాహరణలు?

టెట్/డీఎస్సీ ప్రత్యేకం

తెలుగు

అర్థ పరిణామం

భాషలోని వర్ణాలు, ధ్వనులు, వాక్య నిర్మాణం, వ్యాకరణ నిర్మాణం మారినట్లుగానే అర్థాలు కూడా మారడం సహజం. నన్నయ భారతంలో 'కంపు' అనే పదాన్ని వాసన అనే అర్థంలో వాడారు. నేటి భాషలో అది చెడు వాసన అనే అర్థంగా మారింది. ప్రతి పదానికి చరిత్ర ఉంది. ఒక మాటకు ఒకే అర్థం కాకుండా అనేకార్థాలుంటాయి. కొత్త కొత్త భావాలు, ఆలోచనలు, అవసరాలు వచ్చినప్పుడు ఉన్న పదాలనే కొత్త సందర్భాల్లో వాడటం వల్ల కొత్త అర్థాలు ఏర్పడటం సహజం. పాతకాలంలో ఇల్లు అంటే పూరిల్లు అనే అర్థం ఉండేది. ఆధునిక కాలంలో ఇల్లు అంటే పెంకుటిల్లు, డాబా, మేడ, అపార్ట్‌మెంట్ అనే అర్థాల్లో రూఢమైంది.

అర్థ పరిణామానికి హేతువులు

అర్థ పరిణామానికి స్థూలంగా ప్రధానమైన ఐదు కారణాలను పేర్కొనవచ్చు. అవి..

- నాగరికతలో మార్పు రావడం
- చారిత్రక కారణాల వల్ల కొన్ని పదాలు ప్రసిద్ధిలోకి వచ్చి అర్థాంతరంలో ఉపయోగించడం వల్ల
- అలంకారిక ప్రయోగం
- పరిసరాల్లో మార్పు రావడం
- భావాభివ్యక్తిలో మార్పు
- ఐవేకాకుండా ప్రకరణార్థాలు, నానార్థాలు, శ్లేషార్థాలు, పలుకుబడులు, జాతీయాలు, వ్యాకరణార్థాలు, పర్యాయపదాల వల్ల అర్థాల్లో మార్పు వస్తుంది.

అర్థ పరిణామ భేదాలు

భాషావేత్తలు.. అర్థ వ్యాకోచం, అర్థ సంకోచం, అర్థ సౌమ్యత లేదా అర్థ గౌరవం, అర్థ గ్రామ్యత లేదా అర్థాపకర్ష, లక్ష్యార్థాలు, కేవల సంకేతార్థాలు, వస్తు పరిణామం, అలంకారిక ప్రయోగం, లోక నిరుక్తి అనే ఐటి భేదాలను పేర్కొన్నారు. వాటిని పరిశీలిద్దాం.

అర్థ వ్యాకోచం లేదా అర్థ విస్తృతి

ఒక పదం పాతకాలంలో పరిమితార్థంలో ఉండి, తర్వాత కాలంలో విశాలార్థంలో ఉపయోగించబడితే దాన్ని అర్థ వ్యాకోచం లేదా అర్థ విస్తృతిగా పేర్కొనవచ్చు. ఆంగ్లంలో దీన్ని Extention of the meaning అంటారు. అర్థ వ్యాకోచానికి కొన్ని ఉదాహరణలు..

- **చెంబు:** రాగి లోహంతో చేసిన దాన్నే ప్రాచీన కాలంలో చెంబు అనేవారు. నేడు ఏ లోహంతో చేసినా చెంబు అంటున్నారు. ప్రత్యేకార్థం నుంచి విస్తృతార్థంలో ఇత్తడి చెంబు, ప్లాస్టిక్ చెంబు, వెండి చెంబు అని వ్యవహరిస్తున్నారు.
- **నూనె:** ప్రాచీన కాలంలో నువ్వుల నుంచి తీసిన దాన్నే నూనెగా పరిమితార్థంలో వ్యవహరించేవారు. ప్రస్తుతం వేరుశెనగ, కొబ్బరి, సన్‌ఫ్లవర్ నుంచి తీసిన వాటిని కూడా నూనెగానే సామాన్యార్థంలో వాడుతున్నారు.
- **అష్టకష్టాలు:** ప్రాచీన కాలంలో ఎనిమిది రకాలైన కష్టాలను పేర్కొన్నారు. అవి.. 1) దేశాంతర గమనం (విదేశాలకు వెళ్లడం) 2) భార్యా వియోగం 3) ఆపదల్లో బంధు దర్శనం 4) శత్రుస్నేహం 5) నీచ ఉచ్ఛిష్ట భోజనం 6) పరాన్న భోజన ప్రతీక్షణం 7) అప్రతిష్ఠ 8) దారిద్ర్యం. నేడు వీటినే అసంఖ్యాకమైన కష్టాలు అనే అర్థంలో వాడుతున్నారు.
- **అవధాని:** ప్రాచీన కాలంలో అవధానం చేసే వ్యక్తినే అవధాని అనేవారు. నేడు బ్రాహ్మణుల ఇంటి పేరుగా అవధాని చేరుతోంది. ఇక్కడ అర్థ విస్తృతి జరిగింది.
- **కమ్మలు:** ప్రాచీన కాలంలో తాటి ఆకులతో చేసి చెవులకు ధరించే ఆభరణాలనే కమ్మలనేవారు. నేడు చెవులకు ధరించే బంగారం, వెండి, ప్లాస్టిక్ ఆభరణాలన్నింటినీ విస్తృతార్థంలో కమ్మలు అంటున్నారు.

అర్థ సంకోచం

ప్రాచీన కాలంలో విస్తృతార్థంలో ఉండి నేడు పరిమితార్థానికి వచ్చిన పదాలను అర్థ సంకోచం అంటారు. అర్థం కుంచించుకుపోవడమే అర్థ సంకోచం.

ఉదాహరణ:

- ప్రాచీన కాలంలో స్త్రీ, పురుషులిద్దరూ ధరించే వస్త్రాలను చీర, కోక అనేవారు. ఇప్పుడు కేవలం స్త్రీలు ధరించే వస్త్రాలు అనే అర్థంలో పరిమితమయ్యాయి.
- పూర్వం అవ్వ అనే పదాన్ని స్త్రీ అనే సామాన్యార్థంలో వాడేవారు. ఇప్పుడు కేవలం వృద్ధ స్త్రీ అనే అర్థానికి పరిమితమైంది.
- పని, ప్రయత్నం అనే అర్థంలో ప్రాచీనకాలంలో ఉద్యోగం అనే పదం వాడేవారు. నేడు కేవలం ప్రభుత్వ, ప్రైవేటు, పారిశ్రామిక సంబంధమైన సంస్థల్లో చేసే ఉద్యోగం అనే అర్థంలో పరిమితమైంది.
- **శ్రాద్ధం:** దీనికి పూర్వం శ్రద్ధతో చేసే పని అనే అర్థం ఉండేది. ఇప్పుడు చనిపోయిన వారికి నిర్వహించే కర్మకాండగా రూఢమైంది.
- **అర్థ సంకోచం జరిగిన కొన్ని పదాలు:** వ్యవసాయం, మృగం, ఆరాధ్యులు, సంభావన, నెయ్యి, సాహెబ్, జంగమ, కర్మ.

అర్థ సౌమ్యత లేదా అర్థ గౌరవం లేదా అర్థోత్కర్ష

పూర్వకాలంలో నిందార్థంలో వాడిన పదాలు కాలక్రమంలో విశిష్టార్థ బోధకాలైతే వాటికి అర్థ గౌరవం కలిగినప్పుడు వాటిని అర్థ సౌమ్యత లేదా అర్థోత్కర్ష అంటారు.

ఉదాహరణలు:

- **సభికుడు:** ప్రాచీన కాలంలో జూదగాళ్లు అనే అర్థంలో వాడేవారు. నేడు సభలోని వారు అనే గౌరవార్థంలో వాడుతున్నారు.
- **వైతాళికుడు:** పూర్వం రాజులను నిద్రలేపే వారు అనే అర్థంలో వాడేవారు. ప్రస్తుతం సంస్కర్తలు, మార్గదర్శకులపై అవగాహన కలిగించేవారు అనే గౌరవార్థంలో వాడుతున్నారు.



- **ముహూర్తం:** గతంలో నిమిష కాలం, అల్పకాలం అనే అర్థంలో వాడేవారు. ప్రస్తుతం పవిత్రమైన శుభకార్యాలు నిర్వహించే కాలం అనే అర్థంలో రూఢమైంది.
- **మర్యాద:** 'హద్దు' అనే అర్థంలో ఉండేది. నేడు గౌరవం అనే అర్థంలో వాడుతున్నారు.
- **అదృష్టం:** కనిపించనిది అనే అర్థం ఉండేది. నేడు సంపద, భాగ్యం అనే అర్థంలో ఉంది.
- **అంతస్తు:** మేడ పై భాగం అనే అర్థంలో పూర్వం వాడేవారు. ప్రస్తుతం పరువు, ప్రతిష్ఠ అనే అర్థ గౌరవాన్ని సంతరించుకుంది.
- ఆంగ్లంలో Knight అనే పదం Servant అనే అర్థంలో పాతకాలంలో ఉండేది. ప్రస్తుతం ప్రజ్ఞాశాలి అనే అర్థంలో వాడుతున్నారు.
- nice అనే పదం stupid అనే అర్థంలో ఉండేది. నేడు అందమైన అనే అర్థంలో వాడుతున్నారు.

అర్థ గ్రామ్యత లేదా అర్థాపకర్ష లేదా అర్థ న్యూనత

ప్రాచీనకాలంలో గౌరవార్థంలో ఉండి కాలక్రమంలో నిందార్థంలో ప్రయోగిస్తున్న పదాలను అర్థ గ్రామ్యత లేదా అర్థాపకర్ష అంటారు.

- **కంపు:** ఒకనాడు సువాసన అనే అర్థం ఉండేది. ప్రస్తుతం దుర్వాసన అనే అర్థంలో వాడుతున్నారు.
- **ఛాందసుడు:** పూర్వకాలంలో వేద పండితుడు అనే అర్థంలో వాడేవారు. ప్రస్తుతం అమాయకుడు, లోకజ్ఞానం లేనివాడు అనే నిందార్థంలో వాడుతున్నారు.
- **కర్మ:** పూర్వం పని అనే అర్థంలో వాడేవారు. ప్రస్తుతం పితృకర్మ అనే అర్థానికి పరిమితమైంది.
- **దేవదాసి:** ఒకప్పుడు దేవాలయాల్లో నృత్యగానాలు నిర్వహించే స్త్రీ అనే అర్థం ఉండేది. ప్రస్తుతం వేశ్యకు పర్యాయపదంగా మారింది.
- **సాని:** పూర్వం రాణి, దొరసాని అనే గౌరవార్థంలో వాడేవారు. ప్రస్తుతం వేశ్య, వ్యభిచారిణి అనే అర్థంలో వాడుతున్నారు.

అర్థాపకర్ష జరిగిన కొన్ని పదాలు: కావరంతులు, కైంకర్యం, పూజ్యం, ఘటం మొదలైనవి.

లక్ష్యార్థ సిద్ధి

పదాలకు అసలు అర్థాలతోపాటు కొన్ని లక్ష్యార్థాలు ఏర్పడి రూఢికెక్కాయి. లక్ష్యార్థాలు అనేక మూలాలుంటాయి. లక్ష్యార్థాలు ఏర్పడేందుకు 1) ఆధార ఆధేయ సంబంధం 2) కార్యకారణ సంబంధం 3) ఆకారానికి సంబంధం ఉంటుంది.

1. **ఆధార ఆధేయ సంబంధం:** ప్రాచీనార్థం, ముష్టి - పిడికిలి, నేడు భిక్ష, భిక్షం ఆధారమైంది. పిడికిలి కొట్టుట్టే భిక్ష అనే లక్ష్యార్థం ఏర్పడింది.
2. **కార్యకారణ సంబంధం:** పూర్వం దాహం అనే పదానికి దహించడం, తపించడం అనే అర్థాలు ఉన్నాయి. కార్యకారణ సంబంధం వల్ల దప్పిక, దాహం అనే లక్ష్యార్థాలు ఏర్పడ్డాయి.
3. **లక్ష్యలక్షణ సంబంధం:** ప్రాచీనార్థంలో సూది.. వస్త్రాలు కుట్టేందుకు ఉపకరించేది. ప్రస్తుతం డాక్టర్లు వాడే ఇంజక్షన్ అనే లక్ష్యార్థంలో సూది వాడుతున్నారు.

కేవలం సంకేతార్థాలు

ఒక పదానికి జన వ్యవహారంలో ఒక అర్థం ఉండగా, ఒక వృత్తి, విజ్ఞాన శాస్త్రపరంగా ఆ పదాన్ని ప్రత్యేక అర్థంలో వాడతారు. ఇలాంటి వాటిని సంకేతార్థాలు అంటారు.

1. **వాయువు:** సామాన్యార్థం గాలి (ప్రాచీన కాలం), నేడు పదార్థాలు, పలువురకు వచ్చే వ్యాధిని గాలి అంటున్నారు. ఇది సంకేతార్థం.
2. **ద్రవ్యం:** ప్రాచీనార్థం.. ధనం, డబ్బు. నేడు ఆధునిక విజ్ఞాన శాస్త్రపరంగా, పదార్థం అనే సంకేతార్థంలో వాడుతున్నారు.
3. **ఇంధనం:** ఇంతకుముందు వంట చెరకు, చిదుకులు, పెట్రోలు వంటి అర్థాల్లో వాడేవారు. నేడు ఆధునిక విజ్ఞాన శాస్త్రం ప్రకారం ఉష్ణశక్తినిచ్చే వనరు, బొగ్గు వంటి వాటికి సంకేతార్థంగా వాడుతున్నారు.

వస్తు పరిణామం

ఒక పదం ప్రాచీన కాలంలో సూచించే వస్తు రూపం, నిర్మాణం మొదలైన వాటిలో కాలక్రమంలో వచ్చిన భేదాన్ని సూచించే విస్తృతి వస్తు పరిణామం అంటారు.

1. లక్కపిడతలు అంటే పూర్వం పిల్లలు ఆడుకొనే లక్కతో చేసిన బొమ్మలు. ప్రస్తుతం లక్కబొమ్మలే కాకుండా కర్ర, లోహంతో చేసిన బొమ్మలను కూడా లక్కపిడతలు అంటున్నారు. ఇది వస్తు పరిణామం.
2. **ఆయుధం:** ప్రాచీన కాలంలో విల్లు, గద, కత్తి వంటివి ఆయుధాలు. నేడు తుపాకీ, రైఫిల్, ఫిరంగి, అణ్వస్త్రాలు వంటి వాటిని ఆయుధాలుగా పిలుస్తున్నారు. ఇది వస్తు పరిణామం.

అలంకారిక ప్రయోగం

అలంకారికమైన పోలికను చెప్పడం వల్ల జరిగే అర్థ పరిణామాన్ని అలంకారిక ప్రయోగం అంటారు.

ఉదా॥ ఆమె రంభ, వాడు మన్మథుడు

1. రంభ, మన్మథుడు వంటి ఉపమానాల ద్వారా వారి సౌందర్యవంతులనే అర్థం స్ఫురిస్తుంది.
2. ఎంద నిప్పులు చెరుగుతోంది - ఎండ తీవ్రతను సూచించేందుకు నిప్పు ఉపమానాన్ని జోడించడం ఇది అలంకారిక ప్రయోగం.
3. చూపుల వెన్నెల: చూపుల చల్లదనాన్ని సూచించేందుకు వెన్నెల ఉపమానాన్ని ప్రయోగించడం ఇది అలంకారిక ప్రయోగం.

- తీపి మాటలు, చేదు నిజం, పచ్చి అబద్ధం, వంటివి అలంకారిక ప్రయోగాలు.

లోక నిరుక్తి

కొందరు తమకు పరిచయమున్న పదాలను తమకు పరిచయం లేని అర్థాల్లో వాడతారు. కాలక్రమేణా అవి జన వ్యవహారంలో బహుళ ప్రాచుర్యం పొందుతాయి. అలాంటి పదాల మార్పును లోక నిరుక్తి అంటారు.

1. **నారద సింహాచలం:** జన వ్యవహారంలో నార్త్ సింహాచలం నారద సింహాచలంగా మారింది. నార్త్ సింహాచలం ఒక రైల్వే స్టేషన్ పేరు. అది తెలియనివారు నారద సింహాచలంగా పిలవడంతో అలాగే ప్రసిద్ధి చెందింది. అదేవిధంగా బోంద్ మిఠాయి, ముక్కజొన్న, చక్రకేళి, మురుదాద వంటి పదాలు లోక నిరుక్తికి ప్రసిద్ధాలు.

గత పోటీ పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

1. కిందివాటిలో అర్థ సంకోచం జరిగిన పదాలు? (టెట్, జనవరి 2012)
   1) చందమామ, వస్త్రం, కోక
   2) ఛాందసుడు, కైంకర్యం, పత్రం
   3) సీసా, నూనె, ముష్టి
   4) ఆరాధ్యులు, సీసా, పత్రం
2. దివంగతులగు, శిథిలైక్యం చెందు మాటల్లో జరిగిన అర్థ పరిణామం? (టెట్, జనవరి 2012)
   1) అర్థ సంకోచం 2) లోక నిరుక్తి
   3) లక్ష్యార్థ సిద్ధి 4) సభ్యోక్తి

సమాధానాలు: 1) 4 2) 4

మాదిరి ప్రశ్నలు

1. పదజాలానికి అర్థంలో జరిగే మార్పును ఏమంటారు?
   1) ధ్వని పరిణామం
   2) శబ్ద పరిణామం
   3) అర్థ పరిణామం
   4) వ్యాకరణ పరిణామం
2. నన్నయ భారతంలో వాడిన కంపు పదంలో ప్రస్తుతం జరిగిన అర్థ పరిణామం?
   1) అర్థ న్యూనత 2) అర్థాపకర్ష
   3) అర్థ గ్రామ్యత 4) పైవన్నీ
3. తెలుగులో అర్థ పరిణామాన్ని గురించి మొట్టమొదట పరిశోధన చేసిన భాషావేత్త?
   1) ఆచార్య దొణప్ప
   2) ఆచార్య జి.ఎన్.రెడ్డి
   3) ఆచార్య యల్.చక్రధరరావు
   4) ఆచార్య చేకూరి రామారావు
4. కింది వాటిల్లో అర్థ వ్యాకోచానికి ఉదాహరణలు?
   1) కంపు, సంభావన, మృగం
   2) ధర్మరాజు, కమ్మ, పత్రం
   3) చెంబు, నూనె, ధర్మరాజు
   4) ఛాందసుడు, సాని, కమ్మ
5. ప్రాచీనకాలంలో విస్తృతార్థంలో ఉండి ఇప్పుడు పరిమితార్థానికి పరిమితమైతే అది ఏ అర్థ పరిణామం?
   1) అర్థ వ్యాకోచం 2) అర్థ సంకోచం
   3) అర్థ గ్రామ్యత 4) లోక నిరుక్తి
6. ప్రాచీన కాలంలో గౌరవార్థంలో ఉండి ప్రస్తుతం నిందార్థానికి దిగజారితే దాన్ని ఏ అర్థ పరిణామం అంటారు?
   1) అర్థ సౌమ్యత 2) వస్తు పరిణామం
   3) అర్థోత్కర్ష 4) అర్థ సంకోచం
7. సాని, కైంకర్యం, కర్మ, దేవదాసి వంటి పదాల్లో జరిగిన అర్థ పరిణామం?
   1) అర్థ సంకోచం 2) అర్థ న్యూనత
   3) సభ్యోక్తి 4) మృదూక్తి
8. తుపాకీ, రైఫిల్, ఫిరంగి వంటి పదాల్లో జరిగిన అర్థ పరిణామం?
   1) లోక నిరుక్తి 2) అలంకార ప్రయోగం
   3) వస్తు పరిణామం 4) అర్థ సంకోచం
9. వాచ్యం చేయకూడని పదాల అర్థాన్ని మృదు పద బంధాలతో చెప్పడాన్ని ఏ అర్థ పరిణామం అంటారు?
   1) అర్థ గ్రామ్యత 2) సభ్యోక్తి
   3) మృదూక్తి 4) అర్థోత్కర్ష
10. సభికుడు, అంతస్తు, అదృష్టం పదాల్లో జరిగిన అర్థ పరిణామం ఏది?
    1) అర్థ సంకోచం 2) అర్థ వ్యాకోచం
    3) అర్థోత్కర్ష 4) లోక నిరుక్తి
11. ముష్టి - ఇంజక్షన్, దాహం వంటి పదాల్లో జరిగిన అర్థ పరిణామాన్ని ఏమంటారు?
    1) వస్తు పరిణామం 2) లక్ష్యార్థ సిద్ధి
    3) లోక నిరుక్తి 4) అర్థ సంకోచం
12. వనిపోవు, కులాల పేర్లు, గద్దలు వంటి పదాల్లో జరిగిన అర్థ పరిణామం ఏది?
    1) అర్థ గౌరవం 2) అర్థ గ్రామ్యత
    3) సభ్యోక్తి 4) మృదూక్తి
13. దీపం కొండెక్కింది, నల్లపూసలు పెరిగిపోయాయి వంటి పదాలు ఏ అర్థ పరిణామానికి ఉదాహరణలు?
    1) సభ్యోక్తి 2) మృదూక్తి
    3) అర్థ గౌరవత 4) అర్థ వ్యాకోచం
14. ముక్కజొన్న, నారద సింహాచలం, చక్రకేళి, వంటి పదాలు ఏ అర్థ పరిణామానికి ఉదాహరణలు?
    1) సభ్యోక్తి 2) లక్ష్యార్థ సిద్ధి
    3) లోక నిరుక్తి 4) అర్థ గౌరవం

సమాధానాలు

1) 3; 2) 4; 3) 2; 4) 3; 5) 2; 6) 3; 7) 2; 8) 3; 9) 2 10) 3; 11) 2; 12) 3; 13) 2; 14) 3. .

1952లో గైర్ ముల్కి ఉద్యమం తొలుత ఎక్కడ ప్రారంభమైంది?

స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం

ఈ అంశానికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. టీఎస్‌పీఎస్సీ గ్రూప్స్ సిలబస్‌లో ఈ అంశాన్ని ప్రముఖంగా పొందుపర్చారు. కాబట్టి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు ఈ అంశాన్ని మూడు భాగాలుగా విభజించుకొని ప్రిపేరవ్వాలి. బూర్గుల రామకృష్ణారావు నాయకత్వంలో ఏర్పాటైన మంత్రివర్గం గురించి ప్రధానంగా అధ్యయనం చేయాలి. 1952లో జరిగిన ముల్కీ ఆందోళనలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. వీటి గురించి తెలుసుకునే క్రమంలో మూడు విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. అవి..

1. స్థానిక ఉద్యోగాలు – ఒక డిమాండ్.
2. సిటీ కాలేజ్ సంఘటన – ప్రాధాన్యం
3. జస్టిస్ జగన్‌మోహన్ రెడ్డి కమిటీ నివేదికలోని ముఖ్యాంశాలు.

ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు, ప్రత్యేక తెలంగాణ డిమాండ్, చర్చలు, రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ కమిషన్ (ఎస్సార్సీ) ఆవిర్భావం, కారణాలు, ఎస్సార్సీలోని ప్రధానాంశాలు, సిఫారసుల గురించి క్షుణ్నంగా తెలుసుకోవాలి. వీటితోపాటు చిన్న రాష్ట్రాలు, ఎస్సార్సీపై రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను కూడా అధ్యయనం చేయాలి.

బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గం

స్వతంత్ర భారతదేశానికి సార్వత్రిక ఎన్నికలు తొలిసారిగా 1952లో జరిగాయి. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఈ ఎన్నికల్లో హైదరాబాద్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజక వర్గం నుంచి గెలుపొందారు. హైదరాబాద్ రాష్ట్ర రాజ్ ప్రముఖ్ ఉస్మాన్ అలీ ఖాన్ 1952 మార్చి 6న కింగ్ కోఠిలోని తన నివాసంలో బూర్గులతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గం

1. బి.రామకృష్ణారావు – సీఎం
2. బిందు దిగంబర రావు – హోం శాఖ
3. గోపాలయ సుబ్బు క్రిష్ణ మెల్కోటె– ఆర్థిక శాఖ
4. మర్రి చెన్నారెడ్డి – వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ
5. దేవిసింగ్ చౌహాన్ – గ్రామీణాభివృద్ధి శాఖ
6. సి. జగన్నాథరావు – న్యాయశాఖ
7. అన్నారావు ఘనముఖి–పంచాయతీరాజ్
8. ఫూల్‌చంద్ గాంధీ – ఆరోగ్య, విద్యాశాఖ
9. నవాబ్‌జంగ్ బహదూర్ – పబ్లిక్ వర్క్స్
10. శంకర్ డియో – సామాజిక సేవలు
11. వి.బి.రాజు – సమాచార, ప్రణాళిక, కార్మిక
12. కె.వి.రంగారెడ్డి – అటవీ, కస్టమ్స్, ఎక్సైజ్
13. కొరటికర్ వినాయక రావు – వాణిజ్యం, పరిశ్రమల శాఖ

హైదరాబాద్ రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణ, పరిపాలనాపరమైన ముఖ్యాంశాలు

- బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే వరంగల్‌లో గైర్ ముల్కీ(స్థానికేతరులు) ఉద్యమానికి అంకురార్పణ జరిగింది.
- హైదరాబాద్ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు వి.డి. దేశ్‌ముఖ్ (మరాఠ్వాడ సుబా). ప్రతిపక్ష పార్టీ పేరు 'పీపుల్స్ డెమోక్రటిక్ ఫెడరేషన్'.
- బి. రామకృష్ణారావు కేబినెట్‌లో పనిచేసిన ఏకైక ఆంధ్ర నాయకుడు వి.బి.రాజు. ఆయన సికింద్రాబాద్ శాసనసభ స్థానానికి ఎన్నికయ్యారు.
- టి. హయగ్రీవాచారి అధ్యక్షతన వరంగల్‌లో మొదటి విశాలాంధ్ర మహాసభ 1950లో జరిగింది. హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్రను వెంటనే ఏర్పాటు చేయాలని ఈ మహాసభలో పట్టుబట్టారు.
- శ్రీశ్రీ అధ్యక్షతన 1954లో రెండో విశాలాంధ్ర మహాసభ హైదరాబాద్‌లో జరిగింది.
- 1956లో ఢిల్లీలో జరిగిన పెద్ద మనుషుల ఒప్పందంలో హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో బి.రామకృష్ణారావు పాల్గొన్నారు. 1956 అక్టోబర్ 31 వరకు ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగారు.
- పెద్ద మనుషుల ఒప్పందం తర్వాత 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. బి.రామకృష్ణారావు కేరళ గవర్నర్‌గా నియమితులయ్యారు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ ఉద్యమ చరిత్ర

స్థానికులకు ఉద్యోగాలు ముల్కీ ఉద్యమం (1952)

1948లో పోలీసు చర్య అనంతరం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. తర్వాత దాదాపు నాలుగేళ్లపాటు హైదరాబాద్ సంస్థానాన్ని స్థానికేతరులే పరిపాలించారు. రెండేళ్లపాటు సైనికపాలన ఉండగా, మరో రెండేళ్లు అధికారులు హైదరాబాద్ రాష్ట్రాన్ని పాలించారు. ఇంగ్లిష్, తెలుగు స్పష్టంగా రావనే సాకుతో ఈ కాలంలో చాలామంది స్థానికులను ఉద్యోగాల నుంచి తొలగించారు.

మద్రాసు నుంచి, బయటి ప్రాంతాల నుంచి చాలా మందిని రప్పించారు. తహశీల్దార్ల నుంచి కార్యదర్శుల వరకు అనేక ఉద్యోగాల్లో స్థానికేతరులనే నియమించారు. ఇలా ఒక సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసుకొని నాలుగేళ్లపాటు పరిపాలన సాగించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులు దొంగ ముల్కీ సర్టిఫికెట్‌లను జారీ చేసి బయటి వారిని ఉద్యోగాల్లో నియమించుకున్నారు. ఇక్కడి ప్రజల పట్ల గైర్ ముల్కీలు(స్థానికేతరులు) అహంభావాన్ని ప్రదర్శించి, అవమానపర్చేవారు. ఇక్కడి వారితో అవహేళనగా మాట్లాడేవారు. ఉన్నతస్థాయి అధికారుల వల్ల అనేక అవమానాలకు గురైన స్థానికుల్లో చైతన్యం పెరిగింది. 1951లో ముల్కీల నిర్వచనాన్ని కేంద్ర ప్రభుత్వం సవరించింది. ఈ సవరణ ప్రకారం వరసగా 15 ఏళ్లపాటు స్థానికంగా నివాసం ఉన్నవారంతా ముల్కీలవుతారు. దీనికి ఏవిధమైన ప్రమాణ పత్రం సమర్పించాల్సిన అవసరం లేదు. ఆ తర్వాత కేంద్రం మళ్లీ ముల్కీ అర్హతను 12 ఏళ్లకు కుదించింది. దీంతో స్థానికుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.

మొదటి సార్వత్రిక ఎన్నికల్లో తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ ప్రజలు భావించారు. 1952లో అధికారంలోకి వచ్చిన బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం సంయమనాన్ని పాటిస్తూ ముల్కీల సవరణల జోలికి పోలేదు. 1952 మార్చిలో బూర్గుల ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక.. ముల్కీ హక్కులను పునరుద్ధరించాలని, విద్యావంతులైన స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేశారు. గైర్ ముల్కీ ఉద్యమం క్రమంగా విస్తృతమైంది. ప్రజల్లో చైతన్యం పెరగడంతో హక్కుల సాధన కోసం ఉద్యమించారు.

గైర్ ముల్కీ ఉద్యమంలో ప్రధానంగా వినిపించిన నినాదం 'మద్రాసీ గో బ్యాక్, ఇడ్లీ సాంబర్–గోబ్యాక్'. 1952 జూన్ 26న వరంగల్‌లో విద్యార్థుల నాయకత్వంలో గైర్ ముల్కీ ఉద్యమం ప్రారంభమైంది. అయిదు రోజులపాటు నిరంతరంగా కొనసాగింది. 1952 జూలై 31న విద్యార్థులంతా కలిసి ఒక తీర్మాన పత్రాన్ని ఆమోదించి, ఆందోళన విరమించారు.

తీర్మాన పత్రంలోని అంశాలు

'దొంగ ముల్కీ పత్రాలతో ఉద్యోగాల్లో ప్రవేశించిన స్థానికేతరులపై విచారణ జరపాలి. ప్రభుత్వం వారిని తొలగించి స్థానికుల నిరుద్యోగ సమస్య తీర్చాలి. ఇక మీదట సరైన రుజువు లేనిదే ముల్కీ సర్టిఫికెట్లు ఇవ్వరాదు' అని ఐక్య విద్యార్థి సంఘం కోరింది.

ఈ తీర్మానాన్ని వరంగల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ ఎ.బుచ్చయ్య ప్రవేశపెట్టారు. దానికి విద్యార్థులు అంగీకరించేలా కృషి చేశారు. ఆయన కృషి వల్లే హన్మకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా ఈ తీర్మానానికి అంగీకరించారు. ఈ విధంగా స్థానిక నిరుద్యోగ యువకులు చైతన్యవంతులై తమ హక్కుల సాధన కోసం ఉద్యమించారు.

1952 ఆగస్టు 7న ఖమ్మం ప్రాంతంలో కూడా గైర్ ముల్కీ ఉద్యమం తలెత్తింది. ఈ ఉద్యమాలన్నీ స్థానికులకు జరిగిన అన్యాయాలు, వారు ఎదుర్కొన్న అవమానాలకు వ్యతిరేకంగా జరిగినవే. నాటి తెలంగాణ సమాజంలో ఆవిర్భవించిన ఈ ఉద్యమాలన్నీ చైతన్య స్ఫూర్తితో వచ్చినవే. వీటి వెనుక ఎవరి ప్రోద్బలం లేదు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఇతర ప్రాంతాల వారికి, ఇతర రాష్ట్ర ఉద్యోగులకు అవకాశం ఇస్తున్నందుకు; ఇతర రాష్ట్ర విద్యార్థులకు ఇక్కడి పాఠశాలు, కళాశాల్లో ప్రవేశాలు కల్పిస్తున్నందుకు నిరసనగా స్థానిక విద్యార్థులు రెండు రోజులపాటు సమ్మె చేశారు. 1952 ఆగస్టు 8న వరంగల్ జిల్లా మానుకోట (మహబూబాబాద్)లో దాదాపు వెయ్యిమంది విద్యార్థులు పాఠశాలకు, కళాశాలలకు వెళ్లకుండా ప్రదర్శనలు చేస్తూ 'బే ముల్కీలు వాపసు పోవాలి' అని నినాదాలు చేశారు. విద్యార్థుల నాయకత్వంలో సంఘటితమై బలమైన ఉద్యమం రూపుదిద్దుకుంది. వరంగల్ విద్యార్థి సంఘం పిలుపు మేరకు ఈ ఉద్యమం పెద్ద ఎత్తున జరిగింది. దీంతో ముల్కీ నిబంధనలను సవరించి, కఠినతరం చేయడానికి ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉందని 1952 ఆగస్టు 10న అన్ని పత్రికల్లో వార్త వచ్చింది.

మాదిరి ప్రశ్నలు

1. హైదరాబాద్ రాష్ట్రంలో తొలిసారిగా ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?
   ఎ) 1952 ఫిబ్రవరి
   బి) 1950 ఫిబ్రవరి
   సి) 1949 ఫిబ్రవరి
   డి) 1951 ఫిబ్రవరి
2. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుడు ఎవరు?
   ఎ) జె.ఎన్.చౌదరి
   బి) ఎం.కె.వెల్లోడి
   సి) నవాబ్‌జంగ్ బహదూర్
   డి) మీర్ అలీఖాన్
3. బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో ఆంధ్రుడైన వి.బి. రాజు ఏ శాఖకు మంత్రిగా వ్యవహరించారు?
   ఎ) కార్మిక, ప్రణాళిక
   బి) విద్య, ఆరోగ్యం
   సి) సాంఘిక సంక్షేమం
   డి) పరిశ్రమలు
4. హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వారు?
   ఎ) బి. రామకృష్ణారావు
   బి) మెల్కోటే
   సి) రావి నారాయణరెడ్డి
   డి) మర్రి చెన్నారెడ్డి

సమాధానాలు

1) ఎ; 2) బి; 3) ఎ; 4) సి.

What is the colour of milk?

Model questions

Directions: Read the questions carefully and answer them.

1. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
A) Sand B) Stone C) Cement
D) Brick E) Wall
Explanation: Sand, stone, Cement and Brick are the raw materials. **Ans:** E

2. If Yellow is called Green, Green is called Black, Black is called White, White is called Red, Red is called Blue, Blue is called Orange then what is the colour of milk?
A) White
B) Black
C) Red
D) Green
E) None of these
Explanation: The colour of milk is white, and white is called red.
Ans: C

3. Pointing to a photograph Seema said "He is the only grandson of my mother's father-in-law, and my father has neither brother nor sister". How is the man in photograph related to Seema?
A) Father B) Uncle
C) Cousin D) Brother
E) None of these
Ans: D

4. If '+' means '×', '×' means '+', '÷' means '–' and '–' means '+' what is the value of
17 + 15 – 135 × 9 ÷ 70?
A) 270 B) 240 C) 170
D) 200 E) None of these
Ans: D

5. If it is possible to make a meaningful word from the fourth, the sixth, the eighth and the eleventh letters of the word GOURMANDISE using each letter only once first letter of the word is your answer. If more than one such word can be formed your answer is X. If no such word can be formed your answer is Y.
A) D B) R C) M D) X E) Y
Explanation: READ, DEAR, DARE. **Ans:** D

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
A) Silver
B) Gold C) Nickel
D) Copper
E) Brass
Explanation: Brass is an alloy where as the remaining are elements. **Ans:** E

7. In a certain code EXTRA is written as % 5 # 73 and NOSE is written as 4@8%; how is STORE written in that code?
A) 5#@7% B) 8#@7%
C) 8#@%5 D) 8@75%
E) None of these
Ans: B

8. In a row of children facing North, Shamika is third to the right of Nikhil who is seventeenth from the right end of the row. Ravi is fifth to the left of Shamika and is twentieth from the left end. Total how many children are there in the row?
A) 39 B) 38 C) 37
D) Cannot be determined
E) None of these
Explanation: Shamika is 14th from the right end. Ravi is 19th from the right end.
20 + 19 – 1 = 38 **Ans:** B

9. How many such pairs of letters are there in the word EXAMINATION each of which has as many letters between them in the word, as they have in the English alphabet?
A) None B) One C) Two
D) Three E) None of these
Explanation: EI, NO **Ans:** C

10. In a certain code ACQUIRE is written as EIRUQAC, how is DENSITY written in that code?
A) YTISNDE B) YITSNED
C) YTISNED D) YITSNDE
E) None of these
Explanation: The letters in the word ACQUIRE
A=1, C=2, Q=3, U=4, I=5, R=6, E=7 are rearranged as 7564312
Ans: D

Directions (Q. No. 11-16): Study the following information carefully and answer the questions given below.

An organization wants to recruit System Analysts. The following conditions apply.

The candidate must:
i) be an engineering graduate in Computer/IT with at least 60% marks.
ii) have working experience in the field of Computer at least for 2 years after acquiring the requisite qualification.
iii) have completed minimum 25 years and maximum 30 years of age as on 1.12.2015.
iv) be willing to sign a bond for Rs. 50,000.
v) have secured minimum 55% marks in selection test.

However, if a candidate fulfills all other conditions except-
a) At i) above, but is an Electronics Engineer with 65% or more marks the case is to be referred to the General Manager (GM)-IT.
b) At iv) above, but has an experience of at least 5 years as a Software Manager, the case is to be referred to the VP.

In each question below, detailed information of candidate is given. You have to carefully study the information provided in each case and take one of the following courses of actions based on the information and the conditions given above. You are not to assume anything other than the information provided in each question. All these cases are given to you as on 01.12.2015. You have to indicate your decision by marking answers to each question as follows. Mark answer-
A) If the case is to be referred to VP.
B) If the case is to be referred to GM.
C) If the data provided is not sufficient to take a decision.
D) If the candidate is to be selected.
E) If the candidate is not to be selected.



BANK EXAMS
REASONING

11. Ms. Suneeta is an IT Engineer with 60% marks at graduation as well as in selection test. She is working as a Software Engineer for last 3 years after completing engineering degree and has completed 27 years of age. She is willing to sign the bond of Rs. 50,000.

12. Rakesh Rao is a Computer Engineer Graduate and thereafter is working as a Software Manager for past 6 years. He has secured 72% marks at graduation and 67% marks in selection test. His date of birth is 5th December 1986. He is not willing to sign the bond for Rs. 50,000.

13. Nishant is an Electronics Engineer passed out in June 2012 at the age of 22 years. Since then he is working as a Programmer in a software company. He has passed the selection test with 66% marks and is willing to sign the bond.

14. Abhijit is a Computer Engineer with 65% marks passed out in 2011 at the age of 22 years. Since then he is working as a Software Engineer, in a private firm. He is willing to sign the bond for the required amount. He has secured 63% marks in selection test.

15. Giridhar is working as a Software Engineer in a reputed company for past 4 years after completing Computer Engineering wi-th 68% marks. He has cleared the selection test with 75% marks & is willing to sign the bond. His DOB is December 17, 1988.

16. Mr. Rajan is working as a Programmer for the last 6 years in an engineering firm after passing engineering examination. He has passed Electronics Engineering with 76% marks. His date of birth is 16.05.88. He has cleared the selection test with 62% marks and is willing to sign the bond for Rs. 50,000.

Explanations:

11. Ms.Suneeta fulfils all the conditions. Hence she is to be selected. **Ans:** D

12. Rakesh Rao fulfils all the conditions except (iv) but he has been working as a software manager for the last 6 years so according to (b) his case is to be referred to V.P. **Ans:** A

13. Since the marks obtained by Nishant in graduation are not given. So the data provided is not sufficient to take a decision.
Ans: C

14. Abhijit fulfils all the conditions. Hence he is to be selected.
Ans: D

15. Giridhar fulfils all the conditions. Hence he is to be selected.
Ans:D

16. Mr.Rajan does not fulfil the condition (i) But he passed the Electronics Engineering will more than 65%. Hence according to (a) his case is to be referred to G.M.
Ans: B

17. **Directions:** Given a statement followed by two assumptions numbered I and II. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement.
Mark (A) if only assumption I is implicit
Mark (B) if only assumption II is implicit
Mark (C) if either I or II is implicit
Mark (D) if neither I or II is implicit

Statement: Even with the increase in the number of sugar factories in India, we still continue to import sugar.

Assumptions:
I) The consumption of sugar per capita has increased in India.
II) Many of the factories are not in a position to produce sugar to their fullest capacity.

Explanation: As the statement says that despite increase in the number of sugar factories in India we are still continuing to import sugar, it must be that either the consumption of sugar has increased or many of the factories are not producing sugar to the maximum capacity. **Ans:** C